ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు

సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు

ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

శ్రీకాకుళం

fb.com/vaartha

PUBLISHED FROM SRIKAKULAM ,VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM

15-10-2022 శనివారం సంపుటి : 28 సంచిక : 255, పేజీలు : 10+6 వెల : 6.50



నిడదవోలులో రైతుల పాదయాత్ర జోరు.. 2లో

అమెరికాలో బాలుడి కాల్పులు: ఐదుగురి మృతి 5లో




శుక్రవారం అనంతపురం జిల్లాలో రాహుల్ పాదయాత్ర దృశ్యం. చిత్రంలో పిసిసిచీఫ్ శైలజానాథ్ తదితరులు

## 'అనంత'లో రాహుల్

● భారత్‌జోడో యాత్రకు అనూహ్యస్పందన ● భారీ పోలీసు బందోబస్తు ● వేలసంఖ్యలో యాత్రలో పాల్గొన్న ప్రజలు

**అనంతపురం, అక్టోబరు 14 ప్రభాతవార్త బ్యూరో:** కన్యాకుమారి నుంచి కశ్మీర్ వరకు కాంగ్రెస్ అధినేత రాహుల్ గాంధీ చేపట్టిన భారత్ జోడో పాదయాత్ర శుక్రవారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అనంతపురం జిల్లాలో కొనసాగింది. భారీగా ఆంధ్ర, కర్ణాటక పోలీస్ వలయం మధ్య రాహుల్ పాదయాత్ర కొనసాగింది. వేలసంఖ్యలో కాంగ్రెస్ అభిమానులు, నాయకులు పాల్గొన్నారు. దారి పొడవునా రాహుల్‌కి ప్రజలు నీరాజనాలు పలికారు. పోలీస్ ఆంక్షల మధ్య సామాన్య ప్రజలు ఇక్కట్లకి గురయ్యారు. కర్ణాటక రాష్ట్రంలో సాగుతున్న యాత్ర 37వ రోజు కర్ణాటకలోని రాంపురం గ్రామంనుంచి శుక్రవారం ఉదయం 7గంటలకు ప్రారంభమైంది. 150ఏ జాతీయ రహదారిపై సాగిన పాదయాత్ర జాజరకల్లు, ≫2

## నవంబరు 12న హిమాచల్ ఎన్నికలు

### డిసెంబరు 8వ తేదీన ఓట్లలెక్కింపు: సిఇసి రాజీవ్‌కుమార్

**న్యూఢిల్లీ, అక్టోబరు 14:** దేశంలోని రెండురాష్ట్రాలకు ఎన్నికల షెడ్యూలు ప్రకటించాల్సిన కేంద్ర ఎన్నికల సంఘం శుక్రవారం ఒకే ఒక్కరాష్ట్రానికి ఎన్నికల షెడ్యూలును ప్రకటించింది. హిమాచల్‌ప్రదేశ్ అసెంబ్లీకి ఎన్నికలు వచ్చేనెల 12వ తేదీ జరుగుతాయని, డిసెంబరు 8వ తేదీ ఓట్లలెక్కింపు జరుగుతుందని కేంద్ర ఎన్నికల ప్రధాన కమిషనర్ రాజీవ్‌కుమార్ తెలిపారు.అయితే ఈ రాష్ట్రంతోపాటే 2017లో గుజరాత్ అసెంబ్లీకి కూడా ఎన్నికలు జరిగాయి. రెండు రాష్ట్రాలకు కలిపి ఎన్నికల షెడ్యూలు ప్రకటిస్తారని రాజకీయవర్గాల్లో భారీఎత్తున అంచనాలునెలకొన్నాయి. అయితే కేవలం హిమాచల్‌ప్రదేశ్‌కు ≫2

విజయవాడలో సిపిఐ 24వ జాతీయ మహాసభలు ప్రారంభం

మోడీ విధానాలను వ్యతిరేకిస్తే అర్బన్ నక్సలైట్లా?

భావసారూప్యతగల పార్టీలతో వామపక్షాల కూటమి: సురవరం, నారాయణ



శుక్రవారం విజయవాడలో సిపిఐ జాతీయ సభల ప్రారంభం సందర్భంగా ప్రజలకు అభివాదం చేస్తున్న డి.రాజా, ఏచూరి, నారాయణ, సురవరం తదితరులు

# మోడీ సర్కార్‌కు ఇక చరమగీతం!

**సిపిఐ జాతీయ ప్రధాన కార్యదర్శి డి.రాజా**

**విజయవాడ,అక్టోబరు14,ప్రభాతవార్తప్రతినిధి:** భారత రాజ్యాంగ వ్యవస్థకు భిన్నంగా ప్రధాన మంత్రి నరేంద్రమోడీ పాలనా విధానాలు కొనసాగుతున్నాయని భారత కమ్యూనిస్టుపార్టీ(సిపిఐ) జాతీయ ప్రధాన కార్యదర్శి డి.రాజా ఆరోపించారు.పెట్టుబడిదారులకు, విధ్వంసక శక్తులకు అనుకూలరీతిలో పాలనసాగిస్తున్న మోడీ ప్రభుత్వం గద్దె దిగాల్సిన అవసరం ఉందన్నారు.2024 ఎన్నికల్లో ఈ పరిణామం తప్పదన్నారు. అప్రజాస్వామిక విధానాలతో వివిధ రాష్ట్ర ప్రభుత్వాలను కూల్చివేసిన ఘటనలను ప్రజలు తీవ్రంగా పరిగణించాల్సి ఉందన్నారు.ఆర్ఎస్ఎస్,హిందుత్వ సంస్థలతో వ్యూహ రచనలో,మార్గదర్శనంలో మోడీ అనుసరిస్తున్న విధానాలపై ప్రజల నుంచి గట్టి ప్రతిఘటన ఇచ్చే సమయం దగ్గరపడింది. రాబోయే ఎన్నికలల్లో ఇది జరిగి తీరడం రావడం ఖాయమన్నారు. ఐదురోజులపాటు జరిగే సిపిఐ 24వ జాతీయ మహాసభలు విజ యవాడలో శుక్రవారం ప్రారంభమయ్యాయి.నగరం నడిబొడ్డునుంచి భారీ సంఖ్యలో వివిధరాష్ట్రాల నుంచి తరలివచ్చిన పార్టీ కార్యకర్తలు, నాయకులతో కూడిన భారీ ర్యాలీ తొలుత సింగ్‌నగర్‌లో సభాప్రాంగణంవరకు కొనసాగింది. కమ్యూనిస్టులకు ఒకప్ప ≫2

మావోయిస్టులతో లింక్‌ల కేసులో

## మాజీ ప్రొఫెసర్ సాయిబాబా నిర్దోషి

### మరో ఐదుగురి విడుదలకు బాంబే హైకోర్టు ఆదేశం



**న్యూఢిల్లీ:** మావోయిస్టులతో సంబంధాలున్నాయనే ఆరోపణలతో జీవితఖైదు అనుభవిస్తున్న ఢిల్లీ యూనివర్సిటీ మాజీ ప్రొఫెసర్ డాక్టర్ జీఎన్ సాయి బాబాను బాంబే హైకోర్టు నాగ్‌పూర్ ధర్మాసనం నిర్దోషిగా తేల్చింది. ప్రస్తుతం నాగ్‌పూర్ సెంట్రల్ జైలులో శిక్ష అనుభవిస్తున్న ఆయనను తక్షణమే విడుదలచేయాలని అధికారులను ధర్మాసనం ఆదేశించింది. సాయిబాబాతోపాటు మరో ఐదుగురిని కూడా ఈ కేసులో నిర్దోషులుగా తేలుస్తూ న్యాయస్థానం తీర్పు ఇచ్చింది. వారిలో ఎవరైనా వేరే కేసుల్లో నిందితులుగా లేనిపక్షంలో తక్షణమే వారందరినీ విడుదల చేయాలని కోర్టు ఆదేశించింది.

మావోయిస్టులతో లింకులున్నాయనే ఆరోపణలతో 2014 మే నెలలో సాయిబాబాతోపాటు ఓ జర్నలిస్ట్, జెఎన్‌యుకు చెందిన ఓ విద్యార్థి సహా మొత్తం ఆరుగురిని మహారాష్ట్ర పోలీసులు అరెస్ట్ చేశారు. ఓవైపు ప్రొఫెసర్‌గా పని చేస్తూనే నిషేధిత మావోయిస్ట్ పార్టీకి సహకరిస్తున్నారని సాయి బాబా పైనా, మిగతా నిందితులపైనా పోలీసులు అభియోగాలు ≫2

## కె విశ్వనాథ్‌కు వైఎస్సార్ పురస్కారం

● నలుగురు సీనియర్ జర్నలిస్టులు సహా 20 మందికి జీవన సాఫల్యం, 10 మందికి సాఫల్యపురస్కారాలు ● నవంబర్ 1న ప్రదానం



కె.విశ్వనాథ్



అవార్డులను ప్రకటిస్తున్న ఎంపిక కమిటీ కన్వీనర్ బాలసుబ్రహ్మణ్యరెడ్డి

**విజయవాడ, అక్టోబరు 14,ప్రభాత వార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తరపున వైఎస్ఆర్ లైఫ్‌టైం ఎచీవ్ మెంట్(జీవనసా ఫల్య)అచీవ్ మెంట్ అవార్డులను ప్రకటించారు. శుక్రవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఏపీ సమాచార, పౌరసంబంధాలశాఖ కమిషనర్, అవార్డుల ఎంపిక కమిటీ కన్వీనర్ బాలసుబ్రహ్మణ్యరెడ్డి ఆయా రంగాల్లో పురస్కారాలను అందుకుంటున్న వారి వివరాలను తెలిపారు. అవార్డుల ఎంపిక ముఖ్యమంత్రి సిఫార్సు మేరకు నియమించిన అనుభవజ్ఞులతో కూడిన కమిటీఏర్పాటు చేసింది. వివిధ రంగాల్లో విశేష సేవలు చేసిన 30మందికి ఈ అవార్డులను ఇస్తున్నారు. 20మందికి జీవన సాఫల్య అవార్డులను అందజేస్తోంది. వ్యవసాయంలో అయిదుగురికి, సంస్కృతి సంప్రదాయలకు సంబంధించి అయిదుగురికి, మహిళాసాధికారత,రక్షణరంగానికి సంబంధించిమూడు, తెలుగుభాషా ≫2





E-book today at www.marutisuzuki.com or visit your nearest Maruti Suzuki dealership. | Maruti Suzuki vehicles are now available under CSD & CPC* | For bulk order, mail at: nishant.vijayvergia@maruti.co.in.

**AUTHORISED DEALERS: NORTH ANDHRA: VARUN:** (SIRIPURAM) CALL: 8912599999, (GAJUWAKA) CALL: 8912599999, (MURALINAGAR) CALL: 8912599999, (SRIKAKULAM) CALL: 8912599999, (RAJAHMUNDRY) CALL: 9985444777. **S.B. MOTORS:** (RAJAHMUNDRY) CALL: 0883-2442410. **SATTI BABU:** (KAKINADA) CALL: 0883-2442410. **JAYABHERI**: (KRANTHI NAGAR) CALL: 7093915512, (VIZIANAGARAM) CALL: 8912505000. **E-OUTLETS: VARUN:** (PENDURTHY) CALL: 8912599999, (RAJAM) CALL: 8912599999. **JAYABHERI:** (NARSIPATNAM) CALL: 8912505000, (ANAKAPALLE) CALL: 8912505000, (MADHURWADA) CALL: 8912505000. **SATTI BABU:** (TUNI) CALL: 0883-2442410. **S. B. MOTORS:** (AMALAPURAM) CALL: 0883- 2442410.

**Offer includes consumer offer, retail support, exchange offer, and ISL/ Corporate offer (wherever applicable) on S-Presso (MT Petrol- all variants). **Terms & Conditions apply. Finance scheme details mentioned in the Advertisement are at the sole discretion of the financier and terms and conditions as specified by the financier shall apply. Credit at the sole discretion of the bank. ^^Up to 100% on-road funding is provided by select financiers only. The terms and conditions are subject to change without any prior notice. Accessories and features shown in the pictures may not be a part of the standard equipment and may vary according to the variant. #As certified by Test Agency Under Rule 115 (G) of CMVR 1989. (CMVR is an Acronym for Central Motor Vehicles rules, 1989). Mileage Mentioned is for VXI(O) AGS & VXI+(O) AGS. *For details on functioning of safety features, including airbags, kindly refer to the owner's manual. Creative Visualization. The black glass is the vehicle is due to the lightning effect. Images used are for illustration purposes only. Colors shown may vary from actual body colors due to printing on paper. All offers are brought to you by Maruti Suzuki dealers only. Offers may vary from variant to variant. All offers shown are valid for limited period & for limited stock only. For more details, please contact your nearest ARENA dealership. Maruti Suzuki India Limited reserves the right to discontinue offers without notice. Above offer is valid till 31st October 2022.



శుక్రవారం నిడదవోలులో రైతుల మహాపాదయాత్ర



నిడదవోలులో నిరసన తెలుపుతున్న వైఎస్సార్సీ శ్రేణులు

# నిడదవోలులో రైతుల పాదయాత్ర జోరు

## మరో పక్క నిరసనల హోరు

**నిడదవోలు (తూర్పు గోదావరి జిల్లా ) అక్టోబరు 14 ప్రభాతవార్త:** అమరావతిని ఏకైక రాజధానిగా కొనసాగించాలని డిమాండ్ చేస్తూ అమరావతి రైతుల ఆందోళనలో భాగంగా రైతాంగం అమరావతి నుండి అరసవెల్లి వరకు నిర్వహిస్తున్న పాదయాత్రకు నిడదవోలు పట్టణ, మండలంలో అపూర్వ స్వాగతం లభించగా మరో పక్క పెద్ద సంఖ్యలో నిరసనల హోరుతో మూడు రాజధానులకు మద్దతుగా నిరసన సెగ తగిలింది. శుక్రవారం ఉదయం తూర్పు గోదావరి జిల్లా నిడదవోలు నియోజకవర్గంలో రెండవ రోజు అమరావతి రైతుల పాదయాత్ర నిడదవోలు మండలం మునిపల్లి నుండి ప్రారంభమైంది. టీడిపి నియోజకవర్గ కన్వీనర్,మాజీ ఎమ్మెల్యే బూరుగుపల్లి శేషారావు ఆధ్వర్యంలో పెద్ద సంఖ్యలో టీడిపి శ్రేణులు,జెఎసి పార్టీలు, సభ్యులు,రైతులు పాదయాత్రలో పాల్గొని తమ మద్దతు తెలిపారు. గ్రామగ్రామాణ రైతులు పూల వర్షం కురిపిస్తూ పాదయాత్రో పాల్గోన్న వారికి సంఘీభావం తెలిపారు. పాదయాత్ర నిడదవోలు పట్టణం చేరే సరికి అమరావతికి అనుకూలం గాను, మూడు రాజధానులకు మద్దతుగాను పెద్ద ఎత్తున రైతు సంఘాలు,వివిధ సంఘాల పేరుతో అనుకూల, వ్యతిరేక వర్గాలు పోటాపోటీగా ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారు. నిడదవోలు పట్టణంలోని ఓవర్ బ్రిడ్జి వద్దకు పాదయాత్ర చేరగానే మున్సిపల్ చైర్మన్ భూపతి ఆదినారాయణ ఆధ్వ ర్యంలో వైసీపి శ్రేణులు,పలు సంఘాల సభ్యులు పెద్ద సంఖ్యలో రోడ్డుకు ఇరువైపులా నల్లబెలూ న్లతో, నల్ల బ్యాడ్జిలు, నల్లషర్టులు ధరించి వికేంద్రీకరణకు మద్దతుగా మూడు రాజధానులు ఏర్పాటు చేయాలని కోరుతూ ప్లకార్డులు ధరించి నినాదాలు చేశారు. ఆ సమయంలో పెద్ద ఎత్తున ఉద్రిక్తత వాతావరణం నెలకొన్నది. పోలీసులు భారీ ఎత్తున బందోబస్తు ఏర్పాటుచేసి ఏ విధమైన అవాంఛనీయ సంఘటనలు జరగకుండా తగు జాగ్రత్తలు తీసుకున్నారు. కొన్ని సందర్భాలలో ప్రదర్శనగా వెళుతున్న పాదయాత్ర రైతాంగానికి, నిరసనకారులకు మధ్య వాగ్వివాదం చోటు చేసుకున్నదని,మూడు రాజధానులకు మద్దతు ఇవ్వాలంటూ నిరసనకారులు కోరడం, మరో పక్క ఏకైక రాజధానిగా అమరాతిని కొన సాగించేందుకు మద్దతు ఇవ్వాలంటూ చేతులు జోడించి రైతులు కోరడం చూపరులని ఆకర్షించింది. మరో పక్క న్యాయవాదులు, పలు సంఘాలు అమరావతి రైతులకు తమ మద్దతు ప్రకటిస్తూ నినాదాలు చేశారు. నిరసనల హోరు మధ్య పాదయాత్ర గణేష్ చౌక్ పంగిడి రోడ్డు నుండి కొవ్వూరు నియోజకవర్గంలోకి ప్రవేశించడంతో నిడదవోలు పట్టణ ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు.

## కె విశ్వనాథ్‌కు వైఎస్సార్ పురస్కారం

రంగానికి సంబంధించి ముగ్గురికి, విద్యారంగానికి సంబంధించి నలుగురికి, మీడియా రంగం నుంచి నలుగురికి, వైద్యరంగానికి సం బంధించి అయిదుగురికి,పారిశ్రామికరంగంలో ఒక్కరి అవార్డు లను అందిస్తున్నారు. సీఎం జగన్మోహనరెడ్డి ఈ అవార్డులను గత ఏడాది నుంచి మన గ్రామం. వ్యవసాయం, కళలు, సాహిత్యం. సంస్కృతి- సంప్రదాయాలు, సమాజ సంక్షేమం, అభివృద్ధి వంటి రంగాల్లో నిష్ణాతులకు ఈ అవార్డులకు ఎంపిక చేసారు. వ్యవసాయం రంగం,మన గ్రామం విభాగంలో అచీవ్ మెంటు అవార్డులు ఆదివాసీ కేష్యునట్ ఫార్మర్స్ ప్రొడ్యూసర్ కంపెనీకి చెందిన ఏలూరు జిల్లా బుట్టాయి గూడెం వాసి సోడం ముక్కయ్యకు, అంబేద్కర్ కోనసీమ జిల్లాకు చెందిన కుశలవ కోకోనట్ ఫార్మర్ ప్రొడ్యుసర్ కంపెనీకి చెందిన ఎ.గోపాలకృష్ణ, సీలేరు మండలం తలుపుల గ్రామానికి చెందిన అన్నమయ్య మ్యూచువల్ ఎయిడెడ్ సహకార లిమిటెడ్‌కు చెందిన జయబ్బ నాయుడు,అనకాపల్లి జిల్లా సబ్బవరం గ్రామాని చందిన అమృతఫల ఫార్మర్స్ ప్రోడ్యూసర్ కంపెనీకి చందిన కెఎల్ఎన్ మౌక్తికకు, చిత్తూరు .జిల్లా కట్టమంచి బాలకృష్ణారెడ్డికి లభించాయి,కళలు,సాంస్కృతిక విభాగంలో కళా తపస్వి కె.విశ్వనాథ్, నటుడు ఆర్,నారాయణమూర్తికి జీవితకాల పురస్కారాలను ప్రకటించారు.రంగస్థల కళాకారుడు నాయుడు గోపికి కలంకారీ నిపుణుడు పిచుక శ్రీనివాస్.ఉదయగిరి ఉడెన్ కట్లరీ తయారీ దారీలో ప్రసిద్ధి చెందిన షేక్‌గౌసియా బేగంకు అచివ్‌మెంటు అవార్డులను ప్రకటించారు. సాహిత్యసేవలో విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్, ఎమెస్కో ప్రచురణాలయానికి,రచయిత శాంతి నారాయణకి జీవిత కాల సాఫల్య పురస్కారాలు లభించాయి.మహిళా సాధికారత- రక్షణ విభాగంలో ఉయ్యూరుకు చెందిన ప్రజ్వల ఫౌండేషన్ సునీతా కృష్ణన్‌కు జీవిత కాల పురస్కారం లభించింది, దిశ- పోలిసింగ్‌లో రవాడ జయంతి,ఎస్‌వీవీ లక్ష్మీనారాయణ,రాయుడు సుబ్రహ్మణ్యం,హజత్రయ్య,పి.శ్రీనివాసులకు ఉమ్మడిగా అచివ్‌మెంట్ అవార్డు లభించింది. విద్యారంగంలో మదనపల్లి రిషివ్యాలీ విద్యాసంస్థకు,కావలి జవహర్ భారతీ విద్యాసంస్థకు జీవన సాఫ్యల పురస్కారాలు లభించాయి,వ్యక్తిత్వ వికాసం,ఆలోచనా విధానంలో బివి పట్టాబిరామ్‌కు జీవన సాఫ్యల పురస్కారం లభించింది.బ్యాంకింగ్ రంగంలో నంద్యాలకు చెందిన దస్తగిరి రెడ్డికి అచివ్‌మెంట్ అవార్డు లభించింది.మీడియారంగంలో సీనియర్ పాత్రికే యులు బండారు శ్రీనివాసరావు, సతీష్‌చందర్, మంగు రాజగోపాల్, ఎంఈవీ ప్రసాద్‌రెడ్డికి జీవనసాఫల్య పురస్కారాలు లభించాయి, వైద్యరం గంలో ఏఐజీకి చెందిన డాక్టర్ బి,నాగేశ్వరరెడ్డికి, భారత్‌బయోటిక్‌కు చెందిన డాక్టర్ కృష్ణా ఎల్లా,సుచిత్ర ఎల్లాలకు,శాంతా బయోటిక్‌కు చెందిన డాక్టర్ వర ప్రసాద్‌రెడ్డికి,.అపోలో ఆస్పత్రుల వ్యవస్థాపకుడు ప్రతాన్,సి,రెడ్డి, ఎల్విప్రసాద్ ఐ ఇన్‌స్టిట్యూటకు చెందిన గుళ్ళపల్లి నాగేశ్వరరావుకు జీవన సాఫ్యల పురస్కారాలు లభించాయి.లభించిన సమాచారాన్ని అనుసరించి జీవన సాఫ్యలతా అవార్డు గ్రహీతలకు జ్ఞాపికతో పాటుగా రూ.10లక్షలు, అచివ్‌మెంట్ అవార్డు గ్రహీతలకు రూ.అయిదు లక్షల నగదు అందజేస్తారు.

**SINGAM KUIL ORANGE FRIDAY**
DrawDate on:14/10/22

DAY - SINGAM SERIES Dr No:156
1st Prize Rs.100000/- 225976
2nd Prize Rs.7000/- 68540
3rd Prize Rs.3500/-
06984 20049 28445 29003 46557
53166 57798 58837 72383 86016
4th Prize Rs.200/-
0413 2458 3615 5862 5927 6739 7396
7954 8916 9660
5th Prize Rs.100/-
0241 0676 1762 1983 2835 3503 3600
5761 7203 7438
6th Prize Rs.50/-
0027 1546 2724 4223 5715 7415 9430
0189 1601 2730 4478 5959 7673 9463
0223 1683 2987 4559 6061 7702 9502
0346 1712 3153 4629 6183 7738 9624
0349 1932 3156 4704 6245 7802 9712
0617 1938 3198 4747 6477 7922 9718
0670 1945 3211 4812 6485 8109 9782
0756 2104 3282 4861 6569 8192 9842
0875 2170 3378 4921 6646 8273 9938
0909 2197 3422 4975 6923 8576 9945
1034 2277 3686 5276 7250 8649
1181 2399 3778 5386 7266 8655
1196 2481 4032 5397 7299 8994
1289 2626 4188 5667 7352 9137
1524 2651 4210 5704 7385 9360

DAY - KUIL SERIES Dr No:156
1st Prize Rs.100000/- 132724
2nd Prize Rs.7000/- 03560
3rd Prize Rs.3500/-
01238 06167 15425 20834 25172
25510 44802 56436 58702 59505
4th Prize Rs.200/-
0004 2924 3781 3947 4492 4865 6367
6533 9255 9437
5th Prize Rs.100/-
0829 1537 5331 5710 7906 8266 8473
8513 9144 9662
6th Prize Rs.50/-
0028 1451 3031 4358 5246 7262 9539
0031 1628 3053 4363 5281 7388 9566
0141 1656 3191 4408 5640 7586 9631
0266 1749 3226 4448 5681 7692 9650
0322 1820 3343 4503 6102 7827 9843
0592 2014 3362 4648 6232 7891 9856
0635 2022 3433 4721 6312 8022 9911
0877 2066 3503 4737 6376 8042 9936
0885 2108 3514 4758 6399 8094 9949
0928 2174 3694 4785 6530 8177
1060 2440 3845 4889 6568 8195
1263 2494 3848 4958 6848 8536
1431 2973 3949 4990 6869 8566
1436 3022 3974 5007 7066 8574

**ROSA DEER GOLD FRIDAY**
DrawDate on:14/10/22

DAY - ROSA SERIES Dr No:156
1st Prize Rs.100000/- 439109
2nd Prize Rs.7000/- 47788
3rd Prize Rs.3500/-
08445 14608 28709 35518 39207
42086 76262 84667 88870 97973
4th Prize Rs.200/-
0896 1063 2046 4003 4877 5917 6887
7990 8791 9486
5th Prize Rs.100/-
1363 2224 3135 3518 4886 5690 6477
7563 9775 9938
6th Prize Rs.50/-
0015 1891 3187 4767 6145 7719 9143
0438 1915 3303 4851 6190 7758 9220
0595 1993 3549 4887 6329 7807 9231
0642 2042 3576 5278 6616 7965 9278
0693 2049 3753 5295 6469 7975 9285
0729 2064 3851 5339 6711 8116 9331
0905 2096 3883 5340 6784 8137 9598
0958 2154 3989 5369 6885 8163 9807
1012 2349 4122 5775 6902 8280 9979
1048 2427 4127 5841 6996 8444 9988
1111 2559 4138 5919 7084 8461
1630 2730 4222 6044 7111 8720
1704 2902 4234 6079 7422 8747
1810 2965 4628 6128 7439 8851
1875 3183 4724 6132 7669 8885

DAY - DEER SERIES Dr No:156
1st Prize Rs.100000/- 549938
2nd Prize Rs.7000/- 53481
3rd Prize Rs.3500/-
20713 25938 28366 33229 42240
49382 56067 67941 87562 96722
4th Prize Rs.200/-
0442 0868 1308 2961 3226 3377 3671
5852 6997 9703
5th Prize Rs.100/-
0006 0209 0454 2601 3881 5198 6192
6674 7661 8126
6th Prize Rs.50/-
0090 1269 2952 4550 6354 7660 9037
0467 1389 3004 4700 6389 7747 9047
0473 1422 3024 4759 6413 7838 9254
0552 1555 3079 5066 6456 7982 9369
0617 1693 3156 5127 6465 8279 9413
0725 1734 3326 5425 6555 8312 9513
0727 1891 3429 5653 6642 8445 9707
0741 2049 3483 5810 6689 8452 9841
0957 2098 3872 5838 6974 8502 9864
0961 2154 4072 5850 7072 8508 9951
1021 2207 4313 5993 7078 8509
1116 2214 4338 6160 7159 8595
1175 2270 4435 6280 7253 8618
1195 2357 4479 6329 7439 8803
1230 2360 4489 6334 7503 8873

**THANGAM VAIRAM CHARM FRIDAY**
DrawDate on:14/10/22

DAY - THANGAM SERIES Dr No:156
1st Prize Rs.100000/- 878453
2nd Prize Rs.7000/- 97631
3rd Prize Rs.3500/-
04603 13500 20057 23070 23790
24902 43549 44035 78193 81480
4th Prize Rs.200/-
0859 1630 2409 3044 5025 6066 6798
7164 7690 9915
5th Prize Rs.100/-
0672 0809 1886 2470 2756 6475 7319
7376 7423 9357
6th Prize Rs.50/-
0087 1433 2697 4361 6304 7288 9029
0102 1436 2718 4629 6381 7333 9179
0192 1540 2768 4639 6609 7621 9200
0261 1591 2781 4650 6616 7718 9344
0293 1702 2814 4694 6642 7793 9442
0319 1748 2928 4698 6654 7828 9529
0419 1750 3073 4756 6702 7868 9794
0511 1800 3110 4866 6731 8083 9906
0660 1802 3222 5658 6858 8264 9920
0738 1865 3342 5702 6928 8613 9973
0827 2049 3406 5712 6948 8695
0869 2087 3652 5783 7049 8696
1006 2118 3938 5799 7081 8742
1084 2189 4007 5810 7196 8966
1297 2684 4275 6018 7204 9023

DAY - VAIRAM SERIES Dr No:15
1st Prize Rs.50000/- 974957
2nd Prize Rs.7000/- 27877
3rd Prize Rs.3500/-
41120 41292 45500 51481 59008
66521 68746 80237 86813 94218
4th Prize Rs.200/-
0101 0334 3188 5839 6723 6969 7671
8190 8374 9407
5th Prize Rs.100/-
0760 3587 3653 4064 4076 5268 5935
7153 8208 9543
6th Prize Rs.50/-
0078 2454 3818 5531 6642 7732 9170
0244 2479 3935 5538 6903 7776 9404
0536 2643 3957 5641 6954 7913 9500
0945 2657 4038 5800 7068 8046 9505
0988 2672 4189 5853 7089 8133 9549
1149 2674 4379 6013 7156 8293 9597
1249 2834 4411 6107 7289 8377 9673
1253 2963 4654 6175 7305 8563 9735
1260 2984 4702 6250 7353 8624 9895
1378 3049 4749 6252 7401 8749 9973
1408 3112 4789 6364 7470 8841
1547 3263 4891 6369 7568 8900
1985 3287 5061 6402 7679 8945
2181 3426 5437 6560 7723 9086
2368 3478 5527 6592 7728 9104

**NALLANERAM MANI CHARM FRIDAY**
DrawDate on:14/10/22

DAY - NALLANERAM SERIES Dr No:156
1st Prize Rs.50000/- 936688
2nd Prize Rs.7000/- 07885
3rd Prize Rs.3500/-
06914 09295 17880 18930 58537
63821 68086 73700 74134 81588
4th Prize Rs.200/-
3815 4069 6162 7192 8055 8713 8717
9844 9872 9957
5th Prize Rs.100/-
0091 1664 2138 2186 2529 4126 4388
4852 8201 9386
6th Prize Rs.50/-
0002 1708 3691 5415 7516 8572 9405
0154 1798 3805 5457 7561 8574 9456
0250 1871 3845 5761 7593 8614 9494
0361 1928 3974 6009 7595 8676 9547
0473 2095 4000 6129 7778 8812 9642
0629 2252 4169 6352 7796 8838 9700
0726 2516 4211 6516 7864 8896 9758
0923 2528 4255 6632 7898 8949 9836
0926 2664 4382 6926 8040 8988 9927
1205 2666 4527 6946 8054 8990 9931
1246 2753 4669 6952 8078 9120
1363 2896 5032 6983 8349 9211
1484 2901 5048 7120 8423 9273
1556 2985 5218 7319 8455 9316
1667 3390 5240 7502 8565 9334

DAY - MANI SERIES Dr No:15
1st Prize Rs.50000/- 132119
2nd Prize Rs.7000/- 78749
3rd Prize Rs.3500/-
12770 19802 27392 39699 56443
87813 92645 94744 95772 97753
4th Prize Rs.200/-
0280 0687 0931 3928 5895 6133 6373
7262 8249 8515
5th Prize Rs.100/-
1441 1594 3879 5229 6648 7057 7544
7715 8570 8658
6th Prize Rs.50/-
0019 2076 3242 4790 6697 7844 9034
0083 2138 3304 4946 6743 8037 9078
0267 2197 3354 5217 6833 8252 9175
0321 2495 3376 5406 6916 8276 9225
0467 2660 3466 5457 7012 8279 9450
0660 2676 3530 5504 7034 8343 9540
0677 2677 3604 5681 7038 8344 9548
0729 2724 3623 5971 7065 8421 9648
0791 2755 3697 6046 7075 8629 9882
0883 2783 3729 6051 7125 8649 9919
1284 2831 3770 6118 7233 8677
1789 2931 3844 6276 7376 8761
1801 3036 4518 6418 7488 8801
1906 3119 4665 6566 7530 8807
2015 3143 4769 6676 7772 8962

**KUMARAN VISHNU STORM FRIDAY**
DrawDate on:14/10/22

DAY - KUMARAN SERIES Dr No:156
1st Prize Rs.50000/- 425227
2nd Prize Rs.7000/- 37332
3rd Prize Rs.3500/-
17325 22993 39713 49731 66059
76709 77444 89744 96777 97580
4th Prize Rs.200/-
1122 1480 1688 2750 2858 4140 7387
8095 8315 9859
5th Prize Rs.100/-
0357 0586 2111 3229 4398 5082 5790
6995 9108 9614
6th Prize Rs.50/-
0015 1251 2312 3965 5474 7732 9153
0065 1256 2323 4044 5553 7739 9450
0092 1397 2440 4174 5631 7753 9478
0131 1409 2930 4222 5747 7775 9503
0414 1455 2934 4269 5776 7827 9520
0470 1566 3078 4326 5876 8261 9531
0494 1676 3183 4338 6056 8283 9598
0558 1785 3419 4362 6366 8312 9772
0802 1845 3478 4403 6615 8400 9908
0831 1947 3652 4642 6786 8667 9960
0930 1981 3654 4745 6825 8828
0962 2030 3688 4767 6943 8905
1017 2093 3722 4976 7100 8996
1040 2194 3759 5131 7293 9071
1249 2257 3919 5433 7408 9086

DAY - VISHNU SERIES Dr No:156
1st Prize Rs.50000/- 837106
2nd Prize Rs.7000/- 47707
3rd Prize Rs.3500/-
06661 07528 14574 14765 14782
28333 31375 34437 36934 92644
4th Prize Rs.200/-
0647 1089 1422 1523 2258 4870 5577
6704 7103 8244
5th Prize Rs.100/-
2563 3246 4060 4512 4916 5618 8214
8423 8594 8883
6th Prize Rs.50/-
0106 1946 3827 5403 6299 7668 9013
0184 2038 4100 5465 6368 7679 9120
0252 2054 4171 5531 6457 7748 9295
0561 2350 4448 5596 6875 7787 9350
0580 2361 4457 5606 6970 7848 9411
0609 2429 4466 5645 7033 7927 9491
0691 2531 4489 5779 7240 7928 9504
0726 2654 4492 5794 7280 8052 9562
0934 2674 4707 5816 7326 8192 9825
1114 2698 4873 5947 7456 8324 9890
1209 2736 4914 5997 7546 8497
1231 2999 5050 6092 7548 8590
1843 3423 5122 6095 7570 8602
1917 3654 5141 6115 7649 8684
1922 3819 5303 6179 7650 8995

**SWARNALAXMI LION DIAMOND FRIDAY**
DrawDate on:14/10/22

SWARNALAXMI SERIES Dr No:156
1st Prize Rs.50000/- 276236
2nd Prize Rs.7000/- 76779
3rd Prize Rs.3500/-
19649 21828 32341 32841 43234
54534 65611 76440 87427 98541
4th Prize Rs.200/-
0335 0519 1324 1539 3972 4901 5983
6045 9199 9552
5th Prize Rs.100/-
0862 2102 2941 3002 4162 4878 5025
7648 8426 9482
6th Prize Rs.50/-
0020 1390 2547 3749 6344 7973 9373
0067 1446 2715 3852 6405 8078 9382
0133 1754 2739 4314 6406 8117 9511
0181 1759 2792 4327 6491 8185 9563
0212 1841 2805 4528 6609 8216 9767
0277 2174 3099 4584 6692 8283 9863
0390 2257 3220 4812 6904 8297 9914
0460 2314 3365 5260 7129 8358 9978
0501 2319 3439 5477 7145 8728 9983
0543 2335 3448 5588 7234 9221 9999
0563 2344 3605 5769 7346 9229
0770 2433 3693 5789 7347 9272
1030 2472 3701 5819 7515 9285
1252 2494 3722 6294 7582 9320
1278 2503 3739 6328 7970 9351

DAY - LION SERIES Dr No:15
1st Prize Rs.50000/- 929602
2nd Prize Rs.7000/- 18648
3rd Prize Rs.3500/-
18365 29184 31381 42770 53709
64903 75687 86224 86576 97637
4th Prize Rs.200/-
0145 0258 0748 1346 1433 1456 3864
5804 8170 8705
5th Prize Rs.100/-
0597 1004 1141 3941 3975 4262 4569
6319 7487 9998
6th Prize Rs.50/-
0333 1228 2694 4122 6263 7920 8915
0337 1383 2725 4184 6522 7965 8965
0565 1526 2785 4439 6560 8130 9024
0649 1562 2847 4579 6625 8186 9254
0713 1739 2899 4729 7025 8282 9495
0742 1747 3117 4947 7175 8287 9504
0791 1880 3217 4959 7202 8288 9507
0876 1887 3266 4995 7242 8296 9628
0931 2056 3317 5150 7382 8342 9804
1025 2108 3320 5322 7408 8343 9854
1044 2225 3331 5488 7423 8515
1087 2339 3420 5761 7424 8626
1108 2421 3737 5950 7549 8710
1112 2438 3827 6150 7634 8733
1195 2450 3859 6232 7892 8867

## 'అనంత'లో రాహుల్


మడేనహళ్లి, లక్ష్మీపురం మీదుగా అనంతపురం జిల్లా హీరేహాల్‌లో ఆంధ్రప్రదేశ్‌లోకి ప్రవేశించింది. సుమారు ఏడు కిలోమీటర్లు నడిచి వచ్చిన రాహుల్ గాంధీ హీరేహాళ్ వద్ద ఏర్పాటు చేసిన బసలో కొద్ది సేపు విశ్రాంతి తీసుకున్నారు. ఆంధ్ర, కర్ణాటక సరిహద్దులో పార్టీ అధినాయకుడికి కాంగ్రెస్‌శ్రేణులు ఘనస్వాగతం పలికారు. పిసిసి అధ్యక్షులు సాకే శైలజానాథ్, మాజీ మంత్రి రఘువీరారెడ్డి, కాంగ్రెస్ అగ్రనేతలు కనుమూరి బాపిరాజు, తులసిరెడ్డి వంటి సీనియర్లు రాహుల్‌కి ఎదురు వెళ్లి స్వాగతం పలికారు. అనంతరం జాతీయ రహదారి పక్కన బస చేసిన రాహుల్ గాంధీ పార్టీ నాయకులతో రాష్ట్ర రాజకీయాలు, జాతీయ అంశాలపై చర్చించినట్లు ఆ పార్టీనేతలు చెబుతున్నారు. ఆంధ్రలో పార్టీ పరిస్థితి గురించి పార్టీపరంగా అనుసరించాల్సిన తీరుపై దిశ నిర్దేశం చేసినట్లు తెలిసింది, కాంగ్రెస్ సీనియర్ నేతలు జయరాం రమేష్, జెడి శీలం, డికె శివకుమార్ సహా కాంగ్రెస్ సీనియర్ నేతలు రాహుల్‌గాంధీ సమావేశంలో పాల్గొన్నారు. తిరిగి శుక్రవారం సాయంత్రం 4:30 గంటలకు తన పాదయాత్రను ప్రారంభించారు.డి.హీరేహాళ్ నుంచిప్రారంభమైనయాత్ర ఓబులాపురం గ్రామం, ఓబులాపురం చెక్ పోస్టుమీదుగా బళ్లారికి చేరుకుంది.పాదయాత్రకు ఆంధ్రప్రదేశ్ కర్ణాటక నుంచి ముఖ్యనేతలు,కార్యకర్తలు తరలివచ్చారు. పెద్ద ఎత్తున తరలివచ్చిన కాంగ్రెస్ పార్టీ నేతలు, కార్యకర్తలు పోలీసుల ఆంక్షలతో అధినేతను కలుసుకోలేకపోవడంతో కొందరు నిరాశకు గురయ్యారు. జడ్‌ప్లస్ కేటగిరి భద్రతకలిగిన వివిఐపి కావడంతో పోలీసులు పటిష్టమైన బందోబస్తు నిర్వహించారు. అనంతపురం ఎస్పీ పక్కీరప్ప కాగినెల్లి స్వయంగాయాత్ర భద్రతను పర్యవేక్షించారు. ఆంధ్రప్రదేశ్ నుంచి ఇద్దరు అడిషనల్ ఎస్పీ స్థాయి అధికారులు, నలుగురు డిఎస్పీలు, సుమారు 600 మంది పోలీసుబందోబస్తులో పాల్గొన్నారు. కాగా భారత్‌జోడో యాత్ర అధికారికంగా ఆంధ్ర ప్రదేశ్ లోకి ఈనెల 17న ప్రవేశించనుంది. కర్నూలు జిల్లా ఆలూరు నియోజకవర్గంలోకి పాదయాత్ర ప్రవేశించిన అనంతరం ఐదు రోజులపాటు ఆంధ్ర ప్రదేశ్‌లో భారత్ జోడో యాత్ర సాగనుంది. ఆలూరు నుంచి ఆధోని, ఎమ్మిగనూరు, మంత్రాలయం మీదుగా తిరిగి కర్ణాటకలో రాయచూరుకు పాదయాత్ర వెళ్ల నుంది. ఆంధ్ర ప్రదేశ్‌లో అధికారికంగా కొనసాగే పాదయాత్రలో కాంగ్రెస్ శ్రేణులు పెద్ద ఎత్తున పాల్గొంటారని అధినేత రాహుల్ గాంధీ పాదయాత్రతో పార్టీకి తిరిగి వైభవం వస్తుందని పార్టీ నేతలు ఆశిస్తున్నారు.



మహాసభలు ప్రారంభం సందర్భంగా విజయవాడ నగరంలో సీపీఐ నిర్వహించిన భారీ ప్రదర్శన

# మోడీ సర్కార్‌కు ఇక చరమగీతం!

టికంచుకోటగా ఉన్న విజయవాడ సుదీర్ఘకాలం తరువాత సిపిఐజెండాలతోను, బ్యానర్లు,ప్లకార్డులతో కూడిన ఈ ర్యాలీతో ముందుకు సాగుతుంటే నగరం ఎరుపెక్కి నట్లు కన్పించింది. ప్రజానాట్యమండలి కార్యకర్తలు ఈ ర్యాలీ నడుమఉద్యమ గీతాలు పాడుతూ ముందుకు సాగారు.పలు చోట్ల ప్రజానాట్య మండలి కళాకారులు సామాజికంశాలను వివరించే తక్కువ సమ యపు ప్రదర్శనలు చేసారు.సభా వేదిక సమీపంలో పార్టీ జెండాను ఆవిష్కరించిన అనంతరం వేదికపై పార్టీకి చెందిన నాయకులు ఆశీన్నులయ్యారు.అమరవీరులకు జోహర్లు సమర్పించారు.వేదికను అలంక రించిన సీపీఐ జాతీయ కార్యదర్శులు సురవరం ప్రతాప్‌రెడ్డి,డాక్టర్ కె,నారాయణ,ఏఐటీయుసీ జాతీయ ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణ, తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి చాడ వెంకటరెడ్డి,సభకు సంఘీభావంగా వచ్చిన వామపక్ష నాయకులు దేశ సమగ్ర,భద్రత, ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించేందుకు సంఘటితంగా ఉంటామని ప్రతిన చేస్తూ చేయి,చేయి కలిపి సభికులకు అభివాదం చేసారు.సభలో సీపీఐ ప్రధాన కార్య దర్శి డి,రాజా ప్రసంగిస్తూ ప్రధాన నరేంద్రమోడీ రైతాంగ వ్యతిరేక చర్యలతోను,పేదల అణచివేత విధా నాలతో వ్యవహరిస్తున్నారన్నారు. దేశంలోని లభాదాయకమైన ప్రతి వ్యవస్థను ప్రైవేటీకరణ చేసేందుకు కుట్రలు సాగిస్తున్నారు.ఈ విధానాలకు వ్యతిరేకంగా భావస్వారూప్యం కలిగిన రాజకీయ పార్టీలు, వామపక్ష ప్రజాతంత్ర పార్టీలతో కలిసి ఐక్యంగా పోరాడతామన్నారు. బిజెపిని గద్దెదించడంలో ప్రాంతీయ పార్టీలు ప్రధాన భూమిక పోషించాలన్నారు. దేశ రాజకీయాలను మార్చడం,బిజెపికి ప్రత్యామ్నాయం చూపడమే ప్రధాన అజెండాగా మహా సభలో చర్చించనున్నట్లు పేర్కొన్నారు. మోడీ దేశాన్ని విచ్ఛిన్నం చేస్తూ, బహుళజాతి కంపెనీలకు ఊడిగం చేస్తున్నారని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం అన్ని రంగాల్లో విఫలమైందన్నారు. మోడీ ప్రజా వ్యతిరేక విధానాలను గమనించి బలీయమైన ప్రాంతీయులు ఎందుకు బిజెపి చేతిలో కీలు బొమ్మలుగా మారాయో ఆలోచించుకోవాలన్నారు. అన్ని ప్రాంతీయ పార్టీలు ఏకతాటిపైకి వచ్చి బిజెపిని గద్దెదించడంలో భాగస్వాములు కావాలన్నారు. కొత్తగా పార్టీలు పెట్టుకునే హక్కు అందరికీ ఉందని, భార తీయ రాష్ట్రసమితి పార్టీ విధివిధానాలను పరిశీలిస్తున్నామని ఒక ప్రశ్నకు జవాబుగా చెప్పారు. సిపిఐ జాతీయ కార్యదర్శి సురవరం సుధాకరరెడ్డి మాట్లాడుతూ లౌకికవాద, ప్రజా తంత్ర విధానాలకు అనుకూల రీతిలో స్థిరమైన వైఖరితో పోరు సాగిస్తున్న పార్టీ సీపిఐ అన్నారు. వామపక్షాలు ఎన్నడు పెట్టుబడిదారి,బహుళజాతి సంస్థలకు అనుకూలరీతిలో వ్యవహరించలేదన్నారు. సీపిఐ మరో జాతీయ కార్యదర్శి డాక్టర్ కె.నారాయణ మాట్లాడుతూ మోడీద్వారానే రాజ్యాంగాన్ని ప్రమాదం పొంచి ఉందన్నారు.దేశంలో ఆర్ఎస్ఎస్ భావాలను అమలు చేయాలనే కుట్ర జరుగుతుందన్నారు. బీజేపీకి వ్యతిరేకంగా పనిచేసేవారందరితో చర్చలు జరుపుతున్నామన్నారు. వాళ్ళతోనే సహవాసం చేస్తామన్నారు. భూదందాలు.మైన్స్,లిక్కర్, మాఫియాలను పెంచి పోషిస్తున్న ప్రభుత్వాలపై పోరాటం చేస్తామన్నారు.బిజెపికి వ్యతిరేకంగా విజయవాడ వేదికగా కూటమి ఏర్పాటు చేస్తామన్నారు.ఈ సభల్లో ప్రజానాట్యమండలి కళాకారుల ప్రదర్శనలు ఆలోచింపచేసాయి. అన్ని రాష్ట్రాల నుంచి, వివిధ దేశాలను ఈసభలకు ప్రతినిధులు హాజరయ్యారు,అయితే వర్షకారణంగాను,విద్యుత్తు షార్ట్ సర్క్యూట్ సమస్యతో సీపీఐ తొలిరోజు బహిరంగ సభను అర్ధాంతరంగానే నిలిపివేసారు.



### కరోనా సమాచారం

**ప్రపంచంలో**
మొత్తం బాధితులు 62.90 కోట్లు
మరణాలు-65.58 లక్షలు

**దేశంలో**
తాజా కేసులు - 2675
మరణాలు - 7

**తెలంగాణలో**
తాజా కేసులు- 87
మృతులు -0

# నవంబరు 12న హిమాచల్ ఎన్నికలు

మాత్రమే ఎన్నికల షెడ్యూలు ప్రకటించి ప్రధానిమోడీ, హోంమంత్రి అమిత్‌షాల స్వరాష్ట్రం అయిన గుజరాత్‌లో ఎన్నికల షెడ్యూలును ప్రకటించకపోవడంపై విపక్షాలనుంచి విమర్శలు వెల్లువెత్తాయి. ఇదిలా ఉంటే రాజీవ్‌కుమార్ మాత్రం రెండు రాష్ట్రాల అసెంబ్లీల కాలపరిమితి ముగింపు తేదీలు వేరు వేరుగా ఉన్నందువల్లనే గుజరాత్‌పై నిర్ణయం తీసుకోలేదని ప్రకటించారు. హిమాచల్‌ప్రదేశ్ అసెంబ్లీలో 68స్థానాలు ఉంటే 35స్థానాలతో ఉన్న పార్టీ మెజార్టీ సాధించినట్లే. ఈ అసెంబ్లీ కాలపరిమితి జనవరి 8వ తేదీతో ముగుస్తుంది. ఇక గుజరాత్ అసెంబ్లీ కాలపరిమితి వాస్తవానికి ఫిబ్రవరి 18వ తేదీ వరకూ గడువు ఉంది. ఈ కాలపరిమితి ఆరేళ్లలోపు ఉంటే రెండింటికీ కలిపి ఎన్నికలు నిర్వహిస్తారు. లేనిపక్షంలో ఒక్క రాష్ట్రానికి మాత్రమే ఎన్నికలు నిర్వహించాల్సి ఉంటుందని ఎన్నికల కమిషనర్ తెలిపారు. ఈ రెండురాష్ట్రాల అసెంబ్లీ కాలపరిమితి ముగింపుమధ్య 40 రోజుల వ్యవధి ఉంది. అందువల్లనే కేవలం హిమాచల్‌ప్రదేశ్ అసెంబ్లీకి మాత్రమే షెడ్యూలు విడుదల చేసారు. కనీసం 30 రోజుల గ్యాప్ ఉంటే ఎలాంటి ప్రభావం ఉండదని కుమార్ తెలిపారు. నిబంధనలు ఉల్లంఘన జరిగిందన్న విమ ర్శలను ఆయన కొట్టివేసారు. మంచు కురిసే కాలం వచ్చేలోపే ఎన్నికలు నిర్వహించాలని అందువల్లనే హిమాచల్‌ప్రదేశ్ ఎన్నికలకు వాతావరణం కూడా లింక్ అయి ఉందన్నారు. రెండురాష్ట్రాలకు ఎన్నికలు నిర్వహణ అనేది వేరువేరుగా నిర్వహించడం అనేది రెండోసారి అని తెలుస్తోంది. గతంలో 2017లో ఎన్నికల సంఘం రెండింటికీ విభిజించడంపట్ల విమర్శలు ఎదుర్కొంది. స్వరాష్ట్రం అయిన గుజరాత్‌కు ప్రధానిమోడీ వరాలు కురిపించేందుకు వెసులుబాటు కల్పించారని ఎన్నికల సంఘంపై విమర్శలు వెల్లువెత్తాయి. అయినాకూడా ముఖ్య ఎన్నికల కమిషనర్ ఎకెజోతి జాప్యం సమర్థించుకున్నారు. వరదలు, వర్షాలు, ప్రకృతివైపరీత్యాలకారణంగా రాష్ట్రం ఎక్కువరోజులు ఎన్నికల నియమావళి పరిధిలో ఉంచలేమి అందువల్లనే ఎన్నికలు నిర్వహిస్తున్నట్లు ఆయన ప్రకటించారు. ఈసారి అయితే నియమావళి తేదీల్లో భారీ తేడా కనిపిస్తోంది. అందువల్లనే ఒక్కరాష్ట్రానికి మాత్రమే ఎన్నికలు నిర్వహించేందుకు సంఘం ముందుకువచ్చింది. అలాగే ప్రభుత్వాలు కూడా 70రోజులకుముందు ప్రభుత్వపరంగా హామీలు గుప్పించేందుకు వీలుకలుగుతోంది. హిమాచల్‌ప్రదేశ్‌లో నెలరోజులపాటు పోలింగ్, ఓట్లలెక్కింపుమధ్య వ్యవధి ఉండటంపైనా విమర్శలు వచ్చాయి. గుజరాత్ అసెంబ్లీ ఎన్నికలపై ప్రభావం పడకుండా ఉండేందుకే ఈ వ్యవధిని పెంచినట్లు విపక్షాలుపేర్కొంటున్నాయి. హిమాచల్ ప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల్లో ఇప్పటివరకూ బిజెపి 44 స్థానాలు గెలిచింది. కాంగ్రెస్ పార్టీ 21, స్వతంత్రులు ఇద్దరు, సిపిఎం ఒకస్థానం గెలుచుకుంది. బిజెపికి 48.79 శాతం ఓట్లు లభించాయి. కాంగ్రెస్ పార్టీ 41.68 శాతం స్వతంత్రులు 6.34శాతంగా ఉన్నాయి. ఈసారి అరవింద్‌కేజ్రీవాల్ ఆమ్ ఆద్మీపార్టీ విజృంభిస్తోంది. అందువల్ల ఈ సారి హిమలయాల రాష్ట్రంలో ముక్కోణపు పోటీ తప్పదన్న భావన ఎదురవుతోంది. హిమాచల్ ప్రదేశ్ పంజాబ్‌కు సరిహద్దుల్లోనే ఉంది. 55లక్షలమంది అర్హతకలిగిన ఓటర్లు ఉన్నారు. 1.86 లక్షలమంది మొదటిసారి ఓటర్లుగా నమోదయినవారున్నారు. 1.22 లక్షలమంది 80ఏళ్లకుపైబడినవారుంటే 100 ఏళ్లకుపైబడిన వారు 1100మందికిపైగా ఉన్నారు. ఎన్నికల నోటిఫికేషన్ ఈనెల 18వ తేదీ విడుదలవుతుంది. నామినేషన్లకు చివరితేదీ ఈనెల 25కాగాపరిశీలన 27వ తేదీ చేస్తారు. నామినేషన్ల ఉపసంహరణకు చివరితేదీ ఈనెల 29 కాగా పోలింగ్‌జరిగే తేదీ వచ్చేనెల 12వ తేదీకాగా ఓట్లలెక్కింపు డిసెంబరు 8వ తేదీ జరుగుతుందని ఎన్నికల సంఘం ప్రకటించింది. హిమాచల్ ఓటర్లకోసం నోయువర్ కాండిడేట్ యాప్‌ను వెలుగులోకి తెచ్చారు. ఈ యాప్‌లో అభ్యర్థుల ఆస్థులు, అప్పులు, క్రిమినల్ రికార్డులు, ఆతడు, లేదా ఆమెకు సంబంధించిన పూర్తి సమాచారం ఓటర్లు తెలుసుకోవచ్చని సిఇసి రాజీవ్‌కుమార్ తెలిపారు. 80ఏళ్లుపైబడినవారికి వికలాంగులు, కొవిడ్‌రోగులకు పోస్టల్ బ్యాలెట్లను అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. మొత్తం ఎన్నికల ప్రక్రియను విడియో చిత్రీకరణచేస్తామని రాజీవ్ కుమార్ తెలిపారు.మహిళా పోలింగ్‌కేంద్రాల్లో కేవలం మహిళలే ఉంటారని, భద్రతా సిబ్బందికూడా మహిళలేఉంటారని తెలిపారు. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో పూర్తిగా మహిళలతోనే నిర్వహించే పోలింగ్‌కేంద్రం ఒక్కొక్కటి ఏర్పాటుచేస్తున్నట్లు తెలిపారు. ఓటింగ్ తక్కువగా ఉన్న పోలింగ్‌కేంద్రాలను తాముగుర్తించామని ఓటర్లనుచైతన్యపరిచి పోలింగ్‌కేంద్రాలకువచ్చేవిధంగా చర్యలు చేపట్టినట్లు తెలిపారు.

## మాజీ ప్రొఫెసర్ సాయిబాబా నిర్దోషి

మోపారు. చట్టవ్యతిరేక కార్యకలాపాల నిరోధక చట్టం(యుఎపిఎ)తోపాటు ఐపిసికింద వారిపై కేసులు నమోదయ్యాయి.2017 మార్చిలో వారందరికీ జీవిత ఖైదు విధిస్తూ గడ్చిరోలీలోని సెషన్స్ కోర్టు తీర్పుఇచ్చింది. జీవితఖైదును సవాల్ చేస్తూ సాయిబాబాతోపాటు మిగతావారంతా బాంబే హైకోర్టులో పిటిషన్లు దాఖలు చేశారు. వారి పిటిషన్లపై జస్టిస్ రోహిత్ దియో, జస్టిస్ అనిల్ పన్సారేలతో కూడిన నాగ్‌పూర్ బెంచ్ విచారణ జరిపి శుక్రవారం తీర్పు వెల్లడించింది. 2014లో సాయిబాబా అరెస్ట్ తర్వాత ఆయణ్ని ఢిల్లీ యూనివర్సిటీ ఉద్యోగం నుంచి సస్పెండ్ చేసింది. గతేడాది పూర్తిగా విధుల నుంచి తొలగించింది. ఇప్పుడు ఆయన నిర్దోషి అని హైకోర్టు తేల్చి నందున తిరిగి విధుల్లోకి తీసుకుంటారా? లేదా? అన్నది తేలాల్సి ఉంది. సాయిబాబా 90 శాతం శారీరక వైకల్యంతో కొంతకాలంగా వీల్ చైర్‌కే పరిమితమయ్యారు.

## కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ నేత దాదాగాంధీకి గుండెపోటు

### బళ్లారిలో చికిత్స



**అనంతపురం, అక్టోబరు 14 ప్రభాతవార్త బ్యూరో:** కాంగ్రెస్ అధినేత రాహుల్ గాంధీ చేపట్టిన భారత్‌జోడో యాత్రలో శుక్రవారం అనంతపురం జిల్లాలో అపశృతి చోటు చేసుకుంది. యాత్రలో పాల్గొన్న ఏపి మైనార్టీ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు దాదాగాంధీ గుండెపోటుకు గురయ్యాడు. ఉదయం నుంచి పిసిసి అధ్యక్షుడు సాకే శైలజానాథ్, జిల్లా అధ్యక్షుడు ప్రతాప్‌రెడ్డి, ఆ పార్టీ నేతలతో కలిసి యాత్రలో పాల్గొన్న దాదా గాంధీకి ఉన్న ఫలంగా చాతిలో నొప్పి రావడం ఇబ్బందికర పరిస్థితి ఏర్పడింది. దాదాగాంధీ పరిస్థితిని గమనించిన ప్రతాప్‌రెడ్డి హుటాహుటిన బళ్లారిలోని ఆసుపత్రికి తీసుకెళ్లారు. ప్రస్తుతం దాదా గాంధీ ఆసుపత్రిలో వైద్యుల పర్య వేక్షణలో చికిత్స పొందుతున్నారు.

### వారం - వర్జ్యం

15-10-2022 శనివారం
శ్రీ శుభకృత్ నామ సంవత్సరం, దక్షిణాయనం
ఆశ్వయుజ మాసం, కృష్ణ పక్షం, కార్తి చిత్ర
షష్ఠి తె.05-02; మృగశిర రా.10-49
వర్జ్యం లేదు
రా.కా.ఉ.9-00-10.30 వ
యమగండం మ.1-30 ల 3-00 వ
దుర్ముహూర్తం ఉ.6-00 ల 7-36 వ

### వార్తాఫలం

**మేషం:** శారీరక, మానసిక అలసటకు లోనవుతారు. దేశాంతర ప్రయాణ సూచనలు.

**వృషభం:** కీర్తి ప్రతిష్ఠలు లభిస్తాయి. విద్యార్థులకు శుభ యోగం. ధన వృద్ధి.

**మిథునం:** సాహితీ సభలు, సమావేశాలకు హాజరవుతారు. వృధా ఖర్చులుంటాయి.

**కర్కాటకం:** వృత్తి వ్యాపారస్తులకు బాగుంటుంది.ఉద్యోగులకు పదోన్నతి లభిస్తుంది.

**సింహం:** సాహితీ మిత్రులను కలుసుకుంటారు. విందు-వినోదాల్లో పాల్గొంటారు.

**కన్య:** సంతానాభివృద్ధి గురించి ఆలోచిస్తారు. తీర్థ యాత్రలు చేస్తారు.

**తుల:** శత్రువులు మిత్రులవుతారు. బాల్య మిత్రులను కలుసుకుంటారు. గృహ యోగం.

**వృశ్చికం:** ఖర్చులు అధికం. పెట్టుబడులు వాయిదా వేయడం మంచిది.

**ధనుస్సు:** స్థిరాస్తులు అమ్మకం. స్త్రీలకు ఆరోగ్య సమస్యలుంటాయి.

**మకరం:** ధర్మ రక్షణకై పాటుపడతారు. రుణాలు తీర్చడంలో ఇబ్బందులుంటాయి.

**కుంభం:** దీర్ఘకాలిక సమస్యలకు పరిష్కారం లభిస్తుంది. వాహన యోగం.

**మీనం:** స్త్రీలకు శుభ యోగం.విదేశాల్లో వున్న ఆత్మీయుల నుండి శుభ వార్తలు వింటారు.

- పాలకుర్తి సంతోష్ శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

# అభివృద్ధి అడుగుల వైపు అద్దేపల్లి కళాశాలను నడిపిస్తాం : మంత్రి కారుమూరి



**నరసాపురం- ప్రభాతవార్త :** ఎన్నో త్యాగాలకు ప్రతీకగా నిలిచి ఆనాడు విద్యను అందరికి అందించాలనే సమున్నత యోచనతో ఆరంభించిన అద్దేపల్లి సత్యనారాయణమూర్తి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎంతో మందిని జాతికి అందించి విద్యారంగంలో ఎనలేని సేవ చేసిందని ఇకముందు కూడా అభివృద్ధి వైపు అడుగులు వేసేలా కళాశాలకు అన్ని విధాలా సహకరిస్తామని రాష్ట్ర పౌరసరఫరాల శాఖామంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావు అన్నారు. శుక్రవారం పాలకొల్లు అద్దేపల్లి సత్యనారాయణమూర్తి కళాశాల స్వర్ణోత్సవ సభలో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యకు ఎంతో ప్రాధాన్యతిస్తూ అనేక పధకాల ద్వారా నాటి విద్యారంగ విధానాలకు భవనాలకు మార్పులు తెస్తూ అత్యంత అధునాతనమైన విద్యా వ్యవస్థ వైపు నడిపిస్తోందని ఇందుకు నాడు-నేడు చక్కని ఉదాహరణని మంత్రి చెప్పారు. ఏ సమాజమైనా విద్య ద్వారానే అభివృద్ధి జరగాలన్నారు. అందుకే ముఖ్యమంత్రి పిల్లలకు మంచి విద్యను అందించేందుకు అమ్మఒడి నుండి విద్యా కానుక వరకు పలు పధకాలను అమలులోకి తెచ్చారన్నారు. ఫీజు రియంబర్స్ మెంట్, స్కాలర్‌షిప్‌లు, విదేశీ ఉన్నత విద్య వంటి కార్యక్రమాలను అమలుచేసి ఎంతో మంది విద్యార్థులకు చేయూతనివ్వడం జరిగిందన్నారు. పాఠశాల పూర్వ విద్యార్థులు, దాతలు ముందుకు వచ్చి అభివృద్ధి చేయడం ఎంతో అభినందించతగ్గ విషయమని దీనిని ప్రతి ఒక్కరు ఆదర్శంగా తీసుకోవాలన్నారు. జూనియర్ కళాశాల డిగ్రీ కళాశాలకు పెండింగ్‌లోవున్న పనులను నాడు-నేడు ద్వారా పూర్తి చేసేలా రాష్ట్ర విద్యాశాఖామంత్రి బొత్సా సత్యనారాయణను కోరగలమన్నారు. ప్రముఖ సినీ దర్శకుడు కోడి రామకృష్ణ కాంస్య విగ్రహం ఏర్పాటుకు కృషిచేస్తామన్నారు.

ఈ సందర్భంగా మంత్రిని పూర్వ విద్యార్థులు ఘనంగా సత్కరించారు. క్షత్రియ కార్పొరేషన్ చైర్మన్ పాతపాడు సర్రాజు,

ఎంబిసి చైర్మన్ పెంద్ర వీరన్న, ఎస్సీ కమీషన్ సభ్యులు చెల్లెం ఆనంద ప్రకాష్, మాజీ ఎమ్మెల్సీ మేకా శేషుబాబు, మాజీ డిసిఎంఎస్ చైర్మన్ యడ్ల తాతాజి, వి.కె మల్లేశ్వర రావు, గజల్స్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఒంగోలులో ఘోర రోడ్డు ప్రమాదం - లారీని కారు ఢీ కొట్టిన సంఘటన ముగ్గురు వ్యక్తులు మృతి

**ఒంగోలు క్రైమ్, అక్టోబరు 14, ప్రభాతవార్త** ఒంగోలు సమీపంలోని జాతీయ రహదారి వద్ద గల రైస్ఇంజనీరింగ్ కాలేజీ వద్ద శుక్రవారం తెల్లవారుజామున ఎన్‌హెచ్-16లో నెల్లూరు వైపు నుండి వస్తున్న లారీని అదే రోడ్డులో వెనుకవైపు నుండి కారులో వస్తున్న గుమ్మడి పవన్‌కుమార్(40) నిద్రమత్తులో వెనుకనుంచి లారీని ఢీ కొట్టడంతో సంఘటన స్థలంలో ముగ్గురు వ్యక్తులు మరణించారు. వీరు ఒంగోలుకు చెందిన గుమ్మడి పవన్‌కుమార్(40), సింగనమల శ్రీను(44), పరమేష్(42)లుగా పోలీసులు గుర్తించారు. వీరు థాయిలెండ్‌లో హోటల్ వ్యాపారం చేసే ఆలోచనలో 15రోజుల క్రితం థాయిలెండ్ దేశానికి వెళ్ళడం జరిగింది. 13వ తేదీ రాత్రి చెన్నై ఎయిర్‌ఫోర్ట్‌లో దిగి ఒంగోలు వస్తుండగా ఈ ప్రమాదం చోటు చేసుకుంది. సంఘటన స ్థలంలో ఈ ముగ్గురు విగత జీవులుగా పడిఉన్నారు. ఒంగోలు డీఎస్పీ యు.నాగరాజు, తాలూకా సీఐ శ్రీనివాసరెడ్డిలు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మృతదేహాలను ఒంగోలు రిమ్స్‌కు తరలించారు.

## పాలనా రాజధానిగా విశాఖ అత్యుత్తమ ఎంపిక చరిత్ర చెబుతోంది అదే..

### జెసి సభ్యుడు, చరిత్ర ప్రొఫెసర్ ఎయూ కొల్లూరి సూర్యానారాయణ

**విశాఖపట్నం (అల్లిపురం), అక్టోబర్ 14, ప్రభాతవార్త:** పూర్వం నుంచి దేశంలో ఒక ముఖ్యమైన నగరం భౌగోళిక పరిస్థితులు చాలా అనుకూలతల నేపథ్యంలో ఈ నగరాన్ని పరిపాలనా రాజధానిగా ఎంపిక చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని జేఏసీ సభ్యులు, చరిత్ర ప్రొఫెసర్ ఏయూ కొల్లూరి సూర్యానారాయణ ఒక ప్రకటనలో తెలిపారు. విశాఖ భౌగోళికంగా కోస్తాంధ్ర (పురాతన కళింగ ఆంధ్రా)లో ఉన్నప్పటికి ఆనాటి నుంచి దీనికున్న ప్రాధాన్యతా రీత్యా రాజకీయా ఆర్థిక మత సాంస్కృతిక రంగాల్లో ప్రసిద్ధి చెందింది. ఇక్కడి భౌగోళిక, పర్యావరణ పరిస్థితులు కూడా ఓ వ్యూహాత్మక కేంద్రంగా మారేందుకు దోహదం చేశాయి. విశాఖ నగరం పూర్వం నుంచి నేటి వరకు శాతవాహన మధర విష్ణుకుండినులు, సాలంకాయన, వేంగి చాళుక్య, గంగ, రెడ్డి, రాయ, కుతబ్‌షాహిలతోపాటు వలస శక్తుల పాలనకు సాక్ష్యంగా నిలిచింది. కొన్ని డజన్ల కొద్దీ బౌద్ధ జైన కేంద్రాలు క్రీ.పూ 2వ శతాబ్ద నాటివి విశాఖపట్నం, దాని చుట్టుపక్కల ప్రాంతాల్లో నెలవై ఉన్నాయి. పట్టణ అంటే జలరవాణాతో అనుసంధానించే వాణిజ్య కేంద్రం అని చాళుక్యల దేవుడైన విస్థేశ్వర (కార్తీకేయ) పేరు మీదుగా ఈ నగరం పేరు విశాఖపట్నంగా మారినట్లు 12 శతాబ్దనికి చెందిన శాసనాల్లో కనిపిస్తోంది విశాఖ నగరానికి ఆనాటి నుంచే విదేశాలతో వాణిజ్య సంబంధాలున్నట్లు చరిత్ర చెబుతోంది. ఆధునికయుగంలో విశాఖ ప్రాంతం అనేకాంశాల్లో ఓ టార్చ బేరర్‌గా నిలిచింది.

## సామాజిక సేవారంగంలో హసీం బేగ్‌కు అరుదైన పురస్కారం

**విజయవాడ,అక్టోబరు 10,ప్రభాతవార్త:**సామాజిక సేవారంగంలో విశిష్టసేవలు అందిస్తున్న మచిలీపట్టణం వాసి హసీంబేగ్‌కు అరుదైన గౌరవం లభించింది.ఒక ఆధ్యాత్మిక విశ్వవిద్యాలయం ఆయనకు వార్షికంగా ఆయా రంగాల్లో అందించే గౌరవ డాక్టరేట్ పురస్కారాన్ని అందించింది.ఈ విషయాన్ని హసీం బేగ్ శుక్రవారం ఇక్కడ విలేకరులకు వివరించారు.సామాజిక సేవా రంగాల్లో హసీం బేగ్ సుదీర్ఘకాలం నుంచి పనిచేస్తున్నారు.అనాథలకు,వృద్దులకు,వికలాంగులక ు.పేద విద్యార్దులకు ఆయన అండగా ఉంటున్నారు.ఇటీవల కేరళలో తాను ఆధ్యాత్మిక విశ్వవిద్యాలయం నిర్వహించిన కార్యక్రమంలో ఆ యూనివర్శిటీ దేశీయ ప్రతినిధి గిరీశం వకోలి, హెల్త్ సెంటర్లు నిర్వహణలో వరల్డ్ రికార్డు సాధించిన డాక్టర్ అంజలి జోషిలు ఈ పురస్కారాన్ని తనకు అందించినట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్,మల్లారెడ్డి యూనివర్సిటీ వైస్ ఛాన్సిలర్ డాక్టర్ విఎస్‌కె రెడ్డి,సినిమా డైరెక్టర్ జాగర్లపూడి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నట్లు తెలిపారు.



## రాజమండ్రి బ్రిడ్జి తాత్కాలికంగా మూసివేత

- రోడ్ కం రైల్వే వంతెనకు అత్యవసర మరమ్మతులు!
- రహదారుల శాఖ, రైల్వే శాఖల ఆధ్వర్యంలో పనులు

**రాజమహేంద్రవరం, అక్టోబర్ 14, ప్రభాతవార్త బ్యూరో:** జిల్లాలోని గోదావరి నది అందాలను తిలకించేందుకు ప్రధాన రహదారి మార్గం రోడ్ కం రైల్వే వంతెన. అయితే ఈ వంతెన మరమ్మతులతో స్టాఫ్ గేర్ పడింది. ఈ రైల్వే బ్రిడ్జి అత్యవసర మరమ్మతుల నిమిత్తం నేటి నుంచి వారం రోజుల పాటు మూసి వెయ్యడం జరుగుతుందని తూర్పుగోదావరి జిల్లా కలెక్టర్ కె.మాధవీలత వివరించారు. శుక్రవారం స్థానిక ఎంపి మార్గాని భరత్‌రామ్ ఎస్టేట్‌లో నిర ్వహించిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ హాజరయ్యారు. అనంతరం పాత్రికేయులతో సంభాషించారు. జిల్లా కలెక్టర్ డాక్టర్ కె.మాధవీలత మాట్లాడుతూ గోదావరి రోడ్ కం రైలే ్వ వంతెన అత్యవసర మరమ్మతుల కోసం గత నెలలో రాష్ట్ర ప్రభుత్వానికి నివేదిక అందించడం జరిగిందని వివరించారు.

ఇటీవల కురిసిన భారీ వర్షాల వల్ల రోడ్ కం రైల్వే వంతెనపై నీరు నిలిచిపోవడం, తదితర కారణాల వల్ల కొన్ని చోట్ల రెయిలింగ్ ్స పడిపోయి ఉన్నాయని తెలిపారు. రోడ్ కం రైలే ్వ బ్రిడ్జిపై ప్రయాణించే ప్రయాణికులు తరచుగా ఆగి సెల్ఫీలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఈ వంతెనపై ఉన్న నడక దారీ కూడా దెబ్బతినడంతో ప్రస్తుతం తాత్కాలికంగా రెయిలింగ్ మరమ్మతులు చేపట్టేందుకు బ్రిడ్జిపై వాహన రాకపోకలు నిషేధించామన్నారు. పూర్తి స్థాయిలో మరమ్మతులు చేపట్టేందుకు ఇప్పటికే రైలే ్వ శాఖ ప్రభుత్వానికి ప్రతిపాదనలు కూడా పంపిందన్నారు. ఈ మేరకు స్థానిక ఎంపి మార్గాని భరత్‌రామ్‌తో పాటు రోడ్ కం రైల్వే వంతెన పూర్తి స్థాయి మరమ్మతుల కోసం ప్రభుత్వంతో సంప్రదిసు_ున్నామని కలెక్టర్ తెలిపారు. ప్రజలు సహకరించి మరమ్మతులు పూర్తి అయ్యే వరకూ పోలీసు అధికారులు సూచించే ప్రత్యాన్మయ మార్గాల్లో ప్రయాణికులంతా ప్రయాణించాలని కోరారు.



కుమ్మరికుంట్ల తండాలో డయాలసిస్ రోగులకు రూ.10వేలు చెక్కులను అందచేస్తున్న (చిన్ని)

## కేశినేని ఫౌండేషన్ సేవకు ప్రతిరూపం: టిడిపి

**ఎ కొండూరు, అక్టోబరు 14, ప్రభాతువార్త" :** తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు, మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు శత జయంతి ఉత్సవాలను పురస్కరించుకుని టిడిపి అధినేత, మాజీ సిఎం చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు ఐసిఎంఆర్ రీసెర్చ్ సెంటర్ ఏర్పాటు చేసి ఎన్‌టిఆర్ జిల్లా ఎ కొండూరు మండలంలోని కిడ్నీ బాధితుల సమస్యకు పరిష్కారం చేయనున్నట్లు కేశినేని ఫౌండేషన్ మేనేజింగ్ ట్రస్టీ (విజయవాడ) కేశినేని శివనాథ్ (చిన్ని) అన్నారు. మండలంలోని రామచంద్రపురం, లక్ష్మీపురం, చీమలపాడు, కృష్ణారావుపాలెం, దీప్లానగర్, చైతన్యనగర్, రేపూడి తండా, కుమ్మరికుంట్ల తండా, గొల్లమందల కంభంపాడు, అట్లప్రగడ, కోడూరు, మత్రియాతండా, పోలిశెట్టిపాడు, గోపాలపురం గ్రామాల్లో శివనాథ్ (చిన్ని) శుక్రవారం విస్తృతంగా పర్యటించి కిడ్నీ డయాలసిస్ 26మంది డయాలసిస్ బాధితులకు ఒక్కొక్కరికి రూ.10వేల చొప్పున రూ.2.6లక్షల ఆర్థిక సాయాన్ని అందించి ధైర ్యంగా ఉండాలని కోరారు. 190 మంది కిడ్నీ రోగులకు 3 నెలలకు సరిపడ మందులు అందచేసే ప్రక్రియను పార్టీ శ్రేణులతో సంప్రదించి 15 రోజుల్లో నిర్ణయం తీసుకొని ఆదుకుంటామని తెలిపారు. తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో కేశినేని ఫౌండేషన్ గంపలగూడెం మండలంలో ఉచిత మెడికల్ క్యాంప్ నిర్వహించి రోగులకు సాయం అందించినట్లు, అలాగే ఎ కొండూరు మండలంలో కిడ్నీ డయాలసిస్ పేషెంట్లను ఆదుకుంటామని ప్రెస్‌మీట్‌లో సేవా కార్యక్రమాలను కేశినేని శివనాథ్ (చిన్ని) వివరించారు. టిడిపి రాష్ట్ర ఎస్టీ సెల్ అధ్యక్షుడు దొన్నుదొర పాల్గొని మాట్లాడుతూ సిఎం జగన్ ఎన్నికల ముందు ప్రజలకు ఎన్నో వాగ్దానాలు చేసి అధికారం చేపట్టాక నవరత్నాల పేరుతో ప్రజల నెత్తిన నాపరాళ్లు వేస్తున్నాడని, మాటమార్చను, మడమ తిప్పను అని తీరా సిఎం అయ్యాక మూడు రాజధానులు అంటూ ప్రాంతీయ విబేదాలను రెచ్చగొడుతూ అసలు రాజదాని లేకుండా చేశాడన్నారు.

## దర్శనం విశిష్టత తెలిపేలా ఏర్పాట్లు - టిటిడి ఇఒ ధర్మారెడ్డి

**తిరుమల,అక్టోబర్ 14ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవమ్ శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనార్థం తిరుమలకు వచ్చే భక్తులు ముందుగా అలిపిరిలోని గోప్రదర్శనశాలలో గోమాతలను దర్శనం చేసుకుని, ఆ తరువాత గోవిందుని దర్శనానికి చేరుకునేలా చూడాలని టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి సూచించారు. ఇందుకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని, సూచిక బోర్డులు అందుబాటులో ఉంచాలని అన్నారు. శుక్రవారం అలిపిరి వద్ద ఉన్న సప్తగోప్రదక్షణశాలను ఇఒ ధర్మారెడ్డి, జెఇఒ వీరబ్రహ్మం, గోశాల డైరెక్టర్ డాక్టర్ హరనాథరెడ్డితో కలసి సందర్శించారు. ఇక్కడ కాలినడకన, వాహనాల్లో తిరుమలకు చేరుకునే ముందు భక్తులు గోమాతను దర్శించుకుని, గోప్రదక్షణ ,గోపూజచేసుకునేలా చూడాలన్నారు. ఇక్కడ ఉన్న వేణుగోపాలస్వామి ఆలయం, శ్రీవారి పాదాలమండపంను ఆయన సందర్శించారు. గోదర్శనం తరువాత శ్రీవారి దర్శనం చేసుకోవడం శ్రేష్టమనే విషయాన్ని భక్తులకు తెలిసేలా సూచిక బోర్డులు ఏర్పాటుచేయలని, పచ్చదనం పెంపొందించి భక్తివాతావరణం నెలకొల్పాలన్నారు. అంతకుముందు ఎస్వీ గోశాలను ఇఒ సందర్శించి ఫీడ్‌మీక్సింగ్ ప్లాంట్, నెయ్యి తయారీ కేంద్రం పరిశీలించారు.



సమావేశంలో బ్రిటీష్ డిప్యూటీ హై కమిషనర్ గారెత్ విన్, మంత్రి కాకాని

## ఎపి వ్యవసాయ సాంకేతిక పరిజ్ఞానం అమోఘం, ఆదర్శనీయం

### బ్రిటీష్ డిప్యూటీ హై కమిషనర్ గారెత్ విన్ ఓవెన్ వ్యాఖ్య

**సచివాలయం, అక్టోబర్14, ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అమలుచేయబడుతున్న వ్యవసాయ, ఉద్యాన సాంకేతిక పరిజ్ఞానం, స్థిరమైన వ్యవసాయ పద్ధతులు అమోఘమని, అందరికీ ఆదర్శనీయమని ఆంధ్రప్రదేశ్, తెలంగాణ బ్రిటీష్ డిప్యూటీ హై కమిషనర్ గారెత్ విన్ ఓవెన్ వ్యాఖ్యానించారు. రాష్ట్రంలో అమలు చేయబడుతున్న వ్యవసాయ, ఉద్యాన సాంకేతిక పరిజ్ఞానం, స్థిరమైన వ్యవసాయ పద్ధతులను తెలుసుకునేందుకు రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి, ఇతర ఉన్నతాధికారులతో ఆయన శుక్రవారం అమరావతి సచివాలయంలో ప్రత్యేకంగా భేటి అయ్యారు. ఏపీ ప్రభుత్వం వ్యవసాయ రంగంలో విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుడుతూ రైతులకు పెద్దఎత్తున ప్రయోజనం చేకూరేలా పలు అభివృద్ధి సంక్షేమ పథకాలను అమలు చేస్తున్న విషయం తాము గమనిస్తున్నామని వాటిని క్షుణ్ణంగా తెలుసుకునేందుకు రావడం జరిగిందన్నారు. రాష్ట్రంలో రైతులకు పెద్ద ఎత్తున ప్రయోజనం చేకూరేలా విధంగా అమలు చేయబడుతున్న పలు పథకాలను పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా బ్రిటీష్ డిప్యూటి హై కమిషనర్‌కు వివరించారు. విత్తు నుంచి విక్రయం వరకూ అన్ని రకాల సేవలను రైతుల ముంగిళ్లలోనే అందజేసే వైఎస్సార్ రైతు భరోసా కేంద్రాలు ఏర్పాటు, వాటి పనితీరు, వాటివల్ల రైతులకు చేకూరే ప్రయోజనాలను బ్రిటీష్ హై కమిషనర్ ఎంతో ఆసక్తితో తెలుసుకున్నారు.

### వ్యవసాయ రంగంలో నూతన అధ్యాయాన్ని సృష్టించిన జగన్ ప్రభుత్వం

### బ్రిటీష్ డిప్యూటీ హై కమిషనర్‌కు వివరించిన మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి

అందుకే వ్యవసాయ శాఖ ప్రత్యేకంగా రూపొందించి అమలు చేస్తున్న పలు అప్లికేషన్‌లపై ఆరా తీశారు. ముఖ్యంగా ఆర్‌బీకేల్లో ఏర్పాటు చేసిన డిజిటల్ కియోస్కల వల్ల రైతులకు కలిగే ఉపయోగాలు, ఈ- క్రాప్ బుకింగ్, పంటల భీమా, ఇన్‌పుట్ సబ్సిడీ, వ్యవసాయ ఉత్పత్తుల సేకరణ విధానాలను అమలు పర్చడంలో ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను ఆయన అడిగి తెలుసుకున్నారు. గత మూడున్నరేళ్లుగా జగనన్న పాలనలో వ్యవసాయం దండుగకాదు పండుగ అనే స్థాయికి తీసుకురావడం జరిగిందని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి అన్నారు. రైతుల సంక్షేమమే ధ్యేయంగా రాష్ట్ర వ్యాప్తంగా 10,778 వైఎస్సార్ రైతు భరోసా కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని, విత్తు నుంచి విక్రయం వరకు అన్ని రకాల సేవలను రైతుల ముంగిళ్లలోనే అందజేస్తున్నామని తెలిపారు. రైతులను తగిన సూచనలు, సలహాలు ఇచ్చేందుకు వారి సమస్యలను పరిష్కరించేందుకు డెడికేటెడ్ ఇంటిగ్రేటెడ్ కాల్ సెంటర్‌ను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఆధునిక వ్యవసాయ పద్ధతులపై రైతులకు తగిన పరిజ్ఞానాన్ని కల్పించేందుకు ఆర్‌బీకే చానల్‌ను కూడా ఏర్పాటు చేయడం జరిగిందని మంత్రి వివరించారు.

రాష్ట్ర వ్యవసాయ శాఖ స్పెషల్ సీఎస్ పూనం మాలకొండయ్య మాట్లాడుతూ రాష్ట్రంలో 83 శాతం మంది చిన్న సన్నకారు రైతులు ఉన్నారని వారిలో ఐదు ఎకరా లోపు సాగుభూమి కలిగిన రైతులు అందరినీ ఆదుకునేలా ప్రభుత్వం పలు అభివృద్ధి సంక్షేమ పథకాలను రూపొందించి అమలు చేయడం జరుగుతుందన్నారు.

## సువాసనల అగరబత్తీలు ఉత్పత్తి పెంపుపై టిటిడి దృష్టి! - దేవుని పూలతో పరిమళాలు తయారీ

**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:** సాక్షాత్తు కలియుగప్రత్యక్షదైవమ్ ఏడుకొండల శ్రీవేంటకేశ్వరస్వామి మూలవిరాట్టుతో సహా పంచబేరాలు, ఉప ఆలయాల్లోని దేవుళ్ళకు, ఉత్సవమూర్తులకు,ప్రత్యేక పూజలకు అలంకరించి వినియోగించిన పుష్పాలతో బాటు తిరుమల తిరుపతి దేవస్థానం అనుబంధ ఆలయాల్లో దేవుళ్ళకు అలంకరించిన పుష్పాలతో తయారుచేసే అగరబత్తీలకు రోజురోజుకూ డిమాండ్ ఉంది. ఈ అగరబత్తీలు దేశంలోని ఇతర ప్రైవేటు సంస్థలు తయారుచేసే వాటికంటే అదనపు పరిమళాలు వెదజల్లే సువాసనలతో ఉండటంతో భక్తులు టిటిడి తయారుచేస్తున్న పలు రకాల అగరబత్తీలను కొనుగోలుచేయడంపై ఆసక్తి చూపుతున్నారు. ఇప్పటి వరకు దేశంలోని అనేక రాష్ట్రాల్లోని శ్రీవారి భక్తులు తిరుమలకు వచ్చి ఇష్టదైవాన్ని దర్శించుకున్న తరువాత లడ్డూప్రసాదాలతోబాటు పరిమళాలు వెదజల్లుతున్న అగరబత్తీలను కొనుగోలు చేసి తీసుకెళుతున్నారు. ఈ ఉత్పత్తులకు మంచి డిమాండ్ ఉండటంతో టిటిడి అదనపు ఉత్పత్తి పెంచడానికి అవసరమైన యంత్రాలు, సదుపాయాలు సమకూర్చుకునే దిశగా అడుగులేస్తోంది. 2021లో తిరుమల తిరుపతి దేవస్థానం వినూత్నంగా ఆలోచన చేసి దేవుళ్ళకు అలంకరించి వినియోగించిన పుష్పాలను నిరుపయోగంగా పడేయకుండా వాటితో సువాసనల పవిత్రమైన అగరబత్తీలను తయారుచేయాలని టిటిడి అధికారులు నిర్ణయించారు. దీనిపై పాలకమండలి సానుకూలంగా స్పందించడంతో 2021లో ఈ ఉత్పత్తుల తయారీని మొదలుపెట్టి సెప్టెంబర్‌లో మార్కెటింగ్‌కు సిద్ధంచేసింది. తొలుత ఏడుకొండలకు ప్రతీకగా ఆధ్యాత్మిక పేర్లతో ఏడు రకాల అగరబత్తీల బ్రాండ్లను తయారుచేసింది. ఇందుకోసం బెంగుళూరుకు చెందిన దర్శన్ ఇంటర్నేషనల్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థతో ఒప్పందం కుదుర్చుకుంది. వీటిల్లో కొన్ని ప్రీమియం అగరబత్తీలుగా తందనానా, దివ్యపాద, అభయహస్త 45 రూపాయలు ధరగా, ఫ్లోర అగరబత్తీలు దివ్యదృష్టి, దివ్యసృష్టి, అకృష్టి,తుష్టి రకాలు 85 రూపాయలు ధర నిర్ణయించారు. ఈ ధరలతోనే ఇప్పటికీ టిటిడి భక్తులకు సువాసనల పరిమళ అగరబత్తీలను విక్రయిస్తోంది. ఈ విక్రయాలకు తిరుమల ,తిరుపతిలోనేగాక దేశవ్యాప్తంగా ఉన్న టిటిడి సమాచార కేంద్రాల్లో కూడా మంచి డిమాండ్ ఉంది. తిరుమలకు వచ్చిన భక్తులు ఒకసారి ఈ అగరబత్తీలను వాడటం మొదలుపెడితే మళ్ళీ వీటిపైనే ఆసక్తిచూపుతూన్నారు. ఈ అగరబత్తీలు తయారీపూర్తిగా ముడిసరుకులు కూడా తిరుపతిలోనే అత్యంత పవిత్రంగా పరిమళంగా సిద్ధం చేస్తున్నారు. గత బ్రహ్మోత్సవాలలో టిటిడి అగరబత్తీల విక్రయాలు ఆశాజనకంగానే జరిగాయి. కొన్ని సందర్భాల్లో భక్తుల డిమాండ్‌కు తగ్గట్లు అందుబాటులో అగరబత్తీలు ఉండటం లేదనేది సమాచారం. ఈ కొరతను తీర్చడానికి అదనపు ఉత్పత్తి చేయడానికి టిటిడి దృష్టి సారిస్తోంది. ఈ



విషయంగా స్వయంగా టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి సమీక్షించారు. తిరుమలలో శ్రీవారి ఆలయానికి ఎదురుగా, లడ్డూప్రసాదాల విక్రయాల కౌంటర్ల వద్ద, లేపాక్షి కూడలి, తిరుపతిలోని టిటిడి పరిపాలన భవనం వద్ద, గోవిందరాజస్వామి ఆలయం, పుస్తక విక్రయశాల, విష్ణునివాసం, శ్రీనివాసం, తిరుచానూరు శ్రీపద్మావతి అమ్మవారి ఆలయం, శ్రీనివాసమంగాపురం ఆలయం ఇలా పలు ప్రాంతాల్లో భక్తులకు అందుబాటులో ఉంచారు. రానున్న రోజుల్లో భక్తుల నుంచి వస్తున్న డిమాండ్‌కు తగ్గట్లు అగరబత్తీల తయారీకి టిటిడి సిద్దమవుతోంది.

## అసమర్ధ పాలకుడు జగన్: ఎమ్మెస్ రాజు

**నెల్లూరు అక్టోబర్ 14, ప్రభాతవార్త:** జగన్‌మోహన్‌రెడ్డి అసమర్ధ పాలనతో రాష్ట్రం అధోగతి పాలవనుందని, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఎస్సీ సెల్ అధ్యక్షుడు ఎంఎస్.రాజు ధ్వజమెత్తారు. శుక్రవారం శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు నగరంలోని తెలుగుదేశం పార్టీ జిల్లా కేంద్ర కార్యాలయంలో విలేఖరుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగన్ దమ్ముంటే 1 కాదు 151 సీట్లు రాజీనామా చేసి ఎన్నికలకు రావాలని రాజు సవాల్ విసిరారు. అప్పుడు మూడు రాజధానుల లేక హైకోర్టు చెప్పినట్లు ఒక రాజధాని అని తేలుతుందని సవాల్ విసిరారు. సొంత బాబాయి హత్య కేసును విచారణ చేయించలేని అసమర్ధుడు జగన్ అన్నారు. సొంత చెల్లికి అండగా నిలవని కర్కశుడు సోదరుడు సీఎం అన్నారు. కొడాలి.నాని అనే కుక్కని, విజయసాయిరెడ్డి అవినీతిపరుదుని గుడివాడ పెయిడ్ ఆర్టిస్టు అమర్నాథ్‌రెడ్డిల సాయంతో నీచ రాజకీయాలు చేయిస్తున్న వ్యక్తి జగన్ అని రాజు విమర్శించారు. ఏనేరం చేశాడని దారపనేని.నరేంద్రను అరెస్టు చేశారని ఆయన ప్రశ్నించారు. జాబ్ కేలండర్ పేరిట రాష్ట్రవ్యాప్తంగా నిరుద్యోగులను మోసం చేసి, లక్షలాది ఉద్యోగుల ఆశ చూపి వందలాది ఉద్యోగాలు కూడా ఇవ్వలేక నిరుద్యోగులను రోడ్డుపాలు చేసిన ఘనుడు సీఎం అన్నారు. వైసీపీ పాలనలో యువత భవిష్యత్తు అంధకారంలోకి వెళ్ళిందన్నారు.

నందమూరి.బాలకృష్ణ అన్‌స్థాపబుల్ టీవీషో ట్రైలర్ చూసి కూడా వైసీపీ మంత్రులు, ఎమ్మెల్యేలు భయపడి పోతున్నారని వెల్లడించారు. నందమూరి, నారా కుటుంబాలపై పిచ్చిపట్టిన వాళ్ళలా విరుచుకపడుతున్నారని మండిపడ్డారు. వారి కుటుంబం జోలికి వస్తే ఇక సహించేది లేదని ఆయన హెచ్చరించారు. కోవూరు ఎమ్మెల్యే ప్రసన్నకుమార్‌రెడ్డిని ఒక వింత జంతువని రాజు పోల్చారు. రాష్ట్ర రాజధాని అమరావతిని బొత్సా.సత్యనారాయణ అమరావతిని స్మశానంతో పోల్చడం పశువులు తిరిగే ప్రదేశంలో నాని పోల్చడం దుర్మార్గమన్నారు.ఎంతో గౌరవమైన, విలువైన రాజధాని అమరావతి గొప్పతనం అర్ధం కాని, అభివృద్ధి చేయలేని పిచిచ మాటలు మాట్లాడే ప్రతి మంత్రి, ఎమ్మెల్యేలు పశువులతో సమానమని రాజు మండిపడ్డారు. సమావేశంలో జెన్ని.రమణయ్య, శ్రీరామ్ చిన్నబాబు, మాతంగి.కృష్ణ, కువ్వారపు.బాలాజీ, కాకర్ల.తిరుమలనాయుడు, కాకి.ప్రసాద్, షేక్.అమ్ముల్లా తదితరులు పాల్గొన్నారు.




## గోవిందా .. నీ దర్శనం ఎప్పుడయ్యా?

**తిరుమల,అక్టోబర్ 14 ప్రభాతవార్తప్రతినిధి:** పవిత్రమైన పెరటాసి మాసం నాల్గవ శనివారం కావడం, ముందుగానే నాలుగురోజుల నుంచి తిరుమలకు వచ్చే భక్తులు భారీగా పెరిగారు. గత మంగళవారం నుంచి ఏడుకొండలకు చేరుకుంటున్న భక్తుల సంఖ్య అనూహ్యంగా పెరిగింది. వారాంతం శుక్రవారం ఉదయం నుంచి కొండపై నాలుగుకిలోమీటర్లు దూరం భక్తులు బారులు తీరారు. వెలుపల క్యూలైన్లలో మూడుకిలోమీటర్లు చుట్టూచుట్టి భక్తులు వైకుంఠమ్ 2 క్యూకాంప్లెక్స్ కంపార్టుమెంట్‌లకు చేరుకునేందుకు 10గంటలు సమయంపైగానే పడుతోంది.

## భగవద్గీత బోధనలతో సమసమాజాభివృద్ధి - సంపూర్ణానందగిరి స్వామి

**శ్రీకాళహస్తి,అక్టోబర్ 14 ప్రభాతవార్త** భగవద్గీత బోధనలతో సమాజంలో శాంతి సౌఖ్యం, సమ సమాజాభివృద్ధి సాధ్యమౌతుందని శ్రీ శుకబ్రహ్మాశ్రమ పీఠాధిపతి,వేదాన్తచార్య,విద్యావారధి సంపూర్ణానందగిరి స్వామి అన్నారు.శుక్రవారం నుంచి శ్రీకాళహస్తీశ్వరాలయంలోని జీవనది స్వర్ణముః నది ఒడ్డున ఏర్పడిన శుకబ్రహ్మాశ్రమం సారథ్యంలో ప్రతినెల ధార్మిక కార్యక్రమాల్ని నిర్వహిస్తున్నారు.ఈ నెల శ్రీమదభగవద్గీత ప్రవచనాలను ఏర్పాటు చేసారు.ఈ నేపథ్యంలో శుక్రవారం నుంచి ఈ నెల 20 వరకు ప్రతి రోజూ సాయంత్రం 6 గంటల నుంచి రాత్రి 7.30గంటల వరకు దార్మిక ప్రవచనాలను ఏర్పాటు చేసారు. మూడునెలల పాటు రామాయణ సప్తాహాలు నిర్వహించిన ఆశ్రమం ప్రస్తుతం శ్రీమద్భ గవద్గీతలోని 6వ అధ్యాయంలోని అంశాలపై ప్రవచనాలు ఏర్పాటు చేసారు. శ్రీకాళహస్తీశ్వ రాలయానికి అనుబంధంగా ఉన్న ముత్యాలమ్మ కళ్యాణ మండపంలో ప్రవచనాలను ఏర్పాటు చేసారు. ఈ సందర్భంగా వక్త సంపూర్ణానందగిరి మాట్లాడుతూ భగవద్గీత 6 అధ్యాయం మానవుని జీవితానికి మార్గదర్శి అన్నారు.మానవుడు సన్మార్గంలో నడిపేందుకు భగవద్గీత ఎంతో ఉపయోగపడుతుందన్నారు.ప్రకృతిలో అన్ని నాశనం అయ్యేవని చేసే వాడు చేయించేవాడు భగవంతుడని మానవజీవితం



ఆశాశ్వతమని వివరించారు.ప్రతి ఒక్కరు తన జీవిత రహస్యాన్ని ఎరిగి సమాజంలో మెలగాలన్నారు .మానవుడు ఆచరించాల్సిన అంశాలను గురించి వివరించారు.ధ్యానయోగం జీవుని దేవుని వైపు మళ్ళిస్తుంది: భగవద్గీతలోని ఆరవ అధ్యాయంలో జీవుడు దేవుని ఫలాపేక్ష లేకుండా ధ్యానించి ముక్తి పొందుటకు అవసరమైన సాధనను వివరించారు.మనస్సును భగవంతుని వైపు ఎలా లగ్నం చేయాలి? .లాభాపేక్ష లేకుండా ఎలా ధ్యానించాలి? భగవంతుని వైపు లగ్నం చేయటానికి శ్రీకృష్ణుడు అర్జునునికి ఎంతో చక్కగా వివరించారన్నారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం
గ్రామీణ నీటి సరఫరా మరియు పారిశుద్ధ్యశాఖ
సంఖ్య:993/2022-23, ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండరు నోటీసు తేది: 10.10.2022
శ్రీకాకుళం జిల్లాలో 1 పని ద్వారా త్రాగునీటి సదుపాయం కల్పించుటకు, అంచనా విలువ: రూ.8.00 లక్షలకు టెండర్లు కోరబడుచున్నవి. టెండరు డాక్యుమెంట్ లభించు తేదీ: 13.10.022, ఉ.11గం. నుండి 20.10.2022, సా.4గం.వరకు. ఇతర వివరాలను www.apeprocurement.gov.in లో పొందగలరు. ఫోన్ నెం.9100120666.
సం/-.కార్యనిర్వాహక ఇంజనీరు, గ్రా.నీ.స మరియు పారిశుద్ధ్య శాఖ, డివిజన్ కార్యాలయము, శ్రీకాకుళం
DIPR.No.6305/CL/Advt/1/1/2022-23 తేదీ: 14.10.2022

మనిషి మనసు కొత్త కొత్త
చిగురులు తొడుగుతూ ఉండటమే
ప్రతిభ.
-వినోబాభావే

# చిన్ననీటి వనరులను కాపాడుకోవాలి!

పనిచేయాలనుకునే వారికి దారి దొరుకుతుంది, చేయొద్దు అనుకునేవారికి సాకు దొరుకుతుందంటారు. తెలుగు రాష్ట్రాల నుండి వేలాది టిఎంసిల నీరు వృథాగా సముద్రం పాలవుతున్నా చర్చలు, అనుమతులు, అధ్యయనాలు, కమిటీలతో దశాబ్దాల తరబడి కాలక్షేపం చేశారే కానీ ఆ నీటిని ఒడిసిపట్టి బీడుభూములకు తరలించే గట్టి ప్రయత్నం జరగలేదనే చెప్పొచ్చు. వాస్తవంగా తెలుగురాష్ట్రాల్లో చిన్న,పెద్ద నదులు కలిపి దాదాపు నాలుగువందలకుపైగా పొంగిపొర్లుతున్నాయి. ఈపార్టీ, ఆపార్టీ అనితేడా లేకుండా అధికారంలో ఎవరు ఉన్నా సాగునీటి విషయంలో అంత సమర్థవంతంగా వ్యవహరించలేదనే చెప్పొచ్చు. దీనికితోడు పాలకుల పక్షపాతం, అవగాహనారాహిత్యం, కొందరి అధికారుల దుర్బుద్ధికారణంగా ఆనాటి ఆంధ్రప్రదేశ్ లో కొన్ని ప్రాంతాలకు తీరని అన్యాయం జరిగింది. అందులో తెలంగాణ, రాయలసీమతోపాటు కోస్తా, ఉత్తరాంధ్రలోని మరికొన్ని ప్రాంతాలు కూడా ఉన్నాయి. అయితే తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత టిఆర్ఎస్ ప్రభుత్వం ఆవైపు కొంతమేరకు దృష్టిపెట్టిందనిచెప్పొచ్చు. తెలంగాణలోని అత్యధిక జిల్లాలకు సాగునీరు, తాగునీరు అందించే కాళేశ్వరం ఎత్తిపోతల ప్రాజెక్టు నిర్ణీత సమయంలోనే పూర్తిచేయడంతో చాలావరకు నీటి సమస్య తీరిందని చెప్పొచ్చు. అతిపెద్ద నీటివనరులైన గోదావరి, కృష్ణా నదులు తెలుగు రాష్ట్రాల నుంచి ప్రవహిస్తున్నా,బంగారం పండే సారవంతమైన భూములున్నా, ఆరుగాలం కష్టపడి రక్తాన్ని చిందించి ఉత్పత్తులు పెంచే శ్రమజీవులున్నా కేవలం సాగునీటి సౌకర్యం లేని కారణంగా నిరుపయోగం అవుతున్నాయి. మరొకపక్క యేటా లక్షలాది ఎకరాలకు సరిపోయే వేలాది టిఎంసిల నీరు పాలకుల చేతకానితనాన్ని రుజువుచేస్తూ సముద్రం పాలైపోతున్నాయి. దాదాపు ప్రతి సంవత్సరం వెయ్యి టిఎంసిలకుపైగా నికర జలాలు సముద్రంలో కలుస్తున్నాయి. వరద జలాల గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. ఈ యేడాది ఖరీఫ్ సీజన్‌లో ఇప్పటికే రెండువేల టిఎంసిలకుపైగా సముద్రంపాలైనట్లు అనధికార అంచనాలు చెప్తున్నాయి. తెలుగు రాష్ట్రాల చరిత్ర పరిశీలించినా కాకతీయులు కానీ, ఆ తర్వాత వచ్చిన విజయనగరాధీశుడు కృష్ణాదేవరాయుల కాలం నుండి సాగునీటికి ముఖ్యంగా చిన్ననీటి వనరులకు ఎంతో ప్రాధాన్యత ఇచ్చారు. వాన నీరును వృథాగా పోనీయకుండా భౌగోళిక పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని ఒకక్రమపద్ధతి ప్రకారం నీటిపారుదల వ్యవస్థను ఏర్పాటు చేశారు. వాగులు, వంకలకు అడ్డుకట్ట వేసి నీటిని మళ్లించి చిన్నకుంటలు ఏర్పాటు చేయడం అవి నిండితే వాటి అలుగు ద్వారా నీటిని మరొక కుంటలకు ఇలా వరుసగా కుంటలు, చెరువులు ఏర్పాటు చేశారు. వర్షాల వల్ల వస్తున్న నీటిని అంచనా వేసి చిన్న,పెద్ద చెరువులు నిర్మించారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలోని రామప్ప,పాకాల లక్నవరం, ఖమ్మం జిల్లాలోని పాలేరు, అలాగే ఆంధ్రప్రదేశ్‌లోని కంభం తదితర చెరువులు ఇందుకు ఉదహరించవచ్చు. ఇలా రాజుల కాలంలోనూ ఆ తర్వాత వచ్చిన బ్రిటిష్ కాలంలో వేలాది చిన్ననీటి వనరులు ఏర్పాటు చేశారు. అవి తెగిపోయి గండ్లుపడినప్పుడు ఎప్పటికప్పుడు మరమ్మతులు చేస్తూ, పూడికలు తీయిస్తూ అందులోనూ ఆయా నీటివనరుల ఆయకట్టు కింద ఉన్న రైతులను భాగస్వాములను చేస్తూ వాటిని కాపాడుకునేవారు. మొత్తం మీద ఆనాటి ప్రభుత్వాలు సాగునీటికి అత్యంత ప్రాధాన్యత ఇస్తుండేవనేది ఇప్పటికీ సజీవ సాక్ష్యాలుగా మిగిలి ఉన్న చిన్ననీటి వనరులు స్పష్టం చేస్తున్నాయి. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత కొంత మేరకు ప్రాముఖ్యత ఇచ్చినా 1980 తర్వాత తగ్గిపోయిందనే చెప్పొచ్చు. చిన్ననీటివనరుల విషయంలోనే కాదు భారీ ప్రాజెక్టుల విషయంలో కూడా తీవ్రమైన నిర్లక్ష్యం జరుగుతున్నదేమోననిపిస్తున్నది. ఆంధ్రప్రదేశ్ ప్రజల కలల ప్రాజెక్టు పోలవరంను ఇందుకు ఉదహరించవచ్చు. గోదావరి నుండి సముద్రంలో వృథాగా కలిసిపోతున్న వేలాది టిఎంసిల నీటి నుండి కొంతైనా వినియోగించుకోవాలనే ఉద్దేశ్యంతో ఆనాటి పాలకుల ఆలోచనలకు 1941లోనే అంకురార్పణ జరిగింది. ఆనాటి నుండి ఏదో ఒక అడ్డంకి వస్తూనే ఉన్నది. ఒకదశలో పోలవరానికి మంగళం పాడినట్లేనని కూడా ప్రచారం జరిగింది. ముఖ్యంగా ఐదువందల కోట్ల రూపాయల వ్యయంతో తాడిపూడి,పుష్కరం ఎత్తిపోతల పథకాల నిర్మాణం జరిగిన తర్వాత ఇక పోలవరానికి మోక్షంలేదనేఅనుకున్నారు. కేవలం ప్రభుత్వాన్ని ఒప్పించగల సామర్థ్యం ఉన్న ఒకరిద్దరు అధికారుల ఒత్తిడి మేరకు ముందు, వెనుక ఆలోచించకుండా పాలకులు ఆనాడు ఆ రెండుఎత్తిపోతల పథకాలకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. దీంతో పోలవరం కథ ముగిసిపోయిందనుకున్నారు. ఆ తర్వాత కాంగ్రెస్ ముఖ్యమంత్రిదానికి మళ్లీప్రాణం పోశారు.చాలావరకు అడ్డంకులు తొలగించారు.రాష్ట్ర విభజన తర్వాత పోలవరం పూర్తిచేసే బాధ్యత కేంద్రప్రభుత్వం తీసుకునే విధంగా ఒప్పందం కుదిరింది. కొంతవరకు నిర్మాణం జరిగింది. 2021లోనే పూర్తిచేస్తామని ప్రకటించారు. కానీ ఇప్పటికీ పూర్తికాలేదు. మరో రెండేళ్లు అయినా అవుతుందో లేదో చెప్పలేని పరిస్థితి. అటు చిన్ననీటి వనరులను కాపాడుకోలేకపోయాం. ఇటు కొత్తగా చిన్నాపెద్ద ప్రాజెక్టుల శంకుస్థాపన చేస్తున్నా నిధుల కొరతతో నత్తనడక నడుస్తున్నాయి. వివిధ జనాకర్షక పథకాల కోసం వేలాది కోట్లరూపాయలు గుమ్మరిస్తున్న నేతలు ఇప్పటికైనా ప్రాజెక్టుల నిర్మాణానికి అవసరం మేరకు నిధులు కేటాయించాల్సిన అవసరం ఉంది.

# ప్రజాస్వామ్యమా! పైసల స్వామ్యమా?

**రానురాను కమిషన్‌పట్ల భయభక్తులు సన్నగిల్లిపోతున్నాయి. చట్టాల్లోకూడా కొన్ని లోపాలున్నాయి. వాటిని ఉపయోగించుకుంటున్నారు. ఎన్నికల్లో ఇష్టానుసారంగా వెచ్చిస్తున్న నిధులపై ఉన్నతస్థాయిలో ఎన్నోసార్లు సమావేశాలు, సమీక్షలు జరిగాయి, జరుగుతున్నాయి. ఎన్నికల వ్యయంలో నల్లధనందే పెద్దవాటా అనేది అందరికి తెలిసిందే. ఏదిఏమైనా ఎక్కడో ఒకదగ్గర ఈ అక్రమాలను నిరోధించి అడ్డుకట్టవేసే ప్రయత్నాలు ప్రారంభంకావాలి. అందుకు ఎన్నికల కమిషన్ రాజకీయాలకు అతీతంగా నిష్పాక్షికత, విశ్వసనీయతే ఊపిరిగా పనిచేయాలి. అప్పుడే ప్రజాస్వామ్యానికి అర్థంపర్థం ఉంటుంది.**

దామెర్ల సాయిబాబ

ప్రజాస్వామ్య మనుగడకు ఎన్నికలు ప్రాణం వంటివి. ఆ ఎన్నికలకు కమిషనే ఊపిరి. ధనబలం, అంగబలం ఉన్నవారితోపాటు నేరచరితులు ప్రవేశిస్తుండడంతో ఎన్నికల ప్రక్రియ అపహాస్యంగా మారిపోతుండడం ప్రజాస్వామ్యవాదులకు ఆందోళన కలిగిస్తున్నది. బడితగలవారిదే బర్రె అన్నట్లో, రాజ్యం వీరభోజ్యం అన్నట్లో, ఎన్ని అడ్డదారులు తొక్కి అయినా అధికారం దక్కించుకోవాలనే ఆరాటపడే వారి సంఖ్య అంతకంతకు పెరిగిపోతున్నది. అధికారం, పదవులు, డబ్బున్నవారి గుత్తసొత్తుగా మారిపోతున్నాయి. దీంతో ఎన్నికల్లో అక్రమాలకు అదుపులేకుండా పోతున్నది. డబ్బులిచ్చో, మద్యం సరఫరా చేసో, అవీఇవీ కాకపోతే భయపెట్టో, బతిమిలాడో, ప్రలోభ పెట్టో ఏదోరకంగా ఓటర్లనే కాదు చోటా బడా నాయకులను కూడా తమవైపు తిప్పుకునేందుకు సకల ప్రయత్నాలు చేస్తున్నారు. ఈ పార్టీ, ఆపార్టీ అనికాదు దాదాపు అన్ని పార్టీలు అదే పంథాలోపయనిస్తున్నాయి. అసలు రాజకీయమే జీవనంగా సాగించే నాయకులు కరవైపోయారు. తమ ఆస్తులను కాపాడుకునేందుకో, మరింత పెంపొందించుకునేందుకో, సంఘంలో గౌరవప్రతిష్టలు ఉంటాయనే భావనతో రాజకీయాల్లో ప్రవేశించేవారి సంఖ్య పెరిగిపోతున్నది. అలాంటి వారికే పార్టీలు కూడా రెడ్‌కార్పెట్‌తో స్వాగతం పలుకుతున్నాయి. ఆర్థిక,అంగబలం లేనివారు ఆ ఛాయలకు వెళ్లలేని పరిస్థితులు దాపురించాయి. ఒకపక్క కులరహిత సమాజాన్ని నిర్మిద్దామని పెద్దపెద్ద ఉపన్యాసాలు చేసే పార్టీ నేతలు టిక్కెట్లు ఇచ్చేటప్పుడు మాత్రం ఆయాప్రాంతాల్లో వారికున్న కులబలం ఎంత? ఏ మేరకు సమీకరించగలుగుతారు? వారి ఆర్థిక స్తోమత ఏమిటి? తదితర వివరాలు సేకరించి వాటి ఆధారంగా టిక్కెట్లు కేటాయిస్తున్నారు. గతంలో ఆనాటి నేతల్లో ఇవి మనసుల్లో ఉన్నా బయటకు కన్పించేవారు కాదు. ఇప్పుడు ఆ పరిస్థితులు లేవు. చివరకు పార్టీ టిక్కెట్లు కూడా డబ్బు పెట్టి కొనుక్కునే దురదృష్టపు రోజులు దాపురించాయి. టిక్కెట్ల కేటాయింపులో కానీ అటు ప్రచారంలోనూ, వ్యూహాల్లోనూ, అన్నింటిలోనూ ధనలక్ష్మిదే కీలకపాత్రగా మారిపోయింది. ప్రజాసేవ, నీతినిజాయితీ, సమర్థత, అంకితభావం అనే పదాలు కనుమరుగైపోయాయి. మరొకపక్క ఏ పార్టీ ఎవరితో ఎప్పుడు పొత్తుపెట్టుకుంటుందో, సమీకరణలు ఎలా జరుగుతున్నాయో పరిశీలిస్తే విస్తుపోవాల్సి వస్తుంది. ఒకనాడు ఉత్తర భారతానికే పరిమితమైన ఆయారాం,గాయారం సంస్కృతి ఇప్పుడు దక్షిణ భారతానికి ప్రధానంగా తెలుగు రాష్ట్రాల్లో పరాకాష్ఠకు చేరిందని చెప్పచ్చు. గతంలో కూడా నేతలు పార్టీలు మారిన సందర్భాలున్నాయి. సిద్ధాంతపరంగా విభేదాలు ఏర్పడినప్పుడు తమ తమ అభిమానులకే కార్యకర్తలతో చర్చించి వారిని ఒప్పించి కొంత వరకు మెప్పించి పార్టీ మారేవారు. ఒక పార్టీ టిక్కెట్టుపై గెలిచి మరొకపార్టీలో చేరితే తమను గెలిపించిన ప్రజలకు ఏముఖం పెట్టుకొని జవాబు చెప్పాలనే జంకుబిడియం ఉండేది. ఇప్పుడు అవేమీలేవు. గెలుపే లక్ష్యంగా, అధికారమే పరమావధిగా అడుగులు వేసేందుకు ఏమాత్రం వెనుకాడడం లేదు. ఫలితంగా రాజకీయాల రూపురేఖలు మారిపోతున్నాయి. పెట్టుబడి, రాబడి, తిరిగి పెట్టుబడి, ఇలా విషవలయంగా మారిపోయింది. ఈ ఆరాట పోరాటాల్లో కొందరు నేతలు చేయని అక్రమాలు అంటూ ఉండడం లేదు. తొక్కని అడ్డదారులు లేవు. ఇదేదో కొత్త విషయం కాదు. అందరికి తెలిసిందే. ఎక్కడ ఎన్నికలు జరిగినా, ఎంత పెద్ద ఎత్తున నల్లధనం పట్టుబడుతున్నదో, మరెంతటి అక్రమ మద్యాన్ని స్వాధీనం చేసుకుంటున్నారో తెలియందికాదు. ప్రస్తుతంతెలంగాణలో జరుగుతున్న మునుగోడు నియోజకవర్గంలో జరుగుతున్న ఎన్నికల్లో కొందరు నేతలు చేస్తున్న విన్యాసాలు, వెచ్చిస్తున్న ధనం చూస్తే విస్తుపోవాల్సి వస్తుంది. బహుశ దేశంలోనే అత్యంత ఖరీదైన ఎన్నికగా ప్రచారం జరుగుతున్నది. మొన్నటివరకు ఈ నియోజకవర్గంనుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి కాంగ్రెస్ పార్టీకి శాసనసభ్యత్వానికి రాజీనామా చేసి బిజెపిలో చేరి ఆపార్టీ అభ్యర్థిగా రంగంలోకిదిగారు. ఇది కొంతలోకొంత మేలు అని చెప్పొచ్చు. ఆయన ఉద్దేశాలుఏమైనా, లక్ష్యాలుఏమైనా, తాము ఏ పార్టీగుర్తుపై గెలిచారో ఆపార్టీకి రాజీనామా చేసి తాను కొత్తగా చేరిన పార్టీనుంచి పోటీచేసి ప్రజల తీర్పునుకోరడం ఇదికొంతవరకు మంచి సంప్రదాయమే. కానీ ఒకపార్టీ సింబల్ మీద గెలిచి మూకుమ్మడిగా ఆ పార్టీకి గుడ్‌బైచెప్పి కొత్తపార్టీలో చేరి పదవులను

## ఒక్క మాట

అనుభవిస్తున్నవారు ఆలోచించాలి. పేర్లురాసి వారిని ఇబ్బందిపెట్టడం ఎందుకు కానీ చట్టపరంగా ఇది తప్పుకాకపోయినా నైతికంగా ఎంతటి పొరపాటో విజ్ఞతతో ఆలోచించాలి. ఇక ఇప్పుడు జరుగుతున్న మునుగోడు ఉప ఎన్నికలో గెలిచిన అభ్యర్థి సంవత్సరం కాలం మాత్రమే ఆ పదవిలో ఉంటారు. ఆ తర్వాత తెలంగాణకు జరుగుతున్న సాధారణ ఎన్నికల్లో మళ్లీ పోటీ చేయాల్సి వస్తుంది. కేవలం యేడాదికోసం ఇంతటి భారీఖర్చు ఎందుకు పెడుతున్నారనే ప్రశ్న ఉదయించక తప్పదు. ఈ ఎన్నికలను బిజెపి,టిఆర్ఎస్, కాంగ్రెస్ మూడు పార్టీలు ప్రతిష్టాకరంగా తీసుకున్నాయి. రాబోయే సాధారణ ఎన్నికలకు ఇది సెమీఫైనల్స్‌గా భావిస్తున్నాయి. అందుకే గజకర్ణ, తక్కుటమార గోకర్ణ విద్యలన్నీ ప్రదర్శించేందుకు సిద్ధమవుతున్నారు. ఒక్కొక్క ఓటుకు పది,ఇరవై వేల రూపాయల వరకు వెచ్చిస్తున్నారని పరస్పర ఆరోపణలు వినిపిస్తున్నాయి. ముందు చూపుతో మందు, సామాగ్రి చేరవేసుకుంటున్నారనే వార్తలు ప్రజాస్వామ్యవాదుల్లో ఆందోళన కలిగిస్తున్నాయి. నామినేషన్ పర్వం శుక్రవారంతో ముగిసింది. ఇప్పటికే కోట్లాది రూపాయలు పోలీసులకు పట్టుబడ్డాయి. ప్రజాస్వామ్యానికి ప్రాణపదమైన ఎన్నికలో అక్రమాలు జరగకుండా ఆపలేరా? స్వేచ్ఛగా ఎన్నికలో ఓటు వేసే వాతావరణం కల్పించలేరా? మద్యం పంపిణీ చేయకుండా చట్టాలు లేవా? అధికారులు లేరా? తదితర ప్రశ్నలన్నింటికి జవాబు చెప్పడం కష్టతరంగా మారింది. చట్టాలున్నాయి. అధికారులున్నారు. భవిష్యతును దృష్టిలో ఉంచుకొని రాజకీయ ఒత్తిడిలకు లొంగకుండా రాగద్వేషాలకు అతీతంగా వ్యవహరించగలిగే స్వతంత్ర ప్రతిపత్తి హోదాతో దేశంలోని చట్టసభలకు ఎన్నికలు నిర్వహించేందుకు మన రాజ్యాంగ నిర్మాతలు కేంద్ర ఎన్నికల కమిషన్‌ను ఏర్పాటు చేశారు. 1952 నుంచి లోక్‌సభ, రాజ్యసభ, శాసనసభ ఎన్నికలు ఆ ఎన్నికల కమిషన్ నిర్వహణ, పర్యవేక్షణలో జరుగుతున్నాయి. రాష్ట్రపతి, ఉపరాష్ట్రపతి ఎన్నికలు కూడా ఈ పరిధిలోకే వస్తాయి. అది ఆదిలో ఏకసభ్యకమిషన్‌గా ఏర్పడి ఆ తర్వాత త్రిసభ్య కమిషన్‌గా రూపాంతరం చెందింది. ఎన్నికల్లో ఎలా ప్రచారం చేయాలి? ఎంత డబ్బు ఖర్చుపెట్టాలి? సభలు, సమావేశాలు ఏ సమయం వరకు నిర్వహించుకోవచ్చు? ఎన్ని వాహనాలు వాడాలి? తదితర విషయాల్లో స్పష్టమైన నిబంధనలతో ఎన్నికల నియమావళిని రూపొందించారు. కానీ క్షేత్రస్థాయిలో మాత్రం అవేవీ కన్పించడం లేదు. గత ఎన్నికల్లో కూడా వేలాది కోట్ల రూపాయలు వెచ్చించారు. రేపు మునుగోడులో జరగబోయే ఎన్నికలకు అందరూ కలిసి ఐదువందల కోట్లకుపైనే వెచ్చించవచ్చునని ఊహాగానాలు వెలువడుతున్నాయి. అసలు ఇలాంటి నియమావళి ఉందని, దాన్ని తప్పకుండా అధికారులు అమలు చేయాలనే విషయంలో చట్టాలున్నా చాలాకాలం పాటు దాన్ని ఫైళ్లలోనే నిద్రపుచ్చారు. చంద్రశేఖర్ ప్రధానమంత్రిగా ఉన్నప్పుడు ఎన్నికల కమిషన్‌కు శేషన్ నియామకం తర్వాతకమిషన్‌కు ఎక్కడలేని గుర్తింపు, ప్రాముఖ్యత వచ్చాయి. ఒక్కమాటలో చెప్పాలంటే ఎన్నికల కమిషన్ అంటూ ఒకటిఉందని, దానికి నియమావళి ఉందనే విషయం సాధారణ పౌరులకు అప్పుడే తెలిసింది. రాజకీయ ఒత్తిడిలకు లొంగకుండా నీతినిజాయితీతో వ్యవహరిస్తే ఉన్న చట్టాలతోనే ఎంతవరకు చేయవచ్చునో ఆయన చేతల్లో చేసి చూపించారు. కొమ్ములు తిరిగిన నాయకులకు చెమటలు పట్టించారు. కరెంట్ స్తంభాలకు జెండాలు కట్టాలన్నా, గోడల మీద రాయాలన్నా వెనుకాముందు ఆలోచించాల్సిన పరిస్థితులు తెప్పించారు. ఏ తప్పు చేస్తే ఏమూలనుంచి కనిపెట్టి చర్యకు ఒడిగడతారోననే భయం అభ్యర్థులలో,వారిని బలపరుస్తున్న అనుచరుల్లో నెలకొనే పరిస్థితి తీసుకువచ్చారు. నిబంధనలకు విరుద్ధంగా ఎక్కడ ఏమాత్రం వ్యవహరించినా చర్యలు తీసుకోవడానికి ఇదే అధికారులు ఆనాడు ఏమాత్రం వెనుకంజ వేయలేదు. శేషన్‌తర్వాత కమిషన్ అంత తీవ్రంగా వ్యవహరించకపోయినా తన ఉనికిని కాపాడుకుంటూ వస్తున్నది. రానురాను కమిషన్ పట్ల భయభక్తులు సన్నగిల్లిపోతున్నాయి. చట్టాల్లో కూడా కొన్ని లోపాలున్నాయి. వాటిని ఉపయోగించుకుంటున్నారు. ఎన్నికల్లో ఇష్టానుసారంగా వెచ్చిస్తున్ననిధులపై ఉన్నతస్థాయిలో ఎన్నోసార్లు సమావేశాలు, సమీక్షలు జరిగాయి, జరుగుతున్నాయి. ఎన్నికల వ్యయంలో నల్లధనందే పెద్దవాటా అనేది అందరికి తెలిసిందే. ఏదిఏమైనా ఎక్కడో ఒకదగ్గర ఈ అక్రమాలను నిరోధించి అడ్డుకట్టవేసే ప్రయత్నాలు ప్రారంభంకావాలి. అందుకు ఎన్నికల కమిషన్ రాజకీయాలకు అతీతంగా నిష్పాక్షికత, విశ్వసనీయతే ఊపిరిగా పనిచేయాలి. అప్పుడే ప్రజాస్వామ్యానికి అర్థంపర్థం ఉంటుంది. ●

ప్రతీకారాన్ని తీర్చుకుంటే ప్రతి వ్యక్తి తన శత్రువుతో సమానుడే. కాని దాన్ని వదులుకుంటే అతనికన్నా గొప్పవాడవుతాడు.




బేకన్

సాధారణ ప్రజలలో అసాధారణ లక్షణాలు ఉంటాయన్న నమ్మకంపై ప్రజాస్వామ్యం ఆధారపడి ఉంటుంది.



హ్యారీ ఎమర్సన్ పోస్డిక్

## ప్రజావాక్కు



### ధరలు తగ్గించాలి

**ఆకాశానికి** అంటుకుంటున్న కూరగాయల ధరలను చూస్తే సామాన్య, మధ్యతరగతి, బీద ప్రజలు కొనలేని పరిస్థితుల్లో ఉన్నారు. కిలోటమాట ఇరవై ఐదు ఉంటే నేడు యాభై రూపాయలకు, కిలో క్యారెట్ ఎనభై ఉంటే నేడు నూట ఇరవై, కిలో బీన్స్ అరవై ఉంటే నేడు నూట ఇరవైకి కొనడం జరుగుతుంది. ఒకవైపు అధిక వర్షాలతో దిగుబడి తగ్గింది. గతంలో కూరగాయల సాగుభూమి నాలుగునుంచి ఐదు లక్షల ఎకరాలు ఉంటే నేడు కేవలం లక్షన్నర ఎకరాలకు దిగజారిపోయింది. అలాగే అధిక వర్షాలవల్ల కూరగాయలు చెడిపోతున్నాయని హోల్‌సేల్ వ్యాపారులు తక్కువధరకు రైతుల వద్ద కొని వినియోగదారులకు ఎక్కువ ధరకు అమ్మడం జరుగుతుంది. కూరగాయల వ్యవసాయం గిట్టుబాటుకాక నగరాల చుట్టుపక్క ప్రాంతాల్లో రియల్ ఎస్టేట్ వ్యాపారులకు సాగుభూమి అమ్మడం జరుగుతుంది. కావున ప్రభుత్వ అధికారులు రైతులవద్ద నుంచి నేరుగా కూరగాయలు కొని ప్రజలకు ధరలు అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలి.

-ఆళవందార్ వేణుమాధవ్, హైదరాబాద్

### గెలిచేదెవరో..

**మునుగోడు** ఉపఎన్నికలో బి.ఆర్.ఎస్, గెలవకపోతే కెసిఆర్‌పై ప్రతిపక్షాల విమర్శలు మరింత ఎక్కువ అవుతాయి. సొంత రాష్ట్రంలోనే గెలిపించలేకపోయిన పార్టీని ఇక దేశవ్యాప్తంగా ఎలా గెలిపిస్తారని ఈ ఓటమిలో కెసిఆర్‌సత్తా దీంతో తేట తెల్లమయిందని కెసిఆర్ విఆర్ఎస్ తీసుకోక తప్పదని ఇలా ఎన్నో విమర్శలు కెసిఆర్‌పై వెల్లువెత్తుతాయి. ఇక కాంగ్రెస్ ప్రతి ఎన్నికల్లోను ఓడిపోతుంది. ఇప్పుడు మునుగోడులో కూడా ఓడిపోతే ఆ పార్టీ పరిస్థితి మరింత దారుణంగా తయారవుతుంది. మునుగోడు ఉప ఎన్నికలో గెలవకపోతే వచ్చే ఏడాది జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో గెలుపొందడం కష్టమవుతుంది.

-ఎం.శ్రీనివాస్, హైదరాబాద్

### తస్మాత్ జాగ్రత్త

**నేడు5జిసర్వీస్** సేవలు అందుబాటులోకి వచ్చిన విషయం అందరికీ తెలిసిందే. దీన్ని ఆసరాగా తీసుకొని 4జి నుంచి 5జికి మారండంటూ మెసేజ్‌లతోపాటు మేము 5జి సర్వీసెస్ అందిస్తాం అని లింకులు కూడా పంపించి వాటిపైన క్లిక్ చేస్తే చాలు అంటూ సైబర్ నేరగాళ్లు కొత్త మోసాలకు పాల్పడుతున్నారు. అదినమ్మిపొరపాటున ఎవరైనాఆ లింకులపైనా క్లిక్ చేస్తే వెంటనే వారి ఖాతాలోని డబ్బుని కొల్లగొడుతున్నారు. కాబట్టి ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలి.

-నిమ్మగడ్డ కృష్ణ, హైదరాబాద్

### వదలని జ్వరాలు

**వారం రోజులుగా** డెంగీ, చికెన్‌గున్యా, టైఫాయిడ్, విషజ్వర కేసులు గణనీయంగా పెరుగుతున్నాయి కొందరు విషజ్వరాల తీవ్రతను గమనించకుండా సొంత వైద్యం, కాలయాపన చేస్తూ ప్రాణాలమీదకుతెచ్చుకుంటున్నారు. వాతావరణంలో మార్పులు, పారిశుద్ధ్య సమస్యల కారణంగా వారంరోజులుగా జ్వర ఉధృతి పెరిగినట్లు వైద్యనిపుణులు చెబుతున్నారు. ప్రభుత్వ, ప్రైవేట్, ఆస్పత్రుల్లోని వార్డులన్నీజ్వరాల బాధితులతో కిటకిటలాడుతున్నాయి. ప్రధానంగా విషజ్వరాల ప్రభావంతో ప్లేట్ లెట్‌లు తగ్గిపోయి కార్పొరేట్‌వైద్యశాలలో చేరిచికిత్సకు వేలాది రూపాయలు ఖర్చు చేస్తున్నారు. గతంలో కొవిడ్ బారిన పడినవారు ఈ జ్వరాలతో మరింత ఇబ్బందిపడుతున్నారు. జ్వరం మాత్రలు వాడుతున్నా మూడు రోజులపాటు జ్వరం తగ్గకుండా ఉంటే వైద్యులను సంప్రదించి సకాలంలో చికిత్స పొందాలి.

-చల్లాచంద్రశేఖర్‌రెడ్డి, కలువాయి, నెల్లూరుజిల్లా

### గుంతలు పూడ్చేది ఇంకెప్పుడు?

**బండ్లగూడ** జాగీర్ మున్సిపాలిటీ పరిధిలో కుండపోత వర్షాలకు రోడ్లు ఛిద్రమై వాహనాలకు అంతరాయం కలుగుతుంది. బండ్లగూడ జాగీరు ట్రాఫిక్ సిగ్నల్ చౌరస్తా నుండి కిస్మత్‌పూర్ వరకు. వెస్ట్‌ఎండ్ కాలనీ హిమగిరి కాలనీ హైదర్షకోట ప్రాంతాలలో చెరువులను తలపించుతున్నాయి. ప్రమాదాలకు గురి అయిన సంబంధిత అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు ఉండడం సరైన సమయంలో స్పందించకపోవడం గొప్పలు చెప్పుకునే తెలంగాణ ప్రభుత్వానికి అవమానకరం నాణ్యత లేని రోడ్లు లంచగొండి ప్రభుత్వాలకు సంకేతం. ఇప్పటికైనా స్పందించి అధికారులు ప్రజలకు అసౌకర్యం కలగకుండా చేస్తారని కాలనీ వాసులు ఆశించుతున్నారు.

-పూసాల సత్యనారాయణ, హైదరాబాద్

### మూఢనమ్మకాలకు సమాజం బలికానుందా?

ఏమిటో ప్రభుత్వాలు ఎందుకు ఇంత నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయో అర్థం కావడమే లేదు. మూఢనమ్మకాలను, మాంత్రికుల్ని ఎక్కడికక్కడ నియంత్రించకుండా, నిషేధించకుండా, నిర్మూలించకుండా తత్సారం చేస్తుండడంతో వాటి అంతర్యం ఏమై ఉంటుందో తెలియడంలేదు. చట్టాలు, న్యాయాలు కూడా వీటిపై స్పందించలేని దీనస్థితిలో చిక్కుకుపోవడం అత్యంతశోచనీయం. ఎన్నో ఆశలుచూపి మూఢనమ్మకాలపై మక్కువ పుట్టించి తమను విశ్వసించే కొంత మంది వాడుకుంటూ మూఢనమ్మకాలను ప్రచారం చేస్తున్నారు. ఈ మూఢనమ్మకాలను నిర్మూలించే చట్టం రావాలి.

-బి.ఎన్.సత్యనారాయణ, హైదరాబాద్

ఎడిట్ పేజీకి.. ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# పేదరికంతో పలు దేశాలు సతమతం!


ఐ.పి.రావు

గత రెండు సంవత్సరాలుగా కొవిడ్ మహమ్మారి అన్ని రంగాలతోపాటు విద్యారంగంలోనూ తీవ్రమైన అసమానతలకు కారణమైంది. ముఖ్యంగా పేద, మధ్య ఆదాయ దేశాల్లో పిల్లలు చదువు నేర్చుకునే క్రమంలో పెద్దఎత్తున పేదరికం, పలు అసంబద్ధాలు పెరగడానికి కారణం అయింది. 2022 'ది స్టేట్ ఆఫ్ గ్లోబల్ లెర్నింగ్ పావర్టీ' రిపోర్ట్ ప్రకారం కొవిడ్‌కు ముందు, నేర్చుకునే పేదరికం 54శాతం ప్రపంచవ్యాప్తంగా ఉండగా, కొవిడ్ తర్వాత ఈ పేదరికం మరింతగా పెరిగి నేడు 75 శాతానికి పెరిగింది. 10సంవత్సరాల పిల్లల్లో 70 శాతం మంది కనీసం అచ్చు పుస్తకం చదవడం,అర్థం చేసుకోకపోవడం జరుగుతుంది అని తెలిపారు. ప్రపంచదేశాల్లో అభ్యసనా సంక్షోభం మరింత తీవ్రతరం అయింది. దీంతో జీవితకాల సంపాదనలో 21 ట్రిలియన్ డాలర్ల నష్టం వాటిల్లింది. విద్య, అభ్యసన ఘోరంగా ఉంది. తక్కువ, మధ్య ఆదాయ దేశాల్లో పేదరికం పెరగడం వల్ల మూడింటలో ఒకవంతు నేర్చుకునే పేదరికం పెరిగింది. యునెస్కో, యునిసెఫ్ వంటి సంస్థలు నివేదికల ప్రకారం 57 శాతంగా ఉన్న లెర్నింగ్ పావర్టీ నేడు 78 శాతం పెరిగింది. అనగా ప్రపంచ జిడిపిలో 17శాతం ఆదాయం నష్టం వాటిల్లింది. ముఖ్యంగా లాటిన్ అమెరికా, కరేబియన్ ప్రజలు దక్షిణ ఆసియా ప్రాంతంలో ఈ చదువుకునే పరిస్థితి క్షీణించింది. దీనికి కారణం పాఠశాలలు ఎక్కువ కాలం మూతపడటం, ఉద్యోగ ఉపాధి అవకాశాలు లేక ప్రజలు ఆదాయం పడిపోవడం వల్ల ఈ నేర్చుకునే పేదరికం ఆకాశాన్ని తాకింది. ఆఫ్రికా దేశాల్లో 84 శాతంపైబడి ఉన్నట్లు గణాంకాలు చెబుతున్నాయి. ఈ అంశాలు అన్ని 'ఎమర్జింగ్ డేటా' విశ్లేషణ ద్వారా ప్రపంచ వ్యాప్తంగా బహిర్గతం అయింది. అయితే సబ్‌సహారా ప్రాంతంలో కొంతమేరకు బాగానే ఉన్నట్లు తెలుస్తోంది. ప్రతి పిల్లవాడిని పాఠశాలలో ఉంచాలి. తరచూ అభ్యసనా స్థాయిలు పరీక్షించి, మెరుగైన ఫలితాలు సాధించే విధంగా కృషి చేయాలి. బోధనా ప్రాముఖ్యత పెంచాలి. నూతన శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానంతో ముందుకుసాగాలి. వివిధస్థాయిల్లో అసమానతలు, అంతరాలు తొలగించాలి. విద్య వివిధమార్గాల ద్వారా 'ట్రాన్స్‌ఫర్మేషన్' జరగాలి. దీనికి అనుగుణంగా డిజిటల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఏర్పాటు చేసి, విద్యార్థులకు ముఖ్యంగా పాఠశాలలకు అందుబాటులోకి తేవాలి. ఇక భారతదేశంలో 'దాల్‌బర్గ్' రిపోర్ట్ ప్రకారం సుమారు 40 శాతం విద్యార్థులకు డిజిటల్ లెర్నింగ్ అందుబాటులో లేదు అని తెలిపింది. అయితే వాట్సాప్ అందుబాటులో ఉంది. భారత్ నెట్, తెలంగాణ ఫైబర్ గ్రిడ్ మంచి ఫలితాలు ఇస్తున్నాయి. ప్రస్తుతం భారత్ నెట్ ఆధ్వర్యంలో సుమారు 1,80,000 గ్రామాలు నెట్‌వర్క్ కలిగి ఉన్నాయి. స్వయంప్రభ ద్వారా 2017లో 34 'డైరెక్ట్ -టు-హోం' విద్యా సమాచారం అందిస్తున్నారు. అదే సమయంలో నేషనల్ డిజిటల్ లైబ్రరీ దీక్ష యాప్ ద్వారా కరికులం అందుబాటులోకి వచ్చింది. ఇన్ని ఏర్పాట్లు చేసినా భారతదేశంలో నేటికీ 22 శాతం పాఠశాలలకే నెట్‌వర్క్ సామర్థ్యం, సదుపాయాలు కలిగి ఉన్నాయి. నేటికీ గ్రామాల్లో 29శాతం మాత్రమే బ్రాండ్ బ్యాండ్ సౌకర్యాలు కలిగి ఉండగా, నగరాల్లో 93 శాతం ఈ సౌకర్యాలు కలిగి ఉన్నాయి. ప్రస్తుతం మారుతున్న కాలానికి అనుగుణంగా ఉపాధ్యాయులు, విద్యార్థులు నూతన శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానంతో బోధనాభ్యసనా ప్రక్రియలు మరింతగా మెరుగుపరుచుకోవాలి. ఐక్యరాజ్యసమితి సుస్థిర అభివృద్ధి లక్ష్యాలు చేరుకోవాలి. ప్రపంచంలో అత్యున్నత స్థాయికి, చేరుకోవడానికి వివిధ రకాల అంతరాలను నిర్మూలించుకుని,సుస్థిర అభివృద్ధి లక్ష్యాలు చేరుకోవాలి. అదే సమయంలో ప్రభుత్వాలు విద్యారంగానికి ఎక్కువనిధులు మంజూరుచేయాలి. దేశ జిడిపిలో ఆరుశాతం నిధులు ఇకనైనా కేటాయించాలి. భవిష్యత్తు తరాలకు అవసరమైన విద్య, నైపుణ్యాలు కలిగిన విద్యార్థులను తయారు చేసే విధానం అమలు చేయాలి. ఖాళీ పోస్టుల భర్తీకి చర్యలు చేపట్టాలి. లైబ్రరీ లేబరేటరీ సౌకర్యాలు ఏర్పాటు చేయాలి. కొవిడ్ కాలంలో కర్ణాటక రాష్ట్రంలో 'టమ్‌కర్' వంటి స్వచ్ఛంద సంస్థలు విద్యార్థులకు చక్కటి విద్యాబోధన సౌకర్యాలు అందించారు. ఆవిధంగా దేశవ్యాప్తంగా పలుస్వచ్ఛంద సంస్థలు విద్యాభివృద్ధికి కృషి చేయాలి. గిరిజన, వెనుకబడిన ప్రాంతాల్లో ప్రజలకు విద్య అందించేందుకు ముందుకు రావాలి. అప్పుడు మాత్రమే వంద శాతం అక్షరాస్యత సాధించుటకు వీలుకలుగుతుంది. వచ్చే శతాబ్ది ఉత్సవాలు భారత స్వాతంత్ర్య వేడుకలు నాటికైనా ప్రభుత్వాలు, ప్రజలు కలిసి నూరుశాతం అక్షరాస్యత సాధించుటకు మార్గాలు ఇప్పటి నుంచే ప్రణాళికలు రూపొందించి అమలు చేయాలి. ●

# భారత కీర్తిపతాక డాక్టర్ అబ్దుల్‌కలాం

డాక్టర్ దేవులపల్లి పద్మజ

దేశానికి తొలి మిసైల్ అందించిన అబ్దుల్ కలాం తమిళనాడు రాష్ట్రంలోని రామేశ్వరంలో ఒక తమిళ ముస్లిం కుటుంబంలో 1931 అక్టోబరు 15న జన్మించారు. తండ్రి జైనులబ్దీన్ ఒక పడవ యజమాని, తల్లి ఆషియమ్మ ఒక సాధారణ గృహిణి. చిన్నతనం నుండే కుటుంబ సహాయములకై కలాం పనిచేసేవారు. పాఠశాల విద్య తరువాత వారు వార్తాపత్రికలు పంపిణీ చేసేవారు. కలాం కుటుంబంలో చివరి వాడు కావటం వలన తల్లిదండ్రులకు చేరిక ఎక్కువగా ఉండేది. బాల్యం నుండే కష్టపడి కుటుంబ భారాన్ని మోయడానికి స్వచ్ఛందంగా పనిచేసే తత్త్వం కలిగివుండేవారు. విద్యలో ఎప్పుడూ ఏదో నేర్చుకోవాలనే తపనతో వుండేవారు. విద్యార్థిగా సత్ప్రవర్తన కలిగివుండి ఉపాధ్యాయులు చెప్పిన మాటకు గౌరవించి నడుచుకునేవారు. రామనాథపురం స్వార్జ్ మెట్రిక్యులేషన్ స్కూలులో పాఠశాల విద్యపూర్తి చేశాక, తిరుచిరాపల్లిలోని సెయింట్ జోసెఫ్స్ కళాశాలలో భౌతిక శాస్త్రంలో 1954వ సంవత్సరంలో పట్టా పొందారు. 1955లో మద్రాసులో ఏరోస్పేస్ ఇంజినీరింగ్ విద్యనభ్యసించుటకు ప్రవేశం పొందారు. అందులో వారు చేస్తున్న పనిలో పురోగతి లేకపోవుట వలన డీన్ అసంతృప్తి, మూడు రోజుల గడువు విధించి, పూర్తి చేయకపోయినట్లయితే స్కాలర్‌షిప్ రద్దు చేస్తానని బెదిరించగా, ఎంతో శ్రమకోర్చి ప్రాజెక్టు పూర్తిచేసి, డీన్ సంతోషపడేలా చేశారు. యుద్ధ పైలట్ కొరకు ప్రవేశపరీక్ష రాసి అందులో ఉత్తీర్ణత సాధించలేకపోయారు. మద్రాస్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ నుండి పట్టాపొందిన తరువాత 1960లో డి.ఆర్.డి.వోలో ఏరోనాటికల్ డెవలప్మెంట్ ఎస్టాబ్లిష్మెంట్ శాస్త్రవేత్తగా చేరారు. వారు భారత సైన్యం కోసం ఒక చిన్న హెలికాప్టర్ చేయడంద్వారా తమ వృత్తిని ప్రారంభించారు. 1969లో భారత అంతరిక్ష పరిశోధనా సంస్థలో (ఇస్రో) చేరి, మొట్టమొదటి స్వదేశీ ఉపగ్రహ వాహనం (ఎస్.ఎల్.వి-3) ప్రయోగానికి డైరెక్టర్‌గా పనిచేశారు. 1970 సంవత్సరం జులైలో ఈ వాహనం రోహిణీ ఉపగ్రహాన్ని భూమి దగ్గర కక్ష్యలో విజయవంతంగా ప్రవేశపెట్టింది. ఇస్రోలో పనిచేయడం తన జీవితంలో అతిపెద్ద విజయాలలో ఒకటిగా కలాం పేర్కొన్నారు. 1970-1990 మధ్యకాలంలో పోలార్ ఎస్.ఎల్.వి, ఎస్. ఎల్. వి-3 ప్రాజెక్టుల అభివృద్ధికి కృషి చేశారు. 1982వ సంవత్సరంలో డీఆర్డీవో డైరెక్టరుగా బాధ్యతలు స్వీకరించి గైడెడ్ మిసైల్స్ అయిన అగ్ని, పృథ్వీ మిసైళ్లను అభివృద్ధి చేసి ప్రయోగించడంలో కీలక పాత్ర పోషించారు.



నేడు అబ్దుల్ కలాం జయంతి

ఈయనకు తొలి మిసైల్ మ్యాన్' అనే పేరుకూడా ఉంది. జులై 1992 నుండి డిసెంబరు 1999 మధ్య ప్రధానమంత్రి శాస్త్రీయ సలహాదారుగా డిఫెన్స్ రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ ఆర్గనైజేషన్ ముఖ్యకార్యదర్శిగా పనిచేశారు. ఇదే సమయంలో జరిపిన పోఖ్రాన్-2 అణుపరీక్షలలో కలాంరాజకీయ, సాంకేతిక పాత్ర పోషించారు. ఈ అణు పరీక్షతో భారతదేశాన్ని అణ్వస్త్రరాజ్యాల సరసన చేర్చి ఘనత వహించారు. కలాంగారి అత్యంత ఇష్టమైన వృత్తి ఉపాధ్యాయవృత్తి. విద్యార్థులకు, పరిశోధకులకు నిరంతరం ఉత్తేజకరమైన సూచనలు, సలహాలు ఇస్తూ మార్గదర్శకంగాను, ప్రయోగాత్మకంగాను ఉండేవారు. దేశ భవిష్యత్తుకు నిత్యం కలలు కనేవారు. ఆ కలలు సాకారం చేసుకునేందుకు నిరంతరం కృషి చేసేవారు. వీరు అనేక రచనలు చేశారు. ఇండియా-2020, ఇగ్నైటెడ్ మైండ్స్, ఇడియా-మై డ్రీం, ఎన్విజినింగ్ ఎన్ ఎంపవర్డ్ నేషన్ వంటి ప్రభావవంతమైన రచనలు చేశారు. వీరు వింగ్స్ ఆఫ్ ఫైర్, సైంటిస్ట్ టు ప్రెసిడెంట్, ఎటర్నల్ క్వెస్ట్, ది.విజనరీ ఆఫ్ ఇండియా వంటి జీవిత చరిత్రలు రాసి దేశానికి మార్గదర్శకంగా నిలిచారు. డా.ఎ.పి.జె అబ్దుల్ కలాంకు 1981లో పద్మ భూషణ్, 1990లో పద్మ విభూషణ్, 1997లో భారతరత్న వంటి భారతదేశ అత్యున్నత పురస్కారాలు వరించాయి. అలాగే దేశంలో ఉన్న విశ్వవిద్యాల యాలలో కనీసం 30విశ్వవిద్యాలయాలు గౌరవ డాక్టరేట్లు ప్రదానం చేశాయి. కలాం ఆజన్మ బ్రహ్మచారి. క్రమశిక్షణకు అత్యంత ప్రాధాన్యత ఇచ్చేవారు. జన్మరీత్యా ముస్లిం కుటుంబానికి చెందినప్పటికీ భగవద్గీతను కూడా పఠించేవారు. శాంతికాముకుడిగా పేరుగాంచారు. వారు తమకు ముగ్గురు తల్లులు అని గర్వంగా చెప్పుకునేవారు. ఒకరు జన్మనిచ్చిన తల్లి, మరొకరు భారత సంగీతానికి అమ్మ అని పిలువబడే ఎం.ఎస్.సుబ్బలక్ష్మి, మరొకరు ప్రపంచానికి తల్లిగా పిలువబడే మదర్ థెరిస్సా. 'భారత రత్న అవార్డుతీసుకునే సమయంలో తన తలపై ప్రేమగా నిమిరిన ఎం.ఎస్. సుబ్బలక్ష్మి గారిని ఎన్నటికీ మరువలేను' అన్నారు. 'దేశం కాని దేశంలో పుట్టి, మన దేశంలో నలభై ఏళ్లపాటు అమూల్య సేవలందించిన మహనీయురాలు మథర్ థెరిస్సా' అని శ్లాఘించేవారు. వీరు దేశ ప్రథమ పౌరుడిగా 2002 జులై 18 ఎన్నికైనారు. జులై 25వ తేదీన రాష్ట్రపతి భవన్‌లో భారత 11వ రాష్ట్రపతిగా అడుగిడి సమర్థవంతంగా పనిచేశారు. వీరు ఈ ఎన్నికలో అధికార పక్షంతోపాటు, ప్రధాన ప్రతిపక్షమైన కాంగ్రెస్ వారు కూడా మద్దతు నిచ్చారు. కలాంగారు షిల్లాంగ్‌లోని ఎ.ఐ. ఎం.లో జులై 27,2015న విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగిస్తూ తీవ్రమైన గుండెపోటుకు గురై భౌతికదేహాన్ని విడిచారు. వీరి మరణం దేశానికి తీరనిలోటు. వీరి పూర్తి పేరు అవుల్ ఫకీర్ జైనుల్లాబ్దీన్ అబ్దుల్ కలాం. ●

# ప్రపంచంలో 63 కోట్లకు చేరువగా వైరస్ బాధితులు
## 65.58 లక్షలకు చేరుకున్న మృతులు

**జెనీవా, అక్టోబరు 14:** ప్రపంచదేశాల్లో కరోనాకేసులు క్రమేపీ పెరుగుతూ వస్తున్నాయి. శుక్రవారం నాటికిప్రపంచ వ్యాప్తంగా 62.90 కోట్లమందికి కరోనాసోకి65.58 లక్షలమంది చనిపోయారు. మరో 38,601 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 60.81 కోట్లకుపైగా నమోదుకాగా మరో 38,601 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 60.81 కోట్లకుపైగా నమోదుకాగా మరో 1.43 కోట్లమంది ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు. యూరోప్ దేశాల్లో మొత్తం 23.09 కోట్లమందికి కరోనాసోకి వారిలో 19.29 లక్షలమంది చనిపోయారు. మరో 10,040 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 22.34 కోట్లకుపైగా నమోదుకాగా 56.58 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటంచేస్తున్నారు. ఉత్తర అమెరికా దేశాల్లో 11.71 కోట్లమందికి కరోనాసోకి వారిలో 15.46 లక్షలమంది చనిపోయారు. మరో 7775 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 11.23 కోట్లకుపైగానమోదయ్యాయి. మరో 32.71 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు. ఆసియా దేశాల్లో మొత్తం 19.15 కోట్లకుపైగా కరోనా బాధితులుంటే వారిలో 14.83 లక్షలమంది చనిపోయారు. మరో 9492 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 18.55 కోట్లకుపైగా నమోదుకాగా మరో 45.04 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాడుతున్నారు. ఆసియా దేశాల్లో మొత్తం 6.42 కోట్లకుపైగా కరోనా బాధితులుంటే వారిలో 13.31 లక్షలమంది చనిపోయారు. మరో 10,198 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 6.25కోట్లకుపైగానమోదుకాగా మరో 3.48 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు. ఆఫ్రికా దేశాల్లో మొత్తం 1.26 కోట్లకుపైగా కరోనాబాధితులుండగా వారిలో 2,57,732 మంది చనిపోయారు. రికవరీలు 1.20కోట్లవరకూ ఉన్నాయి. మరో 4.02 లక్షలమంది కరోనాతో సతమతం అవుతూ ఆసుపత్రుల్లో చేరారు. 19 ద్వీపకల్పదేశాల్లో మొత్తం 1.25 కోట్లకుపైగా కరోనాబాధితులుంటే వారిలో 21,273 మందిచనిపోయారు. రికవరీలు 1.23 కోట్లకుపైగా నమోదుకాగా మరో 1.60 లక్షలమంది ఇప్పటికీ ఆసుపత్రుల్లోనే కొనసాగుతున్నారు.



### నలుగురు పిల్లలకు మించి ఉంటే
# ప్రభుత్వ పథకాలు రద్దు
## ఆదేశాలు జారీ చేసిన మణిపూర్ ప్రభుత్వం

**గౌహతి, అక్టోబరు 14:** మణిపూర్‌లో నలుగురు పిల్లలకంటే ఎక్కువ మంది ఉన్న కుటుంబాలకు ప్రభుత్వ పథకాలు నిలిపివేస్తామంటూ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటన జారీ చేసింది. నలుగురు పిల్లల కంటే ఎక్కువ ఉన్న కుటుంబాలకు ప్రభుత్వ పథకాలు రద్దు చేయాలని మణిపూర్ రాష్ట్ర జనాభా సంస్థ ఒక ఆర్డినెన్స్ తీసుకువచ్చింది. ఈ తీర్మానాన్ని ముఖ్యమంత్రి ఎన్ బీరేన్ సింగ్ ఆధ్వర్యంలో కేబినెట్ ఆమోదించింది. నలుగురు పిల్లలకు మించి ఉన్న కుటుంబ సభ్యులకు ప్రభుత్వ ప్రయోజనాలు అందవని మణిపూర్ జనాభా సంస్థ తీసుకున్న నిర్ణయాన్ని ప్రస్తుతం అమల్లోకి తీసుకువచ్చింది. ప్రైవేట్ పాపులేషన్ కమిషన్ చేసిన తీర్మానాన్ని రాష్ట్ర అసెంబ్లీ ఏకగ్రీవంగా ఆమోదించింది. మణిపూర్‌లో 2001లో 22.93 లక్షల జనాభా ఉండగా, 2011 జనాభా లెక్కల ప్రకారం 28.56లక్షలు పెరిగింది. పొరుగునున్న అస్సాం రాష్ట్రం ప్రభుత్వ ఉద్యోగంలో ఉన్న దంపతులు, ఒంటరిగా ఉన్న వారైనా 2021, జనవరి 1 నుండి ఇద్దరికి మించి పిల్లలు ఉండకూడదని ఆదేశాలు జారీ చేసింది. ఈ ఆదేశాలు రాష్ట్రంలో బయటి నుంచి వచ్చినవారిని ఏరివేసే ప్రక్రియలా ఉందంటూ బిజెపి ఎమ్మెల్యే కుముక్‌చామ్ జైకిషన్ ఆరోపించారు. అధికారిక లెక్కల ప్రకారం మణిపూర్ పర్వత ప్రాంత జిల్లాల్లో 1971 నుండి 2001 వరకు 153.3 శాతం ఉందని, 2001 నుండి 2011 వరకు 250 శాతానికి పెరిగిందని ఈ పరిస్థితిని తీవ్రంగా పరిగణించాల్సి ఉందన్నారు.

# పంజాబ్ సరిహద్దుల్లో పాకిస్థాన్ డ్రోన్ కూల్చివేత

**అమృత్‌సర్, అక్టోబరు 14:** పంజాబ్‌లోని పాకిస్థాన్ సరిహద్దువైపునుంచి డ్రోన్లు దూసుకువస్తుండటాన్ని గమనించిన సరిహద్దుభద్రతాదళం సిబ్బంది 17 రౌండ్లు కాల్పులుజరిపారు. పాకిస్థాన్‌వైపునుంచి తెల్లవారుఝామున 4.30 గంటలకు ఒక డ్రోన్ వస్తుండటాన్ని గుర్తించినట్లు గస్తీ బృందం ప్రకటించింది. భారత్‌సరిహద్దులోనికి వచ్చినవెంటనే కాల్పులుజరిపి డ్రోన్‌ను నేలకూల్చారు. షాపూర్ సరిహద్దు ఔట్‌పోస్టు సమీపంలోనే సిబ్బంది 17 రౌండ్లు కాల్పులుజరిపారు.

అలాగే వాతావరణంలో మరింత వెలుతురును గుర్తించేందుకువీలుగా లైటింగ్ బాంబులు కూడాప్రయోగించారు. ఎందుకంటే ఆప్రాంతం మొత్తం చీకటి మయంగా ఉండటంతో లైటింగ్‌కోసం బాంబులువేసారు. వెలుతురులో డ్రోన్ కనిపించినవెంటనే కూల్చివేసారు. డ్రోన్‌కు ఒక పెద్ద తాడును కట్టి ఉంచారు. దీనితో వెంటనే గాలింపుచర్యలను కూడా ముమ్మరంచేసారు. బిఎస్ఎఫ్ డైరెక్టర్‌జనరల్ పంకజ్‌కుమార్‌సింగ్ మాట్లాడుతూ డ్రోన్ల ముప్పును ముందే పసిగట్టిన సిబ్బంది అప్రమత్తంతో వ్యవహరించారన్నారు. పాకిస్తాన్, బంగ్లాదేశ్‌లతో భారత్‌కు సరిహద్దు ఉంది. మొత్తం పంజాబ్‌సరిహద్దు 553 కిలోమీటర్లుగా ఉంది. ఈ తీరం మొత్తం బిఎస్ఎఫ్ గార్డులు పహారా కాస్తున్నారు.





### జ్ఞానవాపి మసీదు కేసులో శివలింగానికి కార్బన్ డేటింగ్‌కు అనుమతించబోమన్న
# వారణాసి కోర్టు

**వారణాసి, అక్టోబరు 14:** ఉత్తర్‌ప్రదేశ్‌లోని వారణాసిలో గల జ్ఞానవాపి మసీదు కేసులో వారణాసి కోర్టు శుక్రవారం కీలక తీర్పు వెల్లడించింది. ఆ మసీదు ప్రాంగణంలో బయటపడ్డ శివలింగానికి కార్బన్ డేటింగ్ పరీక్ష (ఏ కాలంనాటిదో తెలుసుకునేందుకు చేసే కార్బన్ పరీక్ష) నిర్వహించాలని కోరుతూ వేసిన పిటిషన్‌ను కోర్టు కొట్టివేసింది. జ్ఞానవాపి మసీదు విషయంలో కోర్టులో పలు పిటిషన్లు దాఖలు చేసిన నలుగురు హిందూ మహిళా భక్తులు శివలింగానికి కార్బన్ పరీక్ష జరిపించాలని కోరుతూ ఓ పిటిషన్ వేసిన విషయం తెలిసిందే. హిందూ మహిళా భక్తులు వేసిన పిటిషన్‌పై అభ్యంతరాలుంటే తెలపాలని మసీదు కమిటీని వారణాసి కోర్టు కోరింది.

### అమెరికాలో బాలుడి కాల్పులు.. పోలీస్ అధికారిసహా ఐదుగురి మృతి

**వాషింగ్టన్, అక్టోబరు14:** అమెరికాలోని ఉత్తర కరోలినా రాజధాని రాలీలో గురువారం 15 ఏళ్ల బాలుడు జరిపిన కాల్పుల్లో ఐదుగురు చనిపోగా, ఒకరు తీవ్రంగా గాయపడ్డారు. నగరంలోని నీస్ వద్ద గ్రీన్‌వే సమీపంలో సాయంత్రం ఈ దాడి జరిగినట్లు నగర మేయర్ మారీ అన్నా బాల్డ్‌విన్ తెలిపారు. విధులు పూర్తి చేసుకొని ఇంటికి వెళ్తున్న ఓ పోలీస్ అధికారి కూడా ఈ ఘటనలో మృతి చెందినట్లు తెలిపారు. కాల్పులకు పాల్పడ్డ నిందితుడిని పోలీసులు అరెస్ట్ చేశారు.



# అధ్యక్ష ఎన్నికల ఓటర్ల జాబితాలో 500 పేర్లు తొలగింపు

## ఉన్న జాబితాల్లో చిరునామాలు, ఫోన్ నెంబర్లు కూడా గల్లంతు
## కాంగ్రెస్ అధ్యక్ష అభ్యర్థి శశిథరూర్ వర్గం ఫిర్యాదులు

**న్యూఢిల్లీ, అక్టోబరు 14:** కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష ఎన్నికలకు పోలింగ్ తేదీ సమీపిస్తున్న కొద్దీ పార్టీలో లుకలుకలు బయటకు వస్తున్నాయి. శశిథరూర్ వర్గం తమ నాయకుడు నామినేషన్ వేసేనాటికి ఎన్నికల ఓట్ల జాబితాలో 500 పేర్లను తొలగించారని పార్టీ ఎన్నికల అథారిటీకి ఫిర్యాదులుచేసింది. నామినేషన్ వేస్తున్న సమయంలోనే ఎవరెవరు ఓటింగ్‌లో పాల్గొంటున్నారన్నది జాబితా థరూర్‌కు ఇచ్చారు. వీటిలో చిరునామాలు, ఫోన్‌నెంబర్లుకానీ ఏమీ లేవని విమర్శలు వచ్చాయి. దీనితో థరూర్ వర్గం సిఇసిని సహకరించాలనికోరింది. ఈనెల ఐదవ తేదీ ఎన్నికలఅథారిటీ రెండోజాబితాను ఇచ్చింది. ఆసక్తికరమైన అంశం ఏమిటంటే ఈ జాబితాలో సుమారు 500 మందిపేర్లు లేవు. తొలిజాబితాలో ఈపేర్లు అన్నీ ఉన్నాయి. అందుకుబదులుగా అదనపు పేర్లు 600వరకూ వచ్చాయి. ఈనెల 13వ తేదీ ఢిల్లీపిసిసి కార్యాలయంలో మాట్లాడిన శశిథరూర్ ఈ జాబితాలపై ఉన్న సమస్యలను కూడా ప్రస్తావించారు. ఎవ్వరిపేర్లువద్దకూడా సమగ్ర చిరునామాలు, కనీసం మొబైల్‌నెంబర్లు కూడా లేవని అన్నారు. కొందరిపేర్లు ఉన్నా ఫోన్‌నెంబర్లు, చిరునామాలు లేవని దీనివల్లనే వారిని సంప్రదించడం కూడా కష్టం అయిందని అన్నారు. అయితే తానెవ్వరిమీద ఫిర్యాదులుచేయడంలేదని, ఎదురవుతున్న సమస్యలు మాత్రమే ప్రస్తావించానని, జాబితాల్లో ఉన్న తప్పులు ఎన్నికల అథారిటీ దృష్టికి తెస్తున్నట్లు తెలిపారు. పార్టీకి గత 22 ఏళ్లుగా సంస్థాగత ఎన్నికలు జరగనందున ఈసారి ప్రజాస్వామ్య యుతంగా జరుగుతాయనే భావిస్తున్నట్లు తెలిపారు. ఆయన ప్రచారం విభాగంమేనేజర్ సల్మాన్ అనీస్‌సోజ్ మాట్లాడుతూ వివిధ స్థాయిల్లో ప్రతినిధుల జాబితాలపై కూడా ఫిర్యాదులు వచ్చాయని, కొన్ని పరిష్కరించుకోగలిగామని, కొన్ని కాలేదని అన్నారు. కేంద్ర ఎన్నికల అథారిటీ దృష్టికి తీసుకెళ్లామని కూడా అనీస్ చెప్పారు. ఈ లోపాలవల్లనే కాంగ్రెస్ అభ్యర్థి శశిథరూర్ టీమ్ అందరినీ కలుసుకోలేకపోతోందని పేర్కొంటున్నారు. గడచిన ఏడురోజుల్లోనే ఖర్గే 25 కాంగ్రెస్ రాష్ట్ర విభాగాలను కలిసారని, శశిథరూర్ కేవలం ఐదు యూనిట్లను మాత్రమే కలుసుకోగలిగారు. చివరి రెండురోజుల్లో థరూర్ పాట్నా, భోపాల్; లక్నోలకు వెళ్లనున్నారు. తిరువనంతపురానికి వచ్చి ఆయన తన ఓటుహక్కు వినియోగించుకుంటారు. అలాగే ఖర్గే భువనేశ్వర్, చెన్నైలకు వెళ్లి అక్కడినుంచి నేరుగా ఢిల్లీకి వెళతారని చెపుతున్నారు. అయితే ప్రచారంలో ఎక్కువగా ఖర్గేకే మొగ్గుచూపిస్తున్నారు. హైకమాండ్ ఆశీస్సులు కూడా ఆయనకే ఎక్కువ ఉన్నట్లు స్పష్టం అవుతోంది. ఇదే అంశాన్ని థరూర్‌సైతం ఇటీవల స్పష్టంచేసారు. ఢిల్లీ పిసిసి కార్యాలయానికి తాను వెళ్లినపుడు కేవలం 20 మంది మాత్రమే అక్కడ ఉన్నారని, అలాగే కొన్ని రాష్ట్రాల్లో పిసిసి చీఫ్‌లు కూడా తనను కలుసుకునేందుకు ఆసక్తిని చూపించలేదని థరూర్ అన్నారు. ఖర్గేపట్ల చూపించిన వైఖరి తనపట్ల కనిపించలేదని ఇవేమీ ఫిర్యాదులు కాదని, నేతల్లో వెలుగుచూస్తున్న వైఖరిని స్పష్టంచేస్తున్నట్లు తెలిపారు. అలాగే చెన్నైలో కూడా ఖర్గేపర్యటనకు తన పర్యటనలో ఉన్న తేడాలు వెల్లడించారు. గతవారంలో తాను చెన్నైకు వెళ్లినపుడు 700 మందికిపైగా ప్రతినిధులున్న రాష్ట్రంలో కేవలం వేళ్లపై లెక్కపెట్టగలిగిన వారు మాత్రమే ఉన్నారని, అదికూడా వారంతా సామాన్య పౌరులేనని థరూర్ వర్గం నేతలు ఆరోపించారు. అయితే తానేమీ వెనక్కి తగ్గనని గెలిచినా ఓడినా తాము బరిలోనే నిలుస్తామని అన్నారు. ఆయన ఎన్నికల్లో గెలవకపోయినా ఆయనకు ఎన్నికల్లో లభించే ఓట్లు ప్రామాణికంగా నిలుస్తాయన్నారు. 1997లో నిర్వహించిన పోలింగ్‌లో శరద్‌పవార్‌కు 12శాతం ఓట్లు వచ్చాయి. అలాగే ఇపుడు శశిథరూర్‌కుసైతం 12శాతం ఓట్లు లభించినట్లయితే ఆయనపట్ల పార్టీలో ఆదరణ ఉన్నట్లేనని చెపుతున్నారు. ఆనాడు సీతారామ్‌కేసరిపై పవార్‌పోటీచేస్తే 12శాతం ఓట్లుసాధించారు. పార్టీలో మార్పులురావాలని, సంస్కరణలు రావాలని కోరుతున్న దేశవ్యాప్త నేతలు ఈ ఎన్నికల్లో మార్పులు వస్తాయనే భావిస్తున్నట్లు థరూర్ టీమ్ చెపుతోంది. అందుకు అనుగుణంగానే ఈ ఎన్నికల్లో తాము గెలిచినా గెలవకపోయినా గత ఎన్నికల్లో పవార్‌సాధించిన 12శాతం ఓట్లకంటే మరిన్ని ఎక్కువ ఓట్లు లభిస్తాయని థరూర్ వర్గీయులు పేర్కొంటున్నారు.



## అణుజలాంతర్గామి నుంచి బాలిస్టిక్ క్షిపణి ప్రయోగం విజయవంతం

**న్యూఢిల్లీ, అక్టోబరు 14:** అణుశక్తితో నడిచే జలాంతర్గామి ఐఎన్ఎస్ అరిహాంత్‌శుక్రవారం బంగాళాఖాతంనుంచే నిర్వహించిన బాలిస్టిక్ క్షిపణి ప్రయోగం విజయవంతం అయింది. అత్యధిక ఖచ్చితత్వంతో ఈప్రయోగం విజయవంతం అయిందన్నారు. భారత దేశంయొక్క వ్యూహాత్మక అణుయుద్ధ సామర్థ్యాలను ఈ ప్రయోగం చాటిచెప్పిందని రక్షణశాఖ వెల్లడించింది. శుక్రవారం ఐఎన్ఎస్ అరిహాంత్ జలాంతర్గామి నుంచి ప్రయోగించగలిగే శక్తివంతమైన బాలిస్టిక్ క్షిపణిని ప్రయోగించిందని రక్షణరంగ ఉన్నతాధికారులు తెలిపారు. నిర్వహణ పరంగాను, సాంకేతికత పరంగాను అన్ని పారామీటర్లు నిర్దిష్టంగా పని చేసాయని ప్రకటనలో వివరించారు. భారత్‌కు చెందిన అణుశక్తివంతమైన బాలిస్టిక్ క్షిపణి ప్రయోగ సబ్‌మెరైన్ కార్యాచరణను అత్యంత నిశితంగా పరిశీలించి మరీ ప్రయోగించారు. ఇందుకు ఐఎన్ ఎస్ అరిహాంత్ వేదికగా నిలిచింది. అణ్వాయుధాలను పూర్తిగా నిర్మూ లించేందుకు వీలుగా భారత్ అణునిరాయుధీకరణ కార్యా చరణపై ప్రపంచ వ్యాప్తంగా విస్తృత ప్రాతిపదికన తన వాణిని వినిపిస్తున్న భారత్ ఇతర దేశాలకు సమాంతరంగా అణు సాయుధ సామగ్రిని పెంచుకోక తప్పడంలేదు.

# ఉక్రెయిన్‌ను నాటోలో చేర్చుకుంటే మూడో ప్రపంచ యుద్ధమే
## పశ్చిమ దేశాలకు రష్యా మరోసారి హెచ్చరిక

**మాస్కో, అక్టోబరు 14:** ఉక్రెయిన్‌ను నాటోలో చేర్చుకుంటే మూడో ప్రపంచ యుద్ధానికి దారితీస్తుందని రష్యా సెక్యూరిటీ కౌన్సిల్ డిప్యూటీ సెక్రటరీ అలెగ్జాండర్ వెన్డిక్టోవ్ హెచ్చరించారు. రష్యా ప్రభుత్వ వార్తా సంస్థ టాస్ ఏజెన్సీకి ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన ఈ హెచ్చరిక చేశారు. ఈ విషయం ఉక్రెయిన్ పాలకులకు బాగా తెలుసని ఆయన అన్నారు. ఉక్రెయిన్‌కు సాయం చేసే దేశాలను యుద్ధంలో పాలుపంచుకుంటున్నట్లుగానే పరిగణిస్తామని మరోసారి స్పష్టం చేశారు. ఉక్రెయిన్ నుంచి ఇటీవల ఆక్రమించిన నాలుగు భాగాలను రష్యాలో విలీనం చేస్తున్నట్లు పుతిన్ ప్రకటించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో తాము ఒంటరిగా రష్యాను ఢీకొనలేమన్న ఆందోళన ఉక్రెయిన్ పాలకుల్లో నెలకొంది. దాంతో, నాటోలో చేర్చుకోవాలని ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్స్కీ పశ్చిమదేశాలను పదేపదే వేడుకుంటున్నారు. తమను త్వరగా నాటో సైనిక కూటమిలో చేర్చుకోవాలని ఇటీవల మరోసారి విజ్ఞప్తి చేశారు. నాటోలో ఉక్రెయిన్‌ను చేర్చుకుంటే కూటమిలోని దేశాలు ప్రత్యక్షంగా రష్యాతో తలపడాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది. దాంతో, అది మూడో ప్రపంచ యుద్ధానికి దారితీస్తుందనడంలో అతిశయోక్తేమీలేదు. నాటో పుట్టు పూర్వోత్తరాలు పరిశీలించినా..ఆ కూటమి ప్రధాన లక్ష్యం యూరప్ ప్రాంతంలో రష్యాను కట్టడి చేయడమే. రష్యాను అదుపులో ఉంచగలిగితే ప్రపంచంలో నాటో కూటమిని సవాల్ చేయడం ఎవరి వల్లా కాదని అమెరికాసహా కూటమిలోని పశ్చిమదేశాలు అంచనా వేస్తున్నాయి. ఇక మూడో ప్రపంచ యుద్ధం వాస్తవంగా జరిగితే..ఇక ఆ తర్వాత యుద్ధాలేమీ ఉండవు. అది కచ్చితంగా అణు యుద్ధమే అవుతుంది.



రష్యా వద్ద శక్తివంతమైన అణుబాంబులతోపాటు వాటిని ప్రపంచంలోని ఏ మూలకైనా మోసుకుపోగల ఖండాంతర క్షిపణులున్నాయి. అంతేగాక సాక్షాత్తూ అమెరికాపైనే సముద్ర మార్గంలోనూ అణుబాంబులతో విరుచుకుపడగల అణు జలాంతర్గాములు రష్యా వద్ద ఉన్నట్లు భావిస్తున్నారు. అత్యంత శక్తివంతమైన ఆయుధ సంపత్తి ఉన్న అమెరికా, రష్యాల మధ్య యుద్ధమే గనుక సంభవిస్తే ఈ భూ ప్రపంచంపై మానవజాతి అంతరించిపోయే ప్రమాదముంది.

## ఒక్కరోజులో కరోనా కేసులు 2675, మృతులు 7
## దేశంలో మొత్తం కరోనా బాధితులు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,అక్టోబర్14:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది.గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 2675 కేసులు నమోదయ్యాయి. ఏడుగురు మరణించారు.ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,46,23,997కి చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది.మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,40,68,557 మంది కోలుకోగా 26,583మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు.ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,28,857కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.76 శాతంగా ఉంది.దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.19శాతంగా ఉంది.

# ఎన్నికల బాండ్లపై కేంద్రం స్పందించాల్సిందే
## పిటిషనర్ల సవాల్‌పై కేంద్రానికి సుప్రీం సూచనలు

**న్యూఢిల్లీ, అక్టోబరు 14:** ఎన్నికల బాండ్లు ఎక్కడినుంచి వస్తున్నాయి? ఈ బాండ్లరూపంలో విరాళాలు స్వీకరణలో పారదర్శకత ఉందా అన్నఅంశంపై ప్రభుత్వం వివరణ ఇవ్వాలని సుప్రీంకోర్టు ఆదేశించింది. రాజకీయ పార్టీలకు విరాళాలుగా వస్తున్న సొమ్ము ఎన్నికల బాండ్ల రూపంలో వస్తోందని, ఈసొమ్ము ఎక్కడినుంచి వస్తోంది? మూల వనరులు ఏమిటన్న అంశంపై ప్రభుత్వం వద్ద నిర్దిష్టమైన సమాచారం ఉందా అని సుప్రీంకోర్టుప్రశ్నించింది. ఈ వ్యవస్థ పారదర్శకంగా ఉందా? ఎక్కడినుంచి సొమ్ములు వస్తు న్నాయనేందుకు సమాచారం ఇవ్వగలరా అని జస్టిస్ బిఆర్ గవాయి, జస్టిస్ బివి నాగరత్నలతో కూడిన బెంచ్ కేంద్రాన్ని ప్రశ్నించింది. బాండ్ల రూపంలో స్వీకరిస్తున్న సొమ్ముకు పూర్తి పారదర్శకత ఉందని, నల్లధనం లేదా లెక్కలుతేలని సొమ్మును ఈ బాండ్లరూపంలో తీసుకురాలేమని సొలిసిటర్‌జనరల్ తుషార్‌మెహతా ప్రభుత్వం తరపున సమాధానం ఇచ్చారు. హిమా చల్‌ప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల నిర్వహణకు తేదీలు ప్రకటించిన వెనువెంటనే సుప్రీంనుంచి ఈ వ్యాఖ్యలురావడం ప్రాధాన్యత సంతరించుకుంది. సీనియర్ న్యాయవాది కపిల్ సిబాల్‌పిటిషనర్లతరపున వాదనలు వినిపించారు. స్వేఛాయుతమైన, నిష్పాక్షిక ఎన్నికలు 324వ అధికరనం కింద నిర్వహించేందుకు ఈ స్కీం విఘాతం కలిగిస్తోందని అన్నారు. ప్రతిరాష్ట్రం ఎన్నికలకుముందు ఎన్నికల బాండ్లను జారీచేస్తున్నారని సీనియర్ న్యాయవాది ప్రశాంత్‌భూషణ్ అన్నారు. ఎన్నికలు ఎప్పుడు జరుగుతాయన్నాయని న్యాయమూర్తులు అడిగిన ప్రశ్నకు శుక్రవారం గుజరాత్; హిమాచల్‌ప్రదేశ్‌ల ఎన్నికల షెడ్యూలు విడుదలవుతుందని భూషన్ స్పందించారు. రాజ్యాంగంలోని 324 అధికరణాన్ని ఈ ఎన్నికల బాండు ప్రభావితంచేస్తున్నాయని, సమగ్ర ధర్మాసనం ఈ బాండ్లకేసు విచారణ చేయాలని అన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో స్వేఛ, నిష్పాక్షిక ఎన్నికలే కీలకమని రాజకీయ పార్టీలకు నిధు లు అందించడం, తద్వారా స్వేచ్ఛగా ఓటు హక్కు వేయడాన్ని ప్రలోభాలకు గురిచేయడమేనని అన్నారు. సమగ్ర ధర్మాసనానికి బదిలీచేయడం అనేది చీఫ్‌జస్టిస్ పరిధిలోనిదని అన్నారు. ఈస్కీంను సవాల్‌చేస్తూ దాఖలయిన పిటిషన్లలో మూడు కీలక అంశాలు ముడిపడి ఉన్నాయని ప్రశాంత్‌భూషణ్ పేర్కొన్నారు. ఎన్నికల బాండ్ల కాలపరిమితి, చెల్లుబాటుపైనా పిటిషనర్లు సవాల్‌చేసారు. సమాచార హక్కుచట్టంపరిదిలో రాజకీయ పార్టీలను ఈ అంశంపె ప్రశ్నించవచ్చా లేదా అనేది కూడ ఆస్పష్టంచేయాలని కోరారు. విదేశీపరిహారాలక్రమబద్దీకరణ చట్టానికి వెను వెంటనే చేసిన సవరణలపైనా విచారణ జరపాలని కోరారు. ఈపిటిషన్లను విచారించేందుకు సమగ్ర దర్మాసనానికి నివేదించాలని అత్యవసర విచారణచేయాలని పిటిషనర్ తరపున్యాయవాదులు కపిల్‌సిబాల్ పట్టుబట్టారు. అయితే ఏడేళ్లనుంచి పెండింగ్‌లో ఉన్న ఈపిటిషన్‌ను జనవరిలో విచారిస్తామని జస్టిస్ గవాయి సూచించారు. పిటిషనర్ల తరపు వాదనలు విన్నతర్వాత డిసెం బరు ఆరవ తేదీ విచారణ చేసేందుకు నిర్ణయించింది.



## డిజిటల్ వ్యవస్థలతో ఆర్థికవృద్ధి రికవరీ - ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్

**వాషింగ్టన్, అక్టోబరు 14:** ఆర్థికమాంద్యం ఛాయలు భారత్‌కు తాకే అవకాశం లేదని, సుస్థిరమైన రికవరీ ఉందని ప్రభుత్వపరంగా శరవేగంగా డిజిటైజేషన్ కార్యాచరణ అమలవుతుండటంవల్లనే ఆర్థిక వ్యవస్థలో రికవరీపెరిగిందన్నారు. చెల్లింపులు, హెల్త్‌కేర్, విద్య, రెగ్యులేటరీ వ్యవహారాల్లో డిజిటల్ విధానాలు అందుబాటులోకి రావడంతో ఆర్థికవ్యవస్థ వృద్ధికి మరింత బూస్ట్ ఇచ్చినట్లయిందన్నారు. గడచిన రెండేళ్లలోప్రభుత్వంచేపట్టిన చర్యల కారణంగానే ఆర్థికవ్యవస్థన వాణిజ్యరంగాలు సవ్యదిశలో ముందుకు పోతున్నాయన్నారు. జాన్ హాప్కిన్స్ స్కూల్ ఆఫ్ అడ్వాన్స్డ్ ఇంటర్నేషనల్ స్టడీస్‌లో జరిగిన ముఖాముఃలో ఆర్థికమంత్రి భారత్‌లోచేపట్టిన ఏకైక డిజిటల్ ప్రభుత్వ ఉత్పత్తుల వ్యవస్థపై ప్రసంగించారు. సుస్థిర బాటలో ఆర్థికవృద్ధి నడుస్తోందన్నారు. ప్రపంచ వ్యాప్తంగా ఏర్పడిన సవాళ్లు, డిమాండ్‌పరంగా ఉన్న ప్రతికూలతలు, ఎగుమతులు డాలరుతో రూపాయి మారకం విలువలు వంటివిఎదురవుతున్నా భారత్ సుస్థిర వృద్ధితోనే కొనసాగుతున్నదన్నారు. ప్రజాశ్రేయస్సుకోసం డిజిటల్ టెక్నాలజీని భారత్‌లో వేగంగా అమలుచేస్తున్నట్లు ఆమె చెప్పారు. ఇంటివద్దనే ఉండి చిన్న చిన్న వ్యాపారస్తులుసైతం నేడు భారత్‌లో రుణపరపతి పొందగలుగుతున్నారన్నారు. కొవిడ్ మహమ్మారి, లాక్‌డౌన్ల నష్టాలనుంచి భారత్ పూర్తిగా రికవరీ అయిందని డిజిటల్ వ్యవస్థతోనే మరింత సుస్థిరత ఏర్పడుతుందన్నారు. కొవిన్ యాప్ వల్లనే భారతీయులు ఇపుడు ఎలాంటి పత్రాలు లేకుండా విదేశాలకు వెళ్లగలుగుతున్నారన్నారు. ఇపుడు వారు ఫోన్‌లోనే చూపించుకోవచ్చన్నారు.



## ఆస్ట్రేలియాలో భారత విద్యార్థిపై కత్తితో దాడి
## 11 కత్తిగాట్లతో చికిత్స పొందుతున్న యుపి విద్యార్థి

**లక్నో, అక్టోబరు 14:** ఆస్ట్రేలియాలో భారత్‌కు చెందిన పిహెచ్‌డి విద్యార్థిపై ఓ దుండగుడు కత్తితో దాడి చేసి తీవ్రంగా గాయపరిచిన ఘటన ఆలస్యంగా వెలుగు చూసింది. ఉత్తర్‌ప్రదేశ్‌కు చెందిన శుభంగార్గ్(28) ఐఐటి పూర్తి చేసిన తర్వాత సిడ్నీలోని న్యూసౌత్ వేల్స్ యూనివర్సిటీలో పిహెచ్‌డిలో చేరారు. ఈ నెల 6వ తేదీ రాత్రి 10..30 సమయంలో ఎటిఎం నుంచి డబ్బులు తీసుకొని తిరగి వెళ్తుండగా.. ఓ వ్యక్తి అతని వెంటపడి కత్తితో బెదిరించాడు. డబ్బులు ఇవ్వాలని బెదిరించగా..శుభం నిరాకరించారు. దాంతో, ఆ ఆగంతకుడు కత్తితో శుభంపై విచక్షణారహితంగా పొడిచాడు. ఈ దాడిలో శుభం ముఖం, ఛాతి, పొట్టపై తీవ్ర గాయాలయ్యాయి. మొత్తం 11 కత్తిగాట్లు అతని శరీరంపై దిగాయి. గాయాలతోనే సమీపంలోని ఓ ఇంట్లోకి వెళ్లగా.. అతణ్ని వారు ఆస్పత్రికి తరలించారు. ప్రస్తుతం శుభం పరిస్థితి ఆందోళనకరంగా ఉంది. శుభం తల్లిదండ్రులు యుపిలోని ఆగ్రాలో ఉంటున్నారు. తండ్రి రామ్‌నివాస్ ఈ నెల 8న కుమారుడికి ఎన్నిసార్లు కాల్ చేసినా అటు నుంచి స్పందన లేదు. దాంతో, అనుమానం వచ్చిన రామ్‌నివాస్.. శుభం మిత్రులకు ఫోన్ చేశారు. దాంతో, శుభంపై దాడి జరిగిన విషయం రామ్‌నివాస్‌కు తెలిసింది. శుభం పొట్టపై తీవ్ర గాయం కావడంతో 11 గంటలపాటు శస్త్ర చికిత్స జరిగిందని ఆయన స్నేహితులు తెలిపారు. మెరుగైన వైద్యం అందేలా చూడాలని కేంద్ర, రాష్ట్ర(యుపి) ప్రభుత్వాలకు శుభం కుటుంబసభ్యులు విజ్ఞప్తి చేశారు.

## మాస్కో- ఢిల్లీ విమానానికి బాంబు బెదిరింపు!
## విస్తృత తనిఖీలు జరిపిన భద్రతా సిబ్బంది

**న్యూఢిల్లీ, అక్టోబరు 14:** మాస్కో నుంచి 400 మంది ప్రయాణికులు, సిబ్బందితో ఢిల్లీ బయల్దేరిన ఓ విమానంలో బాంబు ఉందంటూ అధికారులకు వచ్చిన బెదిరింపు ఈ మెయిల్ కలకలం సృష్టించింది. దీంతో అప్రమత్తమైన భద్రతా సంస్థలు ఇందిరాగాంధీ అంతర్జాతీయ విమానాశ్రయంలో భద్రతను కట్టుదిట్టం చేసి, విస్తృత తనిఖీలు చేపట్టారు. మాస్కో నుంచి ఢిల్లీ బయల్దేరిన విమానంలో బాంబు ఉందంటూ సిఐఎస్ఎఫ్‌కు గురువారం అర్ధరాత్రి ఈ మెయిల్ వచ్చింది. ఈ విమానం ఢిల్లీ ఎయిర్‌పోర్టులో శుక్రవారం తెల్లవారుజామున 3.20 గంటల ప్రాంతంలో ల్యాండ్ అయింది. బెదిరింపుల నేపథ్యంలో అంతకుముందే ఎయిర్‌పోర్టులో భద్రతను పెంచారు. విమానం ల్యాండ్ అవగానే అందులోని 386 మంది ప్రయాణికులు, 14 మంది సిబ్బందిని సురక్షితంగా కిందకు దించి విస్తృత తనిఖీలు చేపట్టారు. అయితే ఈ తనిఖీల్లో అనుమానాస్పద వస్తువులేమీ కనిపించకపోవడంతో అధికారులు ఊపిరి పీల్చుకున్నారు. ప్రస్తుతం విమానాన్ని ఐసోలేషన్‌లో ఉంచారు. ఘటనపై దర్యాప్తు చేపట్టినట్లు ఢిల్లీ పోలీసులు వెల్లడించారు. ఇటీవల భారత గగనతలంలోకి వచ్చిన ఓ ఇరాన్ విమానానికి కూడా ఇలాంటి బెదిరింపులే వచ్చిన విషయం తెలిసిందే. మన గగనతలం మీదుగా ఎగురుతున్న ఇరాన్ విమానంలో బాంబు ఉన్నట్లు సమాచారం అందడంతో అధికారులు హుటాహుటిన ముందుజాగ్రత్త చర్యలు చేపట్టారు. భారత వాయుసేనకు చెందిన రెండు ఫైటర్ జెట్లు ఆ విమానాన్ని అనుసరించాయి కూడా. బెదిరింపుల నేపథ్యంలో ఆ విమానాన్ని జైపుర్ లేదా చండీగఢ్‌లో దించాలని అధికారులు పైలట్లకు సూచించారు. అందుకు వారు నిరాకరించడంతో ఆ విమానం భారత గగనతలం వదిలి చైనా వెళ్లిపోయింది. ఆ తర్వాత బాంబు బెదిరింపు ఉత్తిదే అని తేలింది.

# అధికారంలోనికి రాగానే.. అడ్వకేట్లకు మంచి అవకాశాలు కల్పిస్తాం.

## టిడిపి జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు నాయుడు

**మంగళగిరి, అక్టోబర్ 14, ప్రభాతవార్త :** తెలుగుదేశం పార్టీ లీగల్ సెల్ నూతన కమిటీ ప్రమాణ స్వీకార కార్యక్రమం శుక్రవారం పార్టీ కేంద్ర కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు



ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. తొలుత నూతన కమిటీకి శుభాకాంక్షలు తెలిపారు.. లీగల్ సెల్ విభాగం చాలా కీలకమైన విభాగం అన్నారు. స్వాతంత్ర్య ఉద్యమంలో సైతం న్యాయవాదులు కీలకంగా ఉన్నారని చెప్పారు. జాతీయ భావాలు ఉన్న ప్రాంతీయ పార్టీ టిడిపి అని దేశంలో శాసన, కార్యనిర్వాహక, మీడియా, న్యాయ వ్యవస్థలు కీలకం అన్నారు. ఏ వ్యవస్థ తప్పుచేసినా సరిదిద్దే అధికారం న్యాయవ్యవస్థకు ఇచ్చారని అన్నారు. తన 40ఏళ్ళలో ఇంతటి దుర్మార్గమైన ప్రభుత్వాన్ని చూడలేదన్నారు. తెలుగుదేశం పార్టీ ఆవిర్భావంలో 47మంది అడ్వకేట్లకు టిక్కెట్లు ఇచ్చారని గుర్తుచేశారు. 20మంది డాక్టర్లు, 8మంది ఇంజనీర్లు, 125మంది గ్రాడ్యుయేట్లకు టిక్కెట్లు ఇచ్చామన్నారు. విద్యావంతులను రాజకీయాల్లో ప్రోత్సహించామని, లీగల్ సెల్‌కు పనిచేసిన కనకమేడల ఇప్పుడు రాజ్యసభ సభ్యునిగా ఉన్నారని తెలిపారు. పార్టీలో అన్నింటి కంటే ముఖ్యమైన అనుబంధం సంస్థ లీగల్ వింగ్ అని చెప్పారు. ఈ రాష్ట్రంలో ప్రాధమిక హక్కులు లేవా... టిడిపి మీడియా కో-ఆర్డినేటర్ నరేంద్ర ఏం తప్పుచేశాడని అరెస్టు చేశారని ప్రశ్నించారు. నరేంద్రను పోలీసు కస్టడిలో హింసించే అవకాశం ఉందని ముందే డిజిపికి అందరికీ లేఖలు రాశామన్నారు. అడ్వకేట్లు తమ విధులు నిర్వహిస్తూనే పార్టీ కార్యకర్తల కోసం సమయం పెట్టాలని కోరారు. అన్యాయంగా కార్యకర్తలపై అమాయకులపై తప్పుడు కేసులు పెట్టినవారిని కట్టడి చేయాలంటే ప్రైవేటు కేసులు వేయాల్సిందేనన్నారు. ప్రతి నియోజకవర్గంలో అడ్వకేట్లు ఒక టీంగా ఏర్పడి అక్కడి కేసులపై గైడ్ చేయాలని సూచించారు. తాను జీవితంలో ఎప్పుడూ భయపడలేదని, తాను ఎదుర్కొన్నన్ని సంక్షోభాలు ఎవరూ ఎదుర్కోలేదని, అధికారంలోనికి వచ్చిన తర్వాత అడ్వకేట్లకు మంచి అవకాశాలు కల్పిస్తామని చెప్పారు.




# ప్రజారోగ్యాన్ని విస్మరించే పరిశ్రమలకు తాళం వేస్తాం

## కలెక్టర్ శ్రీకేష్ బి లాఠకర్

**రణస్థలం, అక్టోబరు 14 ప్రభాతవార్త** పరిశ్రమలు ప్రజారోగాన్ని పరిరక్షించేలా తగిన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ శ్రీకేష్ బి లాఠకర్ సూచించారు. మండలంలో నారు వ గ్రామ పరిదిలో సుమారు 57ఎకరాల్లో రూ.150కోట్లుతో ఎన్ఎసిఎల్ రసాయనాల తయారీ పరిశ్రమ ఏర్పాటుపై శుక్రవారం ఎపి కాలుష్య నియంత్రణ మండలి ఆద్వర్యంలో ప్రజాభిప్రాయ సేకరణ జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్‌మా ట్లా డుతూ ప్రజారోగాన్ని విస్మరించే పరిశ్రమలకు కాలుష్య నియంత్రణ మండలి నుంచి గాని జిల్లా మేజిస్ట్రేట్ తరుపున తాళం వేయా ల్సి ఉంటుందని హెచ్చరించారు. ప్రజల జీవితాలపై, ఆరోగ్యపరమైన అంశాలపై పరిశ్రమల యాజమాన్యాలు అశ్రద్ధ వహించి కాలుష్య నియంత్రణ నియమావళి సక్రమంగా అమలు చేయకపోతే చర్యలు తప్పవని కలెక్టర్ హెచ్చరించారు.

స్థానికులకు ఉపాధి కల్పించాలి పరిశ్రమల స్థాపనకై జరిగిన ప్రజాభిప్రాయ సేకరణలో ఉపాధి కల్పనలో స్థానికులకే అధిక ప్రాధాన్యత ఇస్తామని చెబుతున్న యాజమాన్యాలు స్థానికులకు ఉపాధి కల్పించకుండ ఇతర ప్రాంతాల వారికి ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నారని నారువ గ్రామానికి చెందిన ప్రజాప్రతినిధి ఆర్ఎస్ రెడ్డి, పైడిభీమవరం గ్రామానికి చెందిన ఎస్‌వి రామారావు, ఎన్‌జిఆర్‌పురం గ్రామానికి చెందిన పిల్ల తాత ఆవేధన వ్యక్తం చేశారు. రసాయనిక పరిశ్రమల ఏర్పాటుతో స్థానికులు ఆరోగ్యపరంగా అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నా, ఉపాధి ఆశతో కొత్త పరిశ్రమలకు స్వాగతిస్తున్నా స్థానికులకు ఎటువంటి ప్రయోజనం లేదని వారు వాపోయారు. పరిశ్రమల నుంచి వెలువడుతున్న వ్యర్థాలు కారణంగా తాగునీటి పూర్తిగా కలుషితమైందని, ఈ విషయాన్ని కాలుష్య నియంత్రణ అధికారులకు పలుమార్లు తెలియజేసిన ప్రయోజనం లేదని వారు ఆవేధన వ్యక్తం చేశారు. పరిశ్రమలకు చెందిన వ్యర్థాలను పైపులైన్ల ద్వారా సముద్రంలోకి విడిచి పెట్టడం వలన మత్స్య సంపదకు తీవ్ర నష్టం వాటిల్లుతోందని వారు తెలిపారు. ఈ పరిశ్రమ ఏర్పాటుకై జరిగిన ప్రజాభిప్రాయ సేకరణలో ప్రజల అభిప్రాయాలను కాలుష్య నియంత్రణ మండలి ద్వారా ప్రభుత్వానికి అందజేస్తామని కలెక్టర్ తెలిపారు. ఈ ప్రజాభిప్రాయ సేకరణలో కాలుష్య నియంత్రణ మండలి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శంకర్‌నాయక్, ఆర్డీఓ బొడ్డేపల్లి శాంతి, తహసీల్దార్ కిరణ్‌కుమార్, పలువురు సర్పంచ్‌లు, ఎంపిటిసీలు, నారువ, పైడిభీమవరం, బోయపాలేం, చిట్టివలస, మెంటాడ గ్రామాల మహిళలు, యువకులు, రైతులు పాల్గొన్నారు.



# ప్రజాభీష్టం మేరకే మూడు రాజధానులు

## వైవి సుబ్బారెడ్డి

**విశాఖపట్నం, అక్టోబర్ 14, ప్రభాతవార్త:** రాష్ట్రాభివృద్ధిలో మూడు రాజధానుల పాత్ర ఎంతో కీలకంగా వుంటుందని ఉమ్మడి విశాఖ జిల్లా వైఎస్సార్‌సీపీ ప్రాంతీయ సమన్వయకర్త, టీటీడీ ఛైర్మన్ వైవీ సుబ్బారెడ్డి వెల్లడించారు. సంక్షేమం, అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తున్న ప్రభుత్వం.. ఒక ప్రాంతాన్ని కాకుండా రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలను సమానంగా అభివృద్ధి చేయాలనే సంకల్పంతో సీఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి వున్నారని వైవీ సుబ్బారెడ్డి 'ప్రభాతవార్త'కు వివరించారు. అందులో భాగంగానే మూడు ప్రాంతాల సమాన అభివృద్ధి కోసం... అమరావతి, విశాఖపట్నం, కర్నూల్‌ల్లో రాజధానుల ఏర్పాటుకు నిర్ణయం తీసుకున్నట్టు వివరించారు. భవిష్యత్‌లో ప్రాంతీయ అసమానతలు లేకుండా చూడాలన్న సీఎం జగన్మోహన్‌రెడ్డి దూరదృష్టి ఏపీ రాష్ట్రానికి వరంగా మారనుందని వివరించారు. వెనుకబడిన ఉత్తరాంధ్రకు మద్దతుగా విశాఖను పరిపాలనా రాజధానిగా ప్రకటించాలన్న జేఏసీ నిర్ణయాన్ని వైఎస్సార్‌సీపీ గౌరవిస్తోందన్నారు. తాము అమరావతి అభివృద్ధికి అడ్డుపడట్లేదని వివరించారు. విశాఖలో రాజధాని ఏర్పాటు కోసం ఉత్తరాంధ్ర జేఏసీ ఆదివారం నగరంలో తలపెట్టిన విశాఖ గర్జన సభకు సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నట్టు వివరించారు. ఉత్తరాంధ్ర జిల్లాల ప్రజల మనోభావాలను దృష్టిలో వుంచుకొనే విశాఖను పరిపాలనా రాజధానిగా చేస్తున్నట్టు ఆయన పేర్కొన్నారు. విశాఖను పరిపాలనా రాజధానిగా తీర్చిదిద్దనంత మాత్రన్న.. అమరావతికి తామేమీ అన్యాయం చేయడం లేదని, అక్కడ శాసన రాజధానిని ఏర్పాటు చేస్తున్నామని వివరించారు. న్యాయ రాజధానిని ఏర్పాటు చేయడం ద్వారా కర్నూలును అభివృద్ధి చేస్తామన్నారు. విశాఖపట్నం అన్ని విధాలుగా అభివృద్ధి చెందిన నగరమని, రాష్ట్రంలోనే కాకుండా, రాష్ట్రంలో ప్రముఖ నగరంగా విశాఖ గుర్తింపు పొందిందని వివరించారు. అమరావతి అభివృద్ధికి ఉత్తరాంధ్ర ప్రజలేమీ అడ్డుపడడం లేదు అమరావతి అభివృద్ధికి ఉత్తరాంధ్ర ప్రజలేమీ అడ్డుపడడం లేదని, అలాంటప్పుడు పాదయాత్ర చేస్తున్న వాళ్ళు ఉత్తరాంధ్ర అభివృద్ధికి ఎందుకు మోకాలడ్డుతున్నారని వైవీ సుబ్బారెడ్డి ప్రశ్నించారు. రాజధానిగా అమరావతి మాత్రమే ఉండాలంటూ పాదయాత్ర చేస్తున్న వారికి నిరసన తెలియజేసేందుకే ఉత్తరాంధ్ర జేఏసీ ఏర్పాటు చేసిన విశాఖ గర్జన సభకు మద్దతు తెలుపుతున్నామని ఆయన స్పష్టంచేశారు. తమ పార్టీ సిద్ధాంతం పాలనా వికేంద్రీకరణేనని.. దీనిలో భాగంగానే ఉత్తరాంధ్ర జేఏసీ ఇచ్చిన విశాఖ గర్జనకు పూర్తి మద్దతు ప్రకటిస్తున్నట్టు ఆయన వెల్లడించారు. వైఎస్సార్‌సీపీ నేతలు, కార్యకర్తలతో పాటు ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై 'విశాఖ గర్జన'ను విజయవంతం చేయాలని వైవీ సుబ్బారెడ్డి విజ్ఞప్తి చేశారు.

# రాయలసీమలో న్యాయ రాజధాని అవసరం

## - మూడురాజధానులతోనే వికేంద్రీకరణ

## తిరుమలలో మంత్రి రోజా



**తిరుమల, అక్టోబర్ 14ప్రభాతవార్తప్రతినిధి:** సీమ గడ్డ బిడ్డగా తాను రాయలసీమలో న్యాయ రాజధాని కావాలని డిమాండ్ చేస్తున్నానని, మూడు రాజధానులతోనే అభివృద్ధి వికేంద్రీకరణ సాధ్యమని రాష్ట్రమంత్రి ఆర్‌కె రోజా సంచలన వ్యాఖ్యలు చేశారు. కర్నూలులో హైకోర్టు ఏర్పాటుచేయాలని డిమాండ్ చేశారు. మూడు రాజధానులకు ప్రజలు మద్దతుగా నిలవడంతోనే స్థానిక సంస్థలు, ఉప ఎన్నికల్లో ఏకపక్షంగా వైసిపి విజయం సాధించిందని చెప్పారు. టిడిపి అధినేత చంద్రబాబు ప్రజలను రెచ్చగొట్టి ప్రాంతాల మధ్య విద్వేషాలు రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తున్నారని రోజా ఆరోపించారు. బాలయ్య, చంద్రబాబు షో ఒక్క ప్రోమో ఎన్నో వివాదాలకు కారణమైందన్నారు. పదవీ దాహంతో ఎన్టీఆర్‌ను వెన్నుపోటుపొడిచిన చంద్రబాబు ఇప్పుడు ఏం చెప్పినా ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరన్నారు. టిడిపి అధినేత చంద్రబాబు, జనసేనాని పవన్‌పై మంత్రి రోజా శుక్రవారం ఉదయం తిరుమలలో మండిపడ్డారు. తమ మద్దతు మీడియా చేస్తున్న ప్రచారం ప్రజలు నమ్మకపోవడంతో కొత్త వేదిక ద్వారా బావ బావమరుదులు నమ్మించే ప్రయత్నం మొదలుపెట్టారని రోజా వ్యాఖ్యానించారు. విశాఖలో గర్జన నిర్వహిస్తున్న రోజే పవన్‌కల్యాణ్ తన పర్యటన సిద్ధం చేయడం ఒకటన్నారు. శుక్రవారం ఉదయం తిరుమలకు చేరుకున్న మంత్రి రోజా శ్రీవారిని దర్శించుకుని ఆశీస్సులందుకున్నారు.

# రాష్ట్రంలో సినిమా నిర్మాణానికి కృషి చేయాలి

## ఆంధ్రప్రదేశ్ ఫిల్మ్ ఇండస్ట్రీ ఎంప్లాయిస్ ఫెడరేషన్

**విజయవాడ, అక్టోబరు 14, ప్రభాతువార్త" :** రాష్ట్రంలో సినిమా నిర్మాణాభివృద్ధికి కృషి చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. 24 క్రాఫ్ట్స్‌లో పనిచేస్తున్న సినీ కార్మికులు "ఆంధ్రప్రదేశ్ ఫిల్మ్ ఇండస్ట్రీ ఎంప్లాయిస్ ఫెడరేషన్" అధ్యక్షులు తోరం రాజా ఆద్వర్యంలో ఆంధ్రప్రదేశ్‌లో చలనచిత్ర పరిశ్రమ అభివృద్ధి



సమావేశంలో మాట్లాడుతున్న మల్లాది విష్ణు,

చేయాలని శుక్రవారం విజయవాడ ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించిన అఃలపక్ష సమావేశంలో ముఖ్య అతిదులుగా సెంట్రల్ ఎమ్మెల్యే మల్లాది విష్ణు, మాజీ ఎమ్మెల్యే సిపిఎం నాయకులు గఫూర్, రాష్ట్ర బిసి సంక్షేమ సంఘం అధ్యక్షులు కేశన శంకరరావు దర్శకులు సంఘం కార్యదర్శి, కృష్ణమోహన రెడ్డి, సభ్యులు కలింగ ఫెడరేషన్ సభ్యులు రాపా ధనుంజయ, కోశాధికారి దుర్గా భవానీ, ఏజెంట్స్ అసోసియేషన్ అధ్యక్షులు ముత్తుకారు నరసింహులు, కార్యదర్శి చవల మురళీకృష్ణ పాల్గొన ఈ సమావేశంలో సెంట్రల ఎమ్మెలే మల్లాది విష్ణు మాట్లాడుతూ రాష్ట్రంలో 20శాతం షూటింగ్ చేయాలనే నిబంధనతో అద్భుతమైన ప్రణాళికలు చేశారన్నారు. ఫెడరేషన్ సభ్యులు రిప్రజెంటేషన్ ఇస్తే, ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్ళి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. అనంతరం పలువురు వ్యక్తలు ప్రసంగిస్తూ సినిమా పరిశ్రమ అభివృద్ధితోనే కార్మికుల జీవన విధానం మెరుగుపడుతుందన్నారు. కార్యక్రమంలో నటీనటులు రంగస్థల లక్ష్మి, నర్రా సామ్రాజ్యం, మాధవి, శుభాషిణి లక్ష్మి, శ్రావణ రెడ్డి, ఎన్.ఎస్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# కొవిడ్ కేర్ సెంటర్‌కు ప్యూర్ సంస్థ చేసిన సేవలు స్ఫూర్తిదాయకం

## - ప్రభుత్వవిప్, జగ్గయ్యపేట ఎమ్మెల్యే సామినేని ఉదయభాను

**జగ్గయ్యపేట, అక్టోబర్ 13, ప్రభాతవార్త :** ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట పట్టణంలో కోవిడ్ బాధితుల సంక్షేమం కోసం అత్యంత క్లిష్టమైన, కష్టమైన పరిస్థితుల్లో 100 పడకల కోవిడ్ కేర్ సెంటర్ ఏర్పాటు, నిర్వహణలో ప్యూర్ స్వచ్ఛంద సేవా సంస్థ అందించిన సహకారం, వందలాది మంది ప్రాణాలు కాపాడుతూ ఇచ్చిన తోడ్పాటు స్ఫూర్తిదాయకమని ప్రభుత్వవిప్, జగ్గయ్యపేట ఎంఎల్‌ఏ సామినేని ఉదయభాను శ్లాఘించారు. జగ్గయ్యపేట మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన ఆత్మీయ అభినందన సభలో ప్యూర్ సంస్థ ప్రతినిధి, ఎన్ఆర్ఐ కంఠమనేని హేమకు కృతజ్ఞతలు తెలియజేస్తూ సంస్థలోని సభ్యులను కూడా అభినందిస్తూ ఆమె తలిదండ్రుల సమక్షంలో ఆత్మీయ సత్కార సభను నిర్వహించారు. మున్సిపల్ వైస్-చైర్మన్ తుమ్మల ప్రభాకరరావు అధ్యక్షతన జరిగిన ఈసభలో ప్రభుత్వవిప్ ఉదయభానుతోపాటు కెడిసిసి చైర్మన్ తన్నీరు నాగేశ్వరరావు, మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర, కమిషనర్ రాంభూపాలరెడ్డి తదితర వైఎస్ఆర్‌సిపి నాయకులు కౌన్సిలర్లు పాల్గొని హేమను సన్మానించారు. ఈసందర్భంగా విప్ ఉదయభాను ప్రసంగిస్తూ కోవిడ్ బారినపడిన వారికి దుప్పట్లు, శానిటైజర్లు, మెడిసిన్స్, కరోనా కిట్లతోపాటు ప్రత్యేక అంబులెన్స్, మూడు ఆక్సిజన్ కాన్సంట్రేషన్లు అందించారని కొనియాడారు. అంతే కాకుండా రూ.3.50 లక్షలతో క్రికెట్ బౌలింగ్ మిషన్‌ను కోచ్ రాజేంద్రకు బహూకరించటం, జగ్గయ్యపేట ప్రాంతంలోని పలు పాఠశాలలకు తమ సేవలు విస్తరింపజేసిన హేమ తాను పుట్టిపెరిగిన మాతృభూమి రుణాన్ని తీర్చుకున్నారని అభినందించారు. సన్మాన గ్రహీత హేమ మాట్లాడుతూ ప్యూర్ సంస్థలోని ప్రతి ఒక్క సభ్యునికి ఈపురస్కారం అందుతుందన్నారు. తమ బృందంలోని సభ్యులు (యుఎస్‌ఏ) వితరణ అందించి




కంఠమనేని హేమను అభినందిస్తూ జ్ఞాపిక, శాలువతో సత్కరిస్తున్న ఉదయభాను.

అసంఖ్యాక సేవా కార్యక్రమాలను చేపట్టటం జరుగుతుందని, తాను అందు ఒక ప్రతినిధిని మాత్రమేనని అన్నారు. యువతను ప్రోత్సహిస్తూ క్రీడా రంగపరంగా స్థానిక జెడ్‌పి బాలుర హైస్కూలు క్రీడామైదానంలోని క్రికెట్ శిక్షణా కేంద్రానికి రూ.3.50 లక్షలతో క్రికెట్ బౌలింగ్ మిషన్‌ను ఏర్పాటుచేసినట్లు పేర్కొన్నారు. కాగా కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు హేమను అభినందించి కృతజ్ఞతలు తెలిపారు. మాజీ యార్డు చైర్మన్ తుమ్మేపల్లి నరేంద్రరావు, పట్టణ వైసిపి అధ్యక్షులు ఆకుల శ్రీకాంత్, యువజన విభాగాధ్యక్షుడు ఆవాల భవానీప్రసాదు, అనుబంధ విభాగాల అధ్యక్షులు, కౌన్సిలర్లు, సిఐ నాగమురళి, ఎస్ఐ బివి రామారావు, క్రికెట్ కోచ్ రాజేంద్ర తదితరులు పాల్గొన్నారు.

# బెంగాల్ స్వర్ణకారుడు మృతిపై ఏలూరు ఎస్పీ స్వీయ దర్యాప్తు

## -ఆత్మహత్యా ప్రాంతంలో 5 గంటల పాటు ప్రత్యక్ష విచారణ

**ప్రభాతవార్త-ఏలూరు:** ఈ నెల 5వ తేదీన ఏలూరు నగరంలోని మెయిన్ బజార్ ప్రాంతంలో గల నల్లమందు వీధిలో పశ్చిమ బెంగాల్‌కు చెందిన ఒక యువ స్వర్ణకారుడు అనుమానాస్పద స్థితిలో ఆత్మహత్య చేసుకుని మృతి చెందడం పట్ల వెల్లువెత్తుతున్న పలు ఆరోపణల నేపథ్యంలో ఏలూరు జిల్లా ఎస్పీ ఎం.రాహుల్‌దేవ్ శర్మ స్వయంగా రంగ ప్రవేశం చేశారు. నగరంలో వ్యాప్తి చెందుతున్న వదంతులకు చెక్ పెట్టేందుకు శుక్రవారం ఎస్పీ స్వయంగా సంఘటనా స్థలాన్ని పరిశీలించారు. సుమారు 5 గంటల పాటు ఎస్పీ శర్మ నూజివీడు డిఎస్పీ శ్రీనివాసులతో కలిసి పలు కోణాల్లో ప్రాథమిక దర్యాప్తు జరిపారు. పశ్చిమ బెంగాల్ రాష్ట్రానికి చెందిన సుమన్ మండల్ ఆత్మహత్య విషయంలో ప్రత్యక్ష సాక్షులను విచారణ చేయడంతో పాటు సమీపంలోని సిసి.కెమేరాలు, భవనంలో వున్న సిసి.కెమేరాలను క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్పీ శర్మ విలేకరులతో మాట్లాడారు. పశ్చిమ బెంగాల్ రాష్ట్రానికి చెందిన ఐదుగురు వ్యక్తులు బంగారు పని చేసే కార్మికులుగా ఏలూరు రావడం జరిగిందన్నారు. తదనంతరం వీరందరూ కలిసి నల్లమందు వీధిలో వున్న ఒక గదిని అద్దెకు తీసుకుని వుంటున్నారని, అయితే ఈ ఐదుగురిలో పుష్పేంద్ర అనే కార్మికుడి భార్య కూడ వీరితోనే కలిసి వుంటుందన్నారు. అయితే ఆ మహిళ విషయంలో సుమన్ మండల్ 4వ తేదీ తప్పుగా ప్రవర్తించడంతో ఈ విషయాన్ని తెలుసుకున్న పుష్పేంద్ర బిజానీ మందలించడం జరిగిందన్నారు. అదే విధంగా ఈ విషయాన్ని బంగారు వస్తువులు తయారు చేయించుకునే యజమానికి చెబుతాడని ఆందోళన చెందిన సుమన్ 5వ తేదీ ఉదయం 8.58 గంటలకు గదిలో నుండి బాల్కనీలోకి వచ్చి మేడపై టవల్ పెట్టుకుని కూర్చుని 09.04 గంటలకు గది తలుపులు మూసివేసి బయట గెడియ పెట్టాడు. ఆ సమయంలో సుమన్ ఒక్కడే వున్నట్లు సిసి.కెమేరాల్లో స్పష్టంగా నమోదైందన్నారు. 09.04 గంటల నుండి 9.28 గంటల వరకు చందన్ అనే వ్యక్తి తలుపులను కొట్టడంతో తలుపులు ఎంతకీ తీయకపోవడంతో వెంటనే పుష్పేంద్ర బిజాని భార్యకు విషయాన్ని తెలియజేయడంతో వెంటనే ఆమె భర్త బిజానికి విషయాన్ని చెప్పగా బిజాని సహకర స్వర్ణకారుడు బాదల్‌కు ఫోన్ చేసి తలుపు గెడియ పెట్టి వున్న విషయాన్ని వివరించాడు. దీంతో బాదల్ అద్దెకు వుంటున్న భవనం గదిలో కార్నర్ నుండి చూడగా బాల్కనీ నుండి ఒక వ్యక్తి ఆత్మహత్య చేసుకున్నట్లు కనిపించింది. దీంతో వెంటనే బాదల్, చందన్, సుబేందు, బిజాని భార్య అందరూ తలుపులను గట్టిగా లాగడంతో



దర్యాప్తు అనంతరం వివరాలు వెల్లడిస్తున్న ఎస్పీ ఎం.రాహుల్‌దేవ్ శర్మ, నూజివీడు డిఎస్పీ శ్రీనివాసులు

తెరుచుకున్నాయన్నారు. దీంతో వెంటనే బయటకు వచ్చి చూడగా సుమన్ ఆత్మహత్య చేసుకున్నట్లు గుర్తించడంతో వన్‌టౌన్ పోలీసులకు సమాచారం అందించారని వివరించారు. ఉదయం 8 గంటల నుండి సుమన్ ఒంటరిగానే వుంటూ వీరందరూ అద్దెకు వుంటున్న గదిలో నుండి బాల్కనీకి పలుమార్లు తిరిగాడని, తదనంతరం గది తలుపులకు బటయ గడియపెట్టి బాల్కనీలో వున్న కిటికీకి ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడని చెప్పారు. యువకుడు ఆత్మహత్య చేసుకున్న కేసు విషయంలో దర్యాప్తు నిస్పక్షపాతంగా కొనసాగుతుందని, ఇందుకోసం నూజివీడు డిఎస్పీ శ్రీనివాసులును దర్యాప్తు అధికారిగా నియమించడం జరిగిందన్నారు. దర్యాప్తు పూర్తయిన అనంతరం త్వరలోనే పూర్తి వివరాలు వెల్లడిస్తామన్నారు. ఇదిలా వుంటే యువకుడు ఆత్మహత్య చేసుకున్న సంఘటనలో స్వయంగా ఎస్పీ రంగంలోకి దిగడం అందరినీ ఆశ్చర్యానికి గురిచేసింది. సాధారణంగా ఆత్మహత్య చేసుకున్న సంఘటనలకు సిఐ, ఎస్ఐ స్థాయి అధికారులు వెళ్ళి దర్యాప్తు చేస్తుంటారు. వివిపిల స్థాయి వుంటే తప్ప ఎస్పీ స్థాయి అధికారి సంఘటనా స్థలానికి వెళ్ళి దర్యాప్తు చేసే సందర్భాలు వుండవు. అయితే పశ్చిమ బెంగాల్‌కి చెందిన స్వర్ణకార యువకుడు ఆత్మహత్య చేసుకుని మృతి చెందిన విషయంపై స్వయంగా ఎస్పీ రంగంలోకి దిగడం పోలీసు అధికారులను ఒకింత ఆందోళనకు గురిచేసింది. దీనికి తోడు ఈ నెల 5వ తేదీన మృతి చెందిన సుమన్ మృతి విషయంలో అనేక పుకార్లు షికార్లు చేశాయి. సుమన్ మృతి విషయంలో సొమ్ములు చేతులు మారాయనే ప్రచారం బహిరంగంగానే జరిగింది. కాగా ఈ విషయంపై ఎస్పీ శర్మ 'ప్రభాతవార్త ప్రతినిధి'కి వివరణ ఇచ్చారు. సుమన్ మండల్ మృతిపై పలు ఆరోపణలు వ్యక్తమవుతున్న నేపథ్యంలోనే కేసు దర్యాప్తు నిస్పక్షపాతంగా కొనసాగాలనే ఉద్దేశ్యంతోనే తాను ప్రాథమిక విచారణ చేయడం జరిగిందన్నారు. అంతేకాకుండా యువకుడి మృతి విషయంలో భారీగా సొమ్ములు చేతులు మారాయని వినిపిస్తున్న ఆరోపణల్లో వాస్తవం లేదన్నారు. ఈ కేసుకు సంబంధించి దర్యాప్తు పూర్తి పారదర్శకంగా జరపాలని నూజివీడు డిఎస్పీని ఆదేశించడం జరిగిందన్నారు. అంతేకాకుండా దర్యాప్తులో మరోమారు ప్రత్యక్ష, పరోక్ష సాక్షులను విచారించడంతో పాటు అక్కడ లభించిన ప్రాథమిక ఆధారాలు, సిసి.కెమేరాల పుటేజి, ఇతరత్రా వాటన్నింటినీ క్షుణ్ణంగా పరిశీలించడం జరుగుతుందన్నారు. పుష్పేంద్ర బిజాని సైతం స్వర్ణకారుడేనని స్పష్టం చేశారు.



# నేడు ఏలూరులో గవర్నర్ బిశ్వభూషణ్ పర్యటన

## -ఏర్పాట్లు పరిశీలించిన కలెక్టర్, ఎస్పీ

**ప్రభాతవార్త-ఏలూరు:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర్నర్ బిశ్వభూషణ్ హరిచందన్ ఈ నెల 15వ తేదీన ఏలూరులో పర్యటించనున్నారు. ఈ తరుణంలో శుక్రవారం గవర్నర్ పర్యటనా ఏర్పాట్లను ఏలూరు జిల్లా ఎస్పీ రాహుల్‌దేవ్ శర్మతో కలిసి కలెక్టర్ వై.ప్రసన్న వెంకటేష్ పరిశీలించారు. ఏలూరు జిల్లా కేంద్ర ప్రభుత్వాసుపత్రిలో వున్న రెడ్‌క్రాస్ భవనాన్ని సందర్శించి ఏర్పాట్ల గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణలోని బ్లడ్ బ్యాంక్ ఆవరణలో ఏర్పాటు చేసిన సభా ప్రాంగణ ఏర్పాట్లను తనిఖీ చేసి పలు సూచనలు చేశారు. రాష్ట్ర గవర్నర్ పర్యటనకు సంబంధించి అన్ని ఏర్పాట్లు పటిష్టంగా పూర్తి చేయాలని ఆదేశించారు. అదే విధంగా రాష్ట్ర గవర్నర్ హరిచందన్ ఆశ్రం ఆసుపత్రిలో పాల్గొనే కంటి వైద్యుల 7వ రాష్ట్ర సదస్సు వివరాలను అడిగి తెలుసుకుని గట్టి భద్రతా చర్యలు తీసుకోవాలని సూచించారు. కలెక్టర్ వెంట ఏఎస్పీ కె.చక్రవర్తి, ఏలూరు ఆర్‌డిఓ కె.పెంచల్ కిషోర్, డిఎంహెచ్ఓ బి.రవి, డిసిహెచ్ఎస్ ఎవిఆర్.మోహన్, మున్సిపల్ కమీషనర్ షాహిద్, తహశీల్దార్ సోమశేఖర్ తదితరులు వున్నారు.

# వసతి గృహాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు చర్యలు : కమీషనర్ షేక్ షాహిద్

**ప్రభాతవార్త-ఏలూరు :** ఏలూరు నగరంలోని వసతి గృహాల్లో మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పనకు చర్యలు తీసుకోవాలని కార్పొరేషన్ అధికారులను కమిషనర్ షేక్ షాహిద్ ఆదేశించారు. శుక్రవారం ఏలూరు నగరంలోని ప్రభుత్వ వసతి గృహాలను కమిషనర్ సంబంధిత అధికారులతో పరిశీలించారు. ఈ సందర్భంగా షాహిద్ మాట్లాడుతూ వసతి గృహంలో మరుగునీరు నిల్వ లేకుండా, పరిశుభ్రత వాతావరణం కల్పించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామన్నారు. మరుగునీరు పారేందుకు వసతి గృహం లోపల కచ్చా డ్రైయినేజి నిర్మాణానికి ప్రణాళికలు రూపొందించి నిర్మాణానికి తగు చర్యలు తీసుకోవాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. మరమ్మత్తులకు చేరిన మరుగుదొడ్లు ఆధునీకరించి సెప్టిక్ ట్యాంకుల క్లీనింగ్, డ్రైయినేజీ పూడికతీత పనులను త్వరితగతిన చేపట్టాలని సూచించారు. వసతి గృహం నుండి జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి వరకు వున్న డ్రైయినేజీ పూడికతీత పనులను కార్పొరేటర్ లక్ష్మణ్, ఇంజనీరింగ్, ప్రజారోగ్య శాఖాధికారులతో కలలిసి పరిశీలించి పారిశుద్ధ్య పరిస్థితులు మెరుగుపర్చి ఆహ్లాదకరమైన వాతావరణం నెలకొల్పాలని ఆదేశించారు. వసతి గృహ పరిసరాల్లో పచ్చదనానికి ప్రాధాన్యత ఇవ్వాలని, ఎప్పటికప్పుడు పారిశుద్ధ్య పనులు పూర్తి చేయాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎంహెచ్ఓ గోపాల్ నాయక్, డిఇ సత్యనారాయణ, ఏఇ రామారావు, సాంఘిక సంక్షేమ శాఖ అధికారులు, పారిశుద్ధ్య సిబ్బంది పాల్గొన్నారు.

# షార్ నుంచి జీఎస్ఎల్‌వీ మార్క్3 ప్రయోగానికి అంతా సిద్ధం

## - 23న తెల్లవారుజామున ప్రయోగం

**శ్రీహరికోట (తడ), అక్టోబర్ 14 ప్రభాతవార్త:** శ్రీహరికోటలోని సతీష్‌థవన్ అంతరిక్ష కేంద్రం నుంచి జీఎస్ఎల్‌వీ మార్క్3 రాకెట్ ప్రయోగానికి శాస్త్రవేత్తలు సిద్ధమయ్యారు. ఈ నెల 23న తెల్లవారుజామున 12.07 గంటలకు ఈ రాకెట్‌ను షార్‌లోని సెకండ్ లాంచ్ ప్యాడ్ నుంచి అంతరిక్షంలోకి ప్రయోగిస్తున్నారు. అంటే 22న అర్ధరాత్రి దాటిన తర్వాత 7 నిమిషాలకు ఈ ప్రయోగం ఉంటుంది. న్యూ స్పేస్ ఇండియా లిమిటెడ్, భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ డిపార్ట్‌మెంట్ ఆఫ్ స్పేస్ సంయుక్త ఆధ్వర్యంలో ఈ ప్రయోగం నిర్వహిస్తున్నారు.

యునైటెడ్ కింగ్‌డమ్ (యూకే)కు చెందిన నెట్‌వర్క్ యాక్సెస్ అసోసియేషన్ లిమిటెడ్‌తో కుదిరిన ఒప్పందం మేరకు 36 ఉపగ్రహాల శ్రేణిని అంతరిక్షంలోకి పంపించేందుకు

ప్రయత్నిస్తున్నారు. యూకేకి సంబంధించిన వన్ వెబ్ కంపెనీతో మన ఇస్రో ఎన్ఎస్ఐఎల్ డిపార్ట్‌మెంట్ ఆఫ్ స్పేస్‌లు ఇంతకుముందే ఒక ఒప్పందం కుదుర్చుకొని ఉన్నాయి.

విశాఖపట్నం
అనకాపల్లి
అల్లూరి సీతారామరాజు
వార్త
శనివారం 15 అక్టోబర్ 2022






# విశాఖ గర్జనతో సత్తా చూపుతాం

**మూడు రాజధానుల ఏర్పాటుకు మద్దతు : లంకవానిపాలెం గ్రామ సర్పంచ్ వేచలపు దొరబాబు**

విశాఖపట్నం, అక్టోబర్ 14, ప్రభాతవార్త

రాష్ట్రంలో అన్ని ప్రాంతాల అభివృద్ధి చెందాలనే సంకల్పంతో సీఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి మూడు రాజధానుల ఏర్పాటుకు తీసుకున్న నిర్ణయాన్ని స్వాగతి స్తున్నట్టు అనకాపల్లి జిల్లా, కె.కోటపాడు మండలం లంకవానిపాలెం గ్రామ సర్పంచ్ వేచలపు దొరబాబు పేర్కొన్నారు. విశాఖలో పరిపాలన రాజధాని ఏర్పాటు చేయాలంటూ ఆదివారం చేపట్టనున్న విశాఖ గర్జనతో సత్తా చూపుతామని వివరించారు. పరిపాలన వికేంద్రీకరణే రాష్ట్రాభివృద్ధికి దోహదపడుతుందని ఆయన వివరించారు. జగన్ ఆలోచన సహితుకమైనదని, సాహసోపేతమైన నిర్ణయమని ఆయన వివరించారు. పరిపాలన వికేంద్రీకరణతో ఆదా య వనరులతోపాటు ఉద్యోగావకాశాలు పెరుగుతాయన్నారు. పరిపాలన కూడాప్రజలకు చేరువగా వుంటోందన్నారు. మూడు రాజధానులతో ప్రాంతీయ అభివృద్ధి పెరుగుతుందని, అందుకే తాను మూడు రాజధానుల నిర్ణయాన్ని స్వాగతిస్తున్నట్టు ఆయన వివరించారు.



# ప్రజాభీష్టం మేరకే మూడు రాజధానులు

- రాష్ట్రాభివృద్ధిలో వీటి పాత్ర అత్యంత కీలకం
- అన్ని ప్రాంతాలను అభివృద్ధి చేయాలన్నదే సీఎం జగన్ సంకల్పం
- విశాఖలో రాజధాని ఏర్పాటు కోసం ఉత్తరాంధ్ర జేఏసీ తలపెట్టిన విశాఖ గర్జన సభకు సంపూర్ణ మద్దతు :
- ఉమ్మడి విశాఖ జిల్లా వైఎస్సార్‌సీపీ ప్రాంతీయ సమన్వయకర్త వైవీ సుబ్బారెడ్డి

విశాఖపట్నం, అక్టోబర్ 14, ప్రభాతవార్త

రాష్ట్రాభివృద్ధిలో మూడు రాజధానుల పాత్ర ఎంతో కీలకంగా వుంటుందని ఉమ్మడి విశాఖ జిల్లా వైఎస్సార్‌సీపీ ప్రాంతీయ సమన్వ యకర్త, టీటీడీ ఛైర్మన్ వైవీ సుబ్బారెడ్డి వెల్లడించారు. సంక్షే మం, అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తున్న ప్రభుత్వం.. ఒక ప్రాం తాన్ని కాకుండా రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలను సమానంగా అభివృద్ధి చే యాలనే సంకల్పంతో సీఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి వున్నారని వైవీ సుబ్బారెడ్డి 'ప్రభాతవార్త'కు వివరించారు. అందులో భాగంగానే మూడు ప్రాంతాల సమాన అభివృద్ధి కోసం... అమరావతి, విశాఖపట్నం, కర్నూల్‌ల్లో రాజధానుల ఏర్పాటుకు నిర్ణయం తీసుకున్నట్టు వివరించారు. భవిష్యత్‌లో ప్రాంతీయ అసమానతలు లేకుండా చూడా లన్న సీఎం జగన్మోహన్‌రెడ్డి దూరదృష్టి ఏపీ రాష్ట్రానికి వరంగా మార నుందని వివరించారు. వెనుకబడిన ఉత్తరాంధ్రకు మద్దతుగా మిగతా11లో

# 'విశాఖ గర్జన'కు అంతా రెడీ!

**నేడు జరిగే 'గర్జన' ఏర్పాట్లలో వైఎస్సార్‌సీపీ నేతలు నిమగ్నం**

**ఎల్ఐసీ భవనం వద్ద డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహం నుంచి ప్రారంభం**

(ప్రభాతవార్త-విశాఖపట్నం)

ఉత్తరాంధ్ర జేసీ ఆధ్వర్యంలో తలపెట్టిన 'విశాఖ గర్జన'కు నగరం సిద్ధమైంది. అదివారం జరిగే ఈ గర్జన ద్వారా ఉత్తరాంధ్ర ప్రజల మనోభావాలనే యోచనలో వైఎస్సార్‌సీపీ నేతలున్నట్టు తెలుస్తోంది. వైఎస్సార్‌సీపీ నేతలతో పాటు వివిధ స్వచ్ఛంద సంస్థల ప్రతిని ధులు, ప్రొఫసర్ల, న్యాయవాదులు, వివిధ శాఖలకు చెందిన ఉద్యోగులు, వివిధ వర్గాలకు చెందిన ప్రజలు కూడా ఈ గర్జన కార్యక్రమంలో పాల్గొనేందుకు సిద్ధమైనట్టు తెలుస్తోంది. వికేం ద్రీకరణ, మూడు రాజధానులు, విశాఖే పాలనా రాజధాని అటూ కొన్నేళ్ళగా సాగుతున్న అంశానికి ఈ మద్దతుగా రాజకీయేతర జేఏసీ ఆధ్వర్యంలో విశాఖ గర్జన కార్యక్రమం నిర్వహించనున్నారు. శుక్రవారమే వైఎస్సార్‌సీపీ అగ్రనేతలు విశాఖ చేరుకుని గర్జన కార్యక్రమం ఏర్పాట్లు పరిశీలించారు. శనివారం ఉదయం 9 గంటలకు అంబేద్కర్ విగ్రహం వద్దకు పార్టీనేతలు, అభిమానులు, కార్యకర్తలు చేరుకుని అనంతరం అక్కడి నుంచి మహిళా కళాశాల, రామ్‌నగర్, సిరిపురం ప్రాంతాల మీదుగా బీచ్‌రోడ్డులోని స్వర్గీయ వైఎస్సార్ విగ్రహం వద్దకు చేరుకునేలా రూట్ మ్యాప్ ఖరారు చేశారు. వేలాది మంది పాల్గొని.. విశాఖ గర్జన ద్వారా ఉత్తరాంధ్ర మనోభావాలను తెలియజేసేందుకు పలువురు సిద్ధమవుతున్నారు. ఈ విశాఖ గర్జన కార్యక్రమాన్ని మిగతా11లో

# కష్టపడే వాళ్ళకు ప్రాధాన్యత

**ఉమ్మడి విశాఖ జిల్లా వైఎస్సార్‌సీపీ ప్రాంతీయ సమన్వయకర్త వైవీ సుబ్బారెడ్డి**

విశాఖపట్నం, అక్టోబర్ 14, ప్రభాతవార్త



రానున్న ఎన్నికల్లో పార్టీ విజయం సాధించేందుకు ప్రతి ఒక్కరూ కృషిచేయాలని ఉమ్మడి విశాఖ జిల్లా వైఎస్సార్‌సీపీ ప్రాంతీయ సమన్వయకర్త వైవీ సుబ్బారెడ్డి అన్నారు. శుక్ర వారం ఉదయం మద్దిలపాలెం, వైఎస్సార్‌సీపీ కార్యాల యంలో ఇటీవల జరిగిన ఎన్నికల్లో ఓడిన కార్పొరేటర్ల అభ్యర్థులతో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. పార్టీకి బలోపేతానికి కృషిచేసిన ఎ ఒక్కర్ని వదలేది లేదన్నారు. పార్టీ కోసం పనిచేసిన ప్రతిఒక్కరికి పదవులు పంపకాల్లో ప్రాధాన్యత వుంటోందని స్పష్టంచేశారు. ప్రతి ఒక్కరికి ప్రాధాన్యత వుంటోందని వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇన్‌చార్జి మంత్రి విడుదల రజని, వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షులు ముత్తంశెట్టి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# ఆంధ్రా అభివృద్ధికి ఏకైక నగరం మన విశాఖ

**-ఒకవైపు అంతర్జాతీయ విమానాశ్రయం, -ప్రకృతి సిద్ధమైన సీపోర్టు-ఆరు వరసల జాతీయ రహదార్లు కలిగిన ఏకైక నగరం మన విశాఖ : స్వాతి ప్రమోటర్స్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ రమేష్‌రెడ్డి వెల్లడి**




అల్లిపురం, అక్టోబర్ 14, ప్రభాతవార్త

ఆంధ్రా అభివృద్ధికి ఆస్కారం ఉన్న ఏకైక నగరం మన విశాఖే ఒక వైపు ఇంటర్ నేషనల్ విమానాశ్రయం, ప్రకృతి సిద్ధ మైన సముద్రం, ఆరువరసల జాతీయ రహదార్లు కలిగిన ఏకైక నగరం మన విశాఖే అని స్వాతి ప్రమోటర్స్ ఎగ్జిక్యూటివ్ డైరెక ్టర్ రమేష్‌రెడ్డి తెలిపారు. పట్టనీకరణకు, పర్యాటక అభివృద్ధికి ఆస్కారం ఉన్న ఏకైక నగరం మన విశాఖపట్నం విద్యారంగం, వైద్యరంగం పుష్కలంగా అభివృద్ధి చెందిన నగరం కూడా మన విశాఖే సువిశాలమైనట్టు వంటి అంతర్గత, బాహ్య రహదారులు కలిగిన నగరం కూడా మన విశాఖే అని, సువిశాల సందర సముద్రీతీరంలో పాటు చూపర్లను కట్టి పడేసే ఆంధ్రా వూటీ (అరుకు) కూడా విశాఖ సొంతమే ఏ వర్గం వారైనా ఏ ప్రాంతం వారైనా ప్రశాంతంగా నివసించగల ఏకైక కస్మోపోలిటియన్ సిటి మన విశాఖ, ఎంత అభివృద్ధి చెందిన కూడా లా అండ్ ఆర్డర్ ఎప్పుడు అదుపులో ఉండే ఏకైక నగరం మన విశాఖ అభివృద్ధి చెందిన నగరంగా ఉన్న అతితక్కువ నేర రేటు వున్న నగరంగా మన విశాఖ అని అన్నారు. నగరం మన విశాఖ పెట్టుబడులు ఆకర్షించగలిగే ఆంధ్రలో ఏకైక నగరం మన విశాఖ, ఎంతో అభివృద్ధి చెందిన సింగపూర్, దుబాయ్ దేశాలకు లేని అభివృద్ధి అస్కారం, ప్రకృతి వనరులు మన విశాఖ సొంతం విశాఖ వాసులు అత్యంత శాంతి కాముకులు, దేశంలోనే అత్యాధిక జెడిపి కలిగిన 10 నగరాలలో మన విశాఖ ఒకటి, అలాగే ఆసియా ఖండంలో అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న నగరా లలో మన విశాఖ ఒకటి ఇంతకన్నా రాజధానికి కావాల్సి న అర్హతలు ఏంటీ అని ప్రశ్నించారు. విశాఖ రాజ ధానిగా కావాలనివిశాఖలోవ్యాపార రంగంఅభివృద్ధిపరుచుకున్న విశాఖ వాసిగా మా అభిలాష అని వెల్లడించారు.

# పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటర్ల నమోదు వేగవంతం చేయండి

**- ప్రతి గ్రాడ్యుయేట్ కొత్తగా నవంబర్ 7లోగా ఓటు నమోదు చేసుకోవాలి: రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్‌కుమార్ మీనా**




ప్రభాతవార్త, విశాఖపట్నం

పట్టభద్రుల నియోజకవర్గ ఓటరు నమోదు ప్రక్రియలో భాగంగా వచ్చిన దరఖాస్తుల్లో పెండింగ్ ఉన్నవాటిని సత్వరమే పరిశీలించాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్‌మీనా తెలిపారు. శుక్రవారం ఉదయం అన్ని జిల్లాల ఈఆర్‌ఓలు, ఏఈఆర్‌ఓలతో నమోదు ప్రక్రియపై వీడియోఒ కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి మాట్లాడుతూ జిల్లాలో అర్హులైన పట్టభద్రులు అందరూ నవంబర్ 7లోగా కొత్తగా ఓటర్ల జాబితాలో నమోదు చేసుకోవాలన్నారు. శాసనసభ నియోజకవర్గాల పరిధిలో ఉండవలసిన ఓటర్ల శాతం 75కంటే అధికంగా ఉంటే ఓటర్ల వివరాలను మరోమారు క్షుణ్ణంగా పరిశీలించి తప్పులను సరిచేయాలని, అదేవిధంగా తక్కువ ఓటర్లు నమోదైన చోట మరోసారి ఓటర్ల వివరాలు సేకరించాలని ఆదేశించారు. ఇప్పటికే పోలింగ్ స్టేషన్ల వివరాలు, ఓటర్ల మార్పు చేర్పులు చేసుకోవడానికి గరుడ యాప్‌ను ఇవ్వడం జరిగిందని, ఈ యాప్ వినియోగంపై బూతు లెవెల్ అధికారులకు పూర్తి అవగాహన ఉండాలన్నారు. కొత్తగా వచ్చే దరఖాస్తులను ఎప్పటికప్పుడు బిఎల్‌ఓ ద్వారా పరిశీలించి, ఆన్లైన్‌లో నమోదు చేయాలని సూచించారు. వాలంటీరు ఓటరు నమోదు ప్రక్రియలో పాల్గొనరాదని, వారు పాల్గొన్నట్టు ఫిర్యాదులు అందించే మిగతా11లో

# ఎన్ని అడ్డంకులు వచ్చినా విశాఖ రాజధానిని సాధించి తీరుతాం

**-కేంద్రీకరణ వల్ల భారీగా నష్టపోయాం -మళ్ళీ నష్టపోవడానికి ఉత్తరాంధ్ర ప్రజలు సిద్ధంగా లేరు**

**-విశాఖ రాజధానికి సహకరించకపోయినా కీడు చేయొద్దు : రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్**

అల్లిపురం, అక్టోబర్ 14, ప్రభాతవార్త



ఎవరు ఎన్ని అడ్డంకులు కల్పించినా విశాఖ రాజధానిని సాధించి తీరుతామని రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ అన్నారు. జేఏసి ఆధ్వర్యంలో శుక్రవారం ఏర్పాటుచేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఉత్తరాంధ్ర ప్రజల ఆకాంక్షలను తెలియజేప్పేందుకు మన విశాఖ మన రాజధాని పేరుతో జేఏసీ ఏర్పాటు చేశారని చెప్పారు. విశాఖను రాజధానిగా చేసుకునేందుకు ఆదివారం నిర్వహించనున్న విశాఖ గర్జనకు ఆయన పిలుపు నిచ్చారు. దేశానికి స్వతంత్రం వచ్చి 75 సంవత్సరాలు పూర్తయినా ఉత్తరాంధ్ర అభివృద్ధి చేసుకునే అవకాశం ఇప్పుడు వచ్చిందని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోకపోతే మన భవిష్యత్ తరాలు బాగుపడవని ఆయన అన్నారు. రేపు మొదలవుతున్న పోరాటం



కేవలం ఉత్తరాంధ్రాకే కాదు ఆంధ్రరాష్ట్ర భవిష్యత్ కోసం కూడా అని అమర్నాథ్ అన్నారు. దండయాత్ర చేస్తున్న రైతులకు తమ కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని ఎందుకంటే, తాము పుట్టిన ప్రాంతాన్ని అభివృద్ధి చేసుకోవాలని ఇప్పటివరకు ఈ ప్రాంత అభివృద్ధిని అడ్డుకున్న వారిపై పోరాటం చేయడానికి ఉత్తరాంధ్ర ప్రజలను ప్రేరేపించింది అమరావతి రైతులేనని ఆయన అన్నారు. విశాఖ గర్జనకు వేలాదిగా తరలి వస్తున్న జనం అహింసా మార్గంలో వారి ఆకాంక్షలను పాదయాత్ర చేస్తున్న రైతులకు అర్ధమయ్యేలా చెప్పాలని అమర్నాథ్ విజ్ఞప్తి చేశారు. ఆంధ్రా ప్రాంత అభివృద్ధి కోసం జరుగుతున్న ఉద్యమాన్ని పత్రికల్లోనూ మీడియాలో నూరాకపోయినా పర్వాలేదు కానీ ఈ ప్రాంత ప్రజల ఆకాంక్షలను హేళను చేస్తూ చూపించవద్దని మంత్రి అమర్నాథ్ చేతులు జోడించి విజ్ఞప్తి చేశారు. ఈ ప్రాంత ప్రజలు ఆత్మగౌరవాన్ని పోరాటాన్ని దెబ్బ తీయవద్దని ఆయన విజ్ఞప్తి మిగతా11లో

# విశాఖ గర్జన బ్రోచర్ ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహణ

**ఆంధ్రప్రదేశ్ మారిటైమ్ బోరుడ చైర్మన్ కాయల వెంకటరెడ్డి**

అల్లిపురం, అక్టోబర్ 14, ప్రభాతవార్త

విశాఖపట్నం సీతమ్మధార వద్ద ఆంధ్రప్రదేశ్ మారిటైమ్ బోర్డు చైర్మన్ కాయల వెంకటరెడ్డి కార్యాలయంలో విశాఖ గర్జన బ్రోచర్ ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. కాయల వెంకటరెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలోని అన్ని





ప్రాంతాలు సమగ్రంగా అభివృద్ధి చెందాలన్న రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఆలోచనలకు అనుగుణంగా వికేంద్రీకరణకు మద్దతుగా శుక్రవారం సాయంత్రం విశాఖ గర్జన ఆవిష్కరణ కార్యక్రమంలో మాట్లాడంటం జరిగింది. ఈకార్యక్రమంలో కాయల సూరారెడ్డి, బాలిరెడ్డి, వెంకటరెడ్డి, సూరిరెడ్డి, సుబ్బారెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి , రామకృష్ణరెడ్డి రామచంద్రారెడ్డి, కిరణ్, పలువురు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# విశాఖ గర్జనకు భారీ బందోబస్తు

**1100 మంది సిబ్బంది 15 రోప్, 6 స్పెషల్ పార్టీల ఏర్పాటు 3 ఏపిఎస్పీ ప్లటూన్లతో విధులు**



(విశాఖ క్రైమ్, ప్రభాతవార్త)

నగరంలో నేడు జరగనున్న విశాఖ గర్జన సందర్భంగా భారీ పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు. నగర పోలీస్ కమిషనర్ సిహెచ్. శ్రీకాంత్ ఆధ్వర్యంలో డా.వై.వి.ఎస్.మూర్తి ఆడిటోరియంలో శనివారం బ్రీపింగ్ కార్యక్రమం నిర్వహించారు. సుమారు 1100ల సిబ్బంది, 15 రోప్ మిగతా11లో

# రండి.. కదిలిరండి...విశాఖ గర్జనకు తరలిరండి

**గాజువాక ఇంచార్జి తిప్పల దేవన్‌రెడ్డి**

గాజువాక, అక్టోబర్ 14, ప్రభాతవార్త



రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ొరడ్డి పరిపాలన వికేంద్రీకరణలో భాగంగా విశాఖను పరిపాలన రాజధానిగా ప్రకటించగా ఉత్తరాంధ్ర అభివృద్ధి నిరోధకులుగా తయారైన కొందరు పెయిడ్ ఆర్టిస్టులతో అమరావతి రైతు యాత్ర పేరిట అరసవెల్లి వరకు పాదయాత్ర చేయిస్తున్నారని గాజువాక వైసీపీ ఇంచార్జి తిప్పల దేవన్‌రెడ్డి అన్నారు. దీనికి ప్రతిఘటిస్తూ విశాఖ పరిపాలన రాజధానిగా చేయాలని కోరుతూ ఉత్తరాంధ్ర జేఏసీ ఇచ్చిన పిలుపు మేరకు ఈనెల 15వ తేదీన విశాఖలో జరుగు తున్న విశాఖగర్జనకు గాజువాక నియోజక వర్గంలోని కార్పొరేటర్లు, వార్డు ఇంచార్జిలు, వైఎస్సార్సీపీ నాయులు, ఛైర్మన్లు, డైరెక్టర్ ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు మిగతా11లో



# పవన్' షెడ్యూల్ ఖరారు

**- 15న విశాఖ నేతలతో సమావేశం**

**- 16న శ్రీకాకుళం, 17న విజయనగరం జిల్లాల నేతలతో ప్రత్యేక సమావేశాలు**

ప్రభాతవార్త, విశాఖపట్నం

జనసేన అధినేత పవన్ కల్యాణ్ ఉత్తరాంధ్ర పర్యటన షెడ్యూల్‌ను ఆ పార్టీ శుక్రవారం ఖరారు చేశారు. ఈమేరకు అధినేత టూర్ వివరాలను మీడియాకు విడుదల చేశారు. శనివారం జనసేనాని పవన్ కల్యాణ్ మధ్యాహ్నం 3 గంటలకు విశాఖ అంతర్జాతీయ విమానాశ్రయానికి చేరుకుంటారు. సాయంత్రం 5 గంటల నుంచి 7 గంటల వరకూ విశాఖ అర్బన్, రూరల్ పార్టీ శ్రేణులతో సమావే శమవుతారు. మరుసటి రోజు 16న ఉదయం 9 గంటల నుంచి పోర్టు కళావాణి స్టేడియంలో ఉత్త రాంధ్ర జిల్లాల నేతలతో జనవాణి కార్యక్రమం నిర్వ హిస్తారు. సాయంత్రం 6 గంటలకు శ్రీకాకుళం ఉమ్మడి జిల్లాల నేతలు, కార్యకర్తలతో పోర్టు కళావాణి ఆడిటోరియంలో సమావేశం నిర్వహిస్తారు. 17న ఉదయం 9 గంటలకు మీడియా మిగతా11లో

# పాలనా రాజధానిగా విశాఖ అత్యుత్తమ ఎంపిక..

**చరిత్ర చెబుతోంది అదే... -జేఏసీ సభ్యులు, చరిత్ర ప్రొఫెసర్ ఏయూ కొల్లురి సూర్యానారాయణ**

అల్లిపురం, అక్టోబర్ 14, ప్రభాతవార్త

పూర్వం నుంచి దేశంలో ఒక ముఖ్యమైన నగరం భౌగోళిక పరిస్థితులు చాలా అనుకూలతల నేపథ్యంలో ఈ నగరాన్ని పరిపాలనా రాజధానిగా ఎంపిక చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని జేఏసీ సభ్యులు, చరిత్ర ప్రొఫెసర్ ఏయూ కొల్లురి సూర్యానారాయణ ఒక ప్రకటనలో తెలిపారు. విశాఖ భౌగోళికంగా కోస్తాంధ్ర (పురాతన కళింగ ఆంధ్రా)లో ఉన్నప్పటికి ఆనాటి నుంచి దీనికున్న ప్రాధాన్యతా రీత్యా రాజకీయా ఆర్థిక మత సాంస్కృతిక రంగాల్లో ప్రసిద్ది చెందింది. ఇక్కడి భౌగోళిక, పర్యావరణ పరిస్థితులు కూడా ఓ వ్యూహాత్మక కేంద్రంగా మారేందుకు దోహదం చేశాయి. విశాఖ నగరం పూర్వం నుంచి నేటి వరకు శాతవాహన మధర విష్ణుకుండినులు, సాలంకాయన, వేంగి చాళుక్య, గంగ, రెడ్డి, రాయ, కుతబ్‌షాహిలతోపాటు వలస శక్తుల పాలనకు సాక్ష్యంగా నిలిచింది. కొన్ని డజన్ల కొద్దీ బౌద్ధ జైన కేంద్రాలు క్రీ.పూ 2వ శతాబ్ధ నాటివి విశాఖపట్నం, దాని చుట్టుపక్కల మిగతా11లో



# జనసేనలోకి ఆకేటి... విస్తృతంగా చర్చలు

నక్కపల్లి, అక్టోబర్ 14 ప్రభాతవార్త







సీనియర్ రాజకీ యనాయ ుకులు సర్పంచ్‌గా, ఎం పీటీసీగా మూడు సార్లు మండల కాంగ్రెస్ అధ్య క్షులుగా అలాగే ఉపమాక దేవస్థానం చైర్మన్‌గా ఇలా పలుపదవులు చేపట్టి అందరిలో ఉండే ఆకేటిగోవిందరావు జనసేనపార్టీలో చేరేటట్టు కనిఎ స్తుంది. మండలంలో న్యాయం పూడికి చెందిన ఆకేటిగోవిందరావు ఆర్మీలో పనిచేసి పదవీవిరమణ పొందిన అనంతరం రాజకీయా ల్లోనికి అడుగుపెట్టారు. అప్పటి నుంచి పిఎసిఎస్ డైరెక్టర్‌గా న్యాయంపూడికి సర్పంచ్‌గా తనగ్రా వం ంతో పా టు ం రా జ య్యపేట గ్రామంలో ఎంపీటీసి ఇలా ఓట మి చెందకుండా రాజకీయాల్లో రాణిం చిన ఆకేటిగోవిందరావు ఏపార్టీవైపు వెళతారు అనే చర్చ జరుగుతుంది. ఈనేఫధ్యంలో రాజకీయాలపైఅనుభవం ఉన్న ఆకేటిగోవిందరావు ఒకానొకదశలో మండలకాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులుగాఉన్న సంధర్భాల్లో అప్పట్లో కాంగ్రెస్ పెద్దలతో సత్సంభందాలు ఉన్న విషయంతెలిసిందే. అటువంటి గోవిందరావు మొన్న జరిగిన ఎంపీటీసి ఎన్నికల్లో న్యాయంపూడిఎంపీటీసీగా ఇండిపెండెంటుగా పోటీచేయడం టిడిపి జనసేన మద్దతు ఇవ్వడంతో అప్పుడే జనసేనలోనికి వెళతారంటూ ప్రచారం పెద్దగా జరిగింది. అటువంటి ప్రచారానికిసంవత్సరకాలం తరువాత బ్రేకులు పడేటట్లు కనిపిస్తుంది. ఈనెల15న జనసేన అధినేత పవన్‌కళ్యాణ్ పర్యటన ఉన్న నేఫధ్యంలో ఎలాగైనా ఆకేటిని పార్టీలోనికి తీసుకువెళ్ళాలనే ఉద్దేశ్యంతో పార్లమెంటు పార్టీ బాద్యులు గెడ్డంబుజ్జి నడుంకట్టినట్లుతెలిసింది. ఈమేరకు ఆకేటి జనసైనికుడిగా వస్తున్న మాట తెలియడంతో చుట్టుప్రక్కలగ్రామాల జనసైనికులు ముందుగా ఆకేటితో సమావేశమై అభినందనలు తెలిపినట్లు తెలుస్తుంది. మరి ఆకేటి వెళతారో ఎప్పటిలాగానే ఉండిపోతారో చూడాల్సిందే.

# హెచ్‌ఐవి వ్యాధిగ్రస్తుల పట్ల వివక్షత చూపరాదు

నక్కపల్లి, అక్టోబర్ 14 ప్రభాతవార్త




ఆంధ్రప్రదేశ్ ఎయిడ్స్ కంట్రోల్‌సొసైటీ అలాగే జిల్లా ఎయిడ్స్ నియంత్రణ సంస్థ, చైల్డుఫండ్‌ఇండియా లింక్ వర్కర్‌స్కీమ్ ఆధ్వర్యంలో నక్కపల్లి మండలం దేవవరం గ్రామంలో అడ్వొకేసీ సమావేశం నిర్వహించారు. లింక్‌వర్కర్ సూఫర్‌వైజర్ డిరమణ ఈసం ధర్భంగా మాట్లాడుతూ గ్రామంలో ప్రతిఒక్కరూ హెచ్‌ఐవిస్థితిని తెలుసుకోవాలని, హెచ్‌ఐవి వ్యాది గ్రస్తుపట్ల వివక్షత చూపరాదని వారికి సహాయసహకారాలు అందించాలని ప్రభుత్వపధకాలలో వారికి అవకాశాలు కల్పించాలని, ఐ,సీ,టీ,సి,ఎ ఆర్‌టి యెస్‌టిఐ సెంటర్సు పట్ల గల సర్వీసులను తెలియ చేసారు. గ్రామసర్పంచ్ గొర్లరాఘవకుమారి, ఎంపీటీసి జినరసింహమూర్తివీరు మాట్లాడుతూ గ్రామంలో ప్రతిఒక్కరూ లింక్‌వర్కర్ స్కీమ్‌వారు గ్రామంలో చేస్తున్నసర్వీసులను వినియోగించుకోవాలని తెలియ చేసారు. గ్రామసెక్రటరీ ఎంసాయిలక్ష్మి మాట్లాడుతూ ప్రభుత్వంఅందిస్తున్న సంక్షేమపధకాలను గురించి ప్రజలకు తెలియచేసారు. ఈకార్యక్రమంలో సచివాలయసిబ్బంది,వార్డుసభ్యులు, యూత్ ఆశావర్కర్లు, వాలంటీర్సు, లింక్‌వర్కర్లు, జినర్శింగరావు, డి ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.

# రోజూ కాఫీతాగు తల్లీ.. నీకు నేనున్నా

## వృద్ధపండుటాకుతో ఎమ్మెల్యే గొల్ల

నక్కపల్లి, అక్టోబర్ 14 ప్రభాతవార్త



రోజూ కాఫీత్రా గమ్మా నీకు నేను న్నా నంటూ వృద్ధపం డుటాకుకు వెయ్యి రుపాయలు ఎమ్మెల్యే గొల్లబాబూరావు ఇవ్వడంతో ఆఅవ్వ ఆనందం అవదులు దాటింది. ఎంతోసంభరంగా ఎమ్మెల్యే ఇచ్చిన వెయ్యిరుపాయలు తీసుకుంది. వివరాలలోనికివెళితే నక్కపల్లి మండలం వేంపాడు గ్రామంలో గడపగడపకు మనప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా దూసుకుపోతున్న ఎమ్మెల్యే గొల్లబాబూరావు ఒక అవ్వను చూసి ఆమె యోగక్షేమాలుఅడిగారు. ఆమె ఎవరు కుర్చుండిపోయారు. నీవు కాఫీత్రాగుతావా తల్లి అంటూ అవ్వని అడిగారు. నీవు ఈ వయస్సులో ఎంతో ఆనందంగా ఉండాల్సిన్నా అంటూ రోజూ కాఫీ తాగు తల్లీఅని జేబులోనుండి పర్సులో నుండి వెయ్యిరుపాయలు తీసి అవ్వచేతిలో పెట్టారు.ఎమ్మెల్యే గొల్లబాబూరావు ఇచ్చిన వెయ్యిరుపాయలను ఆఅవ్వ ఎంతో ఆనందంగా తీసుకుంది. ఈ దృశ్యాన్ని చూస్తున్న వారంతా గొల్ల బాబూరావును ప్రశంసించారు. ఒక ఎమ్మెల్యేఅనేగాకుండా అందరిలో ఒకరిగా కలిసిపోయే మనస్తత్వం ఎమ్మెల్యే గొల్లబాబూరావు సొంతం అంటూ అంతా ముచ్చటించుకున్నారు.

# నాటుసారాపై ముమ్మరంగా దాడులు

## సముద్ర తీరప్రాంతాల వద్ద గాలింపు ఎన్‌ఫోర్స్‌మెంట్ సిఐ తేజో వెంకటకుమార్




పాయకరావుపేట, అక్టోబర్ 14 ప్రభాతవార్త

నాటుసారా తయారీకి సంబంధించిన దేశకన్న వేసేమని తయారీ అమ్మకందారులను ఉపేక్షించబోము నిభందనల ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎన్‌ఫోర్స్‌మెంట్ సిఐ తేజోవెంకటకుమార్ తెలియచేసారు. శుక్రవారం ఈసందర్భంగా తేజో తెలియచేస్తూ పాయకరావుపేట నియోజకవర్గంపాయకరావుపేట, నక్కపల్లి ఎస్‌రాయవరం కోటవురట్ల మండలాల పరిధిలో నాటుసారాతయారీపై నిశితదృష్టి సారించడం జరిగిందన్నారు. ఈవిషయంలో నిఘావిభాగం పటిష్టంచేసామని అందిన సమాచారం మేరకు దాడులు నిర్వహించి చట్టపరంగా కేసులు నమోదుచేస్తున్నట్లు తెలిపారు. ఇప్పటికే సముద్రతీరప్రాంతాల వద్ద ముమ్మరంగా గాలింపుచర్యలుచేపడుతున్నట్లు చెప్పారు. ఈ ఏడాది జనవరి నెల మొదలుకుని ఈనెల 13వరకూ 332 కేసులకు సంభందించి 174మందిని అరెస్టు చేసినట్లు తెలిపారు. 1688.5 లీటర్ల ఐడి, ఎంఎల్ 57బాటిళ్ళస్వాధీనంతో పాటుగా 13వేల 560 లీటర్ల నాటుసారా తయారీకి వినియోగించే పులుపును ధ్వంసంచేసామన్నారు. నాటుసారా తయారీ అమ్మకాలపట్ల తమకు సమాచారం అందించాలనిఅటువంటి వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని సిఐ తేజోవెంకటకుమార్ తెలియచేసారు.

# పరవాడలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి తనిఖీలు

పరవాడ,అక్టోబర్14, ప్రభాతవార్త



ఆరోగ్య కేంద్రంకు వచ్చే రోగుల పట్ల సిబ్బంది గౌరవ భా వంతో మెలగాలని అనకాపల్లి జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి హేమంత్ అన్నారు. శుక్రవారం స్థానిక పిహెచ్‌సిని సందర్శించి అక్కడి సిబ్బంది పని తీరు, సిబ్బంది నిర్వహి స్తున్న రికా ర్డులు పరిశీలించారు. ఓపికి వచ్చిన రోగులకు ఇక్కడ వైద్య సేవలు అందుతున్న తీరుపై అడిగితెల్సుకున్నారు. అనంతరం వైద్యాధికారి రంజిత్‌తో కలసి పరవాడలో ఇంకా పలు ప్రాంతాల్లో ఫ్రైడే డ్రైడే కార్యక్రమాన్ని పరిశీలించారు. గ్రామంలో పలువురు ఇళ్లలో నిల్వ చేసిన నీటిని వైద్య సిబ్బందితో బయటపెయించారు. వాతావరణ ప్రభావంతో ప్రతి ఒక్కరు వారంలో 2 రోజులు డ్రైడే పాటించాలని ప్రజలకు సూచించారు. ఇళ్లలో నీటి నిల్వలు లేకుండా చూసుకోవాలని అన్నారు.అన్ని ప్రాంతాల్లో వైద్య సిబ్బంది ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని అన్నారు. వీరి వెంట పిహెచ్‌ఎన్ జానకిరామ్ ,హెల్త్ అసిస్టెంట్ నాయుడు,స్థానిక వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# వేధింపులు, కుంభకోణాల కాపాడేందుకు అవగాహన క్యాంపెయిన్

అల్లిపురం, అక్టోబర్ 14, ప్రభాతవార్త

వేధింపులు, కుంభకోణాల కాపాడేందుకు అవగాహన క్యాంపెయిన్ తో తన నిబద్ధతను పునరుద్ఘాటించిన ట్రూకాలర్ ప్రయాణకరమైన కాల్స్ ఆవాంఛిత కమ్యూనికేషన్స్‌ను సమాజం తెలుసుకునేందుకు స్పష్టంగా కనిపించే రెడ్ కలర్‌తో హైలెట్ చేసే గొప్ప ప్రచారం అందుబాటులోకి తీసుకువస్తుంది ప్రపంచంలోనే ప్రముఖ కమ్యూనికేషన్స్ వేదికగా నిలుస్తున్న ట్రూకాలర్ ఒక ముఖ్యమైన సందేశాన్ని తెలియజేయడానికి సరికొత్త ప్రచారాన్ని ప్రారంభించిందని ట్రూకాలర్ చీఫ్ కమర్షియల్ ఆఫీసర్ ఋషి కృష్ణమూర్తి చెప్పారు. ట్రూకాలర్ దివోంట్ రూపొందించిన ఈ ప్రచారం భారతదేశంలో దాని ప్రజల నిజమైన స్వభావాన్ని వర్ణిస్తుందని రెండు పేర్లు ఒక గుర్తింపుతో కూడిన మన సువిశాలమైన భారతదేశంలో అనేక మిని ఇండియాలు ఉన్నాయని నగరాలు, చిన్నపట్టణాల్లో ఉండేవారికి కూడా స్మార్ట్ ఫోన్ ప్రధానమైన సాధనము కాబట్టి ప్రతీ ఒక్కరూ ఆవాంఛిత కమ్యూనికేషన్స్ ముప్పు నుంచి రక్షణ పొందాలని సూచించారు.

# ధాబాలలో అసాంఘిక కార్యకలాపాలు చేపడితే చర్యలు

## ఎస్ఐ రమేష్

పాయకరావుపేట, అక్టోబర్ 14 ప్రభాతవార్త




పాయకరావుపేటలో ధాబాలలో అసాంఘిక కార్య కలాపాలు సాగిస్తే చర్యలు తప్పవని ఈవిషయంలోతగిన విధంగా కేసులు నమోదుచేస్తామని పాయకరావుపేట ఎస్ఐ రమేష్ తెలియచేసారు. శుక్రవారం స్థానిక పోలీస్‌స్టేషన్‌లో జాతీయరహదారి ప్రక్కన ధాబానిర్వాహకులతో ప్రత్యేక సమావేశం జరిగింది. ఈసంధర్భంగా ధాబా నిర్వాహకులతో ఎస్ఐ రమేష్ మాట్లాడారు. ధాబాలలోసంఘవ్యతిరేక కార్యకలాపాలు సాగిస్తే చర్యలు తప్పవన్నారు. నిభందనలకు విరుద్ధంగానడుచుకోరాదని ఈసంధర్భంగా ఎస్ఐ రమేష్ తెలియచేసారు.

# జనసేనలో చేరిన మాజీ కో-ఆపరేటివ్ డైరెక్టర్ సూరిబాబు



సింహచలం ప్రభాతవార్త

98వార్డు జనసేన ఊపు అందుకోంది. మాజి కో-ఆపరేటివ్ డైరెక్టర్ మజ్జి. సూరిబాబు జనసేన పార్టిలో చేరారు. సు మారు 100మంది ర్యా లిగా వెళ్ళి పార్టి ఆఫీ సులో రాష్ట్ర నాయకులు కే.కే. ప్రతాప్ ,భీమిలి ఇన్‌చార్జ్ పంచకర్లా సందీప్ సమక్షంలో సుమారు 50మంది జనసేన కార్యకర్తలతో పార్టిలో చేరారు. అనంతరం సూరిబాబు మాట్లాడుతూ జనసేన పార్టి ,జిరో బడ్జెట్ పాలిటిక్స్ ,ప్రజసేవ స్వార్ధం లేని పరిపాలన ,కుల ,మతం, ప్రాంతం వర్గం చూడకుండా అందరిని నడిపిస్తున్నటువంటి నాయకత్వం చూసి చేరినట్లు తెలియపరిచారు. ఈ కార్యక్రమంలో అడవివరం జనసేన నాయకులు పాల్గొన్నారు.

# న్యాయ విభాగ టీడీపీ రాష్ట్ర కార్యదర్శిగా లక్ష్మీనారాయణ

చోడవరం, అక్టోబరు 14, ప్రభాతవార్త




పార్టీ నన్ను నమ్మి నాకు బాధ్యతలు అప్పగించినందుకు టీడీపీ పార్టీకి కార్యకర్తలకు అండగా వుండి నా వంతు సహాయ సహకారాలు అందిస్తానని టీడీపీ రాష్ట్ర న్యాయ విభాగ కమిటీ కార్యదర్శి జీ.లక్ష్మీ నారాయణ అన్నారు. తనకు స్టేట్ కార్యదర్శి పదవి ఇచ్చిన చం ద్రబ ాబునాయుడుకు, కింజరపు అచ్చంనాయుడు అలాగే నన్ను ప్రోత్స హించిన మాజీ ఎమ్మెల్యే కేఎస్ ఎన్ఎస్‌రాజుకు కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో అనకాపల్లి లీగల్ సెల్ అధ్యక్షులు కొల్లి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధులపై ప్రత్యేక సమావేశం



చోడవరం, అక్టోబరు 14, ప్రభాతవార్త

చోడవరం ఎంపీడీవో కార్యాలయ సమావేశ మందిరంలో చోడవరం ఐసీడీఎస్ అంగన్‌వాడీ టీచర్స్, పంచాయతీ కార్యదర్శులు, మహిళ సంరక్షణ కార్యదర్శులతో ఎంపీడీవో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ప్రస్తుతం వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం వున్నందున పరిసరాల శుభ్రతపై అలాగే సీజనల్ వ్యాధులు ప్రబలకుండా తీసుకోవలసిన జాగ్రత్తల గురించి అంగన్‌వాడీకు అవగాహన కల్పించారు. ప్రతిఒక్కరు గ్రామాల్లో తమతమ పరిధిల్లో ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. అదేవిధంగా అంగన్‌వాడీ కేంద్రాలలో కనీస అవసరాలపై ఎంపీడీవో అంగన్‌వాడీలను అడిగి తెలుసుకున్నారు. చోడవరం ఐసీడీఎస్ పరిధిలో 25అంగన్‌వాడీ కేంద్రాల నుంచి అదనంగా ఫ్యానులు అలాగే మరికొన్ని కేంద్రాల నుంచి లైట్లు అవసరాలను ఎంపీ డీ వోకు తెలియజేశారు. మీ వినతులను ఉన్నతా ధికారు లకు తెలియజేసి వాటిని సమకూర్చే విధంగా చర్యలు తీసుకుంటామని ఎంపీడీవో హామీ ఇచ్చారు.



# ఆదివాసీ మాతృభాషా విద్యావాలంటీర్ల నియామకానికి జిల్లా కలెక్టర్ హామీ

## మంజూరు అయిన నిధులతో 6నెల -డ్యూటీ నిర్వాహణకు పిఒకు జిల్లా కలెక్టర్ ఆదేశాలు : రాత్రి 9గంటలకు జిల్లా కలెక్టర్, పిఒతో చర్చ నిర్వహించిన గిరిజన సంఘం ప్రతినిధులు -ఎస్ఎస్ఎ-పిడి నుంచి ఐటీడీఎ పిఒ ఖాతాకు నిధులు బదిలీ అయిన 24 గంటల్లో నియామకపు ఉత్తర్వులు జారీ-ఇన్‌చార్జి పిఒ హామీతో దీక్ష విరమణ

పాడేరు,అక్టోబర్ 14,ప్రభాతవార్త



ఆదివాసీ మాతృభాషా విద్యావాలంటీర్ల నియామకానికి అల్లూరి జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ హామీ ఇచ్చారు. మంజూరు అయిన నిధులతో ఆరు నెలలకు సనిపడా గౌరవ వేతనం మంజూరుకు తగిన ఉత్తర్వులు తక్షణమే జారీ చేయాలని ఇన్‌చార్జి పిఒ వి.అభిషేక్‌కు జిల్లా కలెక్టర్ ఆదేశాలు జారీ చేసారు.గిరిజన సంఘం ప్రతినిధులతో గురువారం రాత్రి జిల్లా కలెక్టర్ నివాసంలో ఐటిడిఎ ఇన్‌చార్జి పిఒ అభిషేక్,గిరిజన సంక్షేమ జాతీయ నాయకులు అప్పలనర్స,వాలంటీర్ల సంఘం రాష్ట్ర అధ్యక్షులు కె.శ్రీను,జిల్లా గౌరవ అధ్యక్షులు రె.నరసయ్య,జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు పి,కుమారి,నర్సునాయుడుతో జరిగిన చర్చలు సఫలీకృతం అయ్యాయి.పాడేరు ఐటిడిఎ పరిధిలో మంజూరు అయిన కోటి 89లక్షల రూపాయలు సర్వశిక్ష అభియాన్ ప్రాజెక్టు డైరెక్టర్ అకౌంట్ నుండి మంగళవారం నాటికి పాడేరు ఐటిడిఎ పిఒ అకౌంట్‌కు బదిలీ అయిన 24 గంటల్లో మాతృభాషా వాలంటీర్ల నియామకాన్ని ఉత్తర్వులు జారీ చేస్తామని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ స్పష్టం చేసారు.గైరవ వేతన బకాయిలు సమస్యలు లేకుండా ముందస్తు గౌరవ వేతనం ఆదివాసీ మాతృ భాషా విద్యావాలంటరీ లైన్ సుమారు 780 మందికి చెల్లింపుకు తగిన చర్యలు తీసుకోవాలని ,ముందస్తుగా ప్రతీ నెల గౌరవ వేతనం 5వేల రూపాయలు చెల్లింపు ఆదేశాలు జారీ చేయాలని ఇన్‌చార్జి పిఒకి జిల్లా కలెక్టర్ ఆదేశాలు జారీ చేసారు.గిరిజన మాతృభాషా విద్య క్షేత్ర స్థాయిలో అందించేందుకు కృషి చేయాలని భాషా విద్యా వాలంటీర్లకు జిల్లా కలెక్టర్ ఆదేశించారు.సుమారు 8వందల గ్రామాల విద్యార్థుల డ్రాప్‌అవుట్ నివారించేందుకు రెగ్యూలర్‌గా విధులు నిర్వహించాలన్నారు.72 గంటలు దీక్ష చేస్తున్న భాషా వాలంటీర్ల దీక్షా శిబిరం వద్దకు ఇన్‌చార్జి పిఒ అభిషేక్ వచ్చి జరిగిన చర్చల సారాంశాన్ని వాలంటర్లీకు వివరించి నిమ్మరం అందించి దీక్షను విరమింపజేసారు.దీక్ష శిబిరం నుండి పాతబస్టాండ్ వరకూ వాలంటీర్లు ర్యాలీ నిర్వహించారు. విద్యావాలంటీర్ల సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు కె.నరసయ్య,రాష్ట్ర అధ్యక్షులు కొర్రా శ్రీను మాట్లాడుతూ సమస్యలు పరిష్కారం కోసం అధికారులు ఇచ్చిన తక్షణమే అమలులోకి తీసుకుని రావాలన్నారు.హామీ అమలు చేయకపోతే ఉద్యమాన్ని ఉధృ తం చేస్తామని వారు హెచ్చరిం చారు. గిరిజన సంఘం జిల్లా అధ్యక్షులు పాలికలక్కు మాట్లాడుతూ గిరిజన ప్రాంతంలో ప్రజా ప్రతినిధులు నిర్లక్ష్యంపై ప్రశ్నించారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు పాంగి కుమారి ,కొర్రా సర్బు నాయుడు, సతీష్, రమణబాబు, చిటబాబు, చిన్ని,కృష్ణ,రమేష్ తదితరులు పాల్గొన్నారు.



# వైసీపీలో మళ్ళీ బయటపడ్డ గ్రూపు రాజకీయాలు

## - వికేంద్రీకరణకు మద్దతుగా పేటలో బైకు ర్యాలీ - పాయకరావుపేట నుంచి భారీగా హాజరైన జనం - నక్కపల్లి, రాయవరం కోటవురట్ల నుంచి పలుచగా జనం




పాయకరావుపేట-పాయకరావుపేట రూరల్, అక్టోబర్ 14 ప్రభాతవార్త

వికేంద్రీకరణకు మద్దతుగా పాయకరావుపేట నుంచి అడ్డురోడ్డు వరకూ నిర్వ హించిన బైక్ ర్యాలీలో పాయకరావుపేట నుంచి భారీ ఎత్తున జనం బైక్ ర్యాలీలో పాల్గొనగా నక్కపల్లి, ఎస్‌రాయవరం, కోటవురట్ల మండలాల నుంచి కొంతమంది నాయకులు మినహా జనం పెద్దగా పాల్గొనలేదు. ఈ మూడు మండలాలలో ఉన్న అసమ్మతి వల్ల అసమ్మతి నాయకులు ఎవరూ ఈ ర్యాలీలో పాల్గొనలేదు. పాయకరావుపేటలో రాజకీయాలకు అతీతంగా కొంతమంది ఉపాధ్యాయులుమరికొంతమంది లాయర్లు వికేంద్రీకరణకు మద్దతుగా బైక్ ర్యాలీలో పాల్గొనగా, ఎమ్మెల్యేకుదూరంగా ఉంటున్న అసమ్మతి వర్గం నాయకులు ఎవరూ ర్యాలీలో పాల్గొనలేదు. ఒక్కపాయకరావుపేట మండలం నుంచి ఇంత భారీఎత్తున జనం పాల్గొంటే మిగిలిన మూడుమండలాల నుంచి కూడా అసమ్మతి నాయకులు రాజకీయాలు పక్కనపెట్టి వికేంద్రీకరణకుమద్దతుగా ర్యాలీలో పాల్గొని ఉంటే బాగుండేది. ఎమ్మెల్యేతో ఉన్న విభేదాల కారణంగామిగిలిన నాయకులెవరూ పాల్గొనకపోవడం ర్యాలీలో లోటుగా కనిపించింది. నక్కపల్లి మండలంనుంచి అసమ్మతి నాయకులు కాపు కార్పొరేషన్ డైరెక్టర్ వీసం రామకృష్ణ విద్యార్థులుకొంతమంది నాయకులతో కలిపి శుక్రవారం వికేంద్రీకరణకు మద్దతుగా మానవహారం నిర్వహించారు. ఇదేకాక మరిన్ని కార్యక్రమాలు వికేంద్రీకరణకు మద్దతుగా వీసంరామకృష్ణ చేపడుతున్న విషయం తెలిసిందే. ఎస్‌రాయవరం మండలంనకు చెందిన మరో అసమ్మతినాయకులు బొలిశెట్టి గోవిందు వికేంద్రీకరణకు మద్దతుగా త్వరలో ఎస్‌రాయవరం నుంచిసింహాచలం వరకూ తనకు వెన్నుదన్నుగా ఉన్న జన బలంతో కలిపి పాదయాత్ర చేసేందుకుసిద్ధమవుతున్నట్లు తెలిసింది. కోటవురట్ల మండలం నుంచి కూడా వైసీపీనాయకులుసూర్యనారాయణరాజు ఎమ్మెల్యేకి దూరంగా ఉంటున్నారు. ఇటీవలకాలంలో ఎమ్మెల్యేనిర్వహించిన గడప గడపకు కార్యక్రమంలో పాల్గొన్నారు. దీన్నిబట్టిచూస్తే సూర్యనారాయణరాజుఎమ్మెల్యేకు దగ్గరఅవుతున్నట్లు ప్రచారం జరుగుతుంది. ఒకప్పుడు నాలుగు మండలాలలోనూఎమ్మెల్యేకు అసమ్మతి వర్గం ఉండేది. ఆ సమయంలో అధిష్టానం సూచనలమేరకు అనేకమందివైసీపీ జిల్లానాయకులు అసమ్మతితో చర్చలు జరిపారు. ఈ చర్చల ఫలితంగా పాయకరావుపేటలోఉన్న చిక్కాల రామారావు ఎమ్మెల్యేకు దగ్గర అయ్యారు. అప్పటినుంచి చిక్కాల రామారావు ఎమ్మెల్యేలతోకలిసి పనిచేస్తున్నారు. పాయకరావుపేటలో ప్రస్తుతం ఎమ్మెల్యేకు ఎలాంటి అసమ్మతి వర్గంలేదు. మిగిలిన అసమ్మతి నాయకులకు ఎమ్మెల్యేతో కలిపే విషయంలో అధిష్టానం విఫలం అయ్యింది. ప్రస్తుతం ఈ అసమ్మతిని కలిపే ందుకు ఈ మధ్యకాలంలో ఎలాంటి చర్చలుజరగలేదు. అసమ్మతి వర్గం విషయంలో అధిష్టానం ఏ ఆలోచన చేస్తుందో ఎవరికీఅర్థం కావడంలేదు. అసమ్మతి నాయకులు మాత్రం వైసీపీలోనే కొనసాగుతామని అధిష్టానంతమకు అండగా ఉంటుందని నమ్మకం ఉందన్న ధీమాతో ఉన్నారు. అసమ్మతివర్గాలను పక్కనపెట్టి ఎమ్మెల్యే గొల్ల బాబూరావు నాలుగు మండలాలలోనూ గడప గడపకు వైసీపీప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొంటూ ప్రజలకు దగ్గరయ్యే ప్రయత్నం చేస్తున్నారు. వైసీపీఅధిష్టానం కూడా ఎమ్మెల్యే గొల్ల బాబూరావుకు గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంవిజయవంతంగా నిర్వహించడంతో సక్సెస్ అయ్యారని అభిప్రాయంతో ఉన్నట్లు తెలిసింది.ఎన్నికలకు ఏడాది సమయం ఉన్న ఈ తరుణంలో గొల్ల అసమ్మతి వర్గం విషయంలో ఎలాంటి నిర్ణయం తీసుకుంటారో మరి! ఏది ఏమైనా అస మ్మతి వర్గాన్ని పక్కనపెట్టి వైసీపీ ఎన్నికల బరిలోనికి దిగితే వైసీపీకి నష్టం వాటిల్లే అవకాశాలు ఉన్నాయని పలువురు అభిప్రాయ పడుతున్నారు. ఏపార్టీకైనా ఓటింగ్ ఉంటే సరిపోదు ఓటర్లనుపోలింగ్ కేంద్రాల వద్దకు తీసుకువెళ్ళే నాయకులు ఉండాలి.




# 2023 సంవత్సరం మే నెల నుంచి రాష్ట్రమంతా ఫోర్టిఫైడ్ బియ్యం

## పిల్లలకు నాణ్యమైన పౌష్టికాహారం అందించండి : రాష్ట్ర ఆహార కమీషన్‌చైర్మన్ సిహెచ్ విజయప్రతాప్‌రెడ్డి

పాడేరు,అక్టోబర్ 14,ప్రభాతవార్త



పిల్లలకు నాణ్యమైన పౌష్టికాహారం అందించాలని ఐసిడి ఎస్, పౌరాస రఫరా లు,విద్య, గిరిజన సంక్షేమ శాఖాధికారులను రాష్ట్ర ఆహార కమీషన్ చైర్మన్ సిహెచ్ ప్ర తాప్‌రెడ్డి ఆదేశిం చారు.శుక్రవారం కలెక్ట రుట్ సమావేశ మందిరంలో ఆయా శాఖల అధికారులతో చైర్మన్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా కమీషన్ చైర్మన్ ప్రతాప్‌రెడ్డి మాట్లాడుతూ వచ్చే ఏడాది మే నెల నుండి రాష్ట్ర వ్యాప్తంగా ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా ఫోర్టిఫైడ్ బియ్యం పంపిణీ చేస్తామన్నారు.గత రెండు రోజులుగా జిల్లాలో పర్యటించిన కమీషనర్ చైర్మన్ అనంతగిరి, అరకు, దుంబ్రిగుడ, పాడేరు మండలాల్లో 30 కేంద్రాలు (ఎంఎల్ఎస్ పాయింట్లు,చౌకదుకాణాలు,అంగన్‌వాడీ కేంద్రాలు,సంచారపంపిణీ వాహనాలు,పాఠశాలలు,వసతి గృహాలు) సందర్శించి లోటుపాట్లను గుర్తించి తగు సూచనలు జారీ చేసారు.ఇంతవరకూ రాష్ట్ర వ్యాప్తంగా 366 కేంద్రాలు సందర్శించి కొన్ని కేంద్రాలపై చర్యలు కూడా తీసుకున్నామని చైర్మన్ తెలిపారు.జిల్లాలో శాఖ తరుపున చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలు పట్ల అవగాహన పెంపొందించుకోవాలని జాగ్రత్తగా విధులు నిర్వహించాలని సమస్యలు పరిష్కరించుకుంటూ నాణ్యమైన ఆమార పదార్థాలు అందించాలని కమీషన్ లక్ష్యంగా పెట్టుకుందని ఆ దిశగా అందరూ పనిచేయాలని చైర్మన్ స్పష్టం చేసారు.అలాగే అలపత్వానికి నాణ్యతలేమిని సహించేదిలేదని అటువంటి వారిపై చర్యలకు ఉపక్రమిస్తామని చైర్మన్ ప్రతాప్‌రెడ్డి హెచ్చరించారు.సమస్యలు అర్థం చేసుకోవడమే కాకుండా సమస్యలు ప్రభుత్వానికి నివేదిస్తామన్నారు.అంగన్‌వాడీ వర్కర్ల నిరక్షరాస్యతవలనకొన్ని కేంద్రాల్లో తగు న్యాయం జరగటంలేనట్టు గుర్తించామన్నారు.అటువంటి కేంద్రాలపై మరింత దృష్టి సారించాలన్నారు.హజరు నమోదులో నాణ్యతలో రాజీ లేకుండా ఖచ్చితమైన కొలతలతో ఆహారాన్ని పెట్టాలన్నారు.ఆహార వస్తువులు, గుడ్లు,పప్పులు, నూనెలపై గడువు తేదీ పరిశీలించి సిడిపిఒలు క్రమం తప్పకుండా కేంద్రాలను సందర్శించాలని కమీషన్ చైర్మన్ ప్రతాప్‌రెడ్డి ఆదేశించారు.మధ్యాహ్నం భోజనంలో తప్పకుండా మెనూ పాటించాలన్నారు. ఫోర్టిఫైడ్ బియ్యంపై అవగాహన కల్పించాలన్నారు.పిల్లలకు బలమైన ఆహారం అందించడానికి విటమిన్లు,ఐరన్ కలిపి తయారు చేసిన ఫోర్టిఫైడ్ బియ్యం ప్రతీ కిలోకు 50 గ్రాములు అందిస్తున్నామని ఆయన తెలిపారు.రాష్ట్రంలో అన్ని అంగన్‌వాడీ,విద్యా సంస్థలతో పాటు ఏడు జిల్లాల్లో ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా ఫోర్టిఫైడ్ బియ్యంసరఫరా చేస్తున్నామన్నారు.ఇటీవల పాడేరు కెజిబివి విద్యార్థినులు ఆహారం సరిగా పంపిణీ చేయటంలేదని ఒక చికెన్ ముక్క మాత్రమే పెడుతున్నారని ధర్నా చేసినట్టు తమ దృష్టికి వచ్చిందని ఇకపై నాణ్యతాపరిమాల్లో తేడా ఉంటే 9490551117 వాట్సాప్ నెంబర్‌కు ఫోన్ చేయాలని చైర్మన్ సూచించారు. జాతీయ స్థాయిలో ఎపి ఫుడ్ కమీషన్ మూడవ స్థానంలో ఉందని దానిని మొదటి స్థానంలో తీసుకురావడానికి కృషి చేస్తున్నామని అందరూ సహకరించాలని చైర్మన్ ప్రతాప్‌రెడ్డి పిలుపు నిచ్చారు.జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ మాట్లాడుతూ ఫుడ్‌కమీషన్ చైర్మన్ జిల్లాకు రావడం సంతోషకరంగా ఉందని కలెక్టర్ అన్నారు.వారి పర్యటనలె గుర్తించిన లోపాలను సరిచేస్తామన్నారు.జిల్లా భౌగోళికంగా ప్రత్యేక పరిస్థితులు ఉన్నప్పటికీ వాటిని అధిగ మిస్తూ నాణ్యమైన సేవలు అందించడానికి జిల్లా యంత్రాంగం సిద్ధంగా ఉందని చైర్మన్‌కు తెలిపారు. కమీషన్ సూచనలు,సలహాలు అమలు చేస్తామన్నారు.జెసి శివశ్రీనువాసు మాట్లాడుతూ పౌరసరఫరాలు, అంగన్‌వాడీ, మధ్యాహ్నం భోజనం అమలుపై ప్రత్యేక దృష్టి సారిస్తామని పంపిణీ సక్రమంగా సరిగే విధంగా అన్ని చర్యలు తీసుకుంటామని జెసి అన్నారు.సంచార వాహనాలు ఎత్తైన కొండలకు వెళ్లడానికి ఇబ్బందిగా ఉందని సిగ్నల్ సమస్యకూడా ఉందని చైర్మన్ దృష్టికి జెసి తీసుకువెళ్లారు.ఈ సమావేశంలో పాడేరు సబ్‌కలెక్టర్,ఇన్‌చార్జి పిఒ వి.అభిషేక్, పౌరసరఫరాల ఉపసంచాలకులు సురేష్,జిల్లా పౌర సరఫరా అధికారి శివప్రసాద్,జిల్లా మేనేజర్ గణేష్ కుమార్,ఐసిడిఎస్ పధక సంచా లకులు సూర్యలక్ష్మి,జిల్లా విద్యాశా ఖాధికారి డాక్టర్‌రమేష్, డిఎంఅండ్‌హెచ్‌ఓ డాక్టర్ బి.సు జాత,ఎటిడబ్ల్యుఒ ఎల్. రజని,సిడిపిఒలు.ఎంఇఒలు పాల్గొన్నారు

# సాగుభూములపై హక్కుదారులకై విచారణ

## గదబపాలెంలో రాష్ట్ర ఎస్టీకమిషన్ చైర్మన్, పాడేరు సబ్‌కలెక్టర్

కొయ్యూరు, అక్టోబర్14, ప్రభాతవార్త



సుమారు నలభైఏళ్లుగా తాము సాగుచేసుకుం టున్న సాగుభూములు రికార్డుల్లో మాత్రం వేరొకరిపేరిట నమోదుకాబడి ఉన్నాయని, అయితే విచారణ జరిపి సాగులో ఉన్న తమకు న్యాయం చేయాలని సాగులోఉన్న మండలంలోని గదబపాలెం గ్రామానికిచెందిన కొంతమంది గిరిజనరైతుల విన్నపంమేరకు శుక్రవారం ఈ విషయమై విచారణ సాగింది. ఈ విచారణకు రాష్ట్ర ఎస్టీకమిషన్ చైర్మన్ కుంభారవిబాబు, పాడేరు సబ్‌కలెక్టర్ అభిషేక్, ఎస్టీకమిషన్ సభ్యురాలు జంపరంగి లిల్లీ, నర్సీపట్నం ఆర్డీఓ విచ్చేయగా మండలానికిచెందిన పలువురు ప్రతినిధులు, రైతులు అలాగే గొలుగొండమండలంలోని పాతమల్లంపేట గ్రామస్థులు పాల్గొన్నారు. ప్రాధమికసమాచారంప్రకారం మండలంలోని గదబపాలెంగ్రామానికి చెందిన కొంతమంది రైతులు సాగుచేసుకుంటున్న ఈ భూములు పాతమల్లంపేట గ్రామానికిచెందిన ఒక ఎన్ఆర్ఐ పేరిట డాక్యుమెంట్లు ఉండటంతోనే మండలంలోని రైతులు ఈ అభ్యర్ధనను పెట్టుకున్నట్టు తెలుస్తోంది. కాగా ఈ విషయమై ఇంకా పూర్వాపరాలు తెలియాల్సి ఉంది.

## విశాఖ గర్జన విజయవంతం చేయండి : కె కె రాజు పిలుపు

అల్లిపురం, అక్టోబర్ 14, ప్రభాతవార్త



పరిపాలన వికేంద్రీకరణకు మద్దతుగా ఏర్పాటు అయిన జేఏసీ ఆధ్వర్యంలో ఈనెల 15న నిర్వహించనున్న విశాఖ గర్జన లో అందరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరుతూ విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త కె కె రాజు నియోజకవర్గంలో పార్కులు, స్పోర్ట్స్ గ్రౌండ్లలో పర్యటించి సమావేశాలను నిర్వహించి వికేంద్రీకరణ ఆవశ్యకతను తెలిపారు. వికేంద్రీకరణకు మద్దతుగా 46వ వార్డు డిఎల్‌బి గ్రౌండ్ వద్ద వాకర్స్, యువకులకు వికేంద్రీకరణ ఆవశ్యకతను తెలిపారు.



50వ వార్డు మురళి నగర్ వాకర్స్ పార్కులో వాకర్స్‌తో సమావేశమయ్యారు. పరిపాలన వికేంద్రీకరణకు మద్దతుగా 50వ వార్డులో స్విమ్మింగ్ పూలు వద్ద స్విమ్మర్స్‌కు వికేంద్రీకరణ ఆవశ్యకతను తెలిపారు. వికేంద్రీకరణకు మద్దతుగా 51వ వార్డు ఈస్ట్ పార్క్ వద్ద వాకర్స్, పెద్దలు, యువకులకు వికేంద్రీకరణ ఆవశ్యకతలను తెలిపారు. ఈ కార్యక్రమంలో జీవీఎంసీ డిప్యూటీ మేయర్ కటుమూరి సతీష్, డిప్యూటీ ఫ్లోర్ లీడర్ అల్లు శంకరరావు, కార్పొరేటర్లు, వి.ప్రసాద్ రెడ్డి, వెంకటరమణ, కోఆప్షన్ సభ్యులు సేనాపతి అప్పారావు స్థానిక నాయకులు యువకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ బాలికల హోమ్‌లో ఉచిత కంప్యూటర్ శిక్షణ తరగతులు

ఆరిలోవ, అక్టోబర్ 14, ప్రభాతవార్త



చినగదిలి తహశీల్దార్ ఆఫీసు రోడ్డులో ఉన్న ప్రభుత్వ బాలికల హోమ్‌లో విద్యార్థులకు కేంద్ర ప్రభుత్వ నైపుణ్యాభివృద్ధి, వ్యవస్థాపక మంత్రిత్వ శాఖ జనశిక్షణ సంస్థాన్ ఆధ్వర్యంలో మూడు నెలల ఉచిత కంప్యూటర్ సర్టిఫికెట్ కోర్సు శిక్షణ తరగతులు శుక్రవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ చైర్ పర్సన్ డాక్టర్ కేసలి అప్పారావు, కమిషన్ సభ్యులు గొందు సీతారాం హాజరయ్యారు. ఈ సందర్భంగా వాళ్ళు మాట్లాడుతూ సాంకేతిక పరిజ్ఞానాన్ని బాలికలు అందిపుచ్చుకొని భవిష్యత్తుకు బాటలు వేయాలన్నారు. సాంకేతికంగా దేశం అభివృద్ధి పథంలో ముందుకు వెళ్తున్న ఈ తరుణంలో జనశిక్షణ సంస్థాన్ ముందుకొచ్చి బాలికలకు ఈ కంప్యూటర్ కోర్సును అందివ్వడంతో వారి జీవితాల్లో చక్కని భవితకు బాటలు వేసిన వాళ్ళవుతారన్నారు. తమ కమిషన్ రాష్ట్ర వ్యాప్తంగా ఇటువంటి ప్రత్యేక బాలికల హోమ్ విద్యార్థినులకు జీవితాలకు భరోసానిచ్చే వివిధ అంశాలపై శిక్షణ కార్యక్రమాలను ఏర్పాటు చేస్తామన్నారు. ఈ హోమ్‌లో మరెన్ని వృత్తి విద్యా కోర్సులు నేర్చుకునేలా తమ కమిషన్ చర్యలు చేపడుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో సిడబ్ల్యూసి చైర్ పర్సన్ ఎం.ఆర్.ఎల్. రావు, జనశిక్షణ సంస్థాన్ డైరెక్టర్ సి.హెచ్. అప్పల నాయుడు, జిల్లా ఇంచార్జ్ బాలల సంరక్షణాధికారి బి.మమత, హోమ్ పర్యవేక్షణాధికారి సునీత, జన శిక్షణ సంస్థాన్ ప్రోగ్రాం ఆఫీసర్లు కె.ఎల్. మనోహర్, డి.చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## పరిశ్రమల ఏర్పాటుకు, వ్యాపారాభివృద్ధికి విశాఖ అనుకూలం

విశాఖపట్నం, అక్టోబర్ 14, ప్రభాతవార్త




విశాఖపట్నంలో పరిశ్రమల ఏర్పాటుకు, వ్యాపారాభివృద్ధికి ఎంతో అనుకూలమైన ప్రాంతం అని బాబా టెక్స్‌టైల్ మెషినరీ బిజినెస్ హెడ్ కేవ్ అగర్వాల్ వెల్లడించారు. ఉమెన్ ఎంపవర్‌మెంట్ మార్కెటింగ్‌లో బాబా టెక్స్‌టైల్ మెషినరీ పరిశ్రమను ఏర్పాటుచేసేందుకు వివరించారు. ఏపీలో పరిశ్రమల ఏర్పాటుకు, వ్యాపారాభివృద్ధికి ఎంతో అనుకూలమైన ప్రాంతమన్నారు. కంప్యూటరైజ్డ్ ఎంబ్రాయిడరీ యంత్రాలకు పెరుగుతున్న డిమాండ్ కారణంగా బాబా టెక్స్ టైల్ మెషినరీ సంస్థ ఉమెన్ ఎంపవర్‌మెంట్ మార్కెటింగ్‌ను ఈ పరిశ్రమను ఏర్పాటు చేశామన్నారు. ఇక్కడి ప్రజలకు తమ ఉత్పత్తులను మరింత చేరువ చేసే అవకాశం కలుగుతుందన్నారు. వినియోగదారుల సంతృప్తికి అద్భుతమైన నాణ్యమైన ఉత్పత్తులను అందించడమే తమ ప్రధాన లక్ష్యమన్నారు.

## ఓటమి ఆయన్ని కృంగ దీయలేదు నిరంతరం పార్టీ కోసం శ్రమిస్తాడు

### -పవన్‌కళ్యాణ్ ఆశయాలు అనుగుణంగా పనిచేస్తున్నాడు

### -రెండు నియోజక వర్గాల్లో పార్టీని పురుడు పోస్తున్న సోమశేఖర్

అగనంపూడి, అక్టోబర్ 14, ప్రభాతవార్త



ఆయన ఒక ప్రైవేట్ కంపెనీలో హెచ్‌ఆర్ ఉద్యోగం చేసుకుంటూ పవన్‌కళ్యాణ్ ఆశయాలు నచ్చి జనసేన వైపు అడుగులు వేశారు. రాజకీయ కుటుంబం కాకపోయినా తను నమ్ముకున్నారు సిద్ధాంతాలను ప్రజల వైపు నడిపించాలని ఒకే ఒక ఉద్దేశంతో రాజకీయంలోకి వచ్చి పవన్ ఆశయాలను ప్రజలకు వివరిస్తూ పార్టీని ఉన్నత శిఖరాల వైపు ఐదేళ్ల జీవీఎంసీ ఎన్నికల్లో 85వ నుంచి పోటీ చేసి స్వల్ప ఓట్లతో ఓటమి చెందారు ఆనాటి నుంచి ఎక్కడ కుంగిపోకుండా పార్టీని తన భుజస్కంధాలపై నడిపిస్తూ ముందుకు సాగారు. వార్డులో సమస్యలపై అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం కృషి చేసేవారు జనసైనికుల కష్టం ఉంటే తన ఎంతో కొంత సమయం చేస్తూ ముందుకు వెళ్ళేవారు పార్టీ ఏ కార్యక్రమం చూపించిన కృషి చేసేవారు పార్టీ సభ్యత్వ నమోదు చేసేందుకు యువతని ముందు నుంచి నడిపించారు. ఆగనంపూడి, లంకెలపాలెం మంత్రిపాలెం ఫార్మాసిటీ కాలనీలో వైఎస్సార్సీపీకి దీటుగా పార్టీ ఎదుగుదలకు ఎనలేని కృషి చేస్తున్నారు. యువత జనసేన కార్యక్రమాలు అన్నిట్లో పాల్గొంటూ పార్టీ అధినేత సలహాలు సూచనలు ఇస్తూ పార్టీ ఎదుగుదలకు కావలసిన సహకారాలు తోడ్పాటు అందిస్తున్నారు. జిల్లా నాయకులు పార్టీ కోసం ఏ పిలుపు ఇచ్చిన వారు ఆదేశాల ప్రకారం పార్టీ కార్యక్రమాలు చేసుకుంటూ పోవడమే కాకుండా సమస్యలను తెలుపు చేస్తున్నారు. రానున్న ఎన్నికల్లో గాజువాక నియోజకవర్గంలో జనసేనకు అత్యధిక మెజార్టీ ఇవ్వడంకు 85, 79వ వార్డులో పార్టీ శ్రేణులను ఇప్పుడు నుండే సన్నద్ధం చేస్తూ పార్టీ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. రానున్న ఎన్నికల్లో పార్టీ పూర్వ వైభవం తీసుకొచ్చేందుకు కృషి చేస్తున్నారే నమ్మకం పట్ల ఆహారాలతో(?) కార్యక్రమాలు చేస్తున్నారు. ఉన్న కొన్ని కంపెనీల హెచ్‌ఆర్ డిపార్ట్మెంట్లో ఉన్న వ్యక్తులతో మాట్లాడి యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నారు. పార్టీ అంటే ప్రాణం కన్నా ఎక్కువగా చూసుకుంటూ పార్టీని జనంలోకి తీసుకెళ్తూ నిరంతరం శ్రమించిన కృషి చేస్తూ యువతను వీర మహిళలను పెద్దలను ఒక తాటిపైకి తీసుకొస్తూ వచ్చే ఎన్నికల్లో జనసేన జెండా ఎగరేసేందుకు ఇప్పుడు నుండే ప్రణాళికలు సిద్ధం చేసుకుంటున్నారు పార్టీ ఏ పదవి ఇచ్చినా దానికి న్యాయం చేసే విధంగా ఆయన కార్యక్రమాలు చేసుకుంటూ పోతున్నారు.

## బిఆర్‌టిఎస్ రోడ్డులో దర్శనమిస్తున్న నుజ్జు నుజ్జు అయిన వాహనాలు

### భయభ్రాంతులతో వాహనదారులు, పాదచారులు

ఆరిలోవ, అక్టోబర్ 14, ప్రభాతవార్త







బిఆర్‌టిఎస్ రోడ్డులో ప్రమాదానికి గురైన నుజ్జు నుజ్జుయిన వాహనాలు ఎక్కడికక్కడే భయంకరంగా కనిపించడంతో వాహనదారులు, పాదచారులు భయభ్రాంతులకు గురవుతున్నారు. రామకృష్ణాపురం బిఆర్‌టిఎస్‌లో ఈనెల 3వ తేదీన రాత్రి ఆటో, టెంపో మినీ బస్సు ఎదురెదురుగా ఢీకొని ఘోర రోడ్డు ప్రమాదం జరిగిన విషయం తెలిసిందే. ఈ ప్రమాదంలో పూర్తిగా నుజ్జునుజ్జైన ఆటోను ముడసర్లోవ రిజర్వాయర్ సబ్ రోడ్డు మధ్యలో వదిలివేయడంతో అటువైపుగా వెళ్తున్న వాహాదారులు, ఉదయాన్నే వాకింగ్ చేసే వాకర్స్‌కు ఈ ఆటో భయంకరంగా ప్రత్యేక్షమవ్వడంతో భయభ్రాంతులకు గురవుతున్నారు. అదేవిధంగా హనుమంతవాక సిగ్నెల్స్ వద్ద అగు ప్రయాణికులు, వాహనాదారులు రోడ్డు ప్రమాదానికి గురైన టెంపో మినీ బస్సును, నుజ్జునుజ్జైన మరో కారును చూస్తుంటే భయమేస్తుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు ఇప్పటికైనా స్పందించి రోడ్డు ప్రమాదంలో పూర్తిగా నుజ్జునుజ్జై భయంకరంగా కనిపిస్తున్న వాహనాలను ఆ ప్రదేశాల నుంచి తరలించాలని వాహనాదారులు కోరుకుంటున్నారు.

## ఎపిపిజిసెట్‌లో రాష్ట్ర 48వ ర్యాంకర్‌గా సుప్రజ సత్య

కొయ్యూరు, అక్టోబర్14, ప్రభాతవార్త



ఎపిపిజిసెట్-2022 ఎంఎస్సీ బయోకెమిస్ట్రీ కోర్సు పరీక్షలో మండలంలోని ఆడాకులగ్రామానికి చెందిన విద్యార్థిని కూనిశెట్టి సుప్రజసత్య రాష్ట్రస్థాయిలో ఓపెన్‌కేటగిరీలో48వ ర్యాంకర్‌గా నిలిచారు. అయితే బిసి-డి విభాగంలో రాష్ట్రంలో 6వ ర్యాంకర్‌గానూ, మహిళావిభాగంలో 39వ ర్యాంకర్‌గా నిలిచిన విద్యార్థిని సుప్రజసత్య పలువురి అభినందనలు పొందుతోంది. విద్యార్థిని సుప్రజసత్యకు తల్లిదండ్రులు కూనిశెట్టి రాంబాబు,దంపతులు అలాగే బంధువులు సీట్లు తినిపించి ఆనందాన్నిపంచుకున్నారు. కాగా ర్యాంకర్ సుప్రజసత్యను పలువురునేతలు, ప్రజాప్రతినిధులు అభినందనలతో ముంచెత్తుతున్నారు.

## అభివృద్ధి ఆశావహ జిల్లాగా అనకాపల్లి

### -కేంద్ర విదేశాంగ పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి మురళీధరన్

అనకాపల్లి, ప్రభాతవార్త



కేంద్ర ప్రభుత్వం అభివృద్ధి ఆశావహ జిల్లాగా అనకాపల్లి జిల్లాను గుర్తించడం జరిగిందని కేంద్ర విదేశాంగ పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి వి.మురళీధరన్ తెలిపారు. శుక్రవారం స్థానిక పెంటకోట కన్వెన్షన్‌లో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న వివిధ సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాల లబ్ధిదారుల స్పందనపై ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోడి మార్గదర్శకంలో కేంద్ర ప్రభుత్వం భారత ప్రజల సర్వతోముఖాభివృద్ధికి అనేక పథకాలను ప్రవేశపెట్టడం జరిగిందన్నారు.వాటిని మరింత ప్రభావవంతంగా అందించేందుకుదే కృషి చేస్తున్నట్లు తెలిపారు. ప్రస్తుతం ప్రపంచంలో ఆర్థికంగా అభివృద్ధి చెందుతున్న దేశాలలో ఐదవ స్థానంలో మన దేశం ఉందని చెప్పారు. రూ. లక్షా డబ్బైవేలు తలసరి ఆదాయంతో ఉన్నామని అయితే ఆమెరికా వంటి దేశాల్లో దీనికంటే పదిరెట్లు తలసరి ఆదాయం నమోదైందన్నారు. దేశ తలసరి ఆదాయం నమోదైందన్నారు. దేశ తలసరి ఆదాయాన్ని పెంచేందుకు చర్యలు చేపడుతున్నాట్లు చెప్పారు. స్వాతంత్ర్య సంగ్రామం చేసిన మన పూర్వుల ఆశలు ఆకాంక్షలను చేరుకునే క్రమంలో దేశం అన్నిరంగాల్లో ప్రగతి పథంలో ముందుకు వెళ్లేందుకు మనం కృషి చేయాలన్నారు. దేశ గౌరవం, ఆత్మాభిమానం నిలబెట్టుకోవాలి అన్నారు. దేశం పూర్తిగా అభివృద్ధి చెందాలనంటే ముఖ్యంగా ఐదు అంశాలను ముందకు పోవాలని చెప్పారు. రవాణా మార్గాలు పరిశ్రమలు, గ్రామాల్లో సైతం పట్టణ సౌకర్యాలు, ఎగుమతుల దిశగా వ్యవసాయ రంగం శత శాతం అక్షరాస్యత, వైద్యం ఉండాలనే లక్ష్యంతో కార్యక్రమాలు చేపట్టడం జరిగిందన్నారు. అనకాపల్లి పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ బివి సత్యవతి మాట్లాడుతూ మాతృ యోజనన పథకం దేశంలో తల్లులకు ఎంతో ఉపయోగకరంగా ఉందన్నారు. మాతృమరణాల రేటు గణనీయంగా తగ్గిందన్నారు. కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసిన 3 వైద్య కళాశాలలో 1 అనకాపల్లికి దక్కందని తెలిపారు. చారిత్రక ప్రదేశం అయిన బొజ్జన్నకొండ అభివృద్ధికి మరిన్ని నిధులు మంజూరు చేయాలని అనకాపల్లికి కేంద్రీయ విద్యాలయం మంజూరు చేయాలని అనకాపల్లికి కేంద్రీయ విద్యాలయం మంజూరు చేయాలని మంత్రిని కోరారు. జిల్లా కలెక్టర్ రవి పట్టన్ శెట్టి మాట్లాడుతూ జిల్లా భౌగోళిక సామాజిక ఆర్థిక రంగాలను గుర్చి తెలియజేశారు. జిల్లా ప్రధానంగా వ్యవసాయ ప్రాంతమని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సంక్షేమ పథకాల అమలు గూర్చి వివరించారు. అంతకు ముందు వివిధ కేంద్ర ప్రభుత్వ పథకాలను పొందిన లబ్ధిదారుల తమకు సదరు పథకాల మూలంగా ఏ విధమైన లబ్ధి జరిడగింది, ఆర్థికంగా సమృద్ధి సాధించిన విధానాన్ని గూర్చి తెలిపారు. అనంతరం మంత్రి మురళీధర్‌ను అమ్మవారి చిత్రపటాన్ని బహూకరించారు. ఈ సమావేశంలో శాసనమండలి సభ్యులు పివి మాధవ్, చిన్న మధ్య తరహా పరిశ్రమల సంస్థ డైరెక్టర్ మాజీ ఎమ్మెల్యే విష్ణుకుమార్‌రాజు జిల్లా రెవిన్యూ అధికారి పి వెంకట రమణ, వివిధ శాఖల జిల్లా అధికారులు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## 10వ వార్డులో రేషన్ బియ్యం పట్టివేత

ఆరిలోవ, అక్టోబర్ 14, ప్రభాతవార్త



స్థానిక 10వ వార్డు రామాల యం వీధి, వివేకానందనగర్‌లో శుక్రవారం పేదలకు చేరవల్సిన రేషన్ బియ్యాని ఓ మహిళ తన ఇంట్లో దాచి ఉంచినట్లు సివిల్ సప్లై అధికారులకు సమాచారం అందడంతో సివిల్ సప్లై ఆర్.ఐ రమేష్, రమణతో పాటు వార్డు సచివాలయం విఆర్‌ఓలు పురుషోత్తం, అప్పలరాజు, శ్రీనివాస్, జగదీష్‌తోకలిసి సోదాలు చేపట్టారు. ఈ సోదాల్లో 664 కిలోల రేషన్ బియ్యం స్వాధీనం చేసుకొని సీజ్ చేశారు.

## గీతంలో అబ్దుల్ కలామ్ జయంతి

రుషికొండ, అక్టోబర్ 14, ప్రభాతవార్త



భారత మాజీ రాష్ట్రపతి భారతరత్న స్వర్గీయ డాక్టర్ ఎ పి జె అబ్దుల్ కలామ్ జయంతి వేడుకలను గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం స్కూల్ ఆఫ్ సైన్స్ బయోకెమిస్ట్రీ, బయో ఇన్ఫర్మేటిక్స్ విభాగం ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో పాల్గొన్న గీతం స్కూల్ ఆఫ్ సైన్స్ డీన్ ప్రొఫెసర్ ఎమ్.బాలాకుమార్ మాట్లాడుతూ భారతీయ యువతలో స్ఫూర్తిని నింపడంలో అబ్దుల్ కలామ్ ఎల్లప్పుడు ఆసక్తి కనబరిచేవారిని పేర్కొన్నారు. అంతరిక్ష పరిజ్ఞానంలో భారతదేశాన్ని ముందు వరసలో నిలపడానికి అబ్దుల్ కలామ్ చేసిన కృషి మరవలేనిదన్నారు. గీతం స్కూల్ ఆఫ్ సైన్స్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఎమ్.శరత్‌చంద్రబాబు మాట్లాడుతూ అబ్దుల్ కలామ్ విద్యార్థులకు అధ్యా పకులకు పరిశోధకులకు మార్గదర్శి అని పేర్కొన్నారు. ప్రపంచ విద్యార్థి దినోత్సవ సందర్భంగా నిర్వహించిన పోటీలలో విజేతలకు ఈసందర్భంగా బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో బయోకెమిస్ట్రీ విభాగం అధిపతి ప్రొఫెసర్ కె విజయరేఛల్, కన్వీనర్ ప్రొఫెసర్ సిహెచ్ సురేఖ, ప్రొఫెసర్ ఎమ్ రామారావు తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తరాంధ్రకు గుర్తింపు : రాజగోపాల్

విశాఖపట్నం, అక్టోబర్ 14, ప్రభాతవార్త



జర్నలిజంలో డా.వైఎస్సార్ లైఫ్ టైమ్ ఎచీవ్‌మెంట్ అవార్డు పొందిన మంగు రాజగోపాల్ ఉత్తరాంధ్రకు చెందినవారు. 1953లో జన్మించిన ఆయన స్వస్థలం శ్రీకాకుళం కాగా స్థిరపడ్డ ఊరు విశాఖపట్నం, శ్రీకాకుళం మున్సిపల్ స్కూల్లో ప్రాథమిక విద్యాభ్యాసం చేశారు. విశాఖపట్నం మిసెస్ ఏవిఎన్ కళాశాలలో బికాం చదివారు. తెలుగు భాష, సాహిత్యాల పట్ల ఎనలేని అభిమానం ఉన్నరాజగోపాల్ హైస్కూలు, డిగ్రీ చదివే రోజుల్లోనే ఎన్నో కథలు రాశారు. ఆంధ్రప్రభ, ఆంధ్రపత్రిక, ఆంధ్రజ్యోతి, వార్త పత్రికల్లో తరుణి, వసుధ వంటి ఎన్నో మాసపత్రికల్లో ఆయన కథలు అచ్చయ్యాయి. 1976లో హైదరాబాద్ ఈనాడులో సబ్ ఎడిటర్ ట్రైనీగా రాజగోపాల్ పాత్రికేయ ప్రస్థానం ప్రారంభమైంది. ఈనాడు, ఆంధ్రప్రభ, ఇండియన్ ఎక్స్‌ప్రెస్, ఆంధ్రభూమి, సూర్యప్రభ, ఆంధ్రజ్యోతి, అదాబ్ హైదరాబాద్, మన తెలంగాణ పత్రికల్లో, ఏబిఎన్, హెచ్‌ఎంటివి ఛానెళ్లలో ట్రయినీ మొదలుకొని ఎడిటర్ స్థాయి వరకు ఎన్నో హోదాల్లో పనిచేశారు. దాదాపు 35 సం.లో పత్రికారంగంలో ఒక వెలుగు వెలిగిన జిల్లా టాబ్లాయిడ్స్‌కు ఓం ప్రథమంగా నాంది పలికింది రాజగోపాలే. ఆయన ఆంధ్రభూమి, విశాఖపట్నం న్యూస్ ఎడిటర్‌గా ఉన్నప్పుడు కేవలం ఆ ఎడిషన్‌కే పరిమితం చేస్తూ ఆంధ్రభూమి అనుదిన అనుబంధం పేరుతో జిల్లా వార్తల కోసం టాబ్లాయిడ్ సైజులో అనుబంధాలు ప్రారంభించి చరిత్ర సృష్టించింది. వర్తమాన రాజకీయాలపై పదునైన వ్యంగ్యాస్త్రాలు ఎక్కుపెట్టడంలో రాజగోపాల్ ది అందేవేసిన చెయ్యి శ్రీకాకుళం జిల్లా ఆవరణ స్వర్ణోత్సవాల సందర్భంగా 2000లో ఆనాటి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాజగోపాల్‌ని శ్రీకాకుళం జిల్లాకి చెందిన ఉత్తమ జర్నలిస్టుగా స్వర్ణోత్సవాల వేదికపై సత్కరించారు. వర్కింగ్ జర్నలిస్టుగా రాజగోపాల్ నాలుగు దశాబ్దాల ప్రస్థానానికి గుర్తింపుగా 2017లో తెలంగాణ ముఖ్యమంత్రి కె. చంద్రశేఖర్‌రావు గోపాల్‌ని రవీంద్రభారతిలో జరిగిన ఒక సభలోసత్కరించారు. ఇంకా హైదరాబాద్‌లో కిన్నెర వంటి ప్రముఖ సాంస్కృతిక సంస్థల నుంచి కూడా ఆయన సత్కారాలు అందుకున్నారు. ఇది ఉత్తరాంధ్ర జర్నలిస్టులకు ప్రభుత్వ గుర్తింపుగా భావిస్తున్నానని డా.వైఎస్సార్ జీవిత సాఫల్య అవార్డు గురించి రాజగోపాల్ వ్యాఖ్యానించారు.

## వైకాపా నాయకులది విశాఖ గర్జన కాదు విశాఖ అర్జన

### మాజీ ఎమ్మెల్యే పీలా గోవింద్

అనకాపల్లి, ప్రభాతవార్త



సేవ్ ఉత్తరాంధ్ర సేవ్ విశాఖపట్నం మానినాదం మొన్న రుషికొండ నిన్న బయ్యవరం భూములు, ఇప్పుడు దసపల్లా భూముల ఇంకెన్నాళ్లు వైకాపా నిరంకుశపాలన వైకాపా నాయకుల వలన విశాఖ ప్రజలకు తమ ఆస్తులపై భయం పట్టుకుంది. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి విశాఖపై పగబట్టారు. అందుకే విశాఖ ప్రజల భూములను దోచుకుంటున్నారు. ఇన్సైడర్ ట్రేడింగ్ అమరావతిలో కాదు అసలైన ఇన్సైడర్ ట్రేడింగ్ విశాఖపట్నంలో జరిగింది. రోడ్డుపై గోతులు పూడ్చలేని వారు మూడు రాజధానులు కడతామంటే నమ్మేందుకు ప్రజలు సిద్ధంగా లేరు బయ్యవరం భూములలో ఇంత జరుగుతున్నా ముఖ్యమంత్రి ఎందుకు మాట్లాడడడం లేదు విసన్నపేటలో దళితుల భూములను బలవంతంగా లాక్కొన్నా ప్రభుత్వానికి స్పందన లేదు ఇప్పటివరకు ఇక్కడకు జిల్లా కలెక్టర్, జిల్లా జాయింట్ కలెక్టర్ గాని ఎందుకు రాలేదని అన్నారు. గడిచిన మూడేళ్ళలో ఉత్తరాంధ్రకు ఏంచేశారని ఇప్పుడు విశాఖ అభివృద్ధి అంటున్నారు. విస్సన్నపేట భూములలో సూత్రధారి ఐన మంత్రి అమర్నాథ్‌ను కేబినెట్ నుంచి భర్తరఫ్ చేయాలి వాగులు కొండలు, మింగేస్తున్నారు. రెవెన్యూ ఇరిగేషన్ అధికారులు ఏం చేస్తున్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి పాలనలో విశాఖ ప్రజల భూములకు రక్షణ లేదు ఈ రోజు కశింకోట మండలం, బయ్యవరం రెవెన్యూ భూములలో సేవ్ ఉత్తారాంధ్ర సేవ్ విశాఖ కార్యక్రమంలో భాగంగా మాజీ శాసనసభ్యులు నియోజకవర్గం ఇంచార్జ్ పీలా గోవింద సత్యనారాయణ పార్టీ శ్రేణులతో కలిసి నిరసన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శి కోటీని బాలాజీ మండల అధ్యక్షుడు కాయల మురళి, మళ్ళ సురేంద్ర, వేగి గోపి, సిద్దిరెడ్డి శ్రీనివాసరావు, ఉగ్గిన రమణమూర్తి, షేక్ బాబర్, చిదిరెడ్డి శ్రీనివాసరావు సబ్బవరపు గణేష్ కలగా సోమేశ్వరరావు, పచ్చికురా రాము, మాజీ సర్పంచ్ చిద్దిరెడ్డి రమణ బుద్ధిరెడ్డి అప్పుడు సిద్దిరెడ్డి సూర్య ఒమ్మి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## రక్తదానం చేసిన పశుసంవర్ధక శాఖ ఉద్యోగులు

పాడేరు, అక్టోబర్ 14, ప్రభాతవార్త

ఇండియన్ రెడ్ క్రాస్ అల్లూరి జిల్లా కలెక్టర్ సుమిత్‌కుమార్, ఐటిడిఏ పిఒ ఆదేశాలు మేరకు పశుసంవర్ధక శాఖ డిప్యూటీ డైరెక్టర్ రవికుమార్‌మరియు వెంకటస్వామి ఆధ్వర్యంలో ఉద్యోగులు వారి కార్యాలయం పరిధిలో రక్తదాన కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు.పశుసంవర్ధక శాఖ కు చెందిన 55 మంది రక్తదానంకు పేరు నమోదు చేసుకోగా 22 మంది రక్తదానం చేసారు.ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ కృష్ణారావు,వైస్‌చైర్మన్ ఎస్.గంగరాజు,సెక్రటరీ ఈశ్వరరావు,కోశాధికారి అప్పారావు,సభ్యులు మణి,లోహితాస్,సిబ్బంది రాజబాబు, అప్పారావు,సతీష్,వెంకట్,విజయమ్మ,కోఆర్డినేటర్ ఎస్ కోటేశ్వరరావు పాల్గొన్నారు.

## గీతం లా స్కూల్ విద్యార్థినికి టాటా కంపెనీ ఉద్యోగం

రుషికొండ, అక్టోబర్ 14, ప్రభాతవార్త



గీతం డీమ్డ్ విశ్వ విద్యాల యానికి అనుబంధంగా గల గీతం స్కూల్ ఆఫ్ లాలో ప్రముఖ కంపెనీలు ప్రాంగణ నియామకాలను నిర్వహిస్తున్నాయని స్కూల్ డైరెక్టర్ ప్రొఫెసర్ ఆర్ అనితారావు తెలిపారు. పలు కంపెనీలు తమ ఫలితాలను ప్రకటిం చాల్సి ఉండగా శుక్రవారం ప్రముఖ కంపెనీ టాటా ఎ ఐ జి నిర్వహించిన ప్రాంగణ నియామకాలలో గీతం న్యాయకళాశాల బి ఎ, ఎల్‌ఎల్‌బి (ఆనర్స్) కోర్సు ఆఖరి ఏడాది విద్యార్థిని బి చిన్మయి ఎంపికయ్యారని స్కూల్ డైరెక్టర్ తెలిపారు. సంస్థలో అసోసియేట్ లీగల్ క్రైమ్స్ ఉద్యోగానికి రూ. 6.18 లక్షల రూపాయల వార్షిక వేతనంతో చిన్మయి ఎంపికయ్యారని తెలిపారు. గీతంలో న్యాయ కళాశాలలో యుజి, పి జి కోర్సులను అత్యున్నత ప్రమాణాలతో నిర్వహిస్తున్నామని తెలిపారు. న్యాయవిద్యను అభ్యసించే విద్యార్థులు వృత్తిలో రాణించడానికి అవసరమైన నైపుణ్యాలతో పాటు కార్పొరేట్ రంగంలో అవకాశాలు పొందేవిధంగా శిక్షణ ఇస్తున్నట్లు న్యాయ కళాశాల ప్లేస్‌మెంట్ కమిటీ ఇన్‌చార్జి వర్ధమాన్ పన్వర్ తెలిపారు.

## విశాఖ గర్జన విజయవంతం చేయండి

### పాడేరు నియోజకవర్గంలో వేలాదిగా విశాఖ గర్జనకు తరలిరండి

### పాడేరు ఎమ్మెల్యే కొట్టగుల్లి భాగ్యలక్ష్మి పిలుపు

పాడేరు, అక్టోబర్ 14, ప్రభాతవార్త



అధికార వికేంద్రీకరణలో భాగంగా పరిపాలనా రాజదానిగా విశాఖను చేయాలంటూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి మూడు రాజదానులు ఏర్పాటు చేసి రాష్ట్రంలో ఉన్న అన్ని జిల్లాలో సమాన అభివృద్ధి చెందాలంటూ తీసుకున్న నిర్ణయానికి మద్దతుగా ఈ నెల 15వ తేదీన విశాఖలో జరగనున్న మూడురాజదానులకు మద్దతుగా చేపట్టనున్న విశాఖ గర్జనకు పార్టీలకు అతీతంగా వేలాది మంది హాజరై విశాఖ గర్జనను విజయవంతం చేయాలని పాడేరు ఎమ్మెల్యే కొట్టగుల్లి భాగ్యలక్ష్మి పిలుపు నిచ్చారు.ప్రభాతవార్తతో ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి మాట్లాడుతూ పాడేరు నియోజకవర్గం నుంచి మండలానికి వేమి మంది చొప్పున నియోజకవర్గం నుంచి ఐదు వేల మందితో విశాఖ గర్జనకు ప్రజలు,వైసిపి శ్రేణులు తరలి వెళుతున్నట్టు ఎమ్మెల్యే భాగ్యలక్షిమ్మ తెలిపారు.ఈ గర్జన ద్వారా ఉత్తరాంధ్ర ప్రజల ఆకాంక్ష ఉత్తరాంధ్ర ప్రజలు మద్దతు ఏవిధంగా ఉందో ప్రతిపక్షాలకు సైతం కనువిప్పు కావాలని ఎమ్మెల్యే అన్నారు.మూడు రాజదానులు ముద్దు ఒక రాజదాని వద్దంటూ విశాఖ గర్జణతో సాగరతీరం విశాఖపట్నం అశేష ప్రజల నినాదాలతో మారుమ్రోగనుందని ఎమ్మెల్యే అన్నారు.రాష్ట్రంలో ఉన్న 26 జిల్లాలు కూడా సమాంతరంగా అభివృద్ధి చెందాలనే లక్ష్యంతో రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి మూడు రాజదానులు ఏర్పాటు చేయాలని నిర్ణయిస్తే ప్రతిపక్షాలు దీనికి వ్యతిరేకించడం అన్యాయం మన్నారు.గతంలో ఒకే చోట రాజదాని అభివృద్ధి చెందటం వలన రాష్ట్ర విభజన తర్వాత గత టిడిపి ప్రభుత్వం నిర్లక్ష్యం కారణంగా రాజదాని లేని రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ ఉందని అందుకే అన్ని జిల్లాలు అభివృద్ధి చెందాలనే నిర్ణయంతో మూడు రాజదానులు ఏర్పాటుకు సిఎం వైఎస్ జగన్ చర్యలు తీసుకుంటున్నారని ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి అన్నారు.విశాఖలో జరగనున్న విశాఖ గర్జణకు పార్టీలకు అతీతంగా ప్రజలు వైసిపి శ్రేణులు హాజరై విజయవంతం చేయాలని విశాఖ గర్జన ప్రతిపక్ష పార్టీల్లో దడపుట్టించాలని ఎమ్మెల్యే కొట్టగుల్లి భాగ్యలక్ష్మి పిలుపు నిచ్చారు.

## టీడీపీ ఎమ్మెల్సీ అభ్యర్థి విజయానికి పనిచేయండి

### - పాదయాత్రను అడ్డుకునే దమ్ముందా - రియల్‌ఎస్టేట్ వ్యాపారం కోసం విశాఖ రాజధాని - అమరావతి పాదయాత్ర రైతులకు ఘనంగా స్వాగతం పలుకుదాం - వంగలపూడి అనిత

నక్కపల్లి, అక్టోబర్14,ప్రభాతవార్త



ఉత్తరాంధ్ర టీడీపీ ఎమ్మెల్సీ అభ్యర్థి గాడి లక్ష్మి కుమారి విజయం ఖాయమని, అది సాధ్యపడాలంటే ప్రతీ ఒక్క టీడీపీ కార్యకర్త పట్టభద్రులను కలిసి ఓటర్లుగా చేర్పించి, ఓటేసేంత వరకు వారికి అందుబాటులో ఉండాలని టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యురాలు, రాష్ట్ర మహిళా అధ్యక్షులురాలు, నియోజకవర్గ ఇన్‌ఛార్జి, మాజీ ఎమ్మెల్యే వంగలపూడి అనిత పిలుపునిచ్చారు. శుక్రవారం నక్కపల్లి సుబ్బిరామిరెడ్డి కళ్యాణ మండపంలో మండల టీడీపీ అధ్యక్షులు, సీనియర్ నాయకులు కొప్పిశెట్టి వెంకటేష్ ఆధ్యక్షతన జరిగిన నియోజకవర్గ స్థాయి విస్తృత సమావేశంలో అనిత మాట్లాడుతూ, ఎన్నికలు సంవత్సర్నార కాలంలో అసెంబ్లీ ఎన్నికలు ఉన్నాయని, 2024 ఎన్నికల్లో ముఖ్యమంత్రిని చంద్రబాబును గెలిపించి, ఈ రాక్షస రాజ్యాన్ని తుదిముట్టించాలని, అందుకోసం ఏ ఒక్కరూ రాత్రింబవళ్లు కష్టపడాలని అన్నారు. ఈ ఉత్తరాంధ్ర అభివృద్ధి జరిగిందంటే ఆనాడు ఎన్టీరామారావు, చంద్రబాబునాయుడు తప్ప ఏ ఒక్కరి వల్ల జరగలేదని, ఈ ఎమ్మెల్సీ అభ్యర్థి లక్ష్మీకుమారిని గెలిపించి, 2024 ఎన్నికలకు నాంది పలుకుదామని అన్నారు. లక్ష్మీకుమారి చదువుకున్న వ్యక్తని, టీడీపీకి విధేయురాలని, భీమిలిలో మాజీమంత్రి అవంతి శ్రీనివాస్ ఎన్ని ఇబ్బందులు పెట్టినా టీడీపీని విడిచిపెట్టలేదని అన్నారు. అటువంటి లక్ష్మీకుమారిని ఎమ్మెల్సీగా గెలిపిస్తే అటు పట్టభద్రుల తరుపున, ఇప్పుడు ఉత్తరాంధ్ర ప్రజల తరుపున ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. రావాలి జగన్ అన్నారు, ఇవాళ పోవాలి జగన్ అంటున్నారు,



ఒక్కసారి అవకాశం ఇచ్చి తప్పు చేశామని ప్రజలు బాధపడు తున్నారని ఆమె అన్నారు. గత ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎన్నికల్లో అప్పటి అభ్యర్థి మాధవ్‌కు పాయకరావుపేట నియోజకవర్గం నుంచే మెజార్టీ ఇవ్వగలిగామని, ఆవిధంగానే ఈసారి కూడా ప్రతీ ఒక్క పట్టభద్రుని ఓటు వినియో గించుకునే విధంగా కృషి చేయాలని, ప్రధానంగా తటస్థులపై దృష్టిపెట్టాలని సూచించారు. 2024 ఎన్నికల్లో పాయకరావుపేటలో టీడీపీ జెండా ఎగరాలని, అందుకు కష్టపడాలని కార్యకర్తలకు పిలపునిచ్చారు. అమరావతి రైతుల పాదయాత్రకు స్పందన రోజురోజుకు పెరుగుతున్న నేపథ్యంలో వైకాపా నాయకులకు కడుపు మండుతుందని, ఆ పరిస్థితులో ఏం చేయాలో వారికే తెలియడం లేదని అన్నారు. అరసవల్లి వరకు వచ్చే పాదయాత్రకు అడుగడుగునా అడ్డంకులు కల్పిస్తున్నారని, రాజమండ్రి బ్రిడ్జిపై రాకుండా గత పరిస్థితులు మరచిపోయి, బ్రిడ్జి బాగోలేదని కూలుపోతుందని అడ్డంకులు పెడుతూ, వ్యవహరిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఉత్తరాంధ్ర నాయకులు, స్పీకర్‌తో సహా అమరావతి రైతుల పాదయాత్రను అడ్డుకుంటామని మాట్లాడుతున్నారని, ఉత్తరాంధ్రా వీళ్లబ్బ సొమ్మా అంటూ, దమ్ముంటే అడ్డుకోండని అనిత సవాల్ విసిరారు. అమరావతి రైతుల పాదయాత్రను చూసి భయపడుతున్నారని, పాయకరావుపేట నియోజకవర్గానికి వచ్చేసరికి ఒక్కరాజదానే ముద్దంటూ నినాదాలతో ఘనంగా స్వాగతం పలుకుదామని అన్ని వర్గాలను సమాయత్తం చేద్దామని అనిత అన్నారు. విశాఖపట్నం మీద ప్రేమతోకాదని, ఉత్తరాంధ్ర ప్రజల మీద అభిమానంతో కాదని, విశాఖపట్నంలో రియల్ ఎస్టేట్‌వ్యాపారం చేసుకోవడానికే ఈ వ్యవహారమంతా అని అన్నారు. విశాఖపట్నంలో రియల్ ఎస్టేట్‌వ్యాపారులు, అక్కడున్న వైసీపీ ఎంపి, మరో పెద్ద నాయకులు ఏవిధంగా వ్యవహరిస్తున్నారో అర్థమవుతుందని, దస్పొల్లా భూముల విషయంలో కూడా అడ్డదారి వ్యవహారం చేస్తున్నారని అన్నారు. అమరావతి రైతులకు అండగా ఉంటామని అన్నారు. అభ్యర్థిని గాడి లక్ష్మి కుమారి మాట్లాడుతూ, 2024లో చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రిగా చూడాలని, మన కష్టాలు పోతాయని, ప్రతీ ఒక్కరూ కష్టపడాలని, ప్రజలు ఇబ్బందుల్లో ఉన్నారని, వారిముఖాల్లో ఆనందం చూడాలంటే టీడీపీ అధికారంలోకి రావాలని చెబుతూ,ఇప్పటికే ప్రజలు నిర్ణయించేసారని, మంచిరోజులు రాబోతున్నాయని అన్నారు. తన విజయానికి ప్రతీ ఒక్కరూ కృషిచేయాలని,మీకు సేవకురాలుగా పనిచేస్తానని హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో జిల్లా పార్టీ నాయకులు గాడి చినఅప్పలనాయుడు, జిల్లా, మండల పార్టీ నాయకులు కురందాసు నూకరాజు, దేవర సత్య నారాయణ, కొప్పిశెట్టి కొండబాబు, గింజాల లక్ష్మణరావు, పెదిరెడ్డి చిట్టిబాబు, జానకి శ్రీను, వైబోయిన రమణ, అమలకంటి అబద్దం, నల్లల వెంకటరాజు, గుర్రం రామకృష్ణ, కోన అప్పలరాజు, రాగిని వెంకటరమణ, కొప్పిశెట్టి బుజ్జి, అయినంపూడి అప్పలరాజు, పల్లా రాంబాబు, వెలగా శ్రీను, పెదిరెడ్డి శ్రీను, మేరుగ నాగేశ్వరరావు, ఆకేటి శాంతి, వేచలపు జనార్ధన్, పొడగట్ల దివానం, దార్ల కృష్ణ, అడ్డూరి లోవరాజు, గింజాల శ్రీను, అల్లాడ తాతారావు, సన్యాసిరావు, రాము, కర్రి వెంకట సత్యనారాయణ, కొప్పిశెట్టి వీరబాబు, నాగేశ్వరరావు, కొండ్ర కనకారావులతో పాటు పలువురు పార్టీ నాయకులు ఉన్నారు.

## మధుమేహం కంటిని అనేక విధాలుగా ప్రభావితం చేస్తుంది

### ఎల్‌వీ ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ విట్రియోరెటీనా కన్సల్టెంట్ డాక్టర్ కీర్తి బెల్లల

ఆరిలోవ, అక్టోబర్ 14, ప్రభాతవార్త



మధుమేహం కంటిని అనేక విధాలుగా ప్రభావితం చేస్తుందని, రెటీనా (కంటి అంతర్భాగంలో భర్తీ చేయలేని కంటి భాగం) అనబడే కంటి వెనుక భాగాన్ని అది ప్రభావితం చేసినప్పుడు, దానిని డయాబిటిక్ రెటినోపతి అంటారని ఎల్‌వీ ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ విట్రియోరెటీనా కన్సల్టెంట్ డాక్టర్ కీర్తి బెల్లల ఓ ప్రకటనలో తెలిపారు. మధుమేహం ఉన్నవారిలో ముఖ్యంగా పనిచేసే వయస్సు వారిలో చూపు కోల్పోడానికి ఉన్న ప్రధాన కారణాలలో ఒకటి. మధుమేహం రోగులలో మూడింట ఒక వంతు మంది తమ జీవిత కాలంలో ఏదో ఒక సమయంలో డయాబిటిక్ రెటినోపతితో ప్రభావితమవుతారని ఆమె తెలిపారు. 90శాతం రోగులు తమకు డిఆర్ ఉన్నదిన గ్రహించరని, వారు తెలుసుకునే సమయానికి చూపు కోల్పోవడం జరుగుతుందన్నారు. త్వరితంగా నిర్ధారణ, చికిత్స జరిగితే, రోగులలో డయాబిటిక్ రెటినోపతిని స్వల్ప దృష్టి లోపంతో విజయవంతంగా నిర్వహించవచ్చునన్నారు. డిఆర్ కారణంగా రోగులు చూపు కోల్పోవడానికి అత్యంత సాధారణ కారణం రెటీనా కేంద్రభాగంలో వాపు రావడం (డయాబిటిక్ మాక్యులర్ ఎడిమా), రెండవ సాధారణ కారణం కంటి కుహరంలోపల రక్తస్రావం (విట్రియస్ హెమరేజ్) జరగడమన్నారు. మధుమేహామున్న 50 ఏళ్లు పైబడ్డ వయస్సుఉన్నవారు, అధిక రక్తపోటు, కొలెస్ట్రాల్ అసాధారణతలు, మూత్రపిండ సమస్యలు, రక్తహీనత ఉన్న వయోజనులకు కూడా ప్రమాదం ఉందన్నారు. ధూమపానం, పొగాకు సమలడం కూడా డిఆర్‌కు కారణం కావచ్చునన్నారు. ప్రతి డయాబిటిక్ తమ కళ్ళను వార్షికంగా పరీక్ష చేయించుకోవాలని సూచించారు.

## ఎమ్మెల్సీ టీడీపీ అభ్యర్థికి పేటలో సత్కారం

నక్కపల్లి, అక్టోబర్ 14 ప్రభాతవార్త



ఉత్తరాంధ్రా పట్టభద్రుల నియోజకవర్గపు ఎమ్మెల్సీ టీడీపీ అభ్యర్థిగా బరిలో ఉన్న గాడి చిన్నలక్ష్మి కుమారిని రాష్ట్ర టీడీపీ మహిళా అధ్యక్షురాలు, పోలిట్ బ్యూరో సభ్యురాలు, మాజీ ఎమ్మెల్యే వంగలపూడి అనిత పాయకరావుపేట నియోజకవర్గపు సమావేశంలో ఘనంగా విజయాన్ని కాంక్షిస్తూ సత్కరించారు. శుక్రవారం జరిగిన పార్టీ సమావేశంలో ఆమెను పరిచయం చేస్తూ అభినందించారు. విజయానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో జిల్లా మండల టీడీపీ నాయకులు కొప్పిశెట్టి వెంకటేష్, కురందాసు నూకరాజు, గిండొల లక్ష్మణరావు, దార్లకృష్ణ, వైయిబోయిన రమణ, దేవర సత్యనాఆయణ, కోన అప్పలరాజు, అల్లాడ తాతారావు, కర్రి వెంకట సత్యనారాయణ, అయినంపూడి అప్పలరాజు, పల్లా రాంబాబు, అల్లాడ రాము, సన్యాసిరావు, అద్దూరి లోవ రాజు, కొప్పిశెట్టి వీరబాబు, గింజాల శ్రీను, ఎంపీటీసీ మేరుగు నాగేశ్వరరావు, ఏడిద సత్య నారాయణలతో పాటు పలువురు పార్టీ శ్రేణులు ఉన్నారు.

## వికేంద్రీకరణపై పట్టణంలో ర్యాలీ... మానవహారం

### గర్జనను జయప్రదం చేద్దాం : వీసం

నక్కపల్లి, అక్టోబర్ 14 ప్రభాతవార్త



ఒక రాజధాని వద్దు... మూడు రాజధానులు ముద్దు అనే నినాదంతో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి నిర్ణయాన్ని స్వాగతిస్తూ రాష్ట్ర కాపు కార్పొరేషన్ డైరెక్టర్ వీసం రామకృష్ణ నాయకత్వంలో పెద్దఎత్తున వికేంద్రీకరణకు మద్దతుగా పట్టణంలోని ర్యాలీ, ప్రదర్శనల, మానవహారం నిర్వహించారు. శుక్రవారం దివంగత నేత వైఎస్ఆర్‌కు నివాళ్లు అర్పించిన అనంతరం విశాఖ పరిపాలనా రాజధాని కావాలంటూ ర్యాలీ నిర్వహించి నినాదాలు చేశారు. వైఎస్సార్ కార్యాలయం నుంచి జాతీయ రహదారి మీదుగా ఉపమాక జంక్షన్ వరకు సాగి ఆర్టీసి కాంప్లెక్స్ వద్ద మానవహారం నిర్వహించారు. వీసం రామకృష్ణ మాట్లాడుతూ అభివృద్ధి ఒకే చోట ఉండకూడదని అన్ని చోట్ల విస్తరించాలనే లక్ష్యంతో విశాఖను పాలనారాజధాని చేయడం సంతోషమని ఈ ప్రాంతం అభివృద్ధి చెందుతుందన్నారు. విశాఖలో శనివారం జరిగే ప్రజాగర్జనను విజయవంతం చేయాలని ప్రజలందరూ పాల్గొవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు పొడగట్ల పాపారావు, మండల పరిషత్ ఉపాధ్యక్షులు వీసం నానాజీ, వెలగా ఈశ్వరరావు, సర్పంచ్, ఎంపీటీసీలు కె.సురేష్ వర్మ, తాళ్ల భార్గవ్, గంటా తిరుపతి రావు, గొర్ల గోవిందు, తంగెళ్ల కృష్ణ, ఉప సర్పంచ్ వీసం రాజు, వైకాపా నాయకులు వెదుళ్ల రమణ, అల్లాడ కొండబాబు, కొప్పిశెట్టి హరిబాబు, కొల్నాటి నానాజీ, గొడుగుల బంగార్రాజు, ముద్దా శ్రీను, కర్రి బాబ్జీ, మనబాల తాతారావు, తోట సత్తి బాబు, ఎల్లేటి సత్యనారాయణ, కళాశాల చైర్మన్ మాడెంరాజు, నవర నూకరాజు శర్మ, కొల్నాటి బుజ్జిలతోపాటు కళాశాల విద్యార్థులు ఉన్నారు.

## ప్రారంభమైన ఎమ్మెల్సీ పట్టభద్రుల ఓటరు నమోదు

నక్కపల్లి, అక్టోబర్ 14 ప్రభాతవార్త



ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎన్నికల నేపథ్యంలో పట్టభద్రు అర్హత కలిగిన పట్టభద్రుల ఓటరు నమోదు కార్యక్రమాన్ని రాష్ట్ర కాపు కార్పొరేషన్ డైరెక్టర్ వీసం రామకృష్ణ శుక్రవారం ప్రారంభించారు. వైకాపా కార్యాలయం వద్ద పట్టభద్రులైన వారికి దరఖాస్తులు అందజేసి నమోదు చేయిస్తున్నారు. వైకాపా అభ్యర్థి సీతంరాజు సుధాకర్ గెలుపే లక్ష్యంగా అందరూ కలిసికట్టుగా ఎక్కువమంది ఓటర్లను నమోదుచేసి, విజయానికి సహకరించాలని వీసం కోరారు. ఈ నమోదు కార్యక్రమంలోమొదటి రోజే స్పందన లభించింది. వైకాపా నాయకులు అల్లాడ కొండబాబు, తళ్ల భార్గవ్, అప్పల స్వామి, కొల్నాటి నానాజీ, దేశెట్టి గంగానాగేశ్వరరావు, గొర్ల గోవిందు, చందిన కొండలరావు, పైలా సూరిబాబు, పెట్ల పోతురాజులు ఉన్నారు.

## దేవవరపును పరామర్శించిన అనిత

నక్కపల్లి, అక్టోబర్ 14 ప్రభాతవార్త



ఇటీవల రోడ్డు ప్రమాదానికి గురై ఇంటివద్ద చికిత్స పొందుతున్న సీనియర్ టీడీపీ నాయకులు దేవవరపు కొండల రావు (గొల్లను) రాష్ట్ర మహిళా అధ్యక్షు రాలు, పొలిట్ బ్యూరో సభ్యురాలు, నియోజకవర్గపు ఇన్చార్జి వంగలపూడి అనిత పరామర్శించారు. ప్రమాదానికి గురైన పరిస్థితి తెలుసుకుని త్వరగా కోలుకోవాలని అనిత పరామర్శించారు. ప్రమాదానికి గురైన పరిస్థితి తెలుసుకుని త్వరగా కోలుకోవాలని ధైర్యం చెప్పారు. ఆమెతో పాటు జిల్లా టీడీపీ ఉపాధ్యక్షులు కురందాసు నూక రాజు మండల పార్టీ అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేష్, గింజాల లక్ష్మణరావు, కె.వి.సత్యనారాయణ, అల్లాడ తాతారావు, సన్యాసిరావు, రాము, వైయిబోయిన వెంకటరమణ, కోన అప్పలరాజు, కర్రి అంజనేయులు, ఆకేటి శాంతి, కొప్పిశెట్టి వీరబాబు, అద్దూరి లోవరాజులు ఉన్నారు.

## నేడు మరిడిమాంబకు కుంభ కార్యక్రమం

భీమునిపట్నం, అక్టోబర్ 14 ప్రభాతవార్త



నాగమంశీయుల కులదేవత శ్రీ మరిడిమాంబ అమ్మవారికి శనివారం 15 అక్టోబర్ సాయంత్రం 6గం.కు కుంభ కార్యక్రమం జరుగునని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. 17వ తేదీ సోమవారం ఉదయం 11 గం.కు లమ్మ అమ్మవారికి కలశాలతో ఊరేగింపు, పసుపు, కుంకుమల సమర్పణ, రాత్రి 7గం.కు తొలేళ్ల మహోత్సవం, 18న అనుపు మహోత్సవం జరుగునని ఉత్సవ కమిటీ అధ్యక్షుల గాడు అప్పలనాయుడు, ఆలయ వంశపారంపర్య ధర్మకర్త మొకర నీలకంఠం తెలిపారు. ఈ కార్యక్రమంలో అందరూ పాల్గొనాలని మరిడిమాంబ ఆశీస్సులు పొందాలని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.





మండలంలోని గడప గడప కార్యక్రమంలో భాగంగా వేంపాడు గ్రామంలో డా.బి.ఆర్.అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళ్లు అర్పించిన ఎమ్మెల్యే గొల్ల బాబూరావు మెరకవీధిలో ముఖ్యమంత్రి పథకాలపై మహిళలతో ముచ్చటిస్తున్న దృశ్యం. ప్రక్కన అయినంపూడి మణిరాజు, నూకరత్నం, సురేష్‌రాజు, మొల్లి శ్రీనులు ఉన్న దృశ్యం.

## నిర్లక్ష్యంగా ఉండకండి... కష్టపడండి : దెందకూరి

నక్కపల్లి, అక్టోబర్ 14 ప్రభాతవార్త



సచివాలయాల్లో నిర్లక్ష్యంగా ఉండవద్దని ప్రజలకు సేవలందించే సేవకులుగా ఉండాలని ఎండివో దెందుకూరి సీతారామ రాజు సూచించారు. శుక్రవారం మండలంలోని ఉమాక సచివాలయంను పరిశీలించిన అనంతరం చెత్తనుంచి సంపద తయారీ కేంద్రాన్ని పరిశీలించారు. నిర్వాహణ సక్రమంగా ఉండి సేంద్రీయ ఎరువుల విషయంలో ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. చాలా చోట్ల సచివాలయ సిబ్బంది నిర్లక్ష్యంగా ఉంటున్నారని, తన దృష్టికి వచ్చిందని, చర్యలు తప్పవన్నారు. జానకయ్యపేటలో ఈకెవైసీని నమోదును పరిశీలించి సూచనలు చేశారు. ఇవో ఆర్టీ వెంకటనారాయణ, ఇవో పివిపి రాజశేఖర్, పంచాయితీ కారదర్శి ఉన్నారు.

## నేనున్నాను... మీకోసం కష్టపడతాను...

### గడప గడపకు ఎమ్మెల్యే బాబూరావు

నక్కపల్లి, అక్టోబర్ 14 ప్రభాతవార్త



ఏ సమస్య వచ్చినా ఏ ఒక్కరూ ఇబ్బంది పడవద్దని, ఆ సమస్య పరిష్కారానికి మీ ఎమ్మె ల్యే ఉన్నారని అంటూ నేను న్నాను మీకు ఏ కష్టం రానివ్వను మీ కోసం కష్టపడుతానని అంటూ గడపగడప కార్యక్రమంలో ఎమ్మెల్యే, ఎస్సీ, ఎస్టీ, లేజి టేటివ్ అసెంబ్లీ వెల్ఫేర్ కమిటీ చైర్మన్ గొల్లబాబూరావు అన్నారు. గడప గడపకు కార్యక్రమంలో భాగంగా శుక్రవారం రెండవరోజు మండలంలోని వేంపాడు గ్రామంలో పర్యటించారు. గడప గడపకు వెళ్లి ప్రభుత్వం ముఖ్యమంత్రి ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలు అందాయా లేదా అని అడిగి తెలుసుకుంటూ వారికి ఉన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పిఎసిఎస్ అధ్యక్షులు అయినంపూడి మణి రాజు ఆధ్వర్యంలో పలు సమస్యలను గ్రామస్తులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు. అప్పారావు, రామ సీతన్న పింఛన్లు రాలేదని, వీధి రోడ్లు లేక ఇబ్బందులు పడుతున్నామని అంగన్వాడీ కేంద్రం కావాలని, విద్యుత్ స్తంభాలు లేవని ఇలా పలు విషయాలు ఆయన దృష్టికి తీసుకురాగా స్పందించిన ఎమ్మెల్యే సంబంధిత అధికారులతో మాట్లాడారు. అర్హతలను బట్టి పరిష్కరించండి అని ఆదేశించారు. ఆయనతో పాటు ఎండివో దెందుకూరి సీతారామరాజు, ఇవో ఆర్టీ వెంకటనారాయణ, ఎపివో ఈశ్వరరావు, కార్యదర్శి ఎం.శ్రీను, వైకాపా నాయకులు బొల్లం బాబ్జీ, అయినంపూడి సురేష్ రాజు, సర్పంచ్ ఏడిద నూకరత్నం, మొల్లి శ్రీను, ఏడిద సూర్య నారాయణ, మండల నాయకులు శీరం నర్సింహమూర్తి, గొర్ల బాబూరావు, పాము నగేష్, సూరకాసుల గోవిందు, ప్రసాదుల శ్రీను, నానాజీ, కరణం ఈశ్వరరావు, కోశెట్టి లోవరాజు, పంపనబోయిన శ్రీను (మిలట్రీ) మత్తాగురయ్యలు ఉన్నారు.

## పలు గ్రామాల్లో భూముల రీ సర్వే

ముంచంగిపుట్టు, అక్టోబర్ 14 ప్రభాతవార్త



మండలంలో గల ఏనుగురాయి పంచాయితీ పర్తపుట్టు, కిలగాడ పంచాయితీ కోత్తులబైయల్, జర్జుల పంచాయితీ కండిగబీర్ గ్రామాల్లో రెవెన్యూ అధికారులు, సిబ్బంది సమక్షంలో శుక్రవారం భూముల రీ సర్వేను చేశారు. ఈ సందర్భంగా ఆర్ఐ వి.రవికుమార్ మాట్లాడుతూ మండలంలో పైలా ప్రాజెక్టు కింద మూడు గ్రామాల్లో సమగ్ర భూ రీ సర్వేను అత్యాధునిక టెక్నాలజీతో చేయడం జరుగుతుందని, రైతులకు మేలు కలిగే అత్యంత పారదర్శకంగా భూ రీ సర్వే జరుగుతుందని, ఆయా గ్రామాల్లో రైతులు రెవెన్యూ సిబ్బందికి సహకరించి సర్వేను చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ మోహన్‌రావు, సీనియర్ అసిస్టెంట్ భూపతిపడాల్, విఆర్‌వోలు పద్మారావు, కనకరత్నం, మోహన్‌రావు, రాజశేఖర్, హరినాథ్, సర్వేయర్లు దామోదరం, ఝాన్సీ, రాధిక, సుజాత, లలిత్‌కుమార్, లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

## సుజనకోటలో మద్యం, జూదానికి జోలికిపోకుండా తీర్మానం

ముంచంగిపుట్టు, అక్టోబర్ 14 ప్రభాతవార్త



మండలంలో గల సుజనకోట పంచాయితీ కేంద్రంలో శుక్రవారం ఆ పంచాయితీ సర్పంచ్ వి.రమేష్ ఆధ్వర్యంలో మద్యం, జూదం జోలికిపోకుండా గ్రామస్తులు, పోలీసులు సమక్షంలో తీర్మానం చేశారు. గ్రామంలో పలు కుటుంబాలు మద్యం, జూదం వల్ల ఛిన్నాభిన్నం అవ్వడంతో వాటిని పూర్తిగా గ్రామంలో నిషేధించడం జరుగుతుందని పాత సుజనకోట గ్రామస్తులు తెలియజేశారు. ఈసందర్భంగా సర్పంచ్ రమేష్ మాట్లాడుతూ మద్యం సేవించి అనారోగ్యం బారిన పడి ప్రాణాలు కోల్పోవడం జూదం ఆడి ఉన్నదంతా పోగొట్టుకుని కుటుంబాలు వీధిన పడడం జరుగుతుందని మద్యం, జూదం జోలికి పోకుండా సుజనకోటలో ఏకపక్షంగా తీర్మానం చేయడం శుభసూచకం అన్నారు. తీర్మానాన్ని ఎఎస్ఐ తిరుపతిరావు, మహిళ పోలీస్ శశిలకు సర్పంచ్, గ్రామస్తులు అందజేశారు.

## విశాఖ గర్జనను విజయవంతం చేయాలి

### జివిఎంసీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ వార్డు కార్పొరేటర్ అల్లు శంకర్‌రావు

మాధవధార, అక్టోబర్ 14 ప్రభాతవార్త



కార్యనిర్వహణ రాజధానిగా విశాఖ జిల్లా పర్యటనలో భాగంగా పరిపాలనా వికేంద్రీకరణకు మద్ధతుగా ఏర్పాటు అయిన జేఏసీ ఆధ్వర్యంలో ఈ నెల 15న నిర్వహించనున్న విశాఖ గర్జన కార్యక్రమంపై అవగాహన కల్పిస్తూ 49వ వార్డు ప్రజలను చైత్య పరుస్తూ స్వచ్ఛందంగా పాల్గొన్ని విజయవంతం చేయాలని కోరుతూ జీవీఎంసీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్, 49వ వార్డు కార్పొరేటర్లు అల్లు శంకరరావు, గ్రామ పెద్దలకు వ్యాపార దుకాణాల యాజమానులకు, విశాఖ గర్జన కరపత్రాలు వితరణ చేస్తూ వికేంద్రీకరణ ఆవశ్యకతను తెలుపుతూ విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ అయినింటి రవికుమార్, బలివాడ శివ రామప్రసాద్, బొట్ల శంకర్, బి.అప్పారావు, కె.కిషోర్, కె.అప్పలనాయుడు, తదితరులు పాల్గొన్నారు.

## వికేంద్రీకరణకు మద్దతుగా 16న రౌండ్ టేబుల్ సమావేశం : ఎమ్మెల్యే చెట్టి ఫాల్గుణ

అరకులోయ, అక్టోబర్ 14, ప్రభాతవార్త



విశాఖను పరిపాలనా రాజధానిగా గుర్తించి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి తీసుకున్న నిర్ణయానికి మద్దతుగా ఈనెల 16వ తేదీ ఆదివారం స్థానిక పున్నమి ఇషా గోష్టి సమావేశం మందిరంలో అన్ని వర్గాల ప్రజలు, ప్రజా సంఘాలు, విద్యావేత్తలు, మేధావులతో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహిస్తున్నట్లు అరకులోయ ఎమ్మెల్యే చెట్టి ఫాల్గుణ తెలిపారు. ఈమేరకు శుక్రవారం ఎమ్మెలే య్ క్యాంపు కార్యాలయం వద్ద ఎమ్మెల్యే చెట్ట ఫాల్గుణ, వైకాపా నాయకులతో కలిసి ఒక్క రాజధాని వద్దు, మూడు రాజదానులు ముద్దు అంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మూడు రాజధానుల వలన అన్ని ప్రాంతాలు అభివృద్ధి చెందుతాయన్నారు. దీనిని అడ్డుకునేందుకు మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కుట్ర పన్నుతున్నారని చెప్పారు. సిఎం జగన్మోహన్ రెడ్డి రాష్ట్రంలో అన్ని ప్రాంతాలు అభివృద్ధి చెందే విధంగా మూడు ప్రాంతాలలో మూడు విధాల రాజధానులు ఏర్పాటు చేయలన్న నిర్ణయాన్ని ప్రతి ఒక్కరూ స్వాగతిస్తున్నారని, సిఎం ఆలోచనను మెచ్చు కుంటున్నారని తెలియజేశారు. ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి వికేంద్రీకరణకు మద్దతుగా అరకులోయలో ఈనెల 16న జరగబోయే రౌండ్ టేబుల్ సమావేశంలో ప్రతి ఒక్కరూ పాల్గొని కార్యక్రమంను వియజవంతం చేయాలని ఎమ్మెల్యే కోరారు. ఈ సమావేశంలో వైకాపా నాయకులు పాల్గొన్నారు.

## మాజీ సేవాదళ్ చైర్మన్ చింతా ఆనంద్ మృతి

అల్లిపురం, అక్టోబర్ 14, ప్రభాతవార్త

విశాఖనగర మాజీ కాంగ్రెస్ సేవాదళ్ చైర్మన్ చింతా ఆనంద్ మృతిపట్ల ఏఐసిసి సెక్రటరీ మాజీ కాంగ్రెస్ ఎం.పి. వి.హనుమంతరావు తీవ్ర దిగ్భాంతి చెందారు , ఆయన మృతి పట్ల సంతాపం ప్రకటించినట్లు కాంగ్రెస్ నాయకులు వి.కరుణాకర్ ఒక ప్రకటనలో తెలిపారు.

## 18న విజయవాడలో జాబ్ మేళా

అరకులోయ, అక్టోబర్ 14, ప్రభాతవార్త

డిగ్రీ పూర్తి చేసిన విద్యార్థులకు లాజిస్టిక్ స్కిల్ కౌన్సిల్ ఆద్వర్యంలో ఈనెల 18వ తేదీన విజయవాడ ఎస్ ఆర్ అండ్ సీ వీ ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రాంగణంలో జాబ్ మేళా నిర్వహించనున్నట్లు స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె భరత్ కుమార్ నాయక్ తెలిపారు. శుక్రవారం విలేకరులతో ఆయన మాట్లాడుతూ 2020-2021, 2021-2022 విధ్యా సంవత్సరాల్లో డిగ్రీ కోర్సులు పూర్తి చేసిన వారు జాబ్ మేళాకు అర్హులని, ఈ మేళాలో 10 కంపెనీల్లో మౌళిక పరీక్షలు నిర్వహిస్తారని చెప్పారు. ఎంపికైన విద్యార్థులు ఆంధ్రప్రదేశ్, తెలంగాణా, కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాల్లో పనిచేయాల్సి ఉంటుందన్నారు. ఆసక్తి కలిగిన అభ్యర్థులు డిగ్రీ ధ్రువపత్రాలు, ఆధార్ కార్డు, పాస్ పోర్టు ఫోటోలతో ధరఖాస్తులు సమర్పించాలని చెప్పారు. వివరాలకు 9398556473 ను సంప్రదించాలన్నారు.

## ఘనంగా మాజీమంత్రి శ్రావణ్‌కుమార్ పుట్టిన రోజు వేడుకలు

### వృద్ధులకు చీరలు పంపిణీ - కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్న టీడీపీ నాయకులు

అరకులోయ, అక్టోబర్ 14, ప్రభాతవార్త



అరకులోయ మండల కేంద్రంలో శుక్రవారం రాష్ట్ర మాజీ మంత్రి, టీడీపీ అరకులోయ నియోజకవర్గం ఇన్‌చార్జి కిడారి శ్రావణ్ కుమార్ 32 వ పుట్టిన రోజు వేడుకలు ఆ పార్టీ తెలుగు యువత నాయకుడు కిల్లో శ్యామ్ ఆద్వర్యంలో అత్యంత ఘనంగా జరిగాయి. ఈ మేరకు కిల్లో శ్యామ్ నేతృత్వంలో ఆ పార్టీ రాష్ట్ర తెలుగు యువత ఆర్గనైజర్ సెక్రటరీ కిల్లో సాయిరాం, సీనియర్ నాయకులు, మాజీ ఉప ఎంపిపి పొద్దు అమ్మన్న, పి గుండన్న, కృష్ణ, శెట్టి వినయ్, డి రమేష్, మహిళా నాయకులు ప్రధాన కార్యదర్శి ఎల్‌బి కళావతి, పార్టీ అధికార ప్రతినిధి కొర్రా నీరజ, సీనియర్ నాయకుడు చట్టు అప్పలరాజు, బాలు తదితరులు స్థానిక రోడ్లు భవనాలు శాఖ అతిధి గృహం ప్రాంగణంలో కేక్ కట్ చేసి మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ కు తమ శుభాకాంక్షలు తెలియజేసారు. పుట్టిన రోజు వేడుకల్లో బాగంగా వృద్ధులకు టీడీపీ నాయకులు చీరలను పంపిణీ చేసారు. ఈ సందర్భంగా కిల్లో శ్యామ్, పొద్దు అమ్మన్న, కిల్లో సాయిరాంలు మాట్లాడుతూ మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ ఆద్వర్యంలో పార్టీ బలోపేతం అవుతుందన్నారు. వచ్చే ఎన్నికల్లో టీడీపీ విజయం ఖాయమని వారు చెప్పారు. గిరిజన సంక్షేమం కోసం మాజీ మంత్రి శ్రావణ్ కుమార్ నిరంతరం శ్రమిస్తున్నాన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

## నిత్యావసర సరుకులు పంపిణీ చేయడం అభినందనీయం ఎమ్మెల్యే : చెట్టి ఫాల్గుణ

అరకులోయ, అక్టోబర్ 14, ప్రభాతవార్త



దేశం లోని నిరుపేదలను, కోవిడ్ బాధితులను ఆదుకోవడంలో బాగంగా నెస్లే ఇండియా వారు సిఎస్ఆర్ ఫండ్స్‌తో జెసిఐ సహకారం తో నిత్యావసర సరుకులు పంపిణీ చేయడం అభినంద నీయమని అరకులోయ శాశన సభ్యులు చెట్టి ఫాల్గుణ అన్నారు. శుక్రవారం స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ప్రాంగణంలో 100 మంది నిరుపేదలకు నెస్లే, జెసిఐ సంయుక్తంగా పేదలకు సుమారు 15 వందల రూపాయిలు విలువ చేసే 10 రకాల నిత్యావసర సరుకులను ఎమ్మెల్యే చెట్టి ఫాల్గుణ చేతుల మీదుగా అందజేసారు. ఈమేరకు నెస్లే మేనేజర్ వసీం అహమద్, డైరెక్టర్ జెసిఐ ఇండియా ఫౌండేషన్ బోర్డు ఎన్‌బి హర్షవర్ధన్, జెసిఐ ఇండియా ఏపి అధ్యక్షులు అనిరుద్ధ షష్టిలా, వినియోగదారుల సంఘాల సమైఖ్య చైర్మన్ మర్రి సత్యన్నారాయణ లు అరకులోయకు చేరుకుని సరుకులను పంపిణీ చేసారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చెట్టి ఫాల్గుణ మాట్లాడుతూ దేశంలోని పేదలను గుర్తించి వారికి నిత్యావసర సరుకులు పంపిణీ చేయడం ఎంతో గొప్ప విషయమని అన్నారు. దేశ వ్యాప్తంగా సేవా కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయమన్నారు. వీటితో పాటు జెసిఐ ప్రపంచ వ్యాప్తంగా సేవా కార్యక్రమాలు చేపట్టడం, ప్రతిభ కలిగిన నిరు పేద విద్యార్థుల ఉన్నత చదువులకు ఆర్థిక సహాయ, సహకారాలు అందజేయడం వారి మంచి మనసుకు నిదర్శనమని పేర్కొన్నారు. అలాగే ఇటువంటి సేవా కార్యక్రమాలు విజయవంతానికి ముందుండి నిరు పేదలను గుర్తిస్తున్న విశాఖ, అనకాపల్లి, అల్లూరి జిల్లాల వినియోగదారుల సంఘాల సమైఖ్య చైర్మన్ మర్రి సత్యన్నారాయణ ప్రత్యేక అభినందనీయుడని ఎమ్మెల్యే చెట్టి ఫాల్గుణ కొనియాడారు. ప్రభుత్వం ఆద్వర్యంలో పలు సంక్షేమ కార్యక్రమాలు జరుగుతున్నాయని, అలాగే ఇటువంటి సేవా కార్యక్రమాలు పేదలకు మరింత ఉపయోగపడతాయని చెప్పారు. మన్య ప్రాంతంలో సేవా కార్యక్రమాలు చేపట్టే సంస్థలు మరింత దృష్టి పెట్టి గిరిజన నిరుపేదలకు ఉపయోగపడే కార్యక్రమాలు విస్రృతంగా చేపట్టా లని కోరారు. అదే విదంగా ప్రతిభ కలిగిన ఎంతో మంది నిరుపేద గిరిజన విధ్యార్థులు ఉన్నారని, వారిని దృష్టిలో పెట్టుకుని కార్యక్రమాలు చేపడితే మరింత బాగుంటుందన్న అభిప్రాయాన్ని ఆయన వ్యక్తం చేశారు. ఇదిలా ఉండగా వినియోగదారుల సంఘాల సమైఖ్య చైర్మన్ మర్రి సత్యన్నారాయణ ముందుగా అరకులోయకు చేరుకుని అర్హులైన లబ్ధిదారులను గుర్తించి కార్యక్రమం విజయవంతానికి తన వంతు కృషి చేశారు. దేశంలో నెస్లే, జెసిఐ సంయుక్తంగా సుమారు మూడున్నర కోట్లు విలువ చేసే సరుకులను పంపిణీ చేయగా, ఏపిలో 80 లక్షల రూపాయల విలువ చేసే నిత్యావసర సరుకులను అందజేసినట్లు ప్రతినిధులు ఈ సందర్భంగా విలేకరులకు తెలియజేశారు. నెస్లే, జెసిఐ ప్రతినిధులు, ఎంపిడిఓ వెంకటేష్, రాంబాబు, వైకాపా నాయకులు, ఎన్‌సిఐ వైఎస్ ప్రెసిడెంట్ సమర్ధి రఘునాథ్, వినియోగదారుల సంఘం స్థానిక ప్రతినిధులు విజయ, సౌజన్య, జన్మ, హనిత పాల్గొన్నారు.

## ఆంధ్రప్రదేశ్ బీసీ వెల్ఫేర్ జెఏసీ రాష్ట్ర కార్యదర్శిగా డా.హనుమంతు లక్ష్మణరావు

మాధవధార, అక్టోబర్ 14 ప్రభాతవార్త




ఆంధ్రప్రదేశ్ బీసీ వెల్ఫేర్ జెఏసీ రాష్ట్ర కార్యదర్శిగా విశాఖ నగరానికి చెందిన డా.హనుమంతు లక్ష్మణరావు నియమితులయ్యారు. ఈ మేరకు విజయవాడలో నిర్వహించిన బీసీ వెల్ఫేర్ జెఏసీ రాష్ట్ర అధ్యక్షులు అంగిరేకుల ఆదిశేషు చేతులమీదుగా డా.లక్ష్మణరావు నియామక ఉత్తర్వులు అందుకున్నారు. ఈ సందర్భంగా సజ్జల రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ బీసీల సమగ్ర అభివృద్ధికి ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి కట్టుబడి ఉన్నారన్నారు. దీనిలో భాగంగానే ఆయా బీసీ కులాల జనాభా ప్రాతిపదికన 50కి పైగా కార్పొరేషన్లు ఏర్పాటు చేశారన్నారు. బీసీల అభివృద్ధి కోసం భవిష్యత్తులో మరిన్ని వినూత్న పథకాలు ప్రవేశ పెడతామన్నారు. బీసీ వెల్ఫేర్ జెఏసీ రాష్ట్ర అధ్యక్షులు అంగిరేకుల ఆదిశేషు మాట్లాడుతూ బీసీలకు చట్ట సభల్లో తగిన ప్రాతినిధ్యం కల్పించాలని, బీసీ జనగణన చేపట్టాలని కోరారు. పదోన్నతుల్లో బీసీ ఉద్యోగులకు తగిన ప్రాధాన్యత కల్పించాలన్నారు. కొన్ని కులాలకు పెండింగ్‌లో ఉన్న ఓబీసీ జాబితాలో చేర్పులు చేయాలన్నారు. బీసీల ప్రగతితోనే దేశం మరింత వికాసం చెందుతుందన్నారు. బీసీ వెల్ఫేర్ రాష్ట్ర కార్యదర్శి డా.హనుమంతు లక్ష్మణరావు మాట్లాడుతూ తనకు ఇచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని బీసీల సంపూర్ణ ప్రగతికి కృషి చేస్తానన్నారు. ఈ సమావేశంలో ఎంఎల్‌సి జంగాకృష్ణమూర్తి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నాగరాజు, వివిధ కుల సంఘాల నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## పిడుగుల శబ్ధంతో ఆగిన మూడు నెలలు చిన్నారి గుండె

### అత్యవసర చికిత్సలు పొందుతూ కెజిహెచ్‌లో చిన్నారి మృతి

పాడేరు, అక్టోబర్ 14, ప్రభాతవార్త



అల్లూరి జిల్లా హుకుంపేట మండలం తడిగిరి గ్రామంలో గురువారం రాత్రి పడిన పిడుగుల శబ్దానికి ఒ మూడు నెలలు చిన్నారి గుండె ఆగి అపస్మారక స్థితికి చేరింది.దీంతో గమనించిన కుటుంబ సభ్యులు 108 వాహనంలో పాడేరు జిల్లా ఆస్పత్రికి తరలించారు.చిన్నారి వైద్యులు పరిక్షించి పరిస్థితి విషమయంగా ఉందని మెరుగైన వైద్యం కోసం విశాఖ కెజిహెచ్‌కు 108 అంబులెన్స్‌లో హుటాహుటిన తరలించారు.కెజిహెచ్‌లో వైద్యం పొందుతూ చిన్నారి తుదిశ్వాస విడిచింది.తడిగిరి గ్రామనికి చెందిన ముత్యంగి గోపాల్‌రావు,నాగమణి దంపతులకు పుట్టిన చిన్నారిని ఎంతో అల్లారు ముద్దుగా పెంచుతున్నారు. చిన్నారి పిడుగుల శబ్ధంతో మృతి చెందటంతో కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు. చిన్నారి మృతదేహాన్ని విశాఖ కెజిహెచ్ నుంచి స్వగ్రామానికి తరలించడానికి కెజిహెచ్ ఎస్టీసెల్‌కు తల్లిదండ్రులు సంప్రదించారు.ఇక్కడ సిబ్బంది రెండు,మూడు నెలలు బేబీకి అంబులెన్స్ ఇవ్వరని చెప్పడంతో ఏం చేయాలో తెలియక చిన్నారి మృతదేహంతో కెజిహెచ్‌లో గంటలు తరబడి పడిగాపులు కాసారు.దిక్కుచోచని విషయం తెలుసుకున్న స్థానిక పాత్రికేయుడు పాడేరు ఇన్‌చార్జి పిఓ వి.అభిషేక్‌ను ఫోనల్‌లో సంప్రదించి సమస్యను వివరించగా అంబులెన్స్ ఏర్పాటు చేస్తామని చెప్పారు.వెంటనే జిల్లా అదనపు వైద్య ఆరోగ్య శాఖ అధికారికి అంబులెన్స్ ఏర్పాటు చేయాలని ఇన్‌చార్జి పిఓ ఆదేవాలు జారీచేసారు. అయితే ఉన్నతధికారులు ఆదేశాలను దిక్కరించి ఐటిడిఎ ఎఓ నిర్లక్ష్యంగా వ్యవహరించి చిన్నారి కుటుంబానికి మీరు అంబులెన్స్ బుక్ చేసుకొనొ బిల్లు తీసుకువస్తే డబ్బులు చెల్లిస్తామని సమాదానం ఇవ్వడంతో ఈ విషయం ఇన్‌చార్జిపిఓ అభిషేక్ కుటుంబసభ్యులు తెలియజేసారు.దీంతో పిఓ తీవ్ర ఆగ్రహాం వ్యక్తం చేస్తూ వెంటనే చిన్నారి మృతదేహాన్ని తీసుకురావడానికి అంబులెన్స్ ఏర్పాటు చేయాలని ఆదేశాలు జారీ చేపారు.దీంతో అంబులెన్స్‌కు కావలసిన డబ్బులు మీరే చెల్లించాలని ఐటిడిఎ మేనేజర్‌కు పిఓ ఆదేశాలు జారీ చేసారు.వెంటనే కెజిహెచ్ ఎస్టీ సెల్ అధికారులకు ఫోన్ చేయగా అంబులెన్స్‌ను ఏర్పాటు చేసారు.

## కేంద్రమంత్రి వి.మురళీధరన్‌కు ఘనస్వాగతం

గాజువాక, అక్టోబర్14, ప్రభాతవార్త



రెండు రోజులు అనకాపల్లి జిల్లా పర్యటనలో భాగంగా విశాఖ వచ్చిన కేంద్ర విదేశీ వ్యవహారాల పార్లమెంటు వ్యవహార శాఖ సహాయ మంత్రి, బీజెపి రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జి వి.మురళీధరన్‌కు విమానాశ్రయంలో బీజెపి ఎమ్మెలేశ్సు పీవీఎన్ మాదవ్, మాజీ శాసన సభ్యులు విష్ణుకుమార్‌రాజు, సెయిల్ డైరక్టర్ కాశీ విశ్వనాధరాజు, ఎయిర్‌పోర్టు అడ్వైజర్ కమిటీ మెంబరు, గాజువాక నియోజకవర్గ బీజెపి కో-ఆర్డినేటర్ కరణంరెడ్డి నరసింగరావు, పశ్చిమ నియోజకవర్గ కో-ఆర్డినేటర్ దాడి రమేష్, శ్రీరామ్మూర్తి, మంజుల తదితరులు విమానాశ్రయం నుండి నేరుగా బయలుదేరి రోడ్డు మార్గాన అనకాపల్లి వెళ్లారని ప్రవాస్‌యోజన కార్యక్రమంలో భాగంగా రెండు రోజుల పాటు పార్టీ నాయకులు ఏర్పాటు చేసిన కార్యక్రమాల్లో పాల్గొంటారని బీజెపి నాయకులు చెప్పారు.

## రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్ పోటీల గోడపత్రిక ఆవిష్కరించిన కెఎన్‌ఆర్



గాజువాక, అక్టోబర్14, ప్రభాతవార్త

నవంబరు 12, 13వ తేదీలలో జరగబోవు 42వ ఏపీ స్టేట్ మాస్టర్స్ అథ్లెటిక్స్ ఛాంపియన్ షిప్ బ్రోచర్‌ని ఉక్కునగరం సీకె నాయుడు ఉక్కు స్టేడియంలో ముఖ్య అతిధిగా విచ్చేసిన గాజువాక బీజెపి కన్వీనర్ కరణంరెడ్డి నర్సింగరావు చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కెఎన్‌ఆర్ మాట్లాడుతూ ఈ మాస్టర్స్ అథ్లెటిక్స్ ఛాంపియన్స్‌షిప్ అనేది 30సంవత్సరాల నుండి వంద సంవత్సరాలు లోపు ఎవరైనా పాల్గొనవచ్చునని అన్నారు. ఇందులో వివిధ గేమ్స్ రన్నింగ్, లాంగ్ జంప్, హైజంప్, షార్ట్ పుట్, 4కె వాకింగ్ లాంటివి ఇంకా ఎన్నో క్రీడలు ఉన్నాయని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అథ్లెటిక్స్ ఎవరైనా ఈనెల 20వ తేదీ లోపు తమ పేరు నమోదు చేసుకోవాలని వారికి భోజనం వసతి మొత్తం నిర్వాహాకులు ఉచితంగా కల్పిస్తున్నారని అన్నారు. క్రీడలు మన ఆరోగ్యానికి ఎంతగానో ఉపయోగపడతాయని ఈ రోజుల్లో చిన్న పెద్ద అనే తేడా లేకుండా ప్రతి ఒక్కరు అనారోగ్యాలు బారిన పడుతున్నారని అటువంటి వారు తప్పనిసరిగా ఏదో ఒక స్పోర్ట్సులో పాల్గొని వారి ఆరోగ్యాన్ని వారే కాపాడుకోవాలని అన్నారు. కార్యక్రమంలో ఆర్గనైజింగ్ సెక్రటరీ మంగా వరప్రసాద్, రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ బాబూరావు, సెక్రటరీ జెర్రిపోతుల ముత్యాలు, కోశాధికారి రామారావు, పేర్ల సత్యారావు, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## బీజెపిలో భారీగా యువకులు చేరిక
### కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించిన ఎమ్మెల్సీ పీవీఎన్ మాదవ్

గాజువాక, అక్టోబర్14, ప్రభాతవార్త



గాజువాక పాత కర్ణవానిపాలెం బీజెపి కార్యాలయంలో నియోజకవర్గ కో-ఆర్డినేటర్ కరణంరెడ్డి నరసింగరావు అధ్యక్షతన వంద మంది యువకులు చేరారు. ముఖ్య అతిధిగా ఎమ్మెల్సీ పీవీఎన్ మాదవ్, గౌరవ అతిధిగా యువ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు సురేంద్ర మోహన్ పాల్గొన్నారు. స్వతంత్రనగర్, వైజంక్షన్ ప్రాంతానికి చెందిన యువ నాయకులు కృష్ణ, జాజుల వంశీ ఆధ్వర్యంలో 100 మంది యువకులకు కండువా వేసి మాదవ్ పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మాదవ్ మాట్లాడుతూ దేశంలో నరేంద్ర మోదీ సుపరిపాలనకు ఆకర్షితులైన యువకులు పార్టీలో చేరడం సుభపరిణామమని పార్టీ బలోపేతానికి అందరూ కృషి చేయాలని ఎమ్మెల్సీ ఓటరు నముదు కార్యక్రమంలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో గాజువాక కో-ఆర్డినేటర్ కరణంరెడ్డి నర్సింగరావు, దిలీప్ నాయుడు, ఆదిత్య, బొండా యల్లాజీరావు, గూటూరు శంకర్‌రావు, ముసలయ్య, తాతారావు, రోహిణి, భువనేశ్వరి, శ్రీదేవి, పుష్పలత, గీతాసింగ్, నాగేశ్వరరావు, పేర్ల అప్పారావు, జిలకర్ర రమణ, ప్లీడర్ ఈశ్వరరావు, పల్లా రమణ, శర్మ తదితరులు పాల్గొన్నారు.

## విశాఖ గర్జనను విజయవంతం చేయాలంటూ భారీ ర్యాలీ



గాజువాక, అక్టోబర్14, ప్రభాతవార్త.

వికేంద్రీకరణకు 3రాజధానులు కావాలని 67వ వార్డు గాజువాక హైస్కూల్ రోడ్డులో ప్రజా సంఘాలు, డీసీఎంఎస్ చైర్మన్ పల్లా చినతల్లి ఆధ్వర్యంలో విశాఖ గర్జనకు సంఘీభావం తెలియజేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిధిగా గాజువాక శాసన సభ్యులు తిప్పల నాగిరెడ్డి హాజరయ్యారు. అనంతరం భారీ ర్యాలీతో ప్రజల వద్దకువ వెళ్లి అవగాహన కల్పించారు. విశాఖను పరిపాలనా రాజధానిగా చేస్తేనే ఉత్తరాంధ్ర అభివృద్ధి సాధ్యమవుతుందని ఎమ్మెల్యే అన్నారు. కార్యక్రమంలో నాయకులు రాజాన వెంకటరావు, సూర్యనారాయణ, బొడ్డేటి అచ్చుయ్యనాయుడు, పల్లా సురేష్‌కుమార్, చిత్రాడ అప్పారావు, లలిత, పల్లా పెంటారావు, దాలిరాజు, వెంకటేష్, జోసఫ్, నాగేశ్వరరావు, కామినాయుడు, మీరా, జగన్, ఈశ్వరరావు, గౌరీ సేవా సంఘం నాయకులు, హైస్కూల్ రోడ్డు యూత్ సంఘీభావం తెలిపారు.

## పాడేరు ఎస్ఐ లక్ష్మణరావు ఆధ్వర్యంలో డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు
### నలుగురిపై కేసు నమోదు

పాడేరు, అక్టోబర్ 14,ప్రభాతవార్త



పాడేరు పోలీస్ సబ్‌ఇన్‌స్పెక్టర్ లక్ష్మణరావు ఆధ్వర్యంలో అల్లూరి జిల్లా కేంద్రం పాడేరు పట్టణంలో విస్తృతంగా డ్రంక్‌అండ్ డ్రైవ్ తనిఖీలను నిర్వహించారు. పాడేరు పట్టణ సమీపంలో ఉన్న తలారిసింగి వద్ద పాడేరు ఎస్ఐ లక్ష్మణరావు సిబ్బందితో కలసి వాహనాలు నడిపే డ్రైవర్లకు బ్రీతింగ్ పరీక్షలను నిర్వహించారు. ఈ డ్రంక్అండ్ డ్రైవ్ తనిఖీల్లో మద్యం సేవించి వాహనాలు నడుపుతున్న నలుగురు వ్యక్తులను గుర్తించి వారిపైకేసు నమోదు చేసినట్లు ఎస్ఐ లక్ష్మణరావు తెలిపారు. డ్రంక్అండ్ డ్రైవ్‌లో మద్యం సేవించినట్లు గుర్తిస్తే కఠిన చర్యలు తప్పవని ఎస్ఐ హెచ్చరించారు.

## డ్రైడే ఫ్రైడే పట్ల అవగాహనా కార్యక్రమం



పిఎంపాలెం, అక్టోబర్ 14, ప్రభాతవార్త

గంట్యాడ పిహెచ్‌సి పరిధి దయాల్‌నగర్‌లో శుక్రవారం జిల్లా వైద్యశాఖాధికారి డా॥ కె.విజయలక్ష్మి డ్రైడే ఫ్రైడే కార్యక్రమంలో పాల్గొని నీటినిలువలు లేకుండా, నీరు నిల్వ ఉండకుండా (రోడ్డు మీద) చూసుకోవాలని డ్రైడే ఫ్రైడే పట్ల అవగాహనా, డెంగ్యూ నివారణ పద్ధతులు, లార్వ నిర్మూలన పట్ల అవగాహన స్థానిక ప్రజలకు కల్పించారు. క్షేత్ర సిబ్బందికి ఇంటి పరిశుభ్రత, సీజనల్ వ్యాధులు, శానిటేషన్ సిబ్బందికి పరిసరాల పరిశుభ్రత మీద అవగాహన కలుగజేశారు. తమ పరిధిలో గల ప్రజలందరికి డ్రైడే ఫ్రైడే మీద అవగాహన కలుగజేయాలని ఏఎన్ఎంలను ఆదేశించారు. అనంతరం సచివాలయ సిబ్బందితో శానిటేషన్ గురించి చర్చించారు. ఈ కార్యక్రమంలో మహిళా ఆరోగ్యాధికారి బి.ఉమావతి, స్థానిక ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

## ఐవిఎఫ్ సెంటర్లు తనిఖీచేసిన జిల్లా వైద్యశాఖాధికారి

పిఎంపాలెం, అక్టోబర్ 14, ప్రభాతవార్త



జిల్లా వైద్యశాఖాధికారి డా॥ కె.విజయలక్ష్మి ఆధ్వర్యంలోని వారి బృందం శుక్రవారం ఏఆర్‌టి సెంటర్లు, సెంటర్లను తనిఖీ చేశారు. ఈ తనిఖీలు గాజువాకలోని వైజాగ్ ఏఆర్‌టి ఎల్‌ఎల్‌పి బ్రాంచ్ నందు నిర్వహించారు. ఈ సెంటర్ నందు ఏఆర్‌టి ఎల్1 కావలిసిన పరికరాలు, సంబంధిత ఆసుపత్రి రిజిస్టర్ ఫాజిషన్, డియేటర్, స్కానింగ్ సెంటర్, మైక్రోస్కోప్స్, పరిశీలించి తగు సూచనలు ఇచ్చి రికార్డులు పరిశీలించారు. ఈ తనిఖీలో మహిళా ఆరోగ్యాధికారి డా॥ బి.ఉమావతి, బృందం సభ్యులు పాల్గొన్నారు.

## సాగులో ఉన్న భూములు ఆదివాసీలకే..
### రాష్ట్ర ఎస్‌టి కమీషన్ చైర్మన్ కుంబా రవిబాబు

గొలుగొండ అక్టోబర్ 14 ప్రభాతవార్త

ఆదివాసీ గిరిజ నులు సాగుచేస్తున్న భూములు వారికే హక్కు అని రాష్ట్ర ఎస్‌టి కమీషన్ చైర్మన్ కుంబా రవిబాబు స్పష్టం చేశారు. గొలుగొండ మం డలం పాలమ్మరెడ్డిపేట రెవెన్యూలో కొయ్యూరు మండలం గదబపాలెం గిరిజనులు సాగుచేసుకుంటున్న భూమిపై హక్కుకోసం చేస్తున్న దీక్షాశిబిరాన్ని సందర్శించి వారితో మాట్లాడారు. వారు చేస్తున్న దీక్షకు మద్దతుగా వీరి సాగుచేస్తున్న భూములు మీవే అంటూ భరోసాగా ప్రకటన చేసారు. అలాగే ఆదివాసీ గిరిజనులు వదిలేస్తూపాటు భూములు సాగుచేస్తే వారికే చట్టపరంగా హక్కు కల్గి ఉంటారన్నారు. అల్లూరి జిల్లా సబ్‌కలెక్టర్ అభిషేక్,నర్సీపట్నం ఆర్డీఓ భవానిశంకర్‌కు ఆదేశాలు ఇస్తు వారం రోజుల్లో ఈ భూములపై సమగ్ర విచారణ జరిపి నివేదించాలని అన్నారు. ఈ భూముల ప్రవేటు వ్యక్తుల వారసులు ఏలా సంక్రమించాయో పూర్తి వివరాలు సేకరించాలన్నారు. 850 సర్వే నెంబర్‌లో మొత్తం భూములు ఇనాంగా ఉందని ఈ భూమి జిరాయితీగా ఏలా మార్పుకు మార్చారో నిగ్గు తేల్చాలన్నారు. ఆదివాసి గిరిజనులకు అన్యాయం జరిగితే రాష్ట్ర ఎస్‌టి కమీషన్ పూర్తిస్థాయిలో పోరాడుతుందన్నారు. ఆదివాసీ హక్కులకు బంగం కల్గకుండా చూడాలన్నారు. 70ఏళ్లగా సాగులో ఉన్న గిరిజనుల వారసులకు భూములుండి ఏలా వెళ్తారనే ప్రశ్నించారు. ఇదే ఆదివాసీ హక్కులను కాలరాసేస్తారని స్పష్టం చేశారు. వారి సాగు చేస్తున్న భూములు వారికే చెందాలని ఇందుకు అధికారులు పూర్తిస్తాయి నివేదిక తయారు చేయాలన్నారు.

## ప్రజాభీష్టం మేరకే మూడు రాజధానులు

7వపేజీ తరువాయి

విశాఖను పరిపాలనా రాజధానిగా ప్రకటించాలన్న జేఏసీ నిర్ణయాన్ని వైఎస్సా ర్‌సీపీ గౌరవిస్తోందన్నారు. తాము అమరావతి అభివృద్ధికి అడ్డుప డట్లేదని వివరించారు. విశాఖలో రాజధాని ఏర్పాటు కోసం ఉత్తరాంధ్ర జేఏసీ ఆదివారం నగరంలో తలపెట్టిన విశాఖ గర్జన సభకు సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నట్లు వివరించారు. ఉత్తరాంధ్ర జిల్లాల ప్రజల మనోభావాలను దృష్టిలో వుంచుకొనే విశాఖను పరిపాలనా రాజధానిగా చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. విశాఖను పరిపాలనా రాజధానిగా తీర్చిదిద్దనంత మాత్రన్న.. అమరావతికి తామేమీ అన్యాయం చేయడం లేదని, అక్కడ శాసన రాజధానిని ఏర్పాటు చేస్తున్నామని వివరించారు. న్యాయ రాజధానిని ఏర్పాటు చేయడం ద్వారా కర్నూలును అభివృద్ధి చేస్తామన్నారు. విశాఖపట్నం అన్ని విధాలుగా అభివృద్ధి చెందిన నగరమని, రాష్ట్రంలోనే కాకుండా, రాష్ట్రంలో ప్రముఖ నగరంగా విశాఖ గుర్తింపు పొందిందని వివరించారు.

### అమరావతి అభివృద్ధికి ఉత్తరాంధ్ర ప్రజలేమీ అడ్డుపడడం లేదు

అమరావతి అభివృద్ధికి ఉత్తరాంధ్ర ప్రజలేమీ అడ్డుపడడం లేదని, అలాంటప్పుడు పాదయాత్ర చేస్తున్న వాళ్ళు ఉత్తరాంధ్ర అభివృద్ధికి ఎందుకు మోకాలడ్డుతున్నారని వైవీ సుబ్బారెడ్డి ప్రశ్నించారు. రాజధానిగా అమరావతి మాత్రమే ఉండాలంటూ పాదయాత్ర చేస్తున్న వారికి నిరసన తెలియజేసేందుకే ఉత్తరాంధ్ర జేఏసీ ఏర్పాటు చేసిన విశాఖ గర్జన సభకు మద్దతు తెలుపుతున్నామని ఆయన స్పష్టంచేశారు. తమ పార్టీ సిద్ధాంతం పాలనా వికేంద్రీకరణేనని.. దీనిలో భాగంగానే ఉత్తరాంధ్ర జేఏసీ ఇచ్చిన విశాఖ గర్జనకు పూర్తి మద్దతు ప్రకటిస్తున్నట్లు ఆయన వెల్లఇంచారు. వైఎస్సార్‌సీపీ నేతలు, కార్యకర్తలతో పాటు ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై 'విశాఖ గర్జన'ను విజయవంతం చేయాలని వైవీ సుబ్బారెడ్డి విజ్ఞప్తి చేశారు.

## 'విశాఖ గర్జన'కు అంతా రెడీ!

7వపేజీ తరువాయి

వైఎస్సా ర్‌సీపీ నేతలు అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకున్నట్టు తెలుస్తోంది.

### ఏర్పాట్లు పరిశీలన

విశాఖ గర్జన నిర్వహణకు చేపట్టిన ఏర్పాట్లను వైఎస్సార్‌సీపీ అధినాయకులు ఇప్పటికే పరిశీలించారు. వేలాది మంది పాల్గొనే ఈ గర్జన కార్యక్రమంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలకు చోటు లేకుండా పోలీసు యంత్రాంగం పటిష్ట భద్రత చర్యలు చేపట్టింది. ఎల్ఐసీ భవనం వద్ద డాక్టర్ అంబేద్కర్ విగ్రహం నుంచి ప్రారంభమై.. బీచ్‌రోడ్డులో వైఎస్సార్ విగ్రహం వద్దకు వరకు రోడ్డు మార్గన్న పూర్తి స్థాయిలో పరిశీలించారు. గర్జనలో పాల్గొనే ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా వుండేందుకు వైఎస్సార్‌సీపీ నేతలు ప్రత్యేక చర్యలు చేపట్టారు.

## ఎన్ని అడ్డంకులు వచ్చినా విశాఖ రాజధానిని సాధించి తీరుతాం

7వపేజీ తరువాయి

చేశారు. విశాఖ నగరం ఎంతోమందికి భవిష్యత్ ఇచ్చిందని ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేసేందుకు ఇక్కడ పుట్టి పెరిగిన వారు రోడ్డెక్కి ఉద్యమించాల్సిన సమయం ఆసన్నమైందని ఆయన అన్నారు. రాయలసీమ ప్రాంత నాయకులు కూడా విశాఖ ఉద్యమానికి మద్దతు తెలియజేయడం గర్జనకు మరింత పునిచ్చింది అని ఆయన అన్నారు. జేఏసీ చైర్మన్ లజపతిరాయ్ మాట్లాడుతూ విశాఖ రాజధానిగా ఏర్పడడానికి ఎవరు అడ్డ పెట్టొద్దని ఉత్తరాంధ్ర వెనుకబాటుతనం నుంచి బయటపడటానికి ముఖ్యమంత్రి ఇచ్చిన అవకాశాన్ని ఉపయోగించుకోవాలి అనుకుంటున్న సమయంలో ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలి అనుకుంటున్న ఈ సమయంలో ఈ అవకాశాన్ని రాజకీయ కోణంలో చూడొద్దు అని ఆయన విజ్ఞప్తి చేశారు. 1956లో విశాఖ పట్నాన్ని శాశ్వత రాజధానిగా చేయాలని నిర్ణయించినా రాజకీయ పెద్దలు మద్దతు లేకపోవడం వల్ల అది కలగానే మిగిలిపోయిందని అన్నారు. మరోసారి విశాఖ రాజధాని కావడానికి అవకాశం వచ్చిందని దీన్ని మిగిలిన ప్రాంతాల వారు కూడా సహకరించాలని లజపతిరాయ్ విజ్ఞప్తి చేశారు. మాజీ మంత్రి వైసీపీ జిల్లా అధ్యక్షులు ముత్తంశెట్టి శ్రీనివాసరావు మాట్లాడుతూ రాజధాని కావడానికి విశాఖకు అన్ని హంగులు ఉన్నాయని అన్నారు. ఉత్తరాంధ్ర అభివృద్ధికి దేవుడు జగన్మోహన్‌రెడ్డి రూపంలో వచ్చి విశాఖ రాజధానికి అవకాశం కల్పించాడని ఆయన అన్నారు. రాష్ట్ర విభజన సమయంలో అప్పటి కేంద్ర ప్రభుత్వం బుందేల్ఖండ్ తరమా ప్యాకేజీ ఉత్తరాంధ్రకు కూడా మంజూరు చేసింది అంటే ఉత్తరాంధ్ర వెనుకబాటుతనాన్ని కేంద్రం గుర్తించనట్లే అయిందనీ అన్నారు. భౌగోళికంగా సామాజికంగా ఆర్థికంగా, సాంస్కృతికంగా మూడు ప్రాంతాలు భిన్నంగా ఉన్నందువలన ఈ మూడింటినీ అభివృద్ధి చేసేందుకు ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి కృతనిశ్చయంతో ఉన్నారని ముత్తంశెట్టి శ్రీనివాసరావు అన్నారు. జగన్ ఆలోచనలు అమలైతే తనకు పుట్టగతులు ఉండవు అని భావించిన బాబు ఈ ఉద్యమాన్ని ఆపేందుకు అనేక రకాల కుట్రలు పన్నుతున్నారని ఆయన అన్నారు. ఇప్పుడు జరుగుతున్న ఉద్యమానికి అవరోధం కల్పిస్తే మళ్ళీ రాష్ట్రం 3 ముక్కలవుతుందని ఆయన అన్నారు. ప్రభుత్వ విప్ ధర్మశ్రీ మాట్లాడుతూ విశాఖ గర్జన ఉద్యమాన్ని అడ్డుకోవడానికి ప్రయత్నిస్తున్న పార్టీలు రాజకీయ సమాధి అవుతాయని హెచ్చరించారు వాతావరణం అనుకూలించినా అనుకూలించకపోయినా విశాఖ గర్జన కార్యక్రమం విజయవంతంగా జరుగుతుందని ధర్మశ్రీ అన్నారు. జేఏసీ నాయకుడు కొయ్య ప్రసాదరెడ్డి మాట్లాడుతూ గర్జనను విజయవంతం చేసే బాధ్యత మీడియాపై ఉందని అన్నారు. ఉత్తరాంధ్ర అభివృద్ధికి ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ప్రయత్నం చేస్తూ ఉంటే కొన్ని పత్రికలు పనిగట్టుకుని తప్పుడు ప్రచారాన్ని చేస్తున్నాయని అన్నారు. చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు అభివృద్ధి విషయంలో ఉత్తరాంధ్ర ఒక్క అడుగు కూడా ముందుకు వేయలేనది కనీసం విశాఖ విమానాశ్రయానికి విమానాలు వచ్చే పరిస్థితి కూడా ఉండేది కాదని ఆయన అన్నారు. రాజశేఖరరెడ్డి ముఖ్యమంత్రి అయిన తర్వాతే విశాఖకు విమానాల రాకపోకలు పెరిగాయని, నష్టల్లో ఉన్న స్టీల్‌ప్లాంట్, బిహెచ్‌పివి, షిప్‌యార్డ్‌లను ఆదుకున్నారని అన్నారు. జగన్మోహన్‌రెడ్డి ఉత్తరాంధ్ర అభివృద్ధికి ప్రయత్నం చేస్తూ ఉంటే టీడీపీ పార్టీ మోకాలడ్డడం ఎంతవరకు సమంజసమని ఆయన ప్రశ్నించారు. విశాఖ గర్జన ఉత్తరాంధ్ర ప్రజల గుండెచప్పుడు అని అడ్డుకుంటే తాట తీస్తామని ప్రసాదరెడ్డి హెచ్చరించారు. జేఏసీ ఉద్యమానికి రాష్ట్రవ్యాప్తంగా స్పందన లభిస్తోందని అన్నారు. విశాఖను రాజధానిగా చేస్తే విశాఖనగరం ఒక్కటే అభివృద్ధి చెందదని వీఎంఆర్డీఏ పరిధిలో ఉన్న అన్నిప్రాంతాలు అభివృద్ధి చెందుతాయని అన్నారు. విశాఖ గర్జన కార్యక్రమానికి మంత్రులు, పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, రోజా, బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి మేరుగు నాగార్జున, జోగి రమేష్ మాజీ మంత్రి కొడాలి నాని హాజరవుతున్నారని ఆయన తెలియజేశారు. జేఏసీ సభ్యులు వైజాగ్ జర్నలిస్ట్ ఫోరం అధ్యక్షుడు గంట్ల శ్రీనుబాబు మాట్లాడుతూ రాష్ట్రంలో ఒక ప్రాంతం అభివృద్ధి చెందుతుంటే మరొక ప్రాంతం వాళ్ళు వ్యతిరేకించడం మంచి పద్ధతి కాదని హితవు పలికారు తెలంగాణ ఉద్యమానికి ఆ ప్రాంత మీడియా ఏ విధంగా మద్దతు పలికిందో విశాఖ రాజధానికి ఈ ప్రాంత మీడియా కూడ అంతే బలంగా మద్దతు తెలియజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జేఏసీ వైస్ ఛైర్మన్ దేవుడు మాస్టార్ విశాఖ ఎంపీ ఎంవివి సత్యనారాయణ ఎమ్మెల్యే నాగిరెడ్డి ఎమ్మెల్సీ వరుదు కళ్యాణి, ట్రేడ్ యూనియన్ నాయకుడు మంత్రి రాజశేఖర్, పార్టీ సీనియర్ నాయకులు రొంగలి జగన్నాథం తదితరులు పాల్గొన్నారు.

## పాలనా రాజధానిగా విశాఖ అత్యుత్తమ ఎంపిక..

7వపేజీ తరువాయి

ప్రాంతాల్లో నెలవై ఉన్నాయి. పట్టణ అంటే జలరవాణాతో అనుసంధానించే వాణిజ్య కేంద్రం అని చాళుక్యల దేవుడైన విస్తేశ్వర (కార్తికేయ) పేరు మీదుగా ఈ నగరం పేరు విశాఖపట్నంగా మారినట్లు 12 శతాబ్దానికి చెందిన శాసనాల్లో కనిపిస్తోంది విశాఖ నగరానికి ఆనాటి నుంచే విదేశాలతో వాణిజ్య సంబంధాలున్నట్లు చరిత్ర చెబుతోంది. ఆధునికయుగంలో విశాఖ ప్రాంతం అనేకాంశాల్లో ఓ టార్చ్ బేరర్‌గా నిలిచింది. దేశ చరిత్రలో మొదటి సిపాయిలు తిరుగుబాటు క్రీస్తు శకం 1780లో ఈ ప్రాంతంలోనే మొదలైంది ఆదివాసీల తిరుగుబాటు రైతాంగ ఉద్యమాలు (1937లో ఇచ్ఛాపురం నుంచి నెల్లూరు వరకు రైతుల ర్యాలీలు) వ్యవహారిక భాషా ఉద్యమాలు, సంఘ సంస్కరణ ఉద్యమాలకు పుట్టినిల్లుగా నిలిచింది. విశాఖ నెలవైన ఈ ఉత్తరాంధ్ర ప్రాంతమే అలాగే వలస శక్తులతో స్థానిక జమీందారులు చేసిన పోరాటాలను కూడా ఈ సందర్భంలో గుర్తు చేసుకోవాలి ఇంత చారిత్రక ప్రాధాన్యమున్న విశాఖపట్నాన్ని ఉత్తరాంధ్రలో ఉన్నంత మాత్రాన చిన్నచూపు చూడాల్సిన అవసరం లేదు. ఈ క్రమంలోనే మొత్తం ఉత్తరాంధ్ర (విశాఖపట్నం మినహా) వెనుకబడి ఉన్నందున ఆయా ప్రాంతాలు అభివృద్ధి చెందాలనే ఆశతో ప్రజలు విశాఖను పాలనా రాజధానిగా చూడాలని ఆకాంక్షిస్తున్నారు. త్వరలోనే తమ కల నెరవేరబోతుందని ఆశిస్తున్నారు.

## రండి.. కదిలిరండి... విశాఖ గర్జనకు తరలిరండి

7వపేజీ తరువాయి

ప్రజలు తరలి రావాలని పిలుపునిచ్చారు. 15వ తేదీ ఉదయం 9 గంటల నుంచి విశాఖ ఎల్ఐసి జంక్షన్ డాబాగార్డెన్స్ దగ్గర గల అంబేద్కర్ విగ్రహం నుంచి విశాఖ బీచ్‌రోడ్డులోని పార్క్ వరకు కొనసాగుతుందని తెలిపారు. విశాఖ ప్రజలు సత్తా చూపిద్దాం రండి కదలిరండి అని పిలుపునిచ్చారు.

## పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటర్ల నమోదు వేగవంతం చేయండి

7వపేజీ తరువాయి

విచారణ జరిపి వెంటనే చర్యలు తీసుకోవాలన్నారు. వీడియో కాన్ఫరెన్సులో జిల్లా నుంచి డిఆర్వో శ్రీనివాస మూర్తి, విఎంఆర్డీఏ ఎస్టేట్ అధికారి లక్ష్మారెడ్డి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ ఎన్‌హెచ్-16 వెంకటేశ్వరరావు, ఎన్నికల డిప్యూటీ తహశీల్దారులు, రెవెన్యూ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పవన్ షెడ్యూల్ ఖరారు

7వపేజీ తరువాయి

సమావేశం నిర్వహిస్తారు. 11 గంటల నుంచి ఉమ్మడి విజయనగరం జిల్లాల నేతలు, కార్యకర్తలు, వీరమహిళలతో సమావేశం నిర్వహిస్తారు. మధ్యాహ్నం 12 గంటల నుంచి ఉత్తరాంధ్ర జిల్లాల న్యాయ విభాగాల నేతలతో సమన్వయ సమావేశం నిర్వహిస్తారని జనసేన పార్టీ నేతలు స్పష్టం చేశారు.

## విశాఖ గర్జనకు భారీ బందోబస్తు

7వ పేజీ తరువాయి

పార్టీలతో పాటూ 6 స్పెషల్ పార్టీలు, 3 ఏ.పి.ఎస్.పి ప్లటూన్లతో నగర ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఉండేలా సమర్థవంతంగా బందోబస్తు ఏర్పాటు చేశారు. ర్యాలీ జరిగే రూట్ మ్యాప్‌ను సీపీ అధికారులకు వివరించారు. విఐపిల రాక, వాహనాల పార్కింగ్, ట్రాఫిక్ నియంత్రణ, క్రమబద్ధీకరణ, ప్రత్యామ్నాయ రూట్లను, ఇతర ప్రాంతాల నుంచి గర్జనకు వచ్చే ప్రజలకు ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సభ ప్రశాంతంగా జరగడానికి అవసరమైన పలు అంశాలపై చర్చించారు. సమావేశంలో లా అండ్ ఆర్డర్ డి.సి.పి సునీల్ సుమిత్ గరడ్, క్రైమ్ డి.సి.పి జి నాగన్న, ఎస్.బి ఎ.డి.సి.పి కె ఆనంద రెడ్డి, ఎ.డి.సి.పి, ఏ.సి.పి.లు, సి.ఐలు ఎస్.ఐలతో పాటూ బందోబస్తులో పాల్గొనే మొత్తం అధికారులూ పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ ఓటు నమోదుకు దరఖాస్తు చేసుకోండి : ఆర్.ఓ

నక్కపల్లి, అక్టోబర్14, ప్రభాతవార్త

ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికకు సంబంధించి నూతనంగా ఓటరు నమోదు చేసుకునే వారు ఫారం - 18 ద్వారా చేసుకోవాలని తహశీల్దార్ సుబ్రహ్మణ్యశాస్త్రి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. పాయకరావుపేట ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఎస్.వి. లక్ష్మణమూర్తి ఆదేశాల మేరకు పాయకరావుపేట నియోజకవర్గానికి సంబంధించి ఓటరు నమోదుకు, ధరఖాస్తుల పరిశీలనకు నక్కపల్లి తహశీల్దార్ కార్యాలయం, మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయంలో స్వీకరించడం జరుగుతుందని తెలిపారు. అక్టోబర్ 30, 2019 సంవత్సరం నాటికి డిగ్రీ పూర్తి చేసిన వారు నవంబర్ 7వ తేదీ సాయంత్రం 5 గంటల లోపల ధరఖాస్తులు అందజేయాలని, ఆన్‌లైన్ ద్వారా కూడా నమోదు చేసుకోవచ్చని చెప్పారు.

## మాతృభాషా వాలంటీర్ల దీక్షకు జనసేన మద్దతు



పాడేరు, అక్టోబర్ 14, ప్రభాతవార్త

ఆదివాసీ మాతృ భాషా వాలంటీర్లు పాడేరు ఐటిడిఎ వద్ద చేపట్టిన 72 గంటల నిరాహారదీక్ష శిబిరాన్ని జనసేన పార్టీ అరకు పార్లమెంట్ ఇన్‌చార్జి డాక్టర్ వంపూరు గంగులయ్య శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా దీక్షలకు జనసేన పూర్తి మద్దతు ఇస్తుందని ప్రకటించారు. భాషా వాలంటీర్లను రెన్యూవల్ చేయాలని, బకాయి వేతనాలను తక్షణమే అందజేయాలని గంగులయ్య డిమాండ్ చేసారు. దీక్ష శిబిరాన్ని సందర్శించిన వారిలో జనసేన పాడేరు మండల పార్టీ అధ్యక్షులునందోలుమురళి, కొర్రా కమలహాసన్, రాజు, సంతోష్, మజ్జి పాల్గొన్నారు.

## పట్టణ ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన కె.పాపినాయుడు



యలమంచిలి, అక్టోబర్ 14 ప్రభాతవార్త

పట్టణ నూతన ఎస్సైగా కె.పాపినాయుడు శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. అనంతరం యలమంచిలి సర్కిల్ ఇన్‌స్పెక్టర్ గఫూర్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. పట్టణంలోని బాధ్యతలను సక్రమంగా నిర్వహించాలని వివాదాలకు తావు లేకుండా బాధ్యతలు నిర్వహించాలని ఆయన తెలిపారు. అనంతరం పట్టణ ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన పాపినాయుడు పత్రిక విలేకరులతో మాట్లాడుతూ శాంతి భద్రతల పరిరక్షణకై తన వంతు కృషి చేస్తానన్నారు. పట్టణం ప్రశాంత వాతావరణంలోని ఉండాలని కోరారు. ప్రధానంగా పట్టణంలో ట్రాఫిక్ సమస్య లేకుండా కృషి చేస్తానని తెలిపారు. అసాంఘిక కార్యక్రమాలు, జూదం, అక్రమ మద్యం తదితర వాటిపై దృష్టి సారిస్తామన్నారు. స్టేషన్ సిబ్బంది నూతన ఎస్ఐకి శుభాకాంక్షలు తెలిపారు.

## డిగ్రీ కళాశాలకు వీల్ చైర్ వితరణ

యలమంచిలి, అక్టోబర్ 14 ప్రభాతవార్త



పట్టణంలో గల డిగ్రీ కళాశాలలో జంతు శాస్త్ర అధ్యాపకుడిగా పనిచేస్తున్న డా.విజయ్‌కుమార్ తన తండ్రి సంస్మరణార్థం నెలకొల్పిన ఏఎంపి ట్రస్టు ద్వారా శుక్రవారం కళాశాలలో దివ్యాంగులకు ఉపయోగపడే విధంగా వీల్‌చైర్‌ని వితరణ చేశారు. కళాశాల ప్రిన్సిపాల్ డా.పి. చంద్రశేఖర్, వైస్ ప్రిన్సిపాల్ రామారావు, ఆర్థిక శాస్త్ర అధ్యాపకులు రమణ, ఐ క్యూ ఏ.సి. కో-ఆర్డినేటర్ కిరణ్ కుమార్, ఫిజికల్ డైరెక్టర్ పోలిరెడ్డి, వాణిజ్య శాస్త్ర అధ్యాపకులు కిషోర్, విశ్రాంత అధ్యాపకులు ఎ.జగన్నాథంలు పాల్గొన్నారు.

## 16న జిల్లా బేస్ బాల్ జట్టు ఎంపిక

ఆనందపురం అక్టోబర్ 14 ప్రభాతవార్త

మండలంలోని రామవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఈనెల 16న జిల్లా బేస్‌బాల్ జట్టు ఎంపిక నిర్వహిస్తున్నట్లు జిల్లా అమట్యూర్ బేస్ బాల్ అసోసియేషన్ సభ్యులు తెలిపారు. ఉమ్మడి విశాఖ జిల్లా సంబంధించి బాల బాలికలు జనవరి 2007 నుండి 2009లో జన్మించిన వారై ఉండాలన్నారు. ఎంపికలకు వచ్చినప్పుడు ఆధార్‌కార్డు తీసుకొని రావాలన్నారు. వీరికి రామవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఓపెన్ గ్రౌండ్లో 16న ఉదయం 10గం.కు ఎంపిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. ఎంపికైన బాల బాలికల జట్టును ఈ నెల 23, 24న ప్రకాశం జిల్లా సింగరాయకొండ వద్ద జరుగు బేస్‌బాల్ పోటీలలో పాల్గొన్నట్లు అమట్యూర్ బేస్‌బాల్ అసోసియే షన్ జిల్లా సెక్రటరీ సిహెచ్ శ్రీనివాసరావు, వర్కింగ్ ప్రెసిడెంట్ కే.వెంకట్ రెడ్డి, ఆర్గనైజింగ్ సెక్ర టరీ నారాయణమూర్తి, ట్రెజరర్ భానుజీరావు తెలిపారు. ఆసక్తిగల బాల బాలికలు వివరాలకు జిల్లా సెక్రటరీ సిహెచ్ శ్రీనివాసరావు, ఆర్గనైజింగ్ సెక్రటరీ కే.నారాయణమూర్తిని సంప్రదించాలన్నారు.

## డైరీ ఫామ్‌ల అభివృద్ధి జగన్మోహన్ రెడ్డి ద్వారానే సాధ్యం
### రాష్ట్ర వ్యవసాయశాఖ మెషీన్ వైస్ చైర్మన్ నాగిరెడ్డి

యలమంచిలి, అక్టోబర్ 14 ప్రభాతవార్త



మండలంలో మేజర్ పంచాయితీ ఏటికొప్పాక గ్రామంలో గల సింహాద్రి డైయిరి ఫామ్‌ని రాష్ట్ర వ్యవసాయ శాఖ మెషీన్ వైస్ చైర్మన్ ఎంవి నాగిరెడ్డి శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా యలమంచిలి నియోజకవర్గ అగ్రికల్చర్ అడ్వైజరీ బోర్డు చైర్మన్ సింహాద్రి డైరీ ఫామ్ యజమాని సుబ్బరాజు వర్మ డైరీ వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఆయన మాట్లాడుతూ పాడి పరిశ్రమల అభివృద్ధి రాష్ట్ర ప్రభుత్వం తన సహకారాన్ని అందించడంలో ముందు ఉంటుందన్నారు. అలాగే గత 15సం.ల నుంచి 200 ఆవులతో డైరీఫామ్‌ను నిర్వహిస్తున్న డైరీఫామ్ యజమాని సుబ్బరాజు వర్మని అభినందించారు. అనకాపల్లి జిల్లా అగ్రికల్చరల్ అడ్వైజరీ బోర్డ్ చైర్మన్ చిక్కాల రామారావు, యలమంచిలి మండల వైసిపి ప్రెసిడెంట్ బొద్దపు ఎర్రయ్య దొర, ఏటికొప్పాక హస్త కళాకారుల సంఘం చైర్మన్ భీమిలి రమణబాబు పాల్గొన్నారు.

## ఛలో విశాఖ గర్జన పోస్టర్ విడుదల

భీమునిపట్నం, అక్టోబర్ 14, ప్రభాతవార్త



వికేంద్రీకరణలో భాగంగా విశాఖ రాజధాని కావాలంటూ 15న శనివారం జరగబోయే విశాఖ గర్జనకు మద్దతుగా భీమిలి నియోజకవర్గం పార్టీ కార్యాలయంలో విశాఖ జిల్లా వైసిపి పార్టీ అధ్యక్షులు భీమిలి నియోజకవర్గం శాసనసభ్యులు ముత్తంశెట్టి శ్రీనివాసరావు చేతులు మీదుగా ఛలో విశాఖ గర్జన పోస్టర్‌లను విడుదల చేయడం జరిగింది. ఉత్తరాంధ్ర అభివృద్ధికై చేపడుతున్న రేపటి విశాఖ గర్జన కార్యక్రమంలో ప్రతీ ఒక్కరు పాల్గొని మన రాజధాని మన విశాఖ అనే నినాదం వినిపించాలని భీమిలి నియోజకవర్గం జేయేసి కమిటికి, పార్టీ శ్రేణులకు, వర్తక సంఘాలకు, పలు స్వచ్ఛంద సంస్థలకు పార్టీలకు అతీతంగా ప్రతీ ఒక్కరికీ పిలుపునిచ్చారు. భీమిలి ఎమ్.పి.పి. వాసురాజు, తాళ్లవలస పంచాయితీ ఉప సర్పంచ్ సింగపూర్ రాజు, పి.ఎ.సి.ఎస్. అధ్యక్షులు అక్రమాన్ని రామానాయుడు, దాట్ల పెద్దబాబు, మార్కెట్ కమిటీ చైర్మన్ సూర్యనారాయణ, కాకర్లపూడి వరహాల రాజు, శ్రీకాంత్, పద్మనాభం మండలం ఎంపీపీ కె.రాంబాబు, ఆనందపురం నాయకులు మజ్జి వెంకటరావు, సుంకర గిరిబాబు, మాజీ కౌన్సిలర్ మైలపల్లి లక్ష్మణరావు, గాడు శ్రీను, కాదా సూర్యనారాయణ, అధికారులు భీమిలి, పద్మనాభం ఎండివోలు వెంకటరమణ, బుగత రాధ, జోనల్ కమీషనర్ వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

## వికేంద్రీకరణకు మద్దతుగా విశాఖ గర్జన

భీమునిపట్నం, అక్టోబర్ 14, ప్రభాతవార్త



జీవీఎంసి 1వ వార్డులో శుక్రవారం పి.ఎ.సి.ఎస్. అధ్యక్షు లు అక్కరమాని రాము నాయుడు విలేకర్ల సమా వేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వికేంద్రీకరణకు మద్దతుగా విశాఖ గర్జనకు 15న శనివారం ఉదయం 9గం.లకు ఎల్.ఐ.సి. బిల్డింగ్ అంబేద్కర్ విగ్రహం వద్ద ప్రారంభం కానుంది. మన ఉత్తరాంధ్ర ప్రాంతం అభివృద్ధి చెందాలంటే పరిపాలన రాజధాని విశాఖకు రావలసిన అవసరం ఎంతైనా ఉందని మన విశాఖ మన రాజధాని అనే నినాదాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లేలా గళం విప్పుదాం.. చేయి చేయి కలుపుదాం.. అందరం ఒకే తాటిపై నిలుద్దాం.. కావాలి కావాలి.. మాకు విశాఖ రాజధాని కావాలని ఎలుగెత్తి చాటుదాం.. మన ఉత్తరాంధ్ర అభివృద్ధికై పాటు పడదాం.. కనుక జీవీఎంసి 1వ వార్డు నాయకులు కార్యకర్తలు ప్రతీ ఒక్కరు శనివారం ఉదయం 7గం.కు చిట్టివలస బంతాట మైదానం నుంచి బస్సులలో బయలుదేరి విశాఖ గర్జనలో పాల్గొని గర్జన సభను విజయవంతం చేయాలని కోరారు. వార్డ్ ప్రెసిడెంట్ జగ్గుపిళ్ళ ప్రసాద్, ప్రధానకార్య దర్శులు ఉప్పాడ నాగేశ్వరరావు, వెంపాడ రమణ, మాజీ కౌన్సిలర్ జీవీ రమణ, ప్రచారకమిటీ అధ్యక్షులు తమ్మిన అశోక్, ఎస్.సి సెల్ అధ్యక్షులు సిమ్మల ప్రసన్న, తమ్మిన నర్సింగ్, కొప్పల కృష్ణ, జీరు శ్రీను, దుంప సాయి, చింతగుంటి శివ, నీలాపు రామిరెడ్డి, రొక్కం శ్రీను, గిడుతూరు మురళి, విజయ సారధి, లెంక రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## ల్యాబ్ టాబ్, ఐపాడ్ చోరీ

తగరపువలస, అక్టోబర్ 14 ప్రభాతవార్త

ల్యాబ్ టాప్ చోరీకి గురయిందని ఫిర్యాదు అందినట్లు భీమిలి పోలీసులు తెలిపారు. తగరపువలస సుఖీభవ కాలనీకి చెందిన పోతూరి పవన్‌కళ్యాణ్ దివీస్ కంపెనీలో సూపర్‌వైజర్‌గా పని చేస్తున్నారు. 8న ఉదయం డ్యూటీకి వెళ్లి తిరిగి సాయంత్రం ఇంటికి వచ్చారు. తలుపు తీద్దామని అనుకుని చూడగా తలుపులు తీసి ఉండడంతో లోపలికి వెళ్లి చూస్తే ల్యాప్‌టాబ్, ఐపాడ్ కన్పించకపోవడంతో తన స్నేహితులను అడిగారు. స్నేహితులు కూడా తీయలేదనీ సమాధానం చెప్పడంతో పోయినట్లు భావించి శుక్రవారం పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు ఇచ్చారు. పవన్ కళ్యాణ్ ఫిర్యాదు మేరకు భీమిలి క్రైం పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## విశాఖ గర్జనకు తరలిరండి : పత్నీరావు

గాజువాక, అక్టోబర్ 14, ప్రభాతవార్త

ఉత్తరాంధ్ర వెనుకబాటు తనాన్ని గుర్తించి వికేంద్రీకరణలో భాగంగా విశాఖపట్నం పరిపాలన రాజధానిగా ప్రకటించిన రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఆలోచనతో విశాఖ జేఏసీ పిలుపు మేరకు పశ్చిమనియోజకవర్గం 60వ వార్డు అశోక్‌నగర్ వైకాపా కార్యాలయలంఠ నగర వైసీపీ ప్రధాన కార్యదర్శి శరగడం పత్నీరావు ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ విశాఖ జేఏసీ పిలుపు మేరకు శనివారం జరగనున్న విశాక గర్జన కార్యక్రమాన్ని ప్రజలందరూ విజయవంతం చేయాలని 60వ వార్డు నుంచి వైకాపా నాయకులు కార్యకర్తలు స్థానిక ప్రజలు పెద్దఎత్తున తరలివచ్చి విశాఖ పరిపాలన రాజధానికి మద్దతు పలకాలని ఉత్తరాంధ్ర వెనుకబాటు తనాన్ని నిర్మూలించే విధంగా ఉత్తరాంధ్ర అభివృద్ధి చెందాలని అభివృద్ధి ద్వారా యువతకు ఉద్యోగ అవకాశాలుతో పాటు ఆయా ప్రాంతాల అభివృద్ధి పథంలో నడుస్తాయని ఉత్తరాంధ్ర ప్రజలందరూ ఇదే కోరుకుంటున్నారని అన్నారు. కార్యక్రమంలో పలువురు నాయకులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయం

## గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాడేరు శాసనసభ్యులు కొట్టగుళ్లి భాగ్యలక్ష్మి

**జి.మాడుగుల, అక్టోబర్ 14 ప్రభాతవార్త**



ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం జరుగుతోందని పాడేరు శాసనసభ్యులు కొట్టగుళ్ళి భాగ్యలక్ష్మి పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహణకు పిలుపునిచ్చినప్పటి నుంచి నియోజకవర్గంలో ప్రతి మండలంలో ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామని ఆమె తెలిపారు. జి.మాడుగుల మండలం రచ్చపల్లి, ఎం.నిట్టాపుట్టు, శంకుళమామిడి పూలగొంది, రోలంగిపుట్టు, బీరం గ్రామాల్లో శాసన సభ్యులు కొట్టగుళ్ళి భాగ్యలక్ష్మి గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా మొత్తం 196 గడపలను భాగ్యలక్ష్మి సందర్శించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ద్వారా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకునే అవకాశం ఏర్పడిందని భాగ్యలక్ష్మి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా ప్రజల ద్వారా తెలుసుకున్న సమస్యలను అక్కడికక్కడే పరిష్కరించడం, దీర్ఘకాలిక, ఆర్థిక వ్యవహారాలతో కూడినటువంటి వాటిని పరిష్కారానికి ఉన్నతాధికారులకు సిఫార్సు చేయడం పరిష్కారానికి కృషి చేయడం వంటివి చేస్తున్నామని ఆమె పేర్కొన్నారు. ఈ మూడేళ్ల కాలంలో ప్రభుత్వం చెప్పినవి చెప్పనవి కూడా అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తుందని అవి ప్రజలకు ఏ విధంగా చేరుతున్నాయన్న విషయాల్ని గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ద్వారా తెలుసుకోగలుగుతున్నామని ఆమె స్పష్టం చేశారు. గడపగడపకు వెళ్లిన ప్రతి చోటా అపూర్వ స్పందన లభిస్తుందని భాగ్యలక్ష్మి అన్నారు. ప్రజల నుంచి మరోసారి వైఎస్ జగన్మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రిగా చేసుకోవాలని పిలుపు ఎక్కువగా వినిపిస్తుందని ఆమె పునరుద్ఘాటించారు. ఈ సందర్భంగా పాడేరు నియోజకవర్గ ప్రజలందరికీ కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్టు ఆమె తెలిపారు. ముఖ్యమంత్రి గిరిజన పక్షపాతి అని, స్వతంత్రం వచ్చి 75 ఏళ్లయిన ఈ నాటికీ గిరిజనులకు మేలు చేసిన నాయకులు కేవలం మహానేత స్వర్గీయ వైఎస్ రాజశేఖర్ రెడ్డి ఆయన తర్వాత తన తనయుడు ప్రస్తుత ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డిని భాగ్యలక్ష్మి పేర్కొన్నారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ ఎస్టీ సెల్ రాష్ట్ర అధ్యక్షులు, జి.మాడుగుల జెడ్పీటీసీ మత్స్యరాస వెంకటలక్ష్మి, పాడేరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గాయత్రి, సర్పంచ్ మాసడి కొండమ్మ, ఎంపిటిసిలు పాంగి లక్ష్మమ్మ, దొర, పిఎసిఎస్ చైర్మన్ మత్సకొండం నాయుడు, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షులు ఎస్ రామకృష్ణ, గెమిలి సర్పంచ్ ఎస్ కొండబాబు, సోలభం సర్పంచ్ హనుమంతరావు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రామకృష్ణ, సిహెచ్ బోయాజు, ఎం.గంగరాజు, కే.కొండబాబు, విజయ్, పి.చిట్టిబాబు, మైనార్టీ సెల్ అధ్యక్షులు నాగూర్‌బాబు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం అధ్యక్షులు ఎల్.కళ్యాణ్, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, అభిమానులు, సచివాలయ సిబ్బంది, అధికారులు పాల్గొన్నారు.

# స్మశాన వాటికకు మౌళిక వసతులు కల్పించాలి

**చింతపల్లి (నర్సీపట్నం) అక్టోబర్ 14 ప్రభాతవార్త**



స్మశాన వాటిక స్థలానికి మౌళిక వసతులు కల్పించాలని యునైటెడ్ క్రిస్టియన్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు స్థానిక జెడ్పిటిసి పోతురాజు బాలయ్యను శుక్రవారం లిఖిత పూర్వకంగా కోరారు. అనంతరం వారు మాట్లాడుతూ పంచాయితీ పరిధిలోని సాడిపేట వీధిలో అంతర్ల గ్రామానికి చెందిన భూమిలో ఇదివరకే క్రిస్టియన్, ముస్లింలకు స్మశానవాటికకు స్థలం కేటాయించారన్నారు. ఎన్నో ఏళ్లుగా సుమారు 17 క్రిస్టియన్ సంఘాలు, వాటిలోని సభ్యులు జీవనం సాగిస్తున్నారన్నారు. స్మశాన వాటిక స్థలం సమాధులతో నిండి పోయిందన్నారు. క్రిస్టియన్, ముస్లిం సమాధుల మధ్య సరిహద్దు గోడ, క్రిస్టియన్ సమాధుల చుట్టూ ప్రహరీగోడ, బోరు, సిమెంటు రహదారి, చిన్నపాటి రేకుల షెడ్డు నిర్మించాలని వారు కోరారు. దానికి జెడ్పిటీసీ సానుకూలంగా స్పందించి ఆయన నిధులతో బోరు మంజూరు చేశారు. ఈ సందర్భంగా వారు ఆయనకు కృతజ్ఞతలు తెలియజేస్తూ జిల్లా పరిషత్ ఛైర్‌పర్సన్‌ను కలవనున్నట్టు తెలిపారు.

# మృతి చెందిన బాలిక కుటుంబానికి నష్టపరిహారం ఇవ్వాలి

**చింతపల్లి (నర్సీపట్నం) అక్టోబర్ 14 ప్రభాతవార్త**



నీటిగుంతలో పడి మృతి చెందిన బాలిక కుటుంబానికి నష్టపరిహారంతోపాటు ఒకరికి జీవనోపాధి, నివసించడానికి ఇంటి స్థలం ఇచ్చి కట్టుకోవడానికి ఇల్లు మంజూరు చేసి అన్ని విధాలుగా ఆదుకోవాలని గిరిజన సంఘం మండల ప్రధాన కార్యదర్శి సాగిన చిరంజీవి డిమాండ్ చేశారు. ప్రతి శుక్రవారం జిల్లా కేంద్రంలో నిర్వహించే స్పందన కార్యక్రమంలో మృతి చెందిన బాలిక కుటుంబ సభ్యులతో కలిసి ఆయన అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల కేంద్రంలోని కాఫీ పల్పింగ్ కేంద్రం సమీపంలో కాంట్రాక్టర్ తీసి వదిలేసిన గుంతలో ఈ నెల 8న ప్రమాదవశాత్తు పడి మృతి చెందిన చెడ్డ జీవిత(9) మరణానికి అధికారులు, కాంట్రాక్టరే బాధ్యులని ఆయనన్నారు. ఈ విషయమై జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేయగా ఆయన సానుకూలంగా స్పందించి మృతి చెందిన బాలిక కుటుంబం నివాసం కొరకు ఇంటి స్థలానికి ఎల్‌పిసి ఇస్తామని చెప్పి వెంటనే తహశీల్దార్‌కు ఆదేశాలు జారీ చేశారన్నారు. ఇల్లు నిర్మాణానికి 35 శాతం రాయితీపై సుమారు రూ.3లక్షల వరకూ రుణం మంజూరు చేస్తామని హామీ ఇచ్చారన్నారు. వెంటనే స్పందించిన జిల్లా కలెక్టర్‌కు వందనమన్నారు. మృతురాలి కుటుంబ సభ్యులు చండ నీలయ్య, వీరయ్య, ఆనంద్ పాల్గొన్నారు.

# ఆచరణలో కానరాని ప్లాస్టిక్ నిషేధం


**చింతపల్లి (నర్సీపట్నం) అక్టోబర్ 14 ప్రభాతవార్త**



2019లోనే ప్లాస్టిక్ వాడకాన్ని నిషేధించారని, ఆచరణలో మాత్రం ఎక్కడా నిషేధం కానరాలేదని స్థానిక సర్పంచ్ దురియా పుష్పలత అన్నారు. శుక్రవారం స్థానిక వర్తక సంఘం నాయకులు, వ్యాపారస్తులతో ఆమె పంచాయితీ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పంచాయితీ పరిధిలో 10 వేలకు పైబడి జనాభా ఉన్నారన్నారు. మోడల్ విలేజ్‌గా రూపు దిద్దుకోవాలంటే పర్యావరణాన్ని పరిరక్షించుకోడానికి ప్లాస్టిక్‌ను పూర్తిగా నిషేధించాలన్నారు. వారపు సంతలో దుకాణాలు వద్ద నిల్వ ఉంచిన ప్లాస్టిక్ కవర్లు, గ్లాసులు స్వాధీనం చేసుకుని అపరాధ రుసుం విధించామన్నారు. మూడు వారాలపాటు ప్లాస్టిక్ కవర్లు వినియోగించని దుకాణ యజమానులు మరలా యధావిధిగా ప్లాస్టిక్ కవర్లు వినియోగిస్తున్నారన్నారు. త్వరలో జాతీయ హరిత ట్రిబ్యునల్ అనే బృందం పంచాయితీలో పర్యటించనుందన్నారు. ఆ బృందం గ్రామంలో పర్యటించి పర్యావరణాన్ని పరిశీలిస్తారన్నారు. ప్రతీ దుకాణం వద్ద పెద్ద చెత్తబుట్ట ఏర్పాటు చేసుకోవాలన్నారు. దుకాణం వద్దకు వచ్చిన వినియోగదారులకు తెలియజేస్తే చెత్తను ఆ బుట్టలో వేస్తారన్నారు. మీ దుకాణం పరిధిలో చెత్త ఉంటే అందుకు మీరే బాధ్యులవుతారని ఆమె అన్నారు. ప్లాస్టిక్‌ను నిషేధించాలని అనేక మార్లు సమావేశాలు నిర్వహించి తెలియజేసిన ఎవరూ పట్టించుకోలేదన్నారు. ప్లాస్టిక్ కవర్లు, గ్లాసులు వినియోగిస్తే ఉపేక్షించేది లేదని రూ.5 వందలు నుంచి రూ.5 వేలు వరకూ అపరాధ రుసుం విధిస్తామని ఆమె హెచ్చరించారు. నూతనంగా ఎంపిపిగా నియమించబడి మొదటిసారి పంచాయితీ కార్యాలయానికి వచ్చిన అనుషాదేవిని ఘనంగా సన్మానించారు. ఉప సర్పంచ్ నూరు సాహెబ్, జెడ్పిటిసి పోతురాజు బాలయ్య, కోఆప్షన్ నెంబర్ ఎస్‌కె నాజర్ వల్లి (బిబిసి), స్వచ్ఛంద్ర డైరెక్టర్ ఎస్‌కె మీరు, వర్తక సంఘం నాయకులు పెదిరెడ్ల బేతాలుడు, బొడ్డేటి జోగేశ్వరరావు, ఈఓపిఆర్డీ శ్రీనివాస్, వ్యాపారస్తులు పాల్గొన్నారు.

# ప్లాస్టిక్ నిషేధంపై అవగాహన

**గూడెంకొత్తవీధి అక్టోబర్ 14 ప్రభాతవార్త**



గూడెం కొత్తవీధి మండలంలోని దామనాపల్లి పంచాయితీ దొడ్డికొండ-2 గ్రామంలో పంచాయితీ కార్యదర్శి కళ్యాణ్ కృష్ణ పర్యవేక్షణలో శానిటేషన్ కార్యక్రమం నిర్వహించారు. గ్రామంలో క్లాప్ మిత్రుల సహాయంతో వృధాగా పారవేసిన ప్లాస్టిక్ బాటిళ్లను ప్లాస్టిక్ కవర్లను సేకరించి చెత్తను తొలగించటం జరిగింది. ఈ సందర్భంగా సెక్రెటరీ కళ్యాణ్ కృష్ణ గ్రామస్తులతో మాట్లాడుతూ ప్రజలు సాధ్యమైనంతవరకు ప్లాస్టిక్ కవర్లను ప్లాస్టిక్ బాటిల్లను వాడవద్దు అని అన్నారు. గృహాల్లో చెత్త చెదారం ఒకచోట గుట్టగా పెట్టి ఉంచితే దానిని క్లాప్ మిత్రుల ద్వారా సేకరించి చెత్త నుండి సంపద సేకరించే కేంద్రాలకు తరలించటం జరుగుతుంది అని అన్నారు. మురుగు నీరు నిలువ లేకుండా చూసుకోవాలని గ్రామస్తులను కోరారు. ఈ కార్యక్రమంలో వెటర్నరీ అసిస్టెంట్ బాలయ్య క్లాప్ మిత్రాలు పాల్గొన్నారు.

# సిపిఐ 24వ జాతీయ మహాసభలు: సిపిఐ

**గూడెంకొత్తవీధి అక్టోబర్ 14 ప్రభాతవార్త**



అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెంకొత్త వీధి మండలం సిపిఐ మండల కార్యదర్శి కంకిపాటి సత్తిబాబు మాట్లాడుతూ జాతీ యోద్యమ కాలం నుండి కమ్యూనిస్టు ఉద్యమాలకు ప్రజా పోరాటాలకు పురిటి గడ్డగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుండి రాష్ట్ర రాజకీయ రాజధానిగా పేరుగాంచిన విజయవాడ నగరం మరో చారిత్రాత్మక అతిథ్యానికి శ్రీకారం చుట్టింది. భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) 24వ జాతీయ మహాసభలను 2022 అక్టోబర్ 14 నుండి 18 వరకు విజయవాడలో జరుగుతున్నాయని 1961, 1975లలో సిపిఐ జాతీయ మహాసభలను జయప్రదంగా నిర్వహించిన ఘనత విజయవాడకు ఉందని అన్నారు. భారత స్వతంత్ర ఉద్యమ కాలం నుండి సిపిఐ పాలు ఉద్యమలలో కీలక పాత్ర పోషించిందని ఈ జాతీయ మహాసభలలో దేశంలోనీ అన్ని రాష్ట్రలా నుండి విరోచిత ప్రజా ఉద్యమాలలో కాకలుతీరిన దాదాపు 1000 మంది కమ్యూనిస్ట్ అగ్రజులు ప్రతినిధులుగా పాల్గొంటారన్నారు. 30 దేశాల నుండి కమ్యూనిస్ట్ పార్టీ విదేశీ ప్రతినిధులు వామపక్ష పార్టీల నాయకులు ప్రతినిధులుగా హాజరతారన్నారు. ఈ మహాసభలకు ప్రతి ఒక్కరూ పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

# వర్మి కంపోస్ట్ పనులను పర్యవేక్షించిన ఎంపీడీవో

**గూడెంకొత్తవీధి అక్టోబర్ 14 ప్రభాతవార్త**



గూడెంకొత్తవీధి మండలంలో రింతాడ పంచాయితీ పరిధిలో నిర్మాణాల్లో ఉన్నటు వంటి భవనాలను గూడెంకొత్తవీధి ఎంపీడీవో ఉమామహేశ్వరరావు పర్యవేక్షించి వర్మీ కంపోస్ట్ ద్వారా చెత్త నుండి ఎరువు తయారీ విధానాన్ని అధికారులకు వివరించారు. పంచాయితీలో నిర్మాణాలకు సిద్ధంగా ఉన్నటువంటి భవనాలన్నీ పూర్తిస్థాయిలో నిర్మాణాలు అయ్యేలాగా చర్యలు చేపట్టాలని కార్యదర్శులకు ఆదేశాలు జారీ చేశారు. పంచాయితీలో ఉన్నటువంటి పలు శాఖలను పరిశీలించి హాజరు విధానాన్ని తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో పిఓపిఆర్ డి పాపారావు స్థానిక సర్పంచ్ బొబ్బిలి లక్ష్మి, కార్యదర్శి వైప రెడ్డి, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# తిరుమలలో కూల్చేసిన అన్నమయ్య గృహాన్ని వెంటనే నిర్మించాలి: విజయశంకరస్వామి

**కోటవురట్ల (నర్సీపట్నం), అక్టోబరు14, ప్రభాతవార్త**



తిరుమలలో అన్నమయ్య గృహాన్ని, ఆంజనేయస్వామి విగ్రహాన్ని, అన్నమయ్య విగ్రహ ప్రాంగణాన్నీ పున:ప్రతిష్ఠ చేయాలని కోరుతూ రెండు తెలుగు రాష్ట్రాల్లో జైభారత్ కార్యకర్తల బృందాలు రాష్ట్ర వ్యాప్తంగా 11,50000 సంతకాలతో కూడిన అన్నమయ్య గృహ సాధన రథయాత్ర శుక్రవారం ఉదయం కోటవురట్లలోని శివాలయ దేవస్థానానికి చేరుకుంది. పదకొండున్నర లక్షల సంతకాల మహావిన్నపంతో కూడిన యాత్రకు అన్నమయ్య గృహ సాధన సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి త్రిమూర్తులు, దాసరి వెంకట్రావుల ఆధ్వర్యంలో విజయ శంకర స్వామికి స్థానిక భక్తులు, గ్రామస్తులు పుష్పాంజలితో ఘన స్వాగతం స్వాగతం పలికారు. అనంతరం విజయ శంకర స్వామి స్థానిక శివాలయంలో పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తిరుమలలో కూల్చేసిన అన్నమయ్య గృహాన్ని, ఆంజనేయ విగ్రహాన్ని టీటీడీ బోర్డు వెంటనే నిర్మించాలనీ డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో జైభారత్ జాతీయ ఉపాధ్యక్షులు జీవీ రమణ, అన్నమయ్య గృహ సాధన సమితి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం.త్రిమూర్తులు పాల్గొన్నారు.

# వికేంద్రీకరణకు మద్ధత్తుగా పాదయాత్ర

**ఎస్.రాయవరం, అక్టోబర్ 14, ప్రభాతవార్త**



రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన పరిపాలన వికేంద్రీకరణకు మద్ధతుగా రాయవరం నుండి సింహాచలం వరకు పాదయాత్ర చేపట్టనున్నట్లు వైకాపా జిల్లా కోశాధికారి బొలిశెట్టి గోవిందరావు తెలిపారు. శుక్రవారం ఉదయం అడ్డురోడ్డులో జరిగిన ప్రత్యేక సమావేశంలో ఆయన మాట్లాడుతూ విశాఖలో జరిగే విశాఖ గర్జనకు మండలంలోని ప్రతి గ్రామం నుండి యాభైమంది ప్రజల చొప్పున స్వచ్ఛందంగా తరలి రావాలని పిలుపునిచ్చారు. రాష్ట్రం ఆర్థికంగా, సామాజికంగా, ఉపాధి వనరులు అభివృద్ధి చెందాలంటే మూడు రాజధానులు కావాల్సిందే నన్నారు. సోమవారం అనగా 17వ తేదీ ఉదయం నుండి గురువారం వరకు పాదయాత్ర చేపట్టి సింహాచలం అప్పన్నస్వామికి జగన్మోహన్ రెడ్డి ఆశయం నెరవేరేలా ఆశీర్వదించాలని కోరుకుం టున్నామన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటిసి కాకర దేవి, గ్రామ సర్పంచ్ కర్రి సత్యన్నారాయణ ఎంపిటిసిలు, సర్పంచ్‌లు నాయకులు పాల్గొన్నారు.

# జగనన్న కాలనీపై తెలుగు తమ్ముళ్లకు మాట్లాడే అర్హత లేదు

**ఎస్.రాయవరం, అక్టోబర్ 14, ప్రభాతవార్త**

జగనన్న కాలనీల సమస్యలపై మాట్లాడే అర్హత తెలుగు తమ్ముళ్ళకు లేదని వైకాపా జిల్లా కోశాధికారి బొలిశెట్టి గోవిందరావు అన్నారు. శుక్రవారం ఉదయం అడ్డురోడ్డులో విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ నాయకులు కొంతమంది నియోజవర్గంలో జగనన్న కాలనీలో వర్షానికి నీరు చేరితే దానిని భూతద్దంలో చూపిస్తున్నారన్నారు. పడవలు ఉంటే బాగుండును పడవల మీదే ఇంటికి వెళ్తారంటూ కామెంట్ చేయడం వారి విజ్ఞతకే వదిలేస్తున్నానన్నారు. బాబు తెలుగు తమ్ముళ్లు రాష్ట్ర అభివృద్ధి మీకు కనబడట్లేదేమో రాష్ట్రం తెలుగుదేశం ప్రభుత్వం కన్నా వైకాపా ప్రభుత్వంలో అభివృద్ధి ఎక్కువగా ఉందన్నారు. ఎక్కడో ఒకచోట వర్షం నీరు ఉంటే జగనన్న కాలనీ గురించి హేళనగా మాట్లాడం ఎంతవరకు సమంజసమన్నారు. తెలుగుదేశం ప్రభుత్వంలో ఒక్క పేదోడికి కూడా ఇళ్ల పట్టా ఇవ్వలేదని, ఒకవేళ ఇచ్చినా అవి మీ నాయకులకి కార్యకర్తలకు తప్ప పేదవాళ్ళకి ఇవ్వలేదన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పేదవాళ్ళకి ఇల్లు ఉండాలనే సదుద్దేశ్యంతో ప్రతి ఒక్కరికి ఇల్లు నిర్మిస్తుంటే దానిని వక్రబుద్ధితో చూసే అలవాటు మానుకోవాలంటూ హితవు పలికారు.

# తెదేపా ఆధ్వర్యంలో బాదుడే బాదుడు

**ముంచంగిపుట్టు, అక్టోబర్ 14 ప్రభాతవార్త**



అల్లూరి సీతారామరాజు జిల్లా, ముంచింగిపుట్టు మండలం బంగారుమెట్ట పంచాయితీ బాదీపుట్టు గ్రామంలో మాజీ మంత్రి కిడారి శ్రవణ్ కుమార్ అదేశాల మేరకు బాదుడే బాదుడు కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షులు కె.బలరాం మాట్లాడుతూ రాష్ట్రంలో నిత్యావసర సరుకుల ధరలు విపరీతంగా పెరిగాయని, రాష్ట్రంలో ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ నిధులు విడుదల చేయని వైసిపి ప్రభుత్వం పూర్తిగా విఫలం అయిందని భాదిపుట్టు గ్రామంలో గత ప్రభుత్వం సుమారు 4 కిలో మీటర్ల మేటల్ రోడ్డు పూర్తి చేస్తే ఈ ప్రభుత్వం ఆ రోడ్డుకి నిధులు మంజూరు చేయలేదని ఆ గ్రామంలో మంచినీరు, కరెంట్ స్తంభాలు కూడా లేవని ఈ ప్రభుత్వానికి కనబడలేదా అని అలాగే అభివృద్ధి లేదు సంక్షేమ పథకాలు కూడా అందలేదని సర్పంచ్‌లకు కేంద్రం ఇచ్చిన 14,15 ఆర్థిక నిధులు పూర్తిగా దారిమళ్లించేసి, చేయూత అని, అమ్మ ఒడి అనీ, రైతు భరోసా అని, పంచుకుంటూ పోతు కనీస అభివృద్ధి చేయని వైసీపీ ప్రభుత్వంపై తీవ్రంగా ఖండించారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు ఎన్.శంకర్ రావు, మాజీ ఎంపీటీసీ మత్యరాజు, మాజీ సర్పంచ్ జాంబ్రి, బాబుజీ ప్రస్తుత సర్పంచ్‌లు వి.లక్ష్మణ్, కె.శివశంకర్, మండల సెక్రటరీ కె.జాగ్రత్రాయ్, మండల యూత్ మజ్జి చిన్ని, గంపరాయి, కృష్ణ చిన్ని, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# మాజీ మంత్రికి జన్మదిన శుభాకాంక్షలు

**పాడేరు, అక్టోబర్ 14 ప్రభాతవార్త**



తెలుగుదేశం పార్టీ అరకు నియోజకవర్గ ఇన్‌చార్జి మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ జన్మదిన వేడుకల సందర్భంగా సర్పంచ్ పాండురంగ స్వామి మాట్లాడుతూ మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ నిండు నూరేళ్ళు ఆయురారోగ్యాలతో పదికాలాల పాటు చల్లగా ఉండాలనీ ఇలాంటి పుట్టిన రోజులు ఎన్నో జరుపుకోవాలని అదే విధంగా రాజకీయంగా ఎన్నో శిఖరాలు అధిరోహించాలని మంచి పదవులు చేపట్టాలని గిరిజన ప్రాంతాల్లో అభివృద్ధి కోసం కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్టీ సెల్ ఆర్గనైజర్ సెక్రటరీ సాగర సుబ్బారావు, దారెల సర్పంచ్ పాండురంగ స్వామి, అండిభ సర్పంచ్ సత్యనారాయణ, త్రినాథ్, మురళి, శివ సాగర్ తదితరులు పాల్గొన్నారు.

# తెదేపాలో చేరికలు

**ముంచంగిపుట్టు, అక్టోబర్ 14 ప్రభాతవార్త**



వైసిపి ప్రభుత్వానికి బుద్ది చెప్పడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని బాదుడే బాదుడు కార్యక్రమంలో చేరిన పలువురు కార్యకర్తలు అన్నారు. ముంచంగిపుట్టు మండలం జర్రెల పంచాయితీ చెరువు వీధి గ్రామంలో తెలుగుదేశం పార్టీ మండల నాయకుల అధ్వర్యంలో బాదుడే బాదుడు కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా అరకు పార్లమెంట్ ఆర్గనైజర్ సెక్రటరీ పాంగి శాస్త్రిబాబు మాట్లాడుతూ రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వం మీద ప్రజలకు నమ్మకం పోయిందని ఇచ్చిన హామీలు మరిచారని తెలుగుదేశం పార్టీ మీద నమ్మకంతో చెరువువీధి గ్రామస్తులు సుమారుగా 40 కుటుంబాలు తెలుగుదేశం పార్టీ కండువా కప్పి తెలుగుదేశం పార్టీలోకి ఆహ్వానించడం జరిగిందని అనంతరం తెలుగుదేశం పార్టీ ఆరుకు నియోజకవర్గ ఇన్‌చార్జ్ మాజీ మంత్రి శ్రావణ్ కుమార్ జన్మదిన పుట్టినరోజు సందర్భంగా చెరువువీధి గ్రామ స్తులు సుమారుగా 40 కుటుంబాలు టీడీపీలో చేరడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అరకు పార్లమెంట్ ఆర్గనైజర్ సెక్రటరీ శాస్త్రిబాబు నీలకంఠం పాత్రో చిరంజీవి ధనుంజయ్, గంగాధర్ వెంకట్రావు, నగేష్ సోనాధర్ రగునాథ్ గుండు ప్రసాద్ ప్రభాకర్ సాధనందం రామాదాసు భీమలింగం, గోపాల్, లోకేష్ తదితరులు పాల్గొన్నారు.

# విశాఖ గర్జనకు పెద్ద ఎత్తున తరలుతున్న ప్రజలు

## ప్రతిపక్షాలకు చెంపపెట్టు ఈ గర్జన : ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీ

**చోడవరం అక్టోబరు14 ప్రభాతవార్త**



రాష్ట్ర వికేంద్రీకరణకు మద్దతుగా శనివారం విశాఖ కేంద్రంగా నిర్వహిస్తున్న గర్జనకు జిల్లా నలు మూలల నుంచి పెద్ద ఎత్తున ప్రజలు తరలివస్తున్నారని ప్రభుత్వ విప్పు స్థానిక శాసన సభ్యులు కరణం ధర్మశ్రీ చెప్పారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఈ మహా గర్జన ప్రతిపక్షాలకు తోక పార్టీలకు చెంపపెట్టు వంటిదన్నారు. ఒక అనకాపల్లి జిల్లా నుంచి 25 నుంచి 30 వేల మందికి చెందిన ప్రజలు స్వచ్ఛందంగా తరలివస్తున్నారని చెప్పారు. ముఖ్యంగా చోడవరం అసెంబ్లీ నియోజకవర్గం నుంచి సుమారువై వాహనాల్లో 5000 మంది పైగా ప్రజలు స్వచ్ఛందంగా హాజరవుతున్నారని చెప్పారు. రాష్ట్ర వికేంద్రీకరణ ద్వారా, విశాఖ రాజధాని ఏర్పాటుతో ఉత్తరాంధ్ర ఎంతో అభివృద్ధి చెందగలదని అయితే అది ఓర్వలేని ప్రతిపక్షాలు తోక పార్టీలు ప్రజలను తప్పుదోవ పట్టించే విధంగా మాట్లాడుతున్నారని దీనిని ప్రజలు తిప్పుకొడుతున్నారని చెప్పారు. ఈ నేపథ్యంలో శనివారం నాటి మహాగర్జన విజయవంతం కావడం ఖాయమని, ప్రతిపక్షాలకు చెంపపెట్టు తప్పదని ఆయన అన్నారు. ఈ సమావేశంలో వైసిపి నాయకులు, మార్కెట్ కమిటీ చైర్మన్ ఏదువాక సత్యారావు, ఓరుగంటి నెహ్రూ తదితరులు పాల్గొన్నారు.

# మాడుగులలో నేడు జిల్లా కలెక్టర్ పర్యటన

**మాడుగుల, అక్టోబర్ 14 ప్రభాతవార్త**

అనకాపల్లి జిల్లా కలెక్టర్ రవి పటాన్ శెట్టి శనివారం మాడుగుల మండలంలో పర్యటించినట్టు ఎండిఓ పి.మేనకుమారి శుక్రవారం తెలిపారు. మండలంలో జరుగుతున్న ఈకేవైసీ, ఈ క్రాప్ నమోదు వంటివి పరిశీలనతో పాటు ప్రభుత్వ కార్యక్రమాలు సమీక్షిస్తారని చెప్పారు. అయితే ఆయన ఏ గ్రామాల్లో పర్యటిస్తారో తెలియాల్సి ఉంది.

# వీరవల్లి గొట్టవాడలో ఎండిఓ పర్యటన

**మాడుగుల అక్టోబర్ 14, ప్రభాతవార్త**



మాడుగుల ఎండిఓ పి మీనా కుమారి శుక్రవారం మాడుగుల మండలం వీరవల్లి గొటివాడ గ్రామాల్లో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో జరుగుతున్న ఈకేవైసీ ఈక్రాప్ నమోదు కార్యక్రమాలను ఆమె పరిశీలించారు. పనులు వేగవంతం చేయాలని సూచించారు. అలాగే సచివాలయ సిబ్బంది విధిగా డ్రెస్ కోడ్ అమలు చేయాలని ఆదేశించారు. యూనిఫామ్ ధరించని వారిపై చర్యలు తీసుకుంటామన్నారు. ఈ సందర్భంగా సచివాలయాల్లో పనులను పరిశీలించారు. అలాగే స్వచ్ఛ భారత్ చెట్లను కూడా పరిశీలించి గ్రీన్ అంబాసిడర్‌కు సూచనలు చేశారు.

# 12 లీటర్ల నాటుసారా స్వాధీనం

**మాడుగుల అక్టోబర్ 12 ప్రభాతవార్త**

మాడుగుల మండలం తాడిపత్రి పంచాయితీ కూర్మనాధపురం గ్రామానికి చెందిన మామిడి లక్ష్మణరావు అనే వ్యక్తి నుంచి శుక్రవారం మాడుగుల పోలీసులు 12 లీటర్ల నాటు సారా స్వాధీన పరుచుకుని సీజ్ చేసి కేసు నమోదు చేసి అరెస్ట్ చేసి రిమాండ్ తరలించినట్టు పోలీసులు తెలిపారు.

# 20 నుంచి స్వాములకు నిత్యాన్నదాన కార్యక్రమం

**తగరపువలస, అక్టోబర్ 14 ప్రభాతవార్త**



జీవీఎంసీ ఫస్ట్ వార్డ్ తగరపువలస బంగ్లా మెట్ట మీద ఉన్న గ్రామ దేవత శ్రీ దుర్గాలమ్మ తల్లి ఆలయంలో శ్రీ దుర్గాలమ్మ తల్లి అయ్యప్ప సేవ పీఠం వారి ఆధ్వర్యంలో ఈనెల 20 నుండి నవంబర్ 29 వరకు మాలాధారణ అయ్యప్ప భక్తులకు, భవాని భక్తులకు, శివభక్తులకు నిత్యాన్నదాన కార్యక్రమం శ్రీ దుర్గాలమ్మ తల్లి అయ్యప్ప సేవ పీఠం వారు 41 మంది దాతలచే నిత్య అన్నదాన కార్యక్రమం జరుప బడుతుందనీ శ్రీ దుర్గాలమ్మ తల్లి అయ్యప్ప సేవా పీఠం స్వాములు తెలిపారు. దీనికి సంబంధించిన కరపత్రం శుక్రవారం విడుదల చేశారు. ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు.


# అనధికారిక లేఔట్లతో బీచ్ రోడ్డు అస్తవ్యస్తం : టిడిపి రాష్ట్ర కార్యదర్శి

**భీమునిపట్నం, అక్టోబర్ 14, ప్రభాతవార్త**

వర్షం పడిందంటే చాలు బీచ్ రోడ్డు అస్తవ్యస్తంగా తయారవడంతో వాహనదారులు నానా తంటాలు పడుతున్నారని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి, కురుపాం నియోజకవర్గం పరిశీలకులు గంటా నూకరాజు అన్నారు. బీచ్ రోడ్డులో ఎక్కడ చూసినా అనధికారిక లేఔట్లే కనిపిస్తున్నాయని, అధికారులు బిల్డర్లతో కుమ్మక్కవడంతో ఇలాంటి పరిస్థితులు దాపురించాయని గంటా నూకరాజు, 4వ వార్డు కార్పొరేటర్ దౌలపల్లి ఏడుకొండలు అన్నారు. బీచ్ రోడ్డులో మట్టి చేరిందని తెలుసుకొని వెంటనే వెళ్లి ఇద్దరు నాయకులు ఆధ్వర్యంలో క్లియర్ చేశారు. గతంలో ఎంత పెద్ద వర్షం పడినా సముద్రంలో కలిసేదని, దీని కారణంగా ఎటువంటి ఇబ్బందులు ఉండేవి కావని అన్నారు. కానీ నేడు బీచ్ రోడ్డులో ఆ పరిస్థితి లేదని గంటా నూకరాజు వాపోయారు. లే ఔట్లు వేసినా వర్షం నీరు వెళ్ళడానికి అనుకూలంగా లేకుండా ఉండేటప్పుడు అధికారులు ఎలా అనుమతులు ఇస్తారని ప్రశ్నించారు. నేడు ఇంత చిన్న వర్షానికే బీచ్ రోడ్డు అంతామట్టితో నిండిపోయి ఉందని, రానురాను రోజుల్లో ఇంకా పెద్ద వర్షాలు, తుపానులు వచ్చేటప్పుడు ఎటువంటి పరిస్థితి బీచ్ రోడ్డులో ఉంటుందో అర్థం చేసుకోవాలని అన్నారు. లే ఔట్లు మీదుగా మట్టి రావడం నేటి ఈ పరిస్థితికి కారణమని అన్నారు. దయచేసి అధికారులు ఈ విషయమై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని గంటా నూకరాజు కోరారు. ఎవరైనా లే ఔట్లు వేసేటప్పుడు పై నుండి వచ్చే వర్షం నీరు వెళ్ళడానికి మార్గం ఉందో లేదో స్టడీ చేయాలని, అలా ఉన్నప్పుడే వాటికి అనుమతులు ఇవ్వాలని అన్నారు. గెడ్డలను పూడ్చి అనధికారికంగా లేవుట్లు వేసేవారిపై కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు. అంతేకాని కమీషన్ల కోసం కక్కుర్తి పడి ప్రజా జీవనానికి ఇబ్బందులు కలిగే విధంగా చేయొద్దని గంటా నూకరాజు అధికారులకు విజ్ఞప్తి చేశారు. రోడ్డుమీదకు వచ్చిన మట్టిని తొలగించడంలో తెలుగుదేశం పార్టీ నాయకులు డింగి సత్యనారాయణ, గంటా చిన్న, వాసువల్లి వంశీ తదితరులు ఉన్నారు.

# ధనియాల వీధిలో కుంకుమ పూజలు

**ఆనందపురం 14 అక్టోబర్ ప్రభాతవార్త**



ఆనందపురం గ్రామం ధనియాల వీధిలో జై దుర్గ భవాని యువజన సేవా సంఘం ఆధ్వర్యంలో దేవి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ప్రతి ఏడాది దసరా రోజున దుర్గ భవాని మండపం ఏర్పాటు చేసి ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తారు. దసరా రోజు ఏర్పాటు చేసిన దేవి విగ్రహాన్ని 11 రోజుల తర్వాత ఆదివారం నిమజ్జన కార్యక్రమం ఘనంగా నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. దేవి ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం భారీ కుంకుమ పూజ నిర్వహించారు. స్థానిక సర్పంచ్ చందక లక్ష్మి ఆధ్వర్యంలో సుమారు 200 మంది మహిళలు కుంకుమ పూజలో పాల్గొన్నారు. వేద పండితుల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు మహిళల చేత చేయించారు. అనంతరం భారీ అన్నదాన కార్యక్రమం నిర్వహించి సుమారు 2000 మందికి అన్నదానం చేపట్టారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ చందక లక్ష్మి జై దుర్గ భవాని యువజన సేవా సంఘం సభ్యులు స్థానిక నాయకులు, యువకులు, మహిళలు పాల్గొన్నారు.

# పాలకొండ సబ్‌కలెక్టర్‌గా బాధ్యతలు తీసుకున్న నూర్ కౌమర్

పాలకొండ, అక్టోబర్ 14 ప్రభాతవార్త



పాలకొండ రెవెన్యూ డివిజనల్ కేంద్రానికి సబ్ కలెక్టర్‌గా నూర్ కౌమర్ శుక్రవారం బాధ్యతలు తీసుకున్నారు. ఇంతవరకు ఇక్కడ రెవెన్యూ డివిజనల్ అధికారిగా వున్న కె.హేమలతను పార్వతీపురం జిల్లా కేంద్రానికి బదిలీ కావడం విదితమే. మొట్టమొదటిగా విధుల్లో జాయిన్ అవుతూ పాలకొండ పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలను సందర్శించారు. పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు హాజరు పట్టికి, ఉపాధ్యాయుల వివరాలు, బోధనపై ఆరా తీశారు. గతంలో ఇక్కడ పనిచేస్తున్న ఆర్‌డిఒ కే.హేమలత పాలకొండ ప్రభుత్వ ఉన్నత పాఠశాల(బాలురు), మార్కెట్ రోడ్డులో ఉన్న ప్రభుత్వ ఉన్నత పాఠశాల(బాలికల)ను దత్తత తీసుకున్న విషయం తెలుసుకున్న సబ్ కలెక్టర్ పాఠశాలను పరిశీలించేందుకు వచ్చినట్టు ఉపాధ్యాయవర్గాలు తెలిపాయి. ఉన్నత విద్యను అందించి విద్యార్థులకు క్రమశిక్షణతో కూడిన విద్యను బోధించాలని ఆదేశించారు. ఆయన వెంట ఎంఇఒ ఎం.సూర్యనారాయణ, ఉపాధ్యాయులు ఉన్నారు. అంతకుముందు పాలకొండ సబ్‌కలెక్టర్‌గా చార్జి తీసుకున్న నూర్ కౌమర్ తనను కలిసిన విలేకర్లతో కాసేపు మాట్లాడారు. రెవెన్యూ డివిజన్‌లో ఉన్న సమస్యలను అవగతం చేసుకొని సమస్యల పరిష్కారానికి కృషిచేస్తానని తెలిపారు. ఈ సందర్భంగా ఆర్‌డిఒ కార్యాలయ ఎఒ సావిత్రి, అక్కడి సిబ్బంది ఘనంగా స్వాగతం పలికారు. అలాగే పాలకొండ తహశిల్దార్ పి.సోమేశ్వరరావు, ఎంపిడిఒ డొంక త్రినాధులు, ఇతర అధికారులు సబ్‌కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా పుష్పగుచ్ఛం ఇచ్చి కలుసుకున్నారు.

# అన్నిశాఖల అధికారులు విధిగా హాజరుకావాలి

పాలకొండ, అక్టోబర్ 14 ప్రభాతవార్త



మండల అభివృద్ధి కార్యాలయంలో జరుగుతున్న మండల సర్వసభ్య సమావేశానికి అన్ని శాఖల అధికారులు హాజరయ్యేలా చర్యలు తీసుకోవాలని అప్పుడే మండలంలో ఏ శాఖలో ఏమి జరుగుతుందో తెలియడంతో పాటు సమస్యలు పరిష్కరించవచ్చని శాసనమండలి సభ్యులు పాలవలస విక్రాంత్ పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక ఎంపిడిఒ కార్యాలయ సమావేశ మందిరంలో ఎంపిపి బొమ్మాలి భాను అధ్యక్షతన మండలసర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిధిగా పాల్గొన్న విక్రాంత్ పలు శాఖలపై జరుగుతున్న చర్చలో పాల్గొన్నారు. ముందుగా సివిల్‌సప్లై విభాగంలో జరిగిన చర్చలో రేషను కార్డులో కొత్త నమోదు, మరణించిన వారిని తొలగించేలా ఆప్షన్ లేదని సభ్యులు సభ దృష్టికి తెచ్చారు. అలాగే ఆధార్ నెంబర్లు రేషన్‌కార్డులో వేరొకరివి నమోదవుతూ ప్రభుత్వ పథకాలు వచ్చేందుకు ఆటంకం కలుగుతుందన్నారు. అంపిలి గ్రామ సర్పంచ్ లోలుగు విశ్వేశ్వరరావు అంపిలి గ్రామంలో పట్టుబడిన బియ్యం కేసు ఫైలు ఏమైందని ప్రశ్నించగా సిఎస్‌డిటి మల్లేశ్వరరావు తనకు ఇంకా బాధ్యతలు అప్పగించలేదని, పాత సిఎస్‌డిటి లక్ష్మీన్నారాయణకు ఎన్నిమార్లు చార్జి అప్పగించమని కోరినట్టు సభలో తెలిపారు. దీంతో ఎంఎల్‌సి కలుగజేసుకొని మూడు నెలలు కావస్తున్నా వెళ్లిపోయిన సిఎస్‌డిటి చార్జి అప్పగించకుంటే మీరు విధులు ఎలా నిర్వర్తిస్తారని ప్రశ్నించారు. దీనిపై జెసికు ఫిర్యాదు చేస్తామని తేల్చి చెప్పారు. అలాగే మండల సమావేశానికి తహశిల్దార్ ఇంతవరకు రావడం లేదని అర్దలి సర్పంచ్ నెల్లి శివప్రసాద్ ఎంఎల్‌సి దృష్టికి తెచ్చారు. దీంతో ఎంఎల్‌సి విక్రాంత్ ఇటువంటి సమావేశాలకు అన్ని శాఖల అధికారులు వచ్చేలా చర్యలు తీసుకోవాలని, నోటీసులు పంపాలని ఎంపిడిఒను ఆదేశించారు. వ్యవసాయశాఖకు సంబంధించి పంటనమోదు ప్రక్రియ పూర్తి చేశామని, ఇంకా రైతుల ఇకెవైసి కొద్దిగా పెండింగ్‌లో వున్నట్టు ఎఒ వాహిని తెలిపారు. రోడ్డు భవనాలకు సంబంధించి రాజాం-పాలకొండ రహదారి నిర్మాణానికి నిధుల మంజూరుకు కృషిచేస్తున్నామని, మరో పది రోజుల్లో నిర్మాణాలకు సిద్దమవుతుందన్నారు. స్థానిక వీరఘట్టం జంక్షన్ నుండి అన్నవరం వరకు రహదారి లోతులో వుండడం కారణంగా ప్రతిసారి సమస్య జఠిలమవుతుందని, అక్కడ సిసి రోడ్డు నిర్మాణం, ఇరువైపులా డ్రైనేజీ నిర్మిస్తే శాశ్వత పరిష్కార అయ్యేందుకు వీలుందని జెఇ జగన్మోహనరాజు సభలో తెలిపారు. అలాగే పలు శాఖలపై సాదాసీదిగా చర్చ జరిగింది. ఈ సమావేశంలో వైస్ ఎంపిపిలు కనపాక సూర్యప్రకాష్, ఎ.అనీల్, ఎంపిడిఒ డొంక త్రినాధులు, డిటి బి.బుచ్చిబాబు, ఎంఇఒ సూర్యనారాయణ, అంపిలి, వాటపాగు, బెజ్జి, పొట్లి సర్పంచ్‌లు లోలుగు విశ్వేశ్వరారావు, వావిలపల్లిరాజారావు, శివ్వాల శ్రీనివాసరావు, కె.క్రిష్ణ, పలువురు సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, పలు శాఖల అధికారులు, ఎంపిడిఒ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# ఆర్‌టిసి కాంప్లెక్స్‌కు వెళ్లేందుకు రహదారి కల్పించండి

పాలకొండ, అక్టోబర్ 14 ప్రభాతవార్త



పాలకొండ ఆంజనేయ, నీలమ్మకాలనీల నుండి ఆర్‌టిసి కాంప్లెక్స్‌కు వెళ్లేందుకు రహదారి మార్గం కల్పించాలని స్థానిక ఎంఎల్‌సి పాలవలస విక్రాంత్‌ను కాలనీ వాసులు వినతించారు. శుక్రవారం ఆంజనేయకాలనీలో పలు అభివృద్ధి పనులను ఆయన చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా కాలనీ వాసులు ఆర్‌టిసి కాంప్లెక్స్‌కు వెల్లాలంటే చుట్టుతిరిగి వెల్లాల్సి వస్తుందని, రహదారి కల్పిస్తే ఎంతోమంది ప్రయోజనం చేకూరుతుందన్నారు. ఈ రహదారి మార్గం కోసం పంచాయతీ స్థలం కూడా వుందని గతంలో పంచాయతీ తీర్మానంలో కూడా పెట్టామని వార్డు కౌన్సిలర్ కొరికాన గంగునాయుడు ఎంఎల్‌సి దృష్టికి తెచ్చారు. అయితే ఆర్‌టిసి అధికారులతో చర్చించి నిర్ణయం తీసుకుంటే పంచాయతీ నిధుల ద్వారా రహదారి మార్గానికి వీలువుతుందని కాలనీవాసులు ఎంఎల్‌సికు తెలిపారు. దీంతో ఎంఎల్‌సి స్పందించి వెంటనే సమస్య పరిష్కారమయ్యేలా చర్యలు తీసుకుంటామన్నారు. అలాగే ఆంజనేయ గుడి వద్ద డ్రైనేజీ నిర్మాణం, అలాగే రెండోవీధిలో సిసిరోడ్డు, బరియల్ గ్రైడ్ క్లియరెన్స్ కోసం నిధులు మంజూరు కావడంతో ఎంఎల్‌సి లాంఛనంగా ప్రారంభించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ యందవ రాధాకుమారి, వైస్ చైర్మన్ రౌతు హనుమంతరావు, సీనియర్ నాయకులు పాలవలస ధవళేశ్వరరావు, కౌన్సిలర్లు దుప్పాడపాపినాయుడు, కిల్లారి మోహనరావు, ఆకుల కుమార్, నీలాపు శ్రీనివాసరావు, స్థానికులు పల్లి లక్ష్మున్నాయుడు, గోవిందరావు మాస్టారు, సత్యంమాస్టారులతో పాటు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# త్వరలో పంట నష్టపరిహారం

ఇచ్ఛాపురం, అక్టోబర్ 14 ప్రభాతవార్త



ఇటీవల కురిసిన వర్షాలకు ముంపునకుగురైన వరి పంటకు నష్టపరిహారం త్వరలో అందజేసే విధంగా పంపిన వెంటనే మంజూరవుతుందని వ్యవసాయాధికారి బి.నర్సింహమూర్తి చెప్పారు. వర్షాల ఉధృతిలో దెబ్బ తిన్న పంట పొలాలను పరిశీలించారు. రైతు వారి సలహాలు ప్రభుత్వం నుంచి ఆదేశాలు వచ్చిన వెంటనే సేకరిస్తామని చెప్పారు. అనంతరం మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో వ్యవసాయ సలహా మండలి సమావేశం జరిగింది. కేసుపురం గ్రోయిన్‌కు ప్రభుత్వం నిధులు మంజూరు చేయడం పట్ల ధన్యవాదాలు తెలిపారు. పంట నష్ట పరిహారం అందజేయాలని రైతుభరోసాకేంద్రాల ద్వారా ఎరువులు అందజేయాలని, కనీస మద్దతుధరకు ధాన్యం కొనుగోలు చేయాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ కె.రామారావు, ఇరిగేషన్ ఎఇ మధుసూధన పాణిగ్రాహి, దక్కత సూర్యారెడ్డి, కారంగి మోహనరావు, ఉప్పాడ రాజారెడ్డి, రంగాల కృష్ణారెడ్డి, ఆశి కృష్ణారెడ్డి, దుక్క ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

# కొఠారిలో అంగన్వాడీ భవన నిర్మాణానికి భూమిపూజ

ఇచ్ఛాపురం, అక్టోబర్ 14 ప్రభాతవార్త



నాడునేడు పథకం ద్వారా కొఠారి పంచాయతీలో మంజూరైన అంగన్వాడీ భవన నిర్మాణానికి జెడ్పీటిసి ఉప్పాడ నారాయణమ్మ భూమిపూజ చేశారు. 13లక్షల రూపాయల నిధులతో నిర్మాణ పనులు చేపట్టనున్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ దుక్క ధనలక్ష్మి, ఉప్పాడ రాజారెడ్డి, ఆశి కృష్ణారెడ్డి, రంగాల కృష్ణారెడ్డి, దుక్క ఆనంద్, కారంగి మోహనరావు, తదితరులు పాల్గొన్నారు.

# 14, 15 వార్డుల సచివాలయం పాత ఈసేవా కేంద్రానికి మార్పు

ఇచ్ఛాపురం, అక్టోబర్ 14 ప్రభాతవార్త



మున్సిపాలిటీలో 14 మరియు 15 వార్డులకు సంబంధించిన సచివాలయాన్ని పంజావీధిలో గల పాత ఈసేవా కేంద్రానికి మార్చినట్లు మున్సిపల్ చైర్పర్సన్ పిలక రాజ్యలక్ష్మి చెప్పారు. ఈ మేరకు సచివాలయ భవనాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో కమిషనర్ ఎన్.రమేష్, కౌన్సిలర్ నీలాపు లక్ష్మి, నీలాపు ఢిల్లీ, పిలక వెంకట భాస్కర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

**వైఎస్సార్ బీమా పరిహారం పంపిణీ:** మున్సిపాలిటీ పరిధి 13వ వార్డు బెల్లుపడకు చెందిన తెలకల చంద్రశేఖర్ సాహు అనారోగ్యంతో మృతి చెందారు. భార్య తెలకల అన్నపూర్ణకు వైఎస్సార్ బీమా పరిహారం కింద 10వేల రూపాయల నగదు పరిహారం అందజేశారు. 12వ వార్డుకు చెందిన దల్లి దివాకర్ అనారోగ్యంతో మృతి చెందారు. భార్య దల్లి మహాలక్ష్మికి 10వేల రూపాయల నగదు పరిహారాన్ని మున్సిపల్ చైర్పర్సన్ పిలక రాజ్యలక్ష్మి అందజేశారు. ఈ కార్యక్రమంలో బుడ్డెపు త్రినాథ్, వెల్ఫేర్ సెక్రటరీ బాలకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# అటెండెన్స్ యాప్‌లో విద్యార్థుల హాజరు నమోదు

ఇచ్ఛాపురం, అక్టోబర్ 14 ప్రభాతవార్త



ప్రభుత్వ ఆదేశాల ప్రకారం అటెండెన్స్ యాప్‌లో విద్యార్థుల హాజరు నమోదు చేయాలని ఎంఇఓ కె.అప్పారావు ఆదేశించారు. బెల్లుపడ కాలనీ ప్రాథమిక పాఠశాల, లొద్దపుట్టి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలను పరిశీలించారు. స్మార్ట్ ఫోన్ కలిగిన విద్యార్థుల మొబైల్ నెంబర్లు 4 నుంచి 10 తరగతుల వరకు సేకరించి రోజువారి తరగతి హోమ్‌వర్క్‌ను అప్‌లోడ్ చేయాలని చెప్పారు. 20వ తేదీ వరకు అప్‌లోడ్ చేసిన వారికి ఉచితంగా బైజూస్ కంటెంట్ ట్యాబ్‌లు అందజేస్తున్నట్లు చెప్పారు. నాడునేడు పనులను పరిశీలించారు. శనివారం చేతుల పరిశుభ్రత దినోత్సవాన్ని పాటించాలని కోరారు.

# తునివాడలో పులి కలకలం

రేగిడి, అక్టోబర్ 14 ప్రభాతవార్త



మండలం తునివాడ గ్రామంలో పులి కలకలం రేపింది. వివరాల్లోకి వెళితే తునివాడ గ్రామ సర్పంచ్ ధనుం జయరావు, రైతులు తమ పొలాల్లోకి పనులకు వెళ్తే పులి అడుగులు కనిపించాయి. మరికొంత దూరం వెళ్లి చూసేసరికి పులి తిన్న ఆవు కళేబరాలు చూసేసరికి పరుగులు తీశారు. ఈ విషయాన్ని గ్రామ సర్పంచ్ ధనుంజయరావు స్థానిక తహశీల్దార్ టి.కళ్యాణ్ చక్రవర్తికి సమాచారం అందించారు. గ్రామంలో ఏ ఒక్కరు పొలాల్లోకి వెళ్లవద్దని, జాగ్రత్తగా ఉండాలని దండోరా వేయించారు. పులి సంచారం విషయాన్ని అటవీ శాఖ అధికారుల దృష్టికి తీసుకు వెళ్లినట్లు రెవెన్యూ అధికారులు పేర్కొన్నారు. గత కొన్ని నెలలుగా అటవీశాఖ అధికారులకు చిక్కకుండా ముప్పుతిప్పలు పెడుతున్న పులి తునివాడలో సంచరిస్తుందన్న సమాచారం రావడంతో అటవీశాఖ అధికారులు సంఘటనా స్థలానికి చేరుకున్నారు. పులి పాదముద్రలు సేకరించి పులి సంచరిస్తున్నట్లు అగ్నిశాఖ అధికారులు నిర్ధారణ చేశారు. ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండాలని పొలాల్లోకి వెళ్లకూడదని అటవీశాఖ అధికారులు ప్రజలకు హెచ్చరిక జారీ చేశారు.

# జగన్న పాలనలో అన్ని వర్గాలకు సమన్యాయం

కవిటి, అక్టోబరు14ప్రభాతవార్త:



ముఖ్యమంత్రి జగనన్న పాలనలో అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరుగుతుందని జెడ్‌పి చైర్మన్ విజయసాయిరాజులు అన్నారు. ఈమేరకు శుక్రవారంనాడు మండలం బల్లిపుట్టుగ గ్రామములో జగనన్న చేయూతలో బాగంగా బెంతు ఒరియాలకుకూడా న్యాయం జరగడంతో వారంతా ముఖ్యమంత్రి జగనన్న చిత్రపటానికి జెడ్‌పి చైర్మన్ విజయసాయిరాజుల సమక్షంలో పాలాభిషేకం చేసారు. ఈ సందర్భముగా విజయసాయిరాజులు మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి బెంతు ఒరియా విషయంలో సానుకూలంగా ఉన్నారని వీలైనంత త్వరలో మీ సమస్యకు పరిష్కారం లభిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమములో పిఎసిఎస్ అధ్యక్షులు దేవరాజు సాహు, కంచిలి ఎంపిపి పైల దేవదాస్‌రెడ్డి, మండలపార్టీ అధ్యక్షులు వజ్జ మృత్యుంజయరావు, స్వచ్ఛభారత్ డైరెక్టరు క్రిష్ణరౌళో, ఎంపిటిసి ప్రతినిధి సంతోష్‌సాహు, సర్పంచ్ జగబందు, ఎంపిటిసి బృందావన్‌సాహు, మరియు పలువురు బెంతు ఒరియా గ్రామపెద్దలు, అలానే మహిళాసంఘాల సభ్యులు పాల్గొన్నారు.

# కార్యదర్శుల సంఘం అధ్యక్షునిగా మన్మధరావు

కవిటి, అక్టోబరు14ప్రభాతవార్త:



పంచాయితీ కార్యదర్శుల సంఘం నూతన అధ్యక్షునిగా నెమలపురి మన్మధరావు ఏకగ్రీవంగా ఎంపికయ్యారు. ఈమేరకు శుక్రవారంనాడు మండలపరిషత్ కార్యాలయంలో విస్తరణాధికారి శివాజీ పాణిగ్రహి సమక్షంలో ఎన్నికలు నిర్వహించబడ్డాయి. ఈ ఎన్నికల్లో గౌరవ అధ్యక్షులుగా వీరబద్రస్వామి, అలానే అధ్యక్ష, ఉపాధ్యక్షులుగా మన్మధరావు, నిమ్మాన గుణవతి, ప్రధానకార్యదర్శిగా అబ్దుల్‌ఖాన్, సహాయ కార్యదర్శిగా మామిడి హరిక్రిష్ణ, కోశాధికారిగా రత్నాల చంద్రశేఖర్‌లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

# విశాఖ గర్జనకు తరలి రావాలి

నరసన్నపేట, అక్టోబర్ 14 ప్రభాతవార్త



విశాఖ పరిపాలన రాజధానిగా చేయాలని కోరుతూ ఉత్తరాంధ్ర ప్రజలు శనివారం చేపట్టనున్న విశాఖ గర్జనకు జిల్లాలోని పార్టీ ముఖ్యశ్రేణులు పెద్దఎత్తున హాజరు కావాలని వైసిపి జిల్లా అధ్యక్షులు మాజీ ఉప ముఖ్యమంత్రి ధర్మాన కృష్ణదాస్ పిలుపునిచ్చారు. ప్రతిపక్షాల గుండెల్లో దడ పుట్టించేలా నిర్వహిస్తున్న గర్జనకు ఆయా ఎమ్మెల్యేలు, నియోజకవర్గ ఇన్‌చార్జ్‌ల భాగస్వామ్యంతో పార్టీ కార్యాలయం బేరర్లు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, జెడ్పీటిసిలు మొదలుకుని అన్ని స్థాయిల నాయకులు హాజరు కావాలని కోరారు. ఉత్తరాంధ్ర ప్రాంతానికి మంచి చేయాలన్న సదుద్దేశ్యంతో ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి తీసుకున్న నిర్ణయానికి అడుగడుగునా అడ్డు తగులుతున్న వారిని గట్టిగా ప్రశ్నించే సమయం ఇదేనని అన్నారు. మన ప్రాంత ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా వికేంద్రీకరణకు మద్ధతుగా నిర్వహిస్తున్న విశాఖ గర్జనతో ఉత్తరాంధ్ర వాణిని దేశం మొత్తం వినిపించాలని కృష్ణదాస్ శుక్రవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు.

# గడప గడపతో సంక్షేమ దర్శిని-స్పీకర్ తమ్మినేని సీతారాం

ఆమదాలవలస, అక్టోబర్14 ప్రభాతవార్త



నవరత్నాల సంక్షేమ పథకాల అమలులో పారదర్శక విధానాల దర్శినికే ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం శ్రీకారం చుట్టారని స్పీకర్ తమ్మినేని సీతారాం అన్నారు. ఈ మేరకు శుక్రవారం స్థానిక 18వ వార్డు కొత్త కంద్రపేట, 16వ వార్డు భాగాలలో జరిగిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్పీకర్ మాట్లాడుతూ దేశ చరిత్రలో ఎన్నడూ ఎక్కడా లేని విధంగా ప్రత్యక్ష నగదు బదిలీ పథకాలతో సంక్షేమంలో నూతన ఒరవడి చేపట్టి రాష్ట్రాన్ని అభివృద్ధిపథంలో నడిపిస్తున్న ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి దార్శనికత ప్రజలు గమనించాలని కోరారు. అర్హతే ప్రామాణికంగా కుల, మత, రాజకీయ వర్గ విభేదాలకు, అవినీతికి, సిఫార్సులకు తావు లేకుండా గ్రామ, వార్డు సచివాలయాలు, వార్డు వాలంటీర్ల వ్యవస్థలతో పారదర్శక పాలనలో దేశానికే తలమానికంగా రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్న ముఖ్యమంత్రిని బలపరిస్తే భవిష్యత్ తరాలకు మరింత అండగా నిలుస్తారని తెలుసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో కమిషనర్ ఎం.రవిసుధాకర్, ఎఇ కె.అప్పలనాయుడు, బి.సృజన, నాయకులు బి.రమేష్‌కుమార్, పి.శ్రీనివాసరావు, ఎ.ఉమామహేశ్వరరావు, ఎం.రమేష్, ఎం.ప్రభాకర్, జె.కె.వెంకటేశ్వరరావు, కె.శ్యాంప్రసాదరావు, ఎస్.మల్లిఖార్జునరావు, డి.శ్యామలరావు, డి.చిరంజీవి, ఎస్.చిరంజీవి, బి.చంటి, జి.లోకేశ్వరరావు, పి.చిన్నారావు, కె.రామకృష్ణ తదితర హౌసింగ్, ఎలక్ట్రికల్, రెవెన్యూ, వ్యవసాయ, మున్సిపల్ మెప్మా వార్డు సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు, ఆర్‌పిలు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే కళావతిని పరామర్శించిన రెడ్డిశాంతి

వీరఘట్టం, అక్టోబర్ 14 ప్రభాతవార్త



స్థానిక ఎమ్మెల్యే విశ్వాసరాయి కళావతి తల్లి శాంతమ్మ మృతి చెందడంతో విషయం తెలుసుకున్న పాతపట్నం ఎమ్మెల్యే రెడ్డి శాంతి శుక్రవారం వండువ గ్రామానికి చేరుకుని కళావతిని పరామర్శించారు. మృతికి గల కారణాలు అడిగి తెలుసుకుని తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. అనంతరం శాంతమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈమెతో పాటు స్థానిక సర్పంచ్ ఎం.కళ్యాణి తదితరులు పాల్గొన్నారు.




# ఘనంగా కలాం జయంతి

వీరఘట్టం, అక్టోబర్ 14 ప్రభాతవార్త

మండలంలో శుక్రవారం అబ్దుల్ కలాం జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తలవరం, నీలానగరం, తెట్టంగి, బిటివాడ, వండువ, కత్తుల కవిటి, కంబరవలస, కిమ్మి పాఠశాలలతో పాటు వీరఘట్టం మండల జిల్లా పరిషత్ బాలుర, బాలికల పాఠశాలల్లో ప్రధానోపాధ్యాయులు అబ్దుల్ కలాం చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల ఆవరణలో విద్యార్థులు కలాం సలాం అక్షర రూపంలో ఏర్పడడంతో పలువురిని ఆసక్తి పర్చింది.

# పురుగుల మందు సేవించి భర్త మృతి... తీవ్ర గాయాలైన భార్య

వీరఘట్టం, అక్టోబర్ 14 ప్రభాతవార్త





కలహాల కారణంగా భర్త మృతితో పాటు భార్య తీవ్ర గాయాలపాలై ఆసుపత్రిలో చికిత్స పొందుతుంది. పోలీసులు చెప్పిన వివరాలు ఇలా ఉన్నాయి. మండల కేంద్రంలోని గాసీవీధికి చెందిన చింతాడ రమేష్, సుమలత నివాసముంటున్నారు. వీరి మధ్య ఎప్పటికప్పుడు తగాదా ఏర్పడడంతో గురువారం రాత్రి చింతాడ రమేష్ పురుగుల మందు సేవించి భార్య సుమలతను గాయపర్చడంతో సమీపంలో ఉన్న గృహస్తులు 108కు సమాచారం అందజేశారు. 108 సంఘటనా స్థలానికి చేరుకుని క్షతగాత్రులను వీరఘట్టం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంకు తరలించారు. అప్పటికే రమేష్ (45) మృతి చెందాడు. తీవ్ర గాయాలైన సుమలతను పాలకొండ ప్రాంతీయ ఆసుపత్రికి తరలించారు. అక్కడ నుంచి శ్రీకాకుళం రిమ్స్‌కు తరలించారు. మెరుగైన వైద్యం కోసం విశాఖపట్నం కింగ్‌జార్జ్ హాస్పిటల్‌కి తరలించారు. మృతి చెందిన రమేష్ పోస్టుమార్టం చేసి మృతదేహాన్ని బంధువులకు అప్పగించినట్లు ఎస్సై ఎం.హరికృష్ణ తెలిపారు. మృతునికి కుమార్తె తేజశ్విని, కుమారుడు వెంకటేష్ ఉన్నారు. సుమలత బంధువులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

# రెండున్నర తులాల పుస్తెలతాడు చోరీ

మెళియాపుట్టి, అక్టోబర్ 14 ప్రభాతవార్త

మెళియాపుట్టి మండలంలోని పెద్దపద్మాపురం గ్రామంలో మహిళ మెడలో గుర్తు తెలియని వ్యక్తులు పుస్తెలతాడు చోరీ చేశారు. పెద్దపద్మాపురం గ్రామానికి చెందిన ఉర్లాల సరోజనమ్మ అనే మహిళ పొలం పనులు చేసుకుని వస్తుండగా కొంత మంది గుర్తు తెలియని వ్యక్తులు ద్విచక్ర వాహనంపై ఆమెను వెంబడించారు. దగ్గరగా వచ్చి ఆమె మెడలో ఉన్న పుస్తెలతాడును లాగే ప్రయత్నంలో ఆమె కింద పడిపోయింది. అయినప్పటికీ లాక్కుని వెళ్లిపోయారు. దీనిపై సరోజనమ్మ మెళియాపుట్టి ఎస్సై రాజేష్‌కు ఫిర్యాదు చేసింది. సుమారు రెండున్నర తులాల బంగారు పుస్తెలతాడు అపహరించుకుపోయిన దుండగులను పట్టుకోవాలని విన్నవించుకుంది. దీనిపై మెళియాపుట్టి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

శ్రీకాకుళం వార్త 25 Glorious years



# నాడు-నేడు ఫేజ్2 కింద పాఠశాల పనులకు శంకుస్థాపన

సోంపేట, అక్టోబర్ 14 ప్రభాతవార్త



సోంపేట మండలం ఎర్రముక్కాం గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాల నాడు నేడు ఫేజ్2 కింద అభివృద్ధి పనులకు జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ పిరియా విజయ శుక్రవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా చైర్‌పర్సన్ మాట్లాడుతూ ప్రభుత్వం నాడు నేడు కింద ప్రతి ఉన్నత పాఠశాలలు, ప్రాథమిక పాఠశాలలు అభివృద్ధి చేయడానికి సిద్ధంగా ఉందని తెలిపారు. విద్యార్థులు ఉన్న సౌకర్యాలతో అన్ని విధాలుగా అభివృద్ధి చెందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి డాక్టర్ నిమ్మన దాసు, జెడ్పీటిసి తడక యశోద, పలాసపురం సర్పంచ్ తడక జోగారావు, ఎంపిటిసి సరోజిని, సర్పంచ్ ఈశ్వరమ్మ, ఉన్నత విద్యా పాఠశాల చైర్మన్ పాపారావు తదితరులు పాల్గొన్నారు.

# సిబ్బంది సేవలు మరింత మెరుగు పడాలి

కోటబొమ్మాళి, అక్టోబర్ 14 ప్రభాతవార్త



సచివాలయ సిబ్బంది ప్రజలకు అందిస్తున్న సేవలు మరింత మెరుగుపడాలని జిల్లా జాయింట్ కలెక్టర్ ఎం.నవీన్ అన్నారు. శుక్రవారం మండలంలోని రేగులపాడు, కస్తూరిపాడు గ్రామాల సచివాలయాలను ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు. సిబ్బంది హాజరు పట్టిని సంక్షేమ పథకాలకు సంబంధించిన జాబితాలను ఆయన క్షుణ్ణంగా పరిశీలించారు. రేగులపాడులో నిర్మించిన నూతన సచివాలయంలో ఇకనుంచి సేవలు అందించాలని ఆయన సూచించారు. ముఖ్యంగా వ్యవసాయశాఖ సిబ్బంది ఈక్రాప్ నమోదు శతశాతం పూర్తి చేయాలని ఆదేశించారు. అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందుతున్నది లేనిది ఎంపిడిఓ కె.ఫణేంద్రకుమార్‌కు అడిగి తెలుసుకున్నారు. అంతకు ముందు తహశీల్దార్ జె.ఈశ్వరమ్మతో కలిసి వ్యవసాయ మార్కెట్ కమిటీని సందర్శించి ఖరీఫ్‌లో ధాన్యం కొనుగోలు గొదాంల నిల్వలు ఉన్న ఖాళీ గోనె సంచులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

# పాగోడులో గడప గడపకు మన ప్రభుత్వం

జలుమూరు, అక్టోబర్ 14 ప్రభాతవార్త



మండలంలోని పాగోడు సచివాలయ పరిధిలో కొత్తూరు, పాగోడులలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో మాజీ డిప్యూటీ సిఎం, నరసన్నపేట ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాసు శుక్రవారం పాల్గొన్నారు. ఈ కార్యక్రమం పాగోడు సర్పంచ్ దామ మన్మధరావు అధ్యక్షతన జరిపారు. ముందుగా కొత్తూరులో మట్టవానిపేట నుంచి రామయ్యవలస వరకు సిసి రోడ్డు అంచనా విలువ 18లక్షలతో నిర్మాణ పనులకు నరసన్నపేట శాసనసభ్యులు శంకుస్థాపన చేశారు. అదే గ్రామానికి 8లక్షలతో ఇంటింటికి కొళాయి (జలజీవన్ మిషన్) వేయుటకు ఆయన శంకుస్థాపన చేశారు. అనంతరం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ధర్మాన కృష్ణదాసు మాట్లాడుతూ కుల, మత ప్రాంతం సంబంధం లేకుండా సంక్షేమ పథకాలు అందిస్తున్న సిఎం జగనన్న ప్రభుత్వం దేశానికే ఆదర్శమన్నారు. గామాలలో అన్ని పౌర సేవలు ఒకే చోట అందేలా సచివాలయాలు ఏర్పాటు చేశామని తెలిపారు. అదే విధంగా పోలాకి జెడ్పీటిసి ధర్మాన కృష్ణచైతన్య అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందుతున్నాయా లేదా అని అడగగానే పాగోడులో మండల అప్పల నర్సమ్మ నాకు చేయూత పథకం డబ్బులు బ్యాంకు ఖాతాలో పడలేదని తెల్పగా వెంటనే వెల్ఫేర్ అసిస్టెంట్ చెక్కా శ్రీనును ధర్మాన కృష్ణచైతన్య అడగగా ఎటువంటి సమాచారం చెప్పకపోవడంతో అతనికి షోకాజ్ నోటీసు జారీ చేయాలని ఎంపిడిఓకు తెలిపారు. అర్హులైన వారికి సంక్షేమ పథకాలు అందకపోతే సచివాలయ సిబ్బందిని సంప్రదించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి వాన గోపి, జెడ్పీటిసి మెండ విజయశాంతి, వైస్ ఎంపిపి తంగి మురళీకృష్ణ, ప్రత్యేక సలహాదారు పైడి విఠలరావు, ఎంపిటిసి చందనబాబు, అల్లాడ, చల్లవానిపేట పిఎసిఎస్ అధ్యక్షులు ముసలినాయుడు, రాజప్పలనాయుడు, వైసిపి మండల కన్వీనర్ శ్యామలరావు, ఎంపిటిసి ప్రతినిధులు విజయభారతి కృష్ణారావు, సర్పంచ్‌లు నేతాజీ, శిమ్మ నాగేశ్వరరావు, బసివాడ శ్రీనివాసరావు, బి.ప్రసాదరావు, సర్పంచ్ ప్రతినిధులు దుంగ ప్రసాదరావు, కనుసు సీతారాం, బలగ అర్జున్, అంపోలు భాను తిరుపతిరావు, అధికారులు ఎంపిడిఓ రవికుమార్, ఎఓ కె.సురేష్, ఆర్‌డబ్ల్యు జెఇ చైతన్య, హౌసింగ్ జెఇ ప్రసాదరావు, వెటర్నరీ వైద్యాధికారి సంతోష్‌కుమార్, వైసిపి నాయకులు సూరపు వెంకటరమణ, మన్మధరావు, తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ లోక్‌అదాలత్‌ను విజయవంతం చేయాలి

కోటబొమ్మాళి, అక్టోబర్ 14 ప్రభాతవార్త



నవంబర్ 12న జరగబోయే జాతీయ లోక్‌అదాలత్‌ను విజయవంతం చేయాలని జూనియర్ సివిల్ జడ్జి నరసన్నపేట ఇన్‌చార్జ్ అధ్యక్షులు, మండల న్యాయసేవాసంఘం కోటబొమ్మాళి సి.హరిప్రియ కోరారు. శుక్రవారం స్థానిక కోర్టు ఆవరణలో కోటబొమ్మాళి, సంతబొమ్మాళి, జలుమూరు, నౌపడ పోలీస్ సబ్ ఇన్‌స్పెక్టర్‌లతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ అదాలత్‌లో ఎక్కువ సంఖ్యలో క్రిమినల్ కేసులను రాజీ చేసే విధంగా తక్షణమే చర్యలు చేపట్టాలని కోరారు. జాతీయ లోక్ అదాలత్‌లో ముందుగా ప్రీలోక్ అదాలత్ నిర్వహించాలన్నారు. అప్పుడు కక్షిదారులు, న్యాయవాదులు, పోలీసులు కూడా పాల్గొని చర్చలు ద్వారా ముందస్తుగా కేసులు రాజీ చేసుకోవచ్చునని ఆమె తెలిపారు. ఈ సమావేశంలో ఎపిపిడి హరిప్రియ, ఎస్సైలు షేక్ ఖాదర్‌భాషా, కె.మధుసూధనరావు, ఎస్‌కెఎండి ఆలీ, కోర్టు లైజోన్ కానిస్టేబుళ్లు పాల్గొన్నవారిలో ఉన్నారు.

# మండల సమాఖ్య మహజన సభ

సంతకవిటి, అక్టోబర్ 14 ప్రభాతవార్త




మండల కేంద్రంలో శుక్రవారం నాడు మహజన సభ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎపిఎం పొదుపు సంఘం సభ్యులు అందరూ సక్రమంగా కడుతున్నారా లేదా చూడమని చెప్పడం జరిగింది. అలాగే మహిళ సంఘ అధ్యక్షులు సుశీల మాట్లాడారు. ప్రతి సంఘ సభ్యులు చక్కగా పొదుపులు కట్టాలని చెప్పారు. అందరం కలిసి కట్టుగా పని చేస్తూ ముందుకు సాగాలని ప్రతిజ్ఞ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎపిఎం, అధ్యక్షులు అక్కరపోతు సుశీల, ఉపాధ్యక్షులు అంబల్ల సరస్వతి, కోశాధికారి దవల పద్మ, సెక్రటరీ రమణమ్మ తదితరులు పాల్గొన్నారు.

# అందుబాటులోకి వైటాలిటీ వెల్‌నెస్ ప్రోగ్రామ్

అరసవిల్లి, అక్టోబర్ 14 ప్రభాతవార్త

సుప్రసిద్ధ జీవితబీమా సంస్థలలో ఒకటైన టాటా ఎఐఎ లైఫ్ ఇన్సురెన్స్ (టాటా ఎఐఎ) తమ జీవిత బీమా పరిష్కారాలను మరింతగా విస్తృతం చేస్తూ వినూత్నమైన వెల్‌నెస్ ప్రోగ్రామ్ టాటా ఎఐఎ వైటాలిటీను విడుదల చేసింది. ఇది తమ రైడర్ ప్యాకేజీలు, వైటాలిటీ ప్రొటెక్ట్, వైటాలిటీ హెల్త్ ద్వారా లభ్యమవుతుంది. ఈ ఆవిష్కరణతో, టాటా ఏఐఏ భారతదేశంలో అంతర్జాతీయంగా ప్రసిద్ధి చెందిన వైటాలిటీ ప్లాట్‌ఫామ్‌ను అందుబాటులోకి తీసుకు వచ్చింది. ఇది 40 దేశాలలో లభ్యం కావడంతో పాటుగా గత 25 సంవత్సరాలలో 30 మిలియన్ల మంది వ్యక్తులకు ప్రయోజనం చేకూర్చింది. అలి సులభంగా వినియోగించ తగిన మొబైల్ యాప్ ద్వారా టాటా ఏఐఏ పాలసీ హోల్డర్లు అతి సులభంగా ఆరోగ్య పరీక్షలు చేయించుకోవచ్చు మరియు వెల్‌నెస్ యాక్టివిటీలను స్వీకరించవచ్చు. తద్వారా ఆరోగ్యవంతమైన జీవనశైలితో ప్రయోజనం పొందవచ్చునని ఆ సంస్థ ప్రతినిధి చెప్పారు.

# బంధన్ బ్యాంక్ ప్రచారకర్తగా సౌరవ్ గంగూలీ

బలగ, అక్టోబర్ 14 ప్రభాతవార్త

సమ్మిళిత బ్యాంకింగ్‌ను అత్యంత కీలకాంశంగా కలిగిన యూనివర్సల్ బ్యాంక్, బంధన్ బ్యాంకు తాము సౌరవ్ గంగూలీని తమ బ్రాండ్ అంబాసిడర్‌గా ఎన్నుకున్నట్లు నేడు వెల్లడించింది. ఈ సందర్భంగా బంధన్ బ్యాంక్ ఎండీ చంద్రశేఖర్ ఘోష్ మాట్లాడుతూ సౌరవ్ గంగూలీ బ్యాంక్ యొక్క బ్రాండ్ సందేశాన్ని మరింతగా వ్యాప్తి చేయడానికి తోడ్పడటంతో పాటుగా బ్యాంకు ఉత్పత్తులు, సేవలను ప్రచారం చేయనున్నారన్నారు. ఈ ఇరు బ్రాండ్లు ఒకే తరహా విలువలు పంచుకుంటున్నారని, 2000 సంవత్సరాంభంలో భారత క్రికెట్ టీంను సమూలంగా మార్చడంలో గంగూలీ నాయకత్వం వహించారని, అదే రీతిలో బంధన్ బ్యాంక్ భారతదేశంలో గ్రామీణ, పట్టణ ప్రాంతాలోలని బీద వర్గాలకు బ్యాంకింగ్ సేవలను చేరువ చేసి సమూలంగా మార్చిందన్నారు. బంధన్ బ్యాంక్ దేశ వ్యాప్తంగా కార్యకలాపాలు నిర్వహిస్తూ బ్యాంకింగ్ సేవలను అందరికీ చేరువ చేస్తుంది. దేశ వ్యాప్తంగా 36 రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల్లోని 34 రాష్ట్రాల్లో 5644 బ్యాంకింగ్ ఔట్‌లెట్ల ద్వారా తమ సేవలను అందిస్తుందని చెప్పారు.

### గాడ్‌ఫాదర్ విజయం మరిన్ని వైవిధ్యమైన పాత్రలు

# చేయాలనే ఉత్సాహాన్ని ఇచ్చింది: మెగాస్టార్ చిరంజీవి



మెగాస్టార్ చిరంజీవి నటించిన ఆల్ టైమ్ బిగ్గెస్ట్ యాక్షన్ ఎంటర్‌టైనర్ గాడ్ ఫాదర్. బాలీవుడ్ సూపర్ స్టార్ సల్మాన్ ఖాన్ ఈ చిత్రంతో టాలీవుడ్‌కి పరిచయమయ్యారు. స్టైలిష్ ఫిల్మ్ మేకర్ మోహన్ రాజా దర్శకత్వం వహించారు. మ్యూజికల్ సెన్సేషన్ తమన్ సంగీతం అందించారు. కొణిదెల సురేఖ సమర్పణలో కొణిదెల ప్రొడక్షన్స్, సూపర్ గుడ్ ఫిలింస్ బ్యానర్లపై బి చౌదరి, ఎన్వి ప్రసాద్ ఈ చిత్రాన్ని గ్రాండ్‌గా నిర్మించారు. అక్టోబరు 5న దసరా కానుకగా ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదలైన ఫాదర్ బ్లాక్ బస్టర్ విజయాన్ని అందుకొని సక్సెస్ ఫుల్‌గా రన్ అవుతున్న నేపథ్యంలో మెగాస్టార్ చిరంజీవి 'గాడ్ ఫాదర్' గ్రాండ్ సక్సెస్‌ని విలేకరుల సమావేశంలో పంచుకున్నారు.

**మీ జీవితంలో చాలా విజయాలని, బ్లాక్ బస్టర్స్‌ని చూశారు. గాడ్ ఫాదర్ విజయం ఎంత ప్రత్యేకమైనది?**

సినిమాని సమిష్టి కృషి అని నమ్ముతాను. ఒక విజయం వెనక సమిష్టి కృషి వుంటుంది. అందుకే ఒక విజయం కేవలం నాదీ అని అనుకోను. ఏప్రిల్‌లో వచ్చిన గత చిత్రం నిరాశపరిచింది. దానికి చేయాల్సిన ధర్మం చేశాను. దానిని చెప్పుకుంటే చిన్నదైపోతుంది. చాలా పెద్ద మొత్తం నాది కాదని వదిలేశాను. రామ్ చరణ్ కూడా వదిలేశాడు. నేను వదులుకున్నది బయ్యర్లని కాపాడుతుందనే సంతృప్తి నన్ను ఫ్లాఫ్‌కి కుంగిపోయేలా చేయలేదు. గాడ్ ఫాదర్ విజయం కూడా కేవలం నాదీ అని అనుకోను. గాడ్ ఫాదర్ విజయం సమిష్టి కృషి. లూసిఫర్‌ని చూసినప్పుడు అలాంటి పాత్రలు చేసి యాక్సెప్టెన్సీ తెచ్చుకోగలిగితే మరిన్ని వైవిధ్యమైన కథలు, పాత్రలు చేసే అవకాశం ఉంటుందనే ఆలోచన ఉండేది. చరణ్ బాబు ఒక రోజు లూసిఫర్ ప్రస్తావన తీసుకొచ్చారు. దర్శకుడు సుకుమార్ చిన్న చిన్న మార్పులు చేస్తే లూసిఫర్ నాకు పర్ఫెక్ట్‌గా సెట్ అవుతుందని చెప్పారట. చరణ్ బాబు ఇలా చెప్పిన తర్వాత మరోసారి లూసిఫర్ చేశాను. సుకుమార్ ఐడియా ఇచ్చారు కానీ తర్వాత అందుబాటులో ఉండలేదు. తర్వాత ఒకరిద్దరు దర్శకులతో చర్చలు జరిపాం. ఒక రోజు చరణ్ బాబు దర్శకుడు మోహన్ రాజా పేరు చెప్పారు. తని వరువన్‌ని అద్భుతంగా తీసిన దర్శకుడు మోహన్ రాజా. లూసిఫర్ రీమేక్ మోహన్ రాజా న్యాయం చేస్తాడనే సంపూర్ణ నమ్మకం కలిగింది.

**గాడ్ ఫాదర్ చూసి ఇండస్ట్రీ నుంచి మీ మిత్రులు ఎలా స్పందించారు?**

నాగార్జున, వెంకటేష్...ఇలా దాదాపు అందరూ కాల్ చేసి మాట్లాడారు.

**సాంగ్స్, డ్యాన్స్‌లు లేవు కదా అభిమానుల నుంచి ఎలాంటి స్పందన ఉంది?**

పవర్ ఫుల్ సబ్జెక్ట్ ఇది. ఇలాంటి సబ్జెక్ట్‌లు చేస్తే బాగుంటుందనే మాటే తప్ప సాంగ్స్, డ్యాన్స్‌లు లేవని ఎక్కడా నెగిటివ్ ఫీడ్ బ్యాక్ రాలేదు. లూసిఫర్‌తో పోల్చుకుంటే గాడ్ ఫాదర్‌లో చాలా

**మార్పులు చేశారు? ఇలా మార్పులు చేసినప్పుడు ఒరిజినల్ దెబ్బ తింటుందనే భయం కలగలేదా?**

ఎలాంటి మార్పులు చేస్తే ఫ్రెష్‌గా ఆసక్తికరంగా ఉంటుందనే ఆలోచనతో పనిచేశాం.

**సత్యదేవ్, పూరి జగన్నాథ్, సర్వదమన్ బెనర్జీ పాత్రలు మీ ఎంపికేనా?**

సర్వదమన్, బెనర్జీ ఇందులో సిఎం పాత్ర ఆయన అయితే బావుటుందని అనుకున్నాం.అయితే తను చాలా కాలంగా నటకు దూరంగా ఉన్నారు. మా కోరిక మేరకు నటించడానికి ఒప్పుకున్నారు.

**మార్పులు విషయానికి వస్తే ఠాగూర్‌లో పాటలు డ్యాన్సులు పెట్టారు. కానీ లూసిఫర్‌లో ఆ హంగులు లేకుండా తీశారు కదా?**

ప్రేక్షకుల అభిరుచి కాలానికి తగ్గట్టు మారుతోంది. బలమైన కథనం ఉంటే పాటలు, ఫైట్లు లేకపోయిన దానికి అద్భుతంగా ఎంజాయ్ చేస్తున్నారు.

**సైరా మీ డ్రీమ్ కదా..అలాంటి పాత్రలు ఇంకేమైనా చేయాలనీ ఉందా?**

మైత్రీ మూవీ మేకర్స్, బాబీ దర్శకత్వంలో రాబోతున్న 154లో నా నుంచి కోరుకునే పూర్తిస్థాయి కమర్షియల్ ఎలిమెంట్స్ ఉండే చిత్రంగా ఆకట్టుకుంటుంది.

**ఇండస్ట్రీలో మెగాస్టార్‌గా ఉన్నారు. వరుసగా సినిమాలుచేస్తున్నారు. ఇండస్ట్రీ పెద్దగా ఉన్నారు. సేవా కార్యక్రమాలు చేస్తున్నారు. ఇన్ని బాధ్యతలు ఎలా నిర్వహిస్తున్నారు?**

ప్రేక్షకులు, ఇండస్ట్రీ నన్ను ఎంతగానో ఆదరించింది. వారు ఇచ్చిన ప్రేమ, అభిమానంతోనే ఈ స్థాయిలో ఉన్నాను. వారి పట్ల ఎప్పుడూ కృతజ్ఞతతోనే ఉంటాను.

**యువ దర్శకులతో పనిచేయడం ఎలా ఉంది?**

ఇప్పుడున్న యువ దర్శకులకు అన్ లిమిటెడ్ సమాచారం ఉంది.

**కొత్త విషయాలని చాలా చక్కగా అపరిమితంగా నేర్చుకుంటున్నారు.**

**మీరు పవన్ కల్యాణ్ కలిసి నటించే అవకాశం ఉందా?**

మా తమ్ముడితో చేయాలనే సరదా నాకు ఉంటుంది. అన్నయ్యతో చేయాలని తనకీ ఉంటుంది. అన్నీ కుదిరిన రోజున కలిసి సినిమా చేయాలని నాకు చాలా ఉత్సాహంగా ఉంది.

**ఈ మధ్య దర్శకులు సెట్స్‌లో డైలాగులు రాస్తున్నారని అన్నారు కదా? ఇది చాలా వైరల్ అయ్యింది..దాని గురించి?**

ఈ మధ్య అనలేదండీ..నేను జనరల్‌గా ఆ మాట అన్నాను. కానీ దానిని వేరేలా ఆపాదించుకున్నారు.

**సల్మాన్ ఖాన్ గారు గాడ్ ఫాదర్ చేశారు కదా మీకూ వేరే పరిశ్రమ నుంచి అవకాశం వస్తే చేస్తారా?**

తప్పకుండా చేస్తాను. అందరూ చేయాలని కోరుతాను. ఎలాంటి భాషా, ప్రాంతీయ బేధాలు లేకుండా ఇండియన్ సినిమా అనే పేరు రావాలని నా కోరిక.

**చాలా విషయంలో తగ్గితే తప్పేంటనే విధానం ముందుకు వెళ్తారు కదా...కానీ అభిమానులకు మీరు తగ్గడం ఏమిటనే అభిప్రాయం ఉంటుంది..దీనిని ఎలా చూస్తారు?**

ఇక్కడ తగ్గడం అని కాదు..సంయమనం పాటించడం. నిజాలు నిలకడగా తెలుస్తుందనే మాటని నమ్మేవాడని నేను.

# 'క్రేజీ ఫెలో'లో మంచి మ్యాజిక్ ఉంది ఆడియన్స్‌కి కచ్చితంగా నచ్చుతుంది

## ఆది సాయికుమార్



మంచి స్క్రిప్టులు ఎంపిక చేసుకుంటూ, విభిన్నమైన సినిమాలు రూపొందించే నిర్మాత కె.కె. రాధామోహన్. యంగ్ అండ్ టాలెంటెడ్ హీరో ఆది సాయికుమార్ కథానాయకుడిగా శ్రీ సత్య సాయి ఆర్ట్స్‌లో ఫణి కృష్ణసిరికి

**క్రేజీ ఫెలో ఎలా ఉండబోతుంది?**

చాలా మంది ఎంటర్‌టైనర్. సినిమా పట్ల అందరం చాలా ఎక్సయిటింగ్‌గా ఉన్నాం. దర్శకుడు ఫణి చాలా మంది కథరాసుకున్నాడు. చాలా నీట్‌గా ప్రజంట్ చేశాడు. కామెడీ ఆర్గానిక్‌గా ఉంటుంది.

**మీ పాత్ర ఎలా ఉండబోతుంది?**

ఇందులో నా పాత్ర చాలా క్రేజీగా ఉంటుంది. తొందరపాటు క్యారెక్టర్. చెప్పింది పూర్తిగా వినకుండా కష్టాలు కొని తెచ్చుకునే క్యారెక్టర్.

**ఇందులో చాలా ఫ్రెష్ లుక్‌తో కనిపిస్తున్నారు కదా?**

దీనికి కారణం దర్శకుడే. ఒక చేంజ్ ఓవర్ కావాలని అడిగారు. ప్రేమ కావాలి సినిమాకి రామ్ అనే హెయిర్ స్టయిలీస్ట్ చేశారు.

**మీ పర్సనల్‌గా ఏ జోనర్ ఇష్టం?**

నాకు ఎంటర్‌టైనర్ ఇష్టం. ప్రేమ కావాలి, లవ్లీ సినిమాలు అలా విజయం సాధించినవే.

లవ్లీ, ప్రేమ కావాలి తర్వాత మీకు నచ్చిన సినిమాలు? ఆపరేషన్ గోల్డ్‌ఫిష్‌కి చాలా మంచి పేరు వచ్చింది. 'నెక్ట్స్ నువ్వే' సినిమాకు కూడా మంచి రెస్పాన్స్ వచ్చింది.

**మీ కెరీర్ విషయంలో నాన్నగారి జోక్యం ఎలా ఉంటుంది?**

కొన్ని కథలు నాన్న వింటారు. కొన్ని నేను విని తొందరపాటు నిర్ణయాలు తీసుకుంటాను (నవ్వుతూ) ముందు చక్కగా వినమని చెబుతారు.

**హీరోయిన్స్ గురించి?**

ఇద్దరు హీరోయిన్స్ అద్భుతంగా చేశారు. దిగంగన సూర్యవంశికి మంచి పేరు వస్తుంది.

**కామెడీ చేయడంలో సవాల్ ఉంటుందా?**

ఈ సినిమా కామోడీ విషయంలో దర్శకుడు చాలా పర్టిక్యులర్. టైమింగ్ విషయంలో చాలా కచ్చితంగా ఉంటారు.కామెడీ చాలా సహజంగా చేశాం.

**మ్యూజిక్ డైరెక్టర్ గురించి?**

ఆర్ఆర్ ధ్రువన్ మంచి మ్యూజిక్ ఇచ్చాడు. పాటలన్నీ బావుంటాయి.

**ప్రేక్షకులకు క్రేజీఫెలో ఎలాంటి ఇంపాక్ట్‌ని ఇస్తుంది?**

మంచి ఎంటర్‌టైనర్ చూశామని ఫీలింగ్ ఇస్తుంది.తప్పకుండా ప్రేక్షకులకునచ్చుతుందనే నమ్మకం ఉంది.

**క్రేజీఫెలో మీ కెరీర్‌కి ఎంత ముఖ్యం?**

చాలా రోజుల తర్వాత మంచి చేంజ్ ఓవర్ వచ్చింది. లుక్ బాగుంది. పాటలు, డైలాగులు, కాస్టింగ్, గుడ్‌వైబ్‌తో ప్రేక్షకుల ముందుకు వెళుతుంది. సినిమాకి మంచి విజయం వస్తుందనే ఆశిస్తున్నాను.

**కొత్తగా చేయబోతున్న సినిమాలు?**

టాప్ గేర్ అనే థ్రిల్లర్, మరో క్రైమ్ థ్రిల్లర్ చేస్తున్నా. ఇంకొన్ని కథలు చర్చల్లో ఉన్నాయి. అలాగే 'పులి మేక' అనే వెబ్ సిరిస్‌కూడా చేస్తున్నా.



# డిఫరెంట్ కంటెంట్‌తో వస్తున్న 'నీతో'

పృధ్వీ క్రియేషన్స్, మిలియన్ డ్రీమ్స్ క్రియేషన్స్ బ్యానర్లపై అభిరామ్ వర్మ, సాత్వికా రాజ్ హీరో హీరోయిన్లుగా బాలు శర్మ దర్శకత్వంలో ఎవిఆర్ స్వామి, కీర్తన, స్నేహల్ జంజాల సంయుక్తంగా కలిసి యూత్ ఆడియన్స్ మెచ్చే డిఫరెంట్ కంటెంట్‌తో నిర్మించిన చిత్రం 'నీతో'. ఈ చిత్రం ఈ నెల 14న ప్రేక్షకుల ముందుకు వస్తున్న సందర్భంగా.. గెస్ట్‌గా వచ్చిన నిర్మాత రాజ్ కందుకూరి మాట్లాడుతూ, బాలు శర్మ నేను చేసిన పెళ్లి చూపులు సినిమాకు వర్క్ చేశాడు. అప్పటి నుంచి పరిచయం. తను రాసుకునే కథలు బాగుంటాయి. తరుణ్ భాస్కర్ దగ్గర వర్క్ చేయడంతో ఆ ఫ్లవర్ తనలో ఉంటుందన్నారు.

గెస్ట్‌గా వచ్చిన హీరో శివ కందుకూరి మాట్లాడుతూ, నీతో మూవీ సింపుల్‌గా చాలా బాగా తీశారు. అభిరామ్ నాకు చాలా కాలంగా తెలుసు. తను మంచి యాక్టర్ అన్నారు.

గెస్ట్‌గా వచ్చిన నటుడు శివ మాట్లాడుతూ, ఈ చిత్ర నిర్మాతలు డిఫరెంట్ కాన్సెప్ట్ కథలు సినిమాలు తీస్తారు. టీజర్, ట్రైలర్ చాలా బాగున్నాయి అన్నారు.

చిత్ర నిర్మాత స్నేహాల్ మాట్లాడుతూ,ఇదొక ఫ్రెష్ లవ్ స్టోరీ. ఆనంద్ లాంటి మంచి లవ్ స్టోరీని దర్శకుడు చాలా బాగా తెరకెక్కించాడు అన్నారు.

మరో నిర్మాత ఎవిఆర్ స్వామి మాట్లాడుతూ, డిఫరెంట్ కంటెంట్‌తో వస్తున్న ఈ సినిమాకు నటీ నటులు, టెక్నిషియన్స్ అందరూ డెడికే టెడ్‌గా వర్క్‌తో సినిమా బాగా వచ్చిం దన్నారు.

చిత్ర దర్శకుడు బాటు శర్మ మాట్లాడుతూ, నేను చెప్పిన కథను నమ్మి సినిమా చేయడానికి ముందుకు వచ్చిన నిర్మాతలకు ధన్యవాదాలు. యూత్ ఆడియన్స్ మెచ్చే డిఫరెంట్ కంటెంట్‌తో వస్తున్న ఈ సినిమా నుంచి రిలీజ్ చేసిన ట్రైలర్ యూత్‌కి బాగా కనెక్ట్ అయ్యాయి అన్నారు.

చిత్ర హీరో అభిరామ్ వర్మ మాట్లాడుతూ ఇంతకుముందు నేను చేసిన సినిమాల ద్వారా లవ్ స్టోరీలకు పనికిరాడు అనడంతో మంచి లవ్ స్టోరీ తియ్యాలనే కసి పెరిగింది. దాంతో ఇప్పుడు వస్తున్న సినిమాలకు భిన్నంగా ఉండే మంచి లవ్ సబ్జెక్టును దర్శకుడు బాలుశర్మగారు చెప్పడంతో కచ్చితంగా ఈసినిమా చేయాలనుకున్నాను అన్నారు.

చిత్ర హీరోయిన్ సాత్వికా రాజ్ మాట్లాడుతూ, చాలా లవ్‌స్టోరీలు ఉన్నాయి, కానీ ఇప్పుడు ఒక ఫ్రెష్ అండ్ న్యూ లవ్ స్టోరీ రావాలంటే కష్టం, అయితే ఈ కథను విన్నప్పుడు నాకు చాలా బాగా నచ్చింది. అందుకే చాలా ఎంజాయ్ చేస్తూ సినిమా చేశాము అన్నారు.

పివిఆర్‌ఉదయ్ మాట్లాడుతూ, ఫ్యామిలీతో కలిసి చూసే విధంగా దర్శక, నిర్మాతలు నీతో సినిమాను చాలా బాగా తీశారు అన్నారు.

ఇంకా ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారందరూ ఈ నెల 14న ప్రేక్షకుల ముందుకు వస్తున్న ఈ సినిమా బిగ్ హిట్ అవ్వాలి అన్నారు.

**నటీ నటులు:** అభిరామ్ వర్మ, సాత్విక రాజ్, రవివర్మ, నేహా కృష్ణ, కావ్య రామన్, అపూర్వ శ్రీనివాసన్, మోహిత్ బైద్, పవిత్రా లోకేష్, పద్మజా ఎల్, గురురాజ్ మానేపల్లి, సంజయ్ రాయచూర, లేట్. టిఎన్ఆర్, స్నేహాల్ జంగాల, ఎవిఆర్ స్వామి, సిఎస్ ప్రకాష్, సందీప్ విజయవర్ధన్, కృష్ణ మోహన్, రాజీవ్ కనకాల తదితరులు.

**సాంకేతిక నిపుణులు బ్యానర్:** పృధ్వి క్రియేషన్స్, మిలియన్ డ్రీమ్స్‌క్రి, నిర్మాత: ఎవిఆర్ స్వామి, కీర్తన, స్నేహాల్, కథ, స్క్రీన్ ప్లే, దర్శకత్వం: బాలు శర్మ, సంగీతం: వివేక్ సాగర్, సినిమాటోగ్రఫీ: సుందర్ రామ్ కృష్ణన్, ఎడిటింగ్: మార్తాండ్ కె వెంకటేష్, కాస్ట్యూమ్ డిజైన్: సంజన శ్రీనివాస్, బ్యాక్‌గ్రౌండ్ స్కోర్: స్మరన్, సాహిత్యం: కిట్టు విస్సాప్రగడ, వరుణ్ వంశీ, బి, శ్రీనివాస మౌళి.





న్యూఫొటో లుక్

# 'బాయ్‌ఫ్రెండ్ ఫర్ హైర్'

## అవుట్ అండ్ ఫన్‌ఫుల్ మూవీ: హీరో విశ్వంత్



విశ్వంత్ దుద్దుంపూడి, మాళవిక సతీషన్ ప్రధాన పాత్రలలో సంతోష్ కంభంపాటి దర్శకత్వంలో తెరకెక్కిన రోమ్-కామ్ 'బాయ్‌ఫ్రెండ్ ఫర్ హైర్'. స్వస్తిక సినిమా, ప్రైమ్ షో ఎంటర్‌టైన్‌మెంట్స్ పతాకాలపై వేణు మాధవ్ పెద్ది, కె నిరంజన్ రెడ్డి సంయుక్తంగా ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఈ నెల 14న చిత్రం విడుదల కానున్న నేపథ్యంలో విశ్వంత్ హీరో విలే.

**బాయ్‌ఫ్రెండ్ ఫర్ హైర్ లో కోర్ ఎమోషన్ ఏమిటీ?**

బాయ్‌ఫ్రెండ్ ఫర్ హైర్‌లో మంచి ప్రేమ కథ ఉంటుంది. ఇందులో బాయ్‌ఫ్రెండ్ ఫర్ హైర్ కాన్సెప్ట్‌ని చాలా ఇంట్రస్టింగ్ చూపిస్తున్నాం. చాలా ఫన్ ఉంటుంది.

**మీరు లవర్ బాయ్ పాత్రలు చేస్తారు ఇందులో ప్లే బాయ్ లా కనిపిస్తున్నారు?**

మొదటిసారి నా కంఫర్ట్ జోన్‌ని దాటి ఈ సినిమా చేస్తున్నా. అయితే పూర్తి ప్లే బాయ్‌లా ఇందులో నా పాత్ర ఉండదు. దీన్ని చాలా మంచి బోల్డ్ ఫిల్మ్ అనుకుంటారు. కానీ ఇందులో మోడరన్ కంటెంట్ ఉంటుంది.

**ఇందులో మీ పాత్రని మీ నిజ జీవితానికి దగ్గరగా ఉంటుందా?**

నా నిజ జీవితానికి దగ్గరగానే ఉంటుంది. నాకు కాస్త సిగ్గు, మొహమాటం ఎక్కువే.

**బాయ్‌ఫ్రెండ్ ఫర్ హైర్‌ని మీరు ఎంత వరకూ సపోర్ట్ చేస్తారు?**

బాయ్‌ఫ్రెండ్ ఫర్ హైర్ ఎమోషనల్ సపోర్ట్ యాప్. ఈ సినిమాలో నేను చేసింది కూడా ఒక ఎమోషనల్ సపోర్ట్‌గానే ఉంటుంది.

**ఈ సినిమాకి స్ఫూర్తి ఉందా?**

ఒక ఫన్ మూవీ చేయాలనే ఉద్దేశంతో చేసిన సినిమా ఇది.

**మీ పాత్రలని ఎలా ఎంచుకుంటారు?**

నేను కథలని నమ్ముతాను, మన కంటే సినిమా గొప్పది. ఒక సినిమా చేసిన తర్వాత అందులో మనం కాదు మన పాత్ర గుర్తుండాలి.

**హీరోయిన్ మాళవిక గురించి?**

చాలా వండర్‌ఫుల్‌గా చేసింది. తను కొత్తగా వచ్చినప్పటికీ అన్ని విషయాలు చాలా తొందరగా నేర్చుకుంది.

**కొత్తగా చేయబోతున్న చిత్రాలు?**

రామ్ చరణ్- శంకర్ గారి సినిమా చేస్తున్నా. కథ అనే సినిమా విడుదలకు రెడీగా ఉంది. నమో అనే ఎంటర్‌టైనర్ వస్తోంది. ఇది చాలా కొత్తగా ఉంటుంది. అలాగే కాదల్ అనే సినిమా.

**భవిష్యత్‌లో ఎలాంటి సినిమా చేయాలని అనుకుంటున్నారు?**

హారర్ తప్ప మిగతా జోనర్ సినిమాలన్నీ చేస్తా. గౌరవప్రదమైన సినిమాలు చేయాలనే ఉంటుంది.

**హైర్ కాకుండా ఇందులో ఇంకెలాంటి ఎలిమెంట్స్ ఉంటాయి?**

పెళ్లి గురించి కూడా ఇందులో ప్రస్తావన ఉంది. పెద్దలు కుదిర్చిన పెళ్లిలో కూడా ఇద్దరి మధ్య ఎలాంటి అండర్ స్టాండింగ్ ఉంటాలనేది ఇందులో చూపించాం.



న్యూ ఫొటో లుక్

# వైవిధ్యంగా ఉండి సినిమా మీద ఇంట్రెస్ట్ క్రియేట్ చేస్తున్న 'అరి'



అనసూయ భరద్వాజ్, సాయి కుమార్, సుమన్, ఆమని, శ్రీకాంత్ అయ్యంగార్, వైవా హర్ష, శ్రీనివాస రెడ్డి, చమ్మక్ చంద్ర తదితరులు ప్రధాన పాత్రల్లో నటిస్తున్న సినిమా అరి. మై నేమ్ ఈజ్ నో బడీ అనేది ఉప శీర్షిక. ఈ సినిమాకు పెట్టుకున్న బ్యాడ్ ఈజ్ న్యూ గుడ్ అనే క్యాప్షన్ ఇంట్రెస్ట్ క్రియేట్ చేసేలా ఉంది. ఈ చిత్రాన్ని ఆర్వీ రెడ్డి సమర్పణలో అర్వీ సినిమాస్ పతాకంపై శ్రీనివాస్ రామిరెడ్డి, శేషు మారం రెడ్డి నిర్మిస్తున్నారు. పేపర్ బాయ్ సినిమా ద్వారా ప్రతిభ గల దర్శకుడిగా పేరు తెచ్చుకున్న జయశంకర్ రూపొందిస్తున్నారు. ఈ సినిమాలోని ఒక్కో పాత్రను రివీల్ చేస్తున్నారు. ఈ క్యారెక్టర్స్ ఫస్ట్ లుక్స్, వాటి పేర్లు వైవిధ్యంగా ఉండి సినిమా మీద ఇంట్రెస్ట్ క్రియేట్ చేస్తున్నాయి. జలసీ పాత్రలో అనసూయ, ఫ్రైడ్‌గా సాయి కుమార్, ఆంగర్ క్యారెక్టర్‌లో శ్రీకాంత్ అయ్యంగార్, లస్ట్‌గా వైవా హర్ష, గ్రీడీ పాత్రలో శుభలేఖ సుధాకర్, అటాచ్‌మెంట్ క్యారెక్టర్‌లో సురభి ప్రభావతి నటిస్తున్నారు. వీరి క్యారెక్టర్ ఫస్ట్ లుక్స్ కొత్తగా ఉన్నాయి. మనిషి ఎలా బతకకూడదు అనే విషయాన్ని ఈ సినిమా ద్వారా ఆసక్తికరంగా చూపిస్తున్నారు.

రచన-దర్శకత్వం: జయశంకర్, సమర్పణ: ఆర్వీ రెడ్డి, నిర్మాతలు: శ్రీనివాస్ రామిరెడ్డి, శేషు మారం రెడ్డి, సంగీతం: అనుప్ రూబెన్స్, ఎడిటర్: జి.అవినాష్, సాహిత్యం: కాసర్ల శ్యాం, వనమాలి, కొరియోగ్రఫీ- భాను, జీతు, ప్రొడక్షన్ డిజైనర్: రాజీవ్ నాయర్, స్టైలిస్ట్: శ్రీజ రెడ్డి చిట్టుపోలు, సినిమాటోగ్రఫీ: శివశంకర వరప్రసాద్, పిఆర్వో-జిఎస్‌కె మీడియా.

నటీనటులు: అనసూయ భరద్వాజ్, సాయి కుమార్, శ్రీకాంత్ అయ్యంగార్, వైవా హర్ష, శ్రీనివాస రెడ్డి, చమ్మక్ చంద్ర, శుభలేక సుధాకర్, సురభి ప్రభావతి, తమిళ బిగ్‌బాస్ పావని రెడ్డి, జెమినీ సురేష్, ఐ డ్రీమ్ అంజలి, మనిక చిక్కాల, సుమన్, ఆమని, ప్రవల్లిక చుక్కల, సురభి విజయ్ తదితరులు.

# 20న 'మైఖేల్' టీజర్ విడుదల



వెర్సటైల్ స్టార్ సందీప్ కిషన్ తొలి పాన్ ఇండియా చిత్రం 'మైఖేల్' రంజిత్ జయకోడి దర్శకత్వంలో భారీ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా తెరకెక్కుతోంది. మక్కల్ సెల్వన్ విజయ్ సేతుపతి ఇందులో ప్రత్యేక యాక్షన్ రోల్‌లో కనిపించనున్నారు. సందీప్ కిషన్ పుట్టిన రోజు సందర్భంగా విడుదల చేసిన ఫస్ట్ లుక్‌తో అందరినీ ఆశ్చర్యపరిచాడు సందీప్ కిషన్.

నిర్మాతలు ఈ సినిమా టీజర్‌కి సంబంధించిన అప్‌డేట్‌ను అందించారు. మైఖేల్ టీజర్ అక్టోబరు 20న విడుదల కానుంది. అనౌన్స్‌మెంట్ పోస్టర్‌లో సందీప్, దివ్యాంశ కౌశిక్ పెదవులపై ముద్దు పెట్టుకోవడం, బ్యాక్‌గ్రౌండ్‌లో ఎగిరే పక్షులతో పోస్టర్ డిజైన్ చేయడం రొమాంటిక్‌గా ఉంది. ఈ చిత్రంలోస్టార్ డైరెక్టర్ గౌతమ్ వాసుదేవ్ మీనన్ విలన్ నటిస్తుండగా, వరలక్ష్మి శరత్ కుమార్, వరుణ్ సందేశ్ కీలక పాత్రల్లో కనిపించనున్నారు.

మోస్ట్ హ్యాపెనింగ్ ప్రొడక్షన్ హౌస్ శ్రీ వెంకటేశ్వర సినిమాస్ ఎల్ఎల్‌పి, కరణ్ సి ప్రొడక్షన్స్ ఎల్ఎల్‌పి సహ నిర్మాణంలో ఈ చిత్రాన్ని భారీ స్థాయిలో నిర్మిస్తున్నారు. పాన్ ఇండియాగా సినిమా తెరకెక్కుతున్న మైఖేల్ చిత్రాన్ని నారాయణ్ దాస్ కె.నారంగ్ సమర్పణలో భరత్ చౌదరి, పుస్కూర్ రామ్మోహన్ రావు నిర్మిస్తున్నారు.

తెలుగు, తమిళం, కన్నడ, మలయాళం, హిందీ భాషల్లో ఈ చిత్రం విడుదల కానుంది.

నటీనటులు: సందీప్ కిషన్, విజయ్ సేతుపతి, గౌతమ్ మీనన్, దివ్యాంశ కౌశిక్, వరలక్ష్మి శరత్ కుమార్, వరుణ్ సందేశ్ తదితరులు

దర్శకత్వం: రంజిత్ జయకోడి, నిర్మాతలు: భరత్ చౌదరి, పుస్కూర్ రామ్ మోహన్ రావు, సమర్పణ: నారాయణ్ దాస్ కె నారంగ్, బ్యానర్లు: శ్రీ వెంకటేశ్వర సినిమాస్ ఎల్ఎల్‌పి, కరణ్ సి ప్రొడక్షన్స్ ఎల్ఎల్‌పి, డిఒపి: కిరణ్ కౌశిక్, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్: శివచెర్రీ.

# తపాలాశాఖ ఆధ్వర్యంలో వ్యాసరచన పరీక్ష

మెంటాడ, అక్టోబర్ 14 ప్రభాతవార్త

పోస్టల్‌శాఖ వారోత్సవాల్లో భాగంగా శుక్రవారం మెంటాడ హైస్కూల్‌లో 2047లో భారతదేశం ఏలా ఉంటోంది అనే అంశంపై వ్యాసరచన పరీక్షలు నిర్వహించారు. విజయవాడ సర్కిల్ పరిధిలో గజపతినగరం సబ్ డివిజన్ పోస్టల్ ఇన్‌స్పెక్టర్ సాయికిశోర్ ఆధ్వర్యంలో వ్యాసరచన పోటీలు నిర్వహించారు. సర్కిల్ పరిధిలో ప్రధమ బహుమతి విజేతకు 50 వేలు నగదు, ద్వితీయ బహుమతి విజేతకు 25 వేలు, తృతీయ బహుమతి విజేతకు పది వేలు నగదు పురస్కారాలు ఇవ్వడం జరుగుతుందని ఆయన తెలిపారు. పాఠశాలలో ఆరు నుంచి పదోతరగతి విద్యార్థులు వ్యాసరచన పరీక్షలు రాయడం జరిగింది. ఈ కార్యక్రమంలో హైస్కూల్ ప్రదానోపాధ్యాయులు సి.హెచ్.అరుణ, పోస్టల్‌శాఖ సిబ్బంది విసినిగిరి నవీన్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రీన్ అంబాసిడర్స్ వేతనాలు చెల్లించాలి



పాచిపెంట, అక్టోబర్ 14 ప్రభాతవార్త

గ్రీన్ అంబాసిడర్స్ వేతన బకాయిలు చెల్లించాలని సిఐడి నాయకులు కోరాడ ఈశ్వరరావు డిమాండ్ చేశారు. శుక్రవారం మండల కేంద్రమైన పాచిపెంట కార్యాలయం ఆవరణలో నిరసన వ్యక్తం చేస్తూ ఎంపిడిఒ లక్ష్మీకాంత్‌కు వినతి పత్రాన్ని గ్రీన్ అంబాసిడర్ నాయకులు ఎం.రాంబాబు, రామస్వామి, వెంకటేశం, రాములమ్మ, తోటమ్మలు అందజేశారు. ఈ సందర్భంగా సిఐటియు నాయకులు కోరాడ ఈశ్వరరావు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలను పరిశుభ్రం చేసి పర్యావరణ పరిరక్షణ ప్రజారోగ్యాన్ని పరిరక్షిస్తున్న గ్రామ పంచాయతీ కార్మికులు గ్రీన్ అంబాసిడర్ టైం స్కిల్ వర్కర్స్‌కు పెండింగ్‌లో ఉన్న వేతన బకాయిలు వెంటనే చెల్లించాలని కనీస వేతనం పెంచాలని వినతి పత్రంలో పేర్కొన్నామని ఆయన తెలిపారు. గుర్తింపు కార్డులు పిఎఫ్ ఇఎస్ఐ గ్రాడ్యుటీ పెన్షన్ రిటైర్మెంట్ బెనిఫిట్స్ తదితర సమస్యల పరిష్కారం చేయాలని కోరారు. ప్రభుత్వాలు ఎన్ని మారుతున్న గ్రామ పంచాయతీ కార్మికులు జీతాల్లో మాత్రం మార్పు రావడం లేదని దశాబ్దాల తరబడి కార్మికులు శ్రమదోపిడీకి గురవుతున్నారని అన్నారు. 1999లో నాటి ఉమ్మడి రాష్ట్రంలో జారీ చేసిన 551 జివో ప్రకారం కార్మికులకు గుర్తింపు కార్డులు కనీసం వేతనం పిఎఫ్ ఇఎస్ఐల అమలు చేయాల్సి ఉన్నప్పటికీ నేటికీ అమలు చేయడం లేదన్నారు. 2019 సంవత్సరం ఫిబ్రవరి నెలలో ప్రభుత్వం జి.వో నెంబర్ 132 జారీ చేసిందని ఈ జీవ ప్రకారం ప్రతి నెల ఐదు లోపు జీతాలు చెల్లించాల్సి ఉన్నప్పటికీ ఇది ఎక్కడ అమలు కావడం లేదన్నారు. నినిమిది నెలల నుంచి పది నెలల వరకు జీతాలు పెండింగ్‌లోనే ఉన్నాయని ధరలు పెరుగుదలకు అనుగుణంగా వేతనాలు పెరగ లేదని ఆవేదన వ్యక్తం చేశారు. పారిశుద్ధ్య కార్మికులకు కనీసం 18 వేల రూపాయలైనా చెల్లించాలని రాష్ట్ర వ్యాప్తంగా అధికారులకు ప్రభుత్వానికి వినతి పత్రాలు అందించిన పట్టించుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. పారిశుద్ధ్య కార్మికులకు కనీసం 18 వేల రూపాయలైనా చెల్లించాలని రాష్ట్ర వ్యాప్తంగా అధికారులకు ప్రభుత్వానికి వినతి పత్రాలు అందించిన పట్టించుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఆరు వేలు చాలీచాలని జీతంతో ఎన్నో కష్టాలు పడుతున్నటువంటి పారిశుద్ధ్యం కార్మికులకు ప్రభుత్వం అన్ని విదాల ఆదుకోవాలని కోరారు. 2020 ఏప్రిల్ నెలలో ప్రభుత్వం విడుదల చేసినటువంటి జి.వో ప్రకారం పారిశుద్ధ్య కార్మికులకు గ్రీన్ అంబాసిడర్స్, పదివేల రూపాయలు చొప్పున చెల్లిస్తామని రాష్ట్ర ప్రభుత్వం చెప్పి కాలయాపన చేస్తుందన్నారు. అయినా ప్రభుత్వం యుద్ద ప్రాతిపదికన స్పందించి వేతన బకాయిలు చెల్లించకపోతే ఈ నెల 21 తరువాత రాష్ట్ర కమిటీలు పిలుపు మేరకు ఏపి గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ గ్రీన్ అంబాసిడర్స్ సిఐటియు ఆధ్వర్యంలో సమ్మె జరుగుతుందని ప్రభుత్వమే బాధ్యత వహించాలనిపై సమస్యలు పరిష్కారం యుద్దప్రాతిపదికన చర్యలు చేపట్టాలని అన్నారు. ఎంపిడిఒ లక్ష్మీకాంత్ మాట్లాడుతూ ఎమ్ఎంలపై రాష్ట్ర ప్రభుత్వానికి, డిప్యూటీ సిఎం రాజన్నదొర దృష్టికి తీసుకెళ్ళి పరిష్కారం కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

# ఏకైక రాజధాని వద్దు ... మూడు రాజధానులు ముద్దు

గజపతినగరం, అక్టోబర్ 14 ప్రభాతవార్త



ఏకైక రాజదాని వద్దు... మూడు రాజధానులు ముద్దు అంటూ మండలంలోని జిన్నాం గ్రామ ప్రజలు ఎంపిటిసి బంకపల్లి రాములప్పుడు ఆధ్వర్యంలో స్థానిక జాతీయ రహదారిపై రాస్తారోకో చేపట్టారు. ముందుగా నగరంలో ర్యాలీ నిర్వహించి అనంతరం నాలుగురోడ్ల కూడలి వద్ద బైఠాయించి నినాదాలు చేశారు. సుమారు అరగంటసేపు నిర్వహించిన రాస్తారోకోతో ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం ఏర్పడింది. ఇరువైపుల వాహనాలు కిలోమీటరు వరకు బారులు తీరాయి. పోలీసులకు ముందుస్తు సమాచారం లేకపోవడంతో ఆలస్యంగా రాస్తారోకో వద్దకు వచ్చారు. నిరసనను శాంతింపజేసి ట్రాఫిక్‌ను క్లియర్ చేశారు. వైకాపా నాయకులు ఇజ్జురోతు అప్పలనాయుడు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# జగన్ సర్కార్‌తోనే గ్రామాల అభివృద్ధి

సాలూరు, అక్టోబర్ 14 ప్రభాతవార్త



ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి పాలనలో గిరిజన గ్రామాలు ఎంతో అభివృద్ధి చెందాయని ఎందుకంటే ఏ ప్రభుత్వంలో జరగని నూతన ఒంతెనలు, రహదారులు నిర్మాణాలు నియోజకవర్గ గ్రామాలలో శర వేగంగా జరుగుతున్నాయని డిప్యూటీ సిఎం పీడిక రాజన్నదొర స్పష్టం చేశారు. శుక్రవారం మండలంలో ఉన్న జిల్లేడువలస గ్రామంలో ప్రభుత్వం మంజూరు చేసిన సుమారు కోటి 55 లక్షల రూపాయలతో వెలాక్షాయవలస, ములగావలస మీదుగా జిల్లేడువలస వరకు నూతన తారురోడ్డు నిర్మాణానికి ఉప ముఖ్యమంత్రి చేతుల మీదుగా భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడుతూ సిఎం జగన్ గిరిజనులు ఎటువంటి ఇబ్బందులు పడకుండా రహదారులు, వైద్యం, విద్య అందించేందుకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నారన్నారు. అంతేకాకుండా వారికి అనేక సంక్షేమ పథకాలు అందే విధంగా పాలనలో కొత్తకొత్త విధానాలను తీసుకొస్తున్నారని తెలిపారు. ఎంపి డిఒ గొల్లపల్లి పార్వతి, జిల్లా గ్రంథాలయ చైర్మన్ రెడ్డి పద్మావతి, ఎంపిసి చైర్మన్ దండి అనంతకుమారి, వైస్ చైర్మన్ బంకురు శ్రీనివాస్, దండి శ్రీను, అధికారులు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

**దుమ్మాకొడితే చర్యలు తప్పవు**

జిల్లేడు వలస గ్రామంలో గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమం నిర్వహించగా కొందరు అధికారులు, సిబ్బంది దుమ్మా కొట్టడంతో డిప్యూటీ సిఎం మండిపడ్డారు. వెంటనే వారిపై చర్యలు తీసుకోవాలని ఎంపిడిఒకు ఆదేశాలు ఇచ్చారు.

# విశాఖ గర్జనను విజయవంతం చేయాలి

వేపాడ, అక్టోబర్ 14 ప్రభాతవార్త



రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి చేసిన నిర్ణయం మేరకు అన్ని ప్రాంతాల అభివృద్ధి కోసం పాలనా వికేంద్రీకరణకు మద్దతుగా, విశాఖను పరిపాలనా రాజధానిగా సాధించుకోవడానికి నేడు విశాఖ జరగనున్న విశాఖ గర్జనకు పార్టీ శ్రేణులు అధిక సంఖ్యలో హాజరు కావాలని మండల వైకాపా అధ్యక్షులు ముమ్మూలూరి జగ్గిబాబు పిలుపు నిచ్చారు. విశాఖలోని ఎల్ఐసి బిల్డింగ్ వద్దగల డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహం వద్ద ఉదయం 9 గంటలకు జరగనున్న ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు మండలంలోని పార్టీ పెద్దలు, సర్పంచ్‌లు, ఎంపిటిసి సభ్యులు నాయకులు కార్యకర్తలు తరలిరావాలని పార్టీ అధ్యక్షులు జగ్గిబాబు కోరారు.

# జనసేన అధినేత పర్యటనకు భారీ స్వాగత ఏర్పాట్లు

విజయనగరం (ప్రభాతవార్త)




జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ఉత్తరాంధ్ర పర్యటనకు భారీ స్వాగత ఏర్పాట్లు చేయడం జరిగిందని ఆ పార్టీ నాయకులు మర్రాపు సురేష్ తెలిపారు. ఈనెల 15, 16, 17 తేదీల్లో జనసేన పార్టీ అధ్యక్షులు పవన్‌కళ్యాణ్ ఉత్తరాంధ్ర పర్యటన సందర్భంగా 15వ తేదీన వైజాగ్ విమానాశ్రయం నుంచి ఆయన బస చేసే హోటల్ వరకు భారీ ర్యాలీతో ఘన స్వాగతం పలకాలని పిలుపునిచ్చారు. ఉమ్మడి విజయనగరం జిల్లా గజపతినగరం నియోజకవర్గం నుంచి భారీ ఎత్తున జనసందోహంగా విశాఖ వెళ్లి అధినాయకుడికి స్వాగతం పలకాలని నిర్ణయించడం జరిగిందన్నారు. పవన్‌కళ్యాణ్ 15వ తేదీ విశాఖపట్నం జిల్లా జనసేన నాయకులు, కార్యకర్తలతో సమావేశం అవుతారన్నారు. 16వ తేదీ జనవాణి, జన భరోసా కార్యక్రమంలో ప్రజా సమస్యలు, ప్రజల నుంచి వచ్చే వినతులు స్వీకరిస్తారన్నారు. అదేరోజు సాయంత్రం శ్రీకాకుళం జనసేన నాయకులు, కార్యకర్తలతో సమావేశం ఉంటుందన్నారు. 17వ తేదీ ఉదయం విలేకరుల సమావేశం అనంతరం ఉమ్మడి విజయనగరం జిల్లా జనసేన నాయకులు, కార్యకర్తలతో సమావేశం అవుతారన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ జిల్లా సీనియర్ నాయకులు మిడతాన రవికుమార్, జిల్లా ప్రచార కమిటీ నాయకులు శ్రీను, రాము, హరీష్, నాని, మహేష్ పాల్గొన్నారు.

# గాయత్రీశక్తి పీఠం ప్రారంభోత్సవానికి సర్వం సిద్ధం



కురుపాం, అక్టోబర్ 14 ప్రభాతవార్త

కురుపాంలో పెట్రోల్ బంకు ఎదురుగా నిర్మించిన గాయత్రీ శక్తిపీఠం ప్రారంభోత్సవానికి సర్వం సిద్ధమైంది. ఉత్తరాఖండ్ రాష్ట్రం, హరిద్వారాలోని దేవ సంస్కృతి విశ్వవిద్యాలయం వైస్ చాన్సలర్ డాక్టర్ చిన్మయ్ పాండ్య చేతుల మీదుగా ఆదివారం నాడు శక్తి పీఠంలో నెల కొల్పబోయే గాయత్రీ విగ్రహానికి ప్రాణ ప్రతిష్ట జరగనుంది. శని, ఆదివారాల్లో జరగబోయే ఈ వేడుకను తిలకించేందుకు వేలాది మంది గాయత్రీ ఆరాదకులు ఎన్నాళ్లగానో ఎదురు చూస్తున్నారు. శనివారం నాడు భవ్యకలశ యాత్ర, గాయాత్రీ హోమం, దీపయజ్ఞం చేయనున్నారు. ఆదివారం ఉదయం విగ్రహ ప్రాణ ప్రతిష్ట, 24 కుండీల గాయత్రి మహాయజ్ఞం జరపనున్నారు. ఇప్పటికే ఏర్పాట్లన్నీ పర్యవేక్షించేందుకు హరిద్వార్‌లోని శాంతికుంజ్ ఆశ్రమం నుంచి సౌత్ ఇండియా వ్యవహారాలు చూసే పదమానంద ద్రివేది, రామదాస్, శివాజీ కురుపాం చేరుకున్నారు. ఆదివారం రానున్న డాక్టర్ చిన్మయ్‌పాండ్య బృందానికి అతిథ్యం పార్లమెంటు మాజీ సభ్యుడు ప్రదీప్‌కుమార్‌దేవ్ తన ప్యాలెస్‌లో ఏర్పాటు చేస్తున్నారు. గాయత్రీ శక్తి పీఠాన్ని సర్వాంగ సుందరంగా అలంకరించారు. దాతల సహకారంతో కురుపాంకు చెందిన కొత్తకోట శివగోవిందరావు దానం చేసిన స్థలంలో శక్తిపీఠం నిర్మించారు. కురుపాం, జియ్యమ్మవలస, గుమ్మలక్ష్మీపురం, పార్వతీపురం, సీతంపేట, బామిన తదితర మండలాలకు చెందిన వందలాది మంది గాయత్రీ ఆరాధకులు, పలువురు గాయత్రీ ఉపాసకులు ఇచ్చిన విరాళాలతో లక్షలాది వెచ్చించి నిర్మాణాలు చేశారు. శని,ఆదివారాల్లో జరగబోయే కార యక్రమాల్లో ప్రజలంతా పాల్గొని కార్యక్రమం చేయాలని కురుపాం గాయత్రీ పరివార్ కోరుతున్నారు. ప్రజల్లో భక్తిభావం పెరగాలి నిత్యం గాయత్రీ మంత్రి జపించడం వల్ల ప్రజలు ఎంతో రక్షణ పొందుతారని శాంతికుంజ్ దక్షిణ భారత వ్యవహారాల ఇన్‌చార్జి పరమానంద ద్రివేది అన్నారు. కురుపాం గాయత్రీ శక్తి పీఠంలో నిత్యం దైవరాదననే కాకుండా సాంఘిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. పెళ్లి రోజు మొదలకుని సంస్కరణలు చేయనున్నామని ప్రజలంతా దైవానుగ్రహం పొందాలని ఆకాంక్షించారు.

# గర్భిణులకు అంగన్వాడీ కేంద్రాల్లోనే భోజనం పెట్టాలి

## సఖీ గ్రూప్‌ల సమావేశాలకు వైద్యులు కూడా హాజరు కావాలి -మామిడి రైతులు కూడా ఈకేవైసీ చేయించుకోవాలి - ఆకాంక్షల జిల్లా సూచీలపై సమీక్షించిన జిల్లా కలెక్టర్ సూర్యకుమారి

విజయనగరం (ప్రభాతవార్త)



గర్భిణీల గుర్తింపు, వారి పర్యవేక్షణ శత శాతం జరగాలని జిల్లా కలెక్టర్ ఎ.సూర్య కుమారి ఆదేశించారు. బయట జిల్లాల, రాష్ట్రాల నుండి వచ్చిన వారిని కూడా నమోదు చేసి వారికీ అవసరమైన సలహాలను అందించాలని సూచించారు. ఎలిజిబుల్ కపుల్స్‌ను గుర్తించి వారితో ఎప్పటికప్పుడు ఎఎన్ఎం, ఆశా, అంగన్వాడీ కార్యకర్తలు మాట్లాడుతూ ఉండాలన్నారు. శుక్రవారం కలెక్టర్ తన ఛాంబర్‌లో ఆకాంక్షల జిల్లా సుచీలైన వైద్య ఆరోగ్యశాఖ, స్త్రీ శిశు సంక్షేమశాఖల అధికారులతో గర్భిణీల నమోదు, సామ్ మాం, బాల్య వివాహాలు, సఖి బృందాలు, వ్యవసాయం ఉద్యాన, మైక్రో ఇరిగేషన్ శాఖలు, పంచాయతీరాజ్, విద్యా శాఖల సూచీలపై సమీక్షించారు. మూడవసారి గర్భం ధరించిన వారిపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, అందుకు గల కారణాలపై ఆరా తీసి వారికి కౌన్సిలింగ్ చేయాలన్నారు. ప్రైవేటు ఆసుపత్రులపై, సిజీరియన్లపై సమీక్ష చేయాలని సూచించరాఉ. హైరిస్క్ గర్భిణీలను ముందే గుర్తించి వారిపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. గర్భిణీల నమోదుపై లక్ష్యాలు వారీగా సమీక్షించి తక్కువ సాధించిన వైద్యులను, సిడిపిఒలను అందుకు గల కారణాలపై ఆరా తీశారు. అపార్ట్‌మెంట్‌లలో ఉన్నవారు సర్వేకు రానివ్వడం లేదని కలెక్టర్ దృష్టికి తీసుకురాగా వాలంటీర్ల ద్వారా వెళ్లాలని, ఒకసారి పరిచయం అయితే ఇకపై సర్వేకు సహకరిస్తారని కలెక్టర్ తెలిపారు. అంగన్వాడీ కేంద్రం పరిధిలో ప్రతివారంలో ఒకసారైనా సఖి బృందాల సమవేశం నిర్వహించాలని, ఈ సమావేశాలకు వైద్యాధికారులు కూడా హాజరు కావాలని, బాలికల ఆరోగ్య సమస్యలపై చర్చించాలన్నారు. ఎర్లీ ప్రెగ్నెన్సి వలన శరీరానికి కలిగే నష్టాల గురించి అవగాహన కలిగించాలని తెలిపారు. సామ్, మాం పిల్లలు ఎక్కువగా ఉన్న కేంద్రాలను ఎక్కువ సార్లు సిడిపిఒలు సందర్శించి వారికి ప్రత్యేక ఆహారాన్ని ఎలా అందించాలో వారి తల్లులకు అవగాహన కలిగించాలన్నారు. 6 నెలలకే అన్నప్రసాన జరగాలని, గుడ్డు, పాలు, బాలామృతం పిల్లలకు అందజేయాలని తెలిపారు. వ్యవసాయంపై మాట్లాడుతూ మామిడి పంట వేసిన రైతులు కూడా ఈకేవైసీ చేయించాలని, లేని యెడల పంటల నష్ట పరిహారం, ఇన్సురెన్స్ వర్తించవని స్పష్టం చేశారు. ఈ విషయంపై రైతులకు ఆర్‌బికెల ద్వారా అవగాహన కలిగించాలని జిల్లా వ్యవసాయాధికారి తారక రామారావుకు సూచించారు. పశువులకు వ్యాక్సినేషన్ లక్ష్యాలను పూర్తి చేయాలని జెడి డా.రమణకు సూచించారు. కొత్తగా ఏర్పాటు చేసిన పాఠశాలలో శత శాతం టాయిలెట్లు ఉండాలని, విద్యార్ధి, ఉపాధ్యాయుల నిష్పత్తి ఖచ్చితంగా ఉండేలా చూడాలని డిఇఒ వెంకటేశ్వరరావుకు తెలిపారు. పిఎంజిఎస్‌వై క్రింద చేపడుతున్న రహదారుల పురోగతిపై సమీక్షించారు. 34 రహదారులకుగాను 15 పూర్తి అయ్యాయని, మిగిలినవి పలు దశల్లో ఉన్నాయని ఆర్ అండ్ బి ఇఇ వెంకటేశ్వరరావు తెలపగా మార్చి నెలలోగా పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. మైక్రో ఇరిగేషన్ ద్వారా నీటి వనరుల ఉన్న ప్రతి రైతు 90 శాతం సబ్సిడీపై ప్రభుత్వం అందిస్తున్న డ్రిప్, స్ప్రింక్లర్ కొనుగోలు చేయాలని, అందరికీ తెలిసేలా ప్రచారం చేయాలని ఎపిఎంఐపి ప్రాజెక్టు డైరెక్టర్ లక్ష్మీనారాయణకు సూచించారు. జలజీవన్ మిషన్ క్రింద మంజూరైన ప్రాజెక్టులకు వెంటనే టెండర్స్ పిలవాలని గ్రామీణ నీటి సరఫరా ఎస్ఇ ఉమాశంకర్‌కు సూచించారు. నీతి అయోగ్ సూచీలన్నీ శతశాతం సాధించాలని ఎ ఒక్క శాఖ వెనుకబడినా జిల్లా వెనుకబడిపోతుందని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా.రమణకుమారి, డిసిహెచ్ఎస్ డా.నాగభూషణరావు, ఐసిడిఎస్ పిడి శాంతకుమారి, సిడిపిఒలు, వైద్యాధికారులు పాల్గొన్నారు.

# బీమా సుగం, పోర్టబిలిటీ ప్రతిపాదనలను రద్దు చేయాలి



విజయనగరం (ప్రభాతవార్త)

ఎల్ఐసీలో ఐఆర్‌డిఎ ప్రవేశ పెట్టాలని నిర్ణయించిన బీమా సుగం, పోర్టబిలిటీ ప్రతిపాదనలను వెనక్కి తీసుకోవాలని ఎల్ఐసీ ఏజెంట్ల సంఘం అధ్యక్షుడు చిల్లా రామకృష్ణ డిమాండ్ చేశారు. నగరంలో ఎల్ఐసీ బ్రాంచ్ వద్ద నిర్వహించిన ధర్నాలో ఆయన మాట్లాడుతూ ఏజెంట్ల వ్యవస్థను నిర్వీర్యం చేసే ప్రతిపాదనలను వెనక్కి తీసుకునే వరకు పోరాటం చేస్తామని తెలిపారు. పాలసీదారులకు పాలసీలపై బోనస్ పెంచాలని, పాలసీల ప్రీమియంపై జీఎస్టీని రద్దు చేయాలని, పాలసీ రుణంపై వడ్డీ రేట్లు తగ్గించాలని ఆయన డిమాండ్ చేశారు. డివిజనల్ వైస్ ప్రెసిడెంట్ బడ్డుకొండ వెంకటరమణ మాట్లాడుతూ ఐఆర్‌డిఎ ప్రవేశపెట్టబోతున్న బీమా సుగం ప్రతిపాదనను వెనక్కి తీసుకున్నంత వరకు పోరాటం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ గౌరవాధ్యక్షులు సబ్బవరపు సూరినాయుడు, ప్రధాన కార్యదర్శి ఇల్లాపు కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ఇక్రాప్ తనిఖీ

రామభద్రపురం, అక్టోబర్ 14 ప్రభాతవార్త



మండలంలోని ఇక్రాప్ పంటను నమోదు సక్రమంగా జరిగిందా లేదా అని వ్యవసాయ శాఖ డిప్యూటీ డైరెక్టర్ లక్ష్మణ్‌కుమార్ శుక్రవారం పరిశీలించారు. మండలంలోని రొంపల్లి గ్రామంలో వివిధ పంటలను తనిఖీ చేసి సంతృప్తి వ్యక్తిం చేశారు. ఈయన వెంట వ్యవసాయాధికారి వి.వెంకయ్య రెవెన్యూ అధికారి పువ్వల శ్రీనివాసరావు, గ్రామ ఉద్యాన సహాయకులు టి.శాంతి తదితరులు పాల్గొన్నారు.

# అర్హత ప్రామాణికంగా సంక్షేమ పథకాలు అమలు

బొండపల్లి, అక్టోబర్ 14 ప్రభాతవార్త



అర్హతను ప్రామాణికంగా తీసుకుని అర్హులైన అందరికీ పార్టీలతో సంబందం లేకుండా సంక్షేమ పథకాలను అమలు చేస్తున్న ఘనత ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్ దక్కుతుందని ఎమ్మెల్యే బొత్స అప్పలనర్సయ్య పేర్కొన్నారు. మండలంలోని మరువాడ గ్రామంలో శుక్రవారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి వెళ్ళి లబ్దిదారులకు అందుతున్న సంక్షేమ పథకాలను వివరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేవలం సంక్షేమ పథకాలు కోసమే లక్షా అరవై వేలు కోట్లు రూపాయలను ఇంతవరకు కూడా ఖర్చు చేశారన్నారు. ప్రతి కుటుంబానికి కూడా సంక్షేమ పథకాలను అందించడమే ప్రభుత్వ ధ్యేయంగా పని చేస్తుందన్నారు. అలాగే గ్రామ స్థాయిలోనే అన్ని సేవలను కూఆ ప్రజలకు అందించే లక్ష్యంతో సచివాలయ వ్యవస్థకు శ్రీకారం చుట్టడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ ముత్యాలనాయుడు, ఎంపిపి చల్లచలంనాయుడు, జడ్పీటీసీ రాపాక సూర్యప్రకాశరావు, వైస్ ఎంపిపిలు మీసాల సరోజని, గొండేల ఈశ్వరరావు, గొట్లాం, రాచకిండాం పిఎసిఎస్ చైర్మన్‌లు మహంతి రమణ, గొల్లు సతీష్, వైఎస్సార్ ఇపి మండల కన్వీనర్ ఈదుబిల్లి కృష్ణ, మాజీ ఎంపిపి బండారు బంగారం, స్థానిక చిన్నంనాయుడు, తహశీల్దార్ శ్రీనివాస్‌మిశ్రా, ఎంపిడిఒ ఎ.వేదవతి తదితరులు పాల్గొన్నారు.

# విశాఖ రాజధాని ఉద్యమానికి ప్రజలు సహకరించాలి

విజయనగరం (ప్రభాతవార్త)



విశాఖపట్నంలో విశాఖ రాజధాని కోసం శనివారం జరిగే గర్జన సభకు జిల్లా ప్రజలు సహకరించాలని, గర్జన సభకు 15 వేలు మందితో తరలి వెళ్తున్నామని వైసీపీ జిల్లా అధ్యక్షులు, జెడ్పి చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు, డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి, ఎంపీ బెల్లాన చంద్రశేఖర్, ఎమ్మెల్యేలు బొత్స అప్పలనర్సయ్య, బడుకొండ అప్పలనాయుడు, ఎమ్మెల్సీలు ఇందుకూరి రఘురాజు, పెనుమత్స సురేష్‌బాబులు పిలుపునిచ్చారు. శుక్రవారం డిప్యూటీ స్పీకర్ కోలగట్ల నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వైసీపీ జిల్లా అధ్యక్షులు, జెడ్పి చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు మాట్లాడుతూ శనివారం విశాఖపట్నంలో జరిగే గర్జన సభకు అధిక సంఖ్యలో పాల్గొనే విధంగా సన్నద్ధం చేస్తున్నామన్నారు. మన ప్రాంత భవిష్యత్ కాపాడుకోవడం కోసం అన్ని వర్గాల ప్రజలు తరలి రావాలని కోరారు. ఉత్తరాంధ్ర ప్రజలు ఆకాంక్ష రాజధాని ఏర్పాటు అనేది చాటి చెప్పాలన్నారు. ఈ ప్రాంత అభివృద్ధి కావాలంటే రాజధాని అవసరమన్నారు. ఉత్తరాంధ్ర అభివృద్ధికి మంచి అవకాశం రాజధాని అన్నారు. దీన్ని కాపాడుకోవడం కోసం కలిసి రావాలని పిలుపునిచ్చారు. తెలంగాణ ఉద్యమంలో ఎలా అయితే అన్ని వర్గాలు ప్రజలు కలిసి పోరాడారో అదే స్ఫూర్తితో మనం ఉద్యమించాలని పిలుపునిచ్చారు. అమరావతిపై మీ అభిప్రాయం చెప్పండి అంటూ టిడిపి నాయకులను ప్రశ్నించారు. విశాఖ రాజధాని అవసరం లేదా చెప్పాలని డిమాండ్ చేశారు. అమరావతిపై జగన్మోహన్‌రెడ్డి రాసిన లేఖను ఆయన ప్రదర్శించారు. అమరావతి శంకుస్థాపనలో జగన్మోహన్‌రెడ్డి పాల్గొనలేదన్నారు. పది వేల కోట్లు చాలు విశాఖ రాజధానికి అని జగన్మోహన్‌రెడ్డి చెప్పడం వాస్తవం కాదా అని ప్రశ్నించారు. అసలు విశాఖ రాజధానిపై అశోక్ గజపతిరాజు, తెలుగుదేశం నాయకలు చెప్పాలని డిమాండ్ చేశారు. విశాఖ రాజధానికి అన్ని వర్గాల ప్రజలు మద్దతు ఇవ్వాలని జిల్లా ప్రజలకు పిలుపునిచ్చారు. డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి మాట్లాడుతూ ఎన్నో ఆశలు పెట్టుకొని తన సామాజిక వర్గానికి లాభం చేకూర్చేందుకు చేసిన ప్రయత్నం అమరావతి అని, పాలన వికేంద్రీకరణ వలన తన వర్గం వారికి అన్యాయం జరుగుతుందని పాదయాత్ర పేరుతో ఉద్యమాలు చంద్రబాబు చేస్తున్నారన్నారు. ఐదేళ్ల కాలంలో షెడ్‌లు నిర్మాణం తప్ప అమరావతి భ్రమరావతి అని ప్రజలు తెలుసుకోవడం జరిగిందన్నారు. అమరావతి రాజధాని పేరుతో చేస్తున్న యాత్రకు ఆర్ధికంగా, మనుషులను పంపిస్తున్నది చంద్రబాబు అన్నారు. గుంటూరు, అమరావతి ప్రాంతాల్లో పురపాలక ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పారన్నారు. వెనుకబడిన ప్రాంతం మా ఉత్తరాంధ్ర, మా ప్రాంతాన్ని కాపాడుకోవడం మా కర్తవ్యమన్నారు. అన్ని రాజకీయ పార్టీలు, ప్రజలు ఉత్తరాంధ్ర కోసం జేఏసీ ఉద్యమంలో భాగస్వాములు కావాలని కోరారు. వెనుకబడిన ఉత్తరాంధ్రలో రాజధాని ఉండాలన్నారు. పోర్ట్, విమానాశ్రయం, రైల్వే వ్యవస్థ ఉంది కాబట్టి ఉత్తరాంధ్రలో రాజధాని ఏర్పాటు అవసరముందన్నారు. నేడు విశాఖలో జరిగే గర్జన సభలో అధిక సంఖ్యలో ప్రజలు, యువకులు, విద్యార్థులు పాల్గొవాలని కోరారు.

# వైకాపాకు తుమ్మగుంట గుడ్‌బై



గరివిడి, అక్టోబర్ 14 ప్రభాతవార్త

వైకాపా జిల్లా అధికార ప్రతినిధి, గెడ్డపువలస సర్పంచ్ తుమ్మగుంట సూరినాయుడు వైఎస్సార్ సిపికి రాజీనామా చేశారు. ఈ మేరకు తన రాజీనామా ప్రతులను రాష్ట్ర పార్టీ అధ్యక్షులు వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి జిల్లా అధ్యక్షులు మజ్జి శ్రీనివాసరావుకు పంపించారు. శుక్రవారం గరివిడిలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన తన రాజీనామా అంశాన్ని వెల్లడించారు. పార్టీ క్రియాశీలక సభ్యత్వానికి, జిల్లా అధికార ప్రతినిధి పదవికి రాజీనామా చేస్తున్నట్లు ఆయన పేర్కొంటూ వైకాపాలో కార్యాక్తలకు గుర్తింపు లేదన్నారు. పార్టీని నమ్ముకుని సేవ చేసిన వారిని విస్మరించడంతో పార్టీకి దూరమవ్వాలని నిర్ణయం తీసుకున్నానన్నారు. ప్రజాస్వామ్య పరిరక్షణలో జగన్మోహన్‌రెడ్డి విఫలమయ్యారని మాటతప్పిన, మడం తిప్పిన ముఖ్యమంత్రిగా జగన్ చరిత్రలో నిలిచి పోయారన్నారు. దేవాడ మైనింగ్ లీజు వ్యవహారం, పంచాయతీకి నిదులు కేటాయింపులో జరుగుతున్న అన్యాయాన్ని సహించలేకపోయానన్నారు. నిధులు అడ్డుకోవడం, ప్రజలు ప్రాణాలకు ముప్పుగా ఉండే దేవాడ మైనింగ్ లీజు అనుమతులు తనను తీవ్రంగా కలచి వేశాయని ఆవేదన వ్యక్తం చేశారు.

**జనసేనలోకి తుమ్మగుంట**

ఈ నెల 17న విశాఖపట్నంలో జనసేన జనవాణి సభలో పవన్‌కల్యాణ్ సమక్షంలో జనసేన పార్టీలో తుమ్మగుంట సూరినాయుడు చేరుతున్నారు. ఈ మేరకు ఆయన తన నిర్ణయాన్ని విలేకర్ల సమావేశంలో వెల్లడించారు. పవన్ కల్యాణ్ అధికారంలో లేక పోయినా కౌలు రైతులకు ఆయన అందిస్తున్న ఆర్థిక సాయాన్ని చూసి ఆయన నిజాయితీ తత్వానికి ఆకర్షితుడనై పార్టీలో వీర సైనకునిలా సేవలందించేందుకు పార్టీ మారుతున్నానన్నారు. ఈ సమావేశంలో జనసేన రాష్ట్ర దళితే నేత రేగిడి లక్ష్మణ్, అడ్డాల రామచంద్రరాజు, దమరసింగి ఆదినారాయణ, తదితరులు పాల్గొన్నారు.

# పవన్‌కల్యాణ్ రాకకు బైకు ర్యాలీ

శృంగవరపుకోట, అక్టోబర్ 14 ప్రభాతవార్త




ఎస్.కోట జనసేన పార్టీ కార్యాలయంలో శుక్రవారం జరిగిన విలేకర్ల సమావేశంలో పవన్‌కల్యాణ్ ఉత్తరాంధ్ర పర్యటన విజయంతం చేయాలని కోరుతూ జనసేన సీనియర్ నాయకుడు ఒబ్బిన సన్యాసినాయుడు జనసైనికులకు పిలుపునిచ్చారు. శనివారం మద్యాహ్నం రెండు గంటలకు 200 బైకులతో ఎస్.కోట నుంచి విశాఖ ఎయిర్‌పోర్టుకి జనసైనికులు వీర మహిళలు బయలుదేరి పవన్‌కు స్వాగతం చెబుతామన్నారు. 17న పవన్‌తో కార్యకర్తలతో ఆత్మీయ సమావేశం ఉంటుందన్నారు. ఈ సమావేశంలో జనసేన మండల నాయకులు కొట్యాడ రామకోటి, బాస్కరరావు, చంటి, చినసురేష్, రాజు, సతీష్ పాల్గొన్నారు.

# రంగుమారిన నీటి సరఫరాతో నగర ప్రజల అవస్థలు

## మంచినీటి కోసం తహతహలు - పట్టించుకోని మున్సిపల్ యంత్రాంగం

విజయనగరం కార్పొరేషన్ (ప్రభాతవార్త)



విజయనగరం కంటోన్మెంట్ వాటర్‌ట్యాంక్ పరిధిలో గత నెల రోజులుగా బురదనీరు, రంగుమారిన నీరు సరఫరా జరుగుతోంది. ఈ నీరు త్రాగలేక ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారు. అయినప్పటికీ మున్సిపల్ కార్పొరేషన్ ఇంజనీరింగ్ అధికారులు కనీసం పట్టించుకోవడం లేదు. రంగుమారిన నీటి సరఫరాపై ఆరా తీయడం లేదు. నివారణ చర్యలపై కనీసం దృష్టి సారించడం లేదు. మంచినీటి కోసం నగర ప్రజలు ఇబ్బందులు పడుతున్నా తమకేమీ పట్టనట్లు వ్యవహరిస్తున్నారు. రాష్ట్ర విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ, రాష్ట్ర డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి నివాసం ఉంటున్న పట్టణంలో నెల రోజులుగా బురద నీరు, రంగుమారిన నీరు సరఫరా జరుగుతున్నా దృష్టి సారించకపోవడం శోచనీయమని నగర ప్రజలు వాపోతున్నారు. యూజర్ ఛార్జీలు (చెత్త పన్ను), ఆస్తి పన్ను, నీటి పన్నుల వసూళ్లపై ప్రతీ రోజూ సమీక్షా సమావేశాలు నిర్వహిస్తున్న కమిషనర్ శ్రీరాములునాయుడు గాని, నగర ప్రజలకు సురక్షితమైన మంచినీటి సరఫరా జరుగుతుందా? లేదా? పరిశీలించవలసిన మున్సిపల్ కార్పొరేషన్ ఇంజనీరింగ్ అధికారి శ్రీనివాసరావుగాని కనీసం పట్టించుకోకపోవడం చాలా దారుణమైన విషయమని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మంచినీటి కోసం నగర ప్రజలు అనేక అవస్థలు పడుతున్నా పాలకవరగ ం సభ్యులు కూడా దృష్టి సారించకపోవడం విచారకరమని వారు గగ్గోలు పెడుతున్నారు. ఇప్పటికైనా సురక్షితమైన మంచినీటి సరఫరా జరిగేలా చర్యలు తీసుకోవాలని నగర ప్రజలు కోరుతున్నారు.

# వైసీపీకి రాజీనామా చేసిన గెడ్డపువలస సర్పంచ్

విజయనగరం (ప్రభాతవార్త)



విజయనగరం జిల్లా చీపురుపల్లి నియోజకవర్గం గెడ్డపువలస సర్పంచ్ తుమ్మగంటి సూరినాయుడు వైసీపీకి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన సంచలన ఆరోపణలు చేశారు. దేవాడ మైనింగ్ బ్లాక్‌లో సుమారు 200 ఎకరాలను కడప రెడ్లకు అక్రమంగా కట్టబెడుతున్నారని ఆరోపించారు. వైకాపాలో మొదటి నుండి జగన్ వెంట నడిచిన నాయకులకు తీవ్ర అన్యాయం జరిగిందన్నారు. వైఎస్ఆర్ కుటుంబాన్ని విమర్శించిన నాయకులకే పదవులు కట్టబెట్టారని ఆరోపించారు. త్వరలోనే జనసేనలో చేరతానని సూరినాయుడు ప్రకటించారు.

## హాట్‌కేకుల్లా పాక్ - భారత్ మ్యాచ్ టి20 టికెట్లు

**మెల్‌బోర్న్:** టి20 ప్రపంచకప్‌టోర్నీలో భారత్‌జట్టు తన మొదటి మ్యాచ్‌ను మెల్‌బోర్న్‌వేదికగా ప్రత్యర్థి పాకిస్థాన్‌తోనే తలపడుతోంది. ఈమ్యాచ్‌పై ఇప్పటికే క్రికెట్ అభిమానుల్లో అంచనాలుపెరిగిపోయాయి. టికెట్లు కూడా అన్నీ మాట్‌కేకుల్లా అమ్ముడు పోయాయి. మెల్‌బోర్న్ క్రికెట్‌గ్రౌండ్ సామర్థ్యం 1,00,024 కాగా మొత్తం అమ్ముడు పోయాయి. అదనపు స్టాండింగ్‌రూమ్ టికెట్లను విడుదలచేయగా అవికూడా పదినిమిషాల్లోనే ఆవిరి అయిపోయాయి.

ఓవరాల్‌గా ఆస్ట్రేలియాలోని ఏడు గ్రౌండ్‌లలో టి20 ప్రపంచకప్ టోర్నీ జరగనుం డగా ఇప్పటికే ఆరులక్షలకుపైగా టికెట్లు అమ్ముడు పోయినట్లు అంతర్జాతీయ క్రికెట్‌కౌన్సిల్ ప్రకటించింది. ఆస్ట్రేలియా, న్యూజిలాండ్, దక్షిణాఫ్రికా, ఇంగ్లండ్, భారత్, పాకిస్థాన్ మ్యాచ్‌లకోసం ఎక్కువగా అభిమానులనుంచి టికెట్లకోసం డిమాండ్ ఉన్నట్లు ఐసిసి వెల్లడించింది. ఈనెల 27న డబుల్ హీడర్ మ్యాచ్‌లుండగా దక్షిణాఫ్రికాతో ఆరోజు బంగ్లాదేశ్, భారత్‌జట్టుతో గ్రూప్‌ఎ రన్నరప్ టీమ్ పోటీ పడుతోంది. ఈ రెండు మ్యాచ్‌లు సిడ్నీ వేదికగా జరుగుతాయి.

# బుమ్రాస్థానంలో మహ్మద్‌షమీ

## టి20 ప్రపంచకప్‌కు భారత్ జట్టు రెడీ



**న్యూఢిల్లీ:** ఐసిసి పురుషుల టి20 ప్రపంచకప్‌లో ఆడేందుకు భారత పేసర్ మహ్మద్‌షమీకి పిలుపువచ్చింది. ఆస్ట్రేలియా గడ్డపై ఈనెల 16నుంచి టి20 ప్రపంచకప్ ప్రారంభం కానుంది. ఈ నేపథ్యంలో ఇప్పటికే కంగారూల గడ్డపైకి చేరుకున్న భారత టి20 జట్టు రెండు వార్మప్‌మ్యాచ్‌లు కూడా ఆడింది. జట్టులోకి ఎంపికైన పేసర్ జస్‌ప్రీత్‌బుమ్రా గాయంవల్ల భారత్‌లోనే ఉండిపోయాడు.

ఆతడిని జట్టునుంచి తప్పించినట్లు సెలక్టర్లుప్రకటించి ఆతనిస్థానంలో మహ్మద్ షమీని ఎంపికచేసారు. బిసిసిఐఅధికారికంగా నేడుప్రకటించింది. 2014లో టీ20 జట్టులోకి ఎంట్రీ ఇచ్చిన షమీ ఇప్పటివరకూ 17 అంతర్జాతీయ టి20లు మాత్రమే ఆడాడు. ఇటీవల ముగిసిన ఐపిఎల్ 2022లో గుజరాత్ టైటాన్స్ టీమ్ టైటిల్ గెలవడంలో బౌలర్‌గా షమీ క్రియాశీలకపాత్ర పోషించాడు. అన్నింటికీమించి ఆస్ట్రేలియా బౌన్సీపిచ్‌లకు మహ్మద్‌షమీ బౌలింగ్ అనుకూలంగా ఉంటుంది.

దాంతోబుమ్రాస్థానానికి మహ్మదషిరాజ్, దీపక్‌చాహర్, శార్దూల్‌ఠాకూర్ తదితరులుపోటీపడినా వీరిలో సీనియర్ మహ్మద్‌షమీకి భారత సెలక్టర్లు ఛాన్స్ ఇచ్చారు. ఇక పోతే టి20 ప్రపంచకప్‌కు భారత్‌జట్టు కెప్టెన్‌గా రోమిత్‌శర్మ, వైస్‌గా కెఎల్‌రాహుల్, విరాట్‌కోహ్లీ, సూర్యకుమార్‌యాదవ్, దీపక్‌హుడా, వికెట్ కీపర్‌లుగా రిషబ్ పంత్, దినేశ్ కార్తీక్, హార్ధిక పాండ్య, రవించద్రన్ అశ్విన్, యుజ్వేందర్‌చాహల్, అక్షర్‌పటేల్, భువనేశ్వర్‌కుమార్, హర్షల్‌పటేల్, అర్షదీప్ సింగ్, మహ్మద్‌షమీలను ప్రకటించారు.

ఆట




## టి20 ప్రపంచకప్‌కు ఐసిసి షెడ్యూల్ ఇదే!

**మెల్‌బోర్న్:** క్రికెట్ అభిమానులు ఉత్కంఠతో ఎదురుచూస్తున్న టి20 ప్రపంచకప్ టోర్నీకి అంతా సిద్ధం అయింది. ఆసీస్‌గడ్డపై ఆదివారం ఐసిసి ఎనిమిదో ఎడిషన్ టోర్నీ ప్రారంభం అవుతుంది. మొత్తం 16 జట్లు పాల్గొంటున్నాయి. గ్రూప్‌ఎలో నమీబియా, నెదర్లాండ్స్, శ్రీలంక, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్, గ్రూప్‌బిలో ఐర్లాండ్, స్కాట్లాండ్, వెస్టిండీస్, జింబాబ్వే జట్లు ఉంటాయి. ఈ ఎనిమిదిజట్లు క్వాలిఫైయింగ్‌మ్యాచ్‌ల్లో తలపడతాయి. ఇక సూపర్12 జట్లలో ఆఫ్ఘనిస్తాన్,ఆస్ట్రేలియా, ఇంగ్లండ్, న్యూజిలాండ్, గ్రూప్‌ఎ విజేత, గ్రూప్‌బి రన్నరప్‌లుంటారు. గ్రూప్2లో బంగ్లాదేశ్, ఇండియా, పాకిస్థాన్, దక్షిణాఫ్రికా, గ్రూప్బిఇ విజేత, గ్రూప్‌ఎ రన్నరప్‌జట్టు ఉంటుంది. ఆస్ట్రేలియాలోని ఏడు వేదికలపై ఈ మ్యాచ్‌జరుగుతుంది. బ్రిస్బేన్‌లోని గబ్బా, అడిలైడ్‌లోని ఓవల్, సిడ్నీక్రికెట్‌గ్రౌండ్, గీలాంగ్ లోని కర్డీనియాపార్క్, హోబర్ట్‌లోని బెలరివ్‌ఓవల్, పెర్త్‌స్టేడియం, మెల్‌బోర్న్‌క్రికెట్‌గ్రౌండ్‌లుంటాయి. ప్రత్యక్ష ప్రసారాలకు అన్ని ప్రముఖ క్రీడాఛానళ్లలోను ఉంటాయి. భారత్‌లో స్టార్‌స్పోర్ట్స్, డిస్నీ హాట్‌స్టార్‌లలో ఉంటాయి. ప్రసారభారతిలో హిందీలో వ్యాఖ్యానం కూడా ఉంటుంది. మూడుదశల్లో టోర్నీ ఉంటుంది. రౌండ్‌రాబిన్‌పద్ధతిలోగ్రూప్ ఎబి జట్లుపోటీపడతాయి. రెండుగ్రూపులనుంచి టాప్2లో నిలిచిన జట్లు సూపర్12కు అర్హత సాధిస్తాయి. సూపర్12లో టాప్4లో నిలిచిన జట్లు నాకౌట్‌స్టేజ్‌కు వస్తాయి. నాకౌట్‌స్టేజ్‌లో రెండు సెమీఫైనల్స్ ఉంటాయి. గెలిచిన జట్టు ఫైనల్‌కువెళతాయి. నవంబరు 13న మెల్‌బోర్న్ క్రికెట్‌గ్రౌండ్‌లో ఫైనల్ ఉంటుంది. ఫస్ట్‌రౌండ్, సూపర్12 స్టేజ్‌లో గెలిచిన ప్రతిమ్యాచ్‌కు రెండుపాయింట్లు, టైలేదంటే ఫలితం తేలకపోతే ఒక పాయింట్ ఇస్తారు. ఓడిన జట్టుకు పాయింట్లు ఇవ్వరు. సెమీఫైనల్స్, ఫైనల్ మ్యాచ్‌కు మాత్రమే రిజర్వుడేలుంటాయి. ఈనెల 16న మొదటిరౌండ్‌లో శ్రీలంక నమీబియా మధ్యమ్యాచ్‌తో టి20 ప్రారంభం అవుతుంది. సూపర్12లో మొదటి మ్యాచ్ 22న ఆస్ట్రేలియాతో న్యూజిలాండ్ ఉంటుంది. ఇక 23న భారత్ వర్సెస్‌పాకిస్థాన్‌తో ఉంటుంది.మధ్యాహ్నం ఒకటిన్నరగంటలకు ప్రారంభం అవుతుంది. ఫైనల్‌మ్యాచ్ నవంబరు 13న ఎంసిజిలో జరుగుతుంది.

## క్రికెట్‌లో నా రోల్‌మోడల్ సచిన్

### మాజీ కెప్టెన్ ఎంఎస్ ధోనీ




**ముంబయి:** భారత దిగ్గజ క్రికెటర్ సచిన్‌టెండూల్కర్‌గా తాను బ్యాటింగ్ చేయాలనుకునే వాడినని మాజీ కెప్టెన్ ఎంఎస్‌ధోనీ వెల్లడించాడు. 2004లో భారత జట్టులోకి ఎంట్రీ ఇచ్చిన ధోనీ 2007లో కెప్టెన్‌గా మారి అదే ఏడాదిభారత జట్టుకి టి20 ప్రపంచకప్‌ని అందించాడు. తర్వాత సచిన్‌టెండల్కూర్ కలను నెరవేరుస్తూ 2011 వన్డేప్రపంచకప్‌గెలిచి ఆతడికి గిఫ్ట్‌గా ఇచ్చాడు. అందరిలాగానే తన ఆరాధ్య క్రికెటర్ సచిన్ టెండూల్కర్ అని ధోనీ మరోసారి చెప్పాడు. క్రికెట్‌లో నాకు రోల్‌మోడల్ సచిన్ టెండూల్కర్. ఆతని బ్యాటింగ్‌చూస్తూ పెరిగాను. ఆతడిలాగే బ్యాటింగ్ చేయాలని ఆశించా. కానీ ఆ తర్వాత అదికష్టమని నాకు అర్థం అయింది. అయితే మనసులో మాత్రం సచిన్‌లా ఆడాలనే కోరిక అలాగే ఉందని ధోనీ గుర్తుచేసుకున్నాడు. 2013లో సచిన్ రిటైర్మెంట్‌ప్రకటించనిపుడు ధోనీయే కెప్టెన్. 2020 ఆగస్టు 15న ఇంటర్నేషనల్ క్రికెట్‌కు ధోనీ గుడ్‌బై చెప్పాడు. 1989లో భారత్ జట్టులోకి వచ్చిన సచిన్‌టెండూల్కర్ తన 24ఏళ్ల కెరీర్‌లో ఏకంగా ఆరు ప్రపంచకప్‌లు ఆడాడు. 2011 వన్డే ప్రపంచకప్ చివరిదికాగా శ్రీలంకతోజరిగిన ఫైనల్‌లో 18 పరుగులకే ఔట్ అయిన సచిన్ ఇక కప్‌ను ముద్దాడే అవకాశం రాదేమోఅని అనుకున్నాడట. చివరివరకూ క్రీజులో నిలిచిన ధోనీ సిక్స్‌తో మ్యాచ్‌ను ఫినిష్‌చేసి భారత్ 28 ఏళ్ల సుదీర్ఘనిరీక్షణకు తెరదించడమేకాకుండా సచిన్ కలను నిజంచేసాడు.

## బ్యాటర్లకు చుక్కలు చూపించిన అర్జున్‌టెండూల్కర్



**న్యూఢిల్లీ:** భారత దిగ్గజ క్రికెటర్ సచిన్‌టెండూల్కర్ కొడుకు అర్జున్ టెండూల్కర్ బౌలింగ్‌లో ఈరోజు చెలరేగిపోయాడు. ముస్తాక్ ఆలీ టి20 ట్రోఫీలో గోవా టీమ్‌కి ఆడుతున్న అర్జున్ టెండూల్కర్ శుక్రవారం హైదరాబాద్ టీమ్‌తోజరిగిన మ్యాచ్‌లో నిప్పులు చెరిగాడు. అర్జున్ ఓవర్‌లో పరుగులుచేయడం పక్కన పెట్టి వికెట్‌కాపాడుకోడానికే హైదరాబాద్ టీమ్ బ్యాటర్లు ఎక్కువ మొగ్గుచూపించారు. అయినాకూడా అర్జున్ టెండూల్కర్ నాలుగు వికెట్లుతీసాడు. దేశవాళి క్రికెట్‌లో ముంబయి టీమ్‌కి ఈ ఏడాదివరకూ అర్జున్ టెండూల్కర్‌ఆడాడు. ఆతడితండ్రి సచిన్‌కూడా ముంబయి జట్టుకి ఆడిన సంగతి తెలిసిందే. కానీ అర్జున్‌ని జట్టులోకి ఎంపికచేసినప్పటినుంచి తీవ్రస్థా యిలో విమర్శలువచ్చాయి. దాంతో అర్జున్‌కి ఎక్కువ మ్యాచ్‌ల్లో ముంబయి టీమ్ ఛాన్స్‌ఇవ్వలేదు. ఈ క్రమంలో అర్జున్ ఇటీవల ముంబయి జట్టుని వీడి గోవాటీమ్‌లో చేరాడు. అక్కడ గోవా మంచి ఛాన్స్ ఇస్తోంది. హైదరాబాద్‌తో మ్యాచ్‌లో నాలుగు ఓవర్ల స్పెల్‌వేసిన అర్జున్ కేవలం పది పరుగులే ఇచ్చి నాలుగు వికెట్లు తీసాడు. అర్జున్ టెండూల్కర్‌లు వేసిన 24 బంతుల్లో 17 బంతులో డాట్‌బాల్స్‌కావడం గమనార్మం. ఈ మ్యాచ్‌కంటే ముందు త్రిపుర, మణిపూర్‌జట్లపై కూడా అర్జున్ బౌలింగ్‌లో సత్తా చాటాడు.

## క్రీడా విజేతలకు 'టైమ్స్' అవార్డులు



**న్యూఢిల్లీ:** దేశంలోని ప్రతిభావంతులైన అథ్లెట్లను ప్రోత్సహించేందుకు టైమ్స్ గ్రూప్ ఇస్తున్న స్పోర్ట్స్ అవార్డుల్లో టోక్యో ఒలింపిక్స్ గోల్డ్ విన్నర్ బల్లెం వీరుడు నీరజ్‌చోప్రా అవార్డును అందుకున్నాడు. 2021లో వివిధ క్రీడారంగాల్లో సత్తా చాటిన అథ్లెట్లకు టైమ్స్‌గ్రూప్ మొత్తం 20 కేటగిరీల్లో అవార్డులను అందచేసింది. ఇందులో టోక్యో ఒలింపిక్స్ పతక విజేతలతో పాటు పారా ఒలింపిక్స్‌లోసత్తాచాటిన పారా అథ్లెట్స్‌కూడా ఉన్నారు. ఓవరాల్‌గా టైమ్స్‌ఆఫ్ ఇండియా స్పోర్ట్స్ అవార్డ్స్ 2021కార్యక్రమంలో మొత్తం 33 మంది అథ్లెట్లు అవార్డులు స్వీకరించారు. జ్యూరి సభ్యులుగా 1983 వరల్డ్‌కప్ గెలిచిన భారత జట్టులోని సభ్యుడుమదన్‌లాల్, ఒలింపిక్‌మెడల్ విన్నింగ్‌షూటర్ గగన్‌నారంగ్, భారత మాజీ హాకీ టీమ్‌కెప్టెన్ హర్యానా మంత్రి సందీప్‌సింగ్, భారత వెటరన్ అథ్లెట్ అంజుబాబీ, పారాలింపిక్స్ సిల్వర్ మెడలిస్టు దీప మాలిక్, ఒలింఇపక్‌మెడల్ విన్నింగ్ బాక్సర్ విజేందర్‌సింగ్, ఆకాశ్‌దేశ్‌గుప్త, ఆన్‌లైన్ క్రీడా ఎడిటర్ తదితరులున్నారు. అవార్డులుపొందినవారిలో నీరజ్‌చోప్రా, పివి సింధు, మీరాబాయి చాను, లవ్లీనా బోర్గోహైయిన్, ఆచింట, పిఆర్‌శ్రీజేష్, సవితపూనియా, అన్నురాణి, సుమిత్ ఆంటిల్, కృష్ణనగర్, ప్రమోద్‌భగత్, సపౌరభ్‌చౌదరి, ఆవనిలేఖరా, ఆచంట శరత్‌కమల్, భవీనాబెన్‌పటేల్ తదితరులున్నారు.

## వర్క్ ఫ్రమ్ హోం పొడిగించిన ఇన్ఫోసిస్

**ముంబై, అక్టోబరు 14:** ఐటి దిగ్గజం ఇన్ఫోసిస్ ఉద్యోగులకు వర్క్ ఫ్రమ్ హోం విధానంపై కీలక నిర్ణయం తీసుకుంది. ఇప్పుడిప్పుడే ఉద్యోగులు ఆఫీసుకు రావడాన్ని తప్పనిసరి చేయబోమని సిఇఒ సలీల్ పరేఖ్ స్పష్టం చేశారు. ప్రస్తుతం తాము అవలంబిస్తున్న హైబ్రిడ్ పని విధానం వల్ల ఎలాంటిఇ ఇబ్బంది రావడం లేదని తెలిపారు. ఈ నేపథ్యంలో దీన్ని మరికొంత కాలం కొనసాగించనున్నట్లు పేర్కొన్నారు. కచ్చితంగా ఇన్ని రోజులు ఆఫీసుకు రావాలని కూడా నియమం పెట్టబోమన్నారు. ఇంటి నుంచి పని విధానంపై ఇప్పటి వరకు కంపెనీ తీసుకున్న నిర్ణయాలపై ఉద్యోగుల స్పందన బాగుందని తెలిపారు. ప్రస్తుతం భారత్‌లోని తమ ఆఫీసుల్లో ఏ సమయంలోనైనా 45వేలకు తగ్గకుండా ఉద్యోగులు పనిచేస్తున్నారని పేర్కొన్నారు. కొన్ని నెలల క్రితంతో పోలిస్తే ఈ సంఖ్య చాలా ఎక్కువని తెలిపారు. పైగా ఇది క్రమంగా పెరుగుతోందన్నారు.




అలాగే ఉద్యోగులు ఆఫీసుకు వచ్చేందుకు అన్ని రకాలుగా సహకరిస్తామన్నారు. ఫలితంగా ఎక్కువ మంది ఆఫీసుకు రావడాన్ని ప్రోత్సహిస్తామన్నారు. కొన్ని సందర్భాల్లో క్లయింట్ల అవసరానికి అనుగుణంగా ఉద్యోగులు నడుచుకోవాల్సి ఉంటుందని తెలిపారు. మరోవైపు ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో 50వేల మంది ఫ్రెషర్లు నియమించుకుంటామని గతంలో ఇన్ఫోసిస్ ప్రకటించింది. ఇందులో తొలి 6 నెలల్లోనే 40వేల నియామకాలు పూర్తి చేసింది. సెప్టెంబరు త్రైమాసికంలో నికరంగా ఉద్యోగుల సంఖ్య 10,032 మేర పెరిగింది. దీంతో మొత్తం సిబ్బంది సఖ్య 3,45,218కి చేరింది. వలసల రేటు 27.1 శాతానికి తగ్గింది. మూన్‌లైటింగ్‌కు తాము వ్యతిరేకమని ఇన్ఫోసిస్ మరోసారి స్పష్టం చేసింది. ఇలా చేస్తున్న కొంతమందిని గత 12 నెలల్లో తొలగించినట్లు తెలిపింది.

## లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, అక్టోబరు 14:** దేశీయ స్టాక్ మార్కెట్లు శుక్రవారం లాభాల్లో ముగిసాయి. అంతర్జాతీయ ప్రతికూల సంకేతాలు, చమురు ధరలు దిగిరావడం మార్కెట్ల సెంటిమెంటుకు ఊతమిచ్చాయి. సెన్సెక్స్ ఉదయం 58,162.74 పాయింట్ల ప్రారంభమై చివరికి 684.64 పాయింట్లు పెరిగి 57,919.97 పాయింట్ల వద్ద నిలిచింది. మరోవైపు నిఫ్టీ కూడా 171 పాయింట్లు పెరిగి 17,185.70 పాయింట్ల వద్ద స్థిరపడింది. డాలరుతో మారకంలో రూపాయి విలువ రూ.82.29 వద్ద నిలిచింది. ఇన్ఫోసిస్, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, హెచ్‌డిఎఫ్‌సి, హెచ్‌సిఎల్ టెక్, ఐసిఐసిఐ బ్యాంకు, ఎల్‌అండ్‌టి, కోటక్ మహీంద్రా బ్యాంకు, బజాజ్ ఫైనాన్స్, డాక్టర్ రెడ్డీస్, ఎస్‌బిఐ వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. మహీంద్రా బ్యాంకు మహీంద్రా, ఏసియన్ పెయింట్స్, రిలయన్స్ ఇండస్ట్రీస్, విప్రో, భారతీఎయిర్‌టెల్, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, మారుతి సుజుకీ, ఇండస్ ఇండ్ బ్యాంకు, యాక్సిస్ బ్యాంకు, టిసిఎస్ వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి.



ప్రపంచ వ్యాప్తంగా ఆర్థిక మాంద్యం భయా లు బలపడుతుండడంతో చమురుకు గిరాకీ తగ్గనుందన్న అంచనాలు వెలువడుతున్నాయి. మరోవైపు అమెరికా వ్యూహాత్మక నిల్వలను భారీగా పెంచుకుంది. దీంతో చమురు ధరలు దిగొస్తున్నాయి. ప్రస్తుతం అంతర్జాతీయ మార్కెట్లో బ్రెంట్ బ్యారెల్ ధర 94 డాలర్ల వద్ద ట్రేడవుతోంది. ఫెడరల్ బ్యాంకు శుక్రవారం త్రైమాసిక ఫలితాలను ప్రకటించింది. లాభాలు 52.89శాతం పెరిగాయి. బ్యాంకుకు ఇప్పటి వరకు ఇదే అత్యధిక త్రైమాసిక లాభం కావడం విశేషం. దీంతో కంపెనీ షేరు ఇంట్రాడేలో 6శాతం పెరిగింది. చివరకు 4.68శాతం పెరిగి 130.75 రూపాయల వద్ద స్థిర పడింది.

## వెన్‌కాబ్ ధరలు

Mobile No. 9849219870

| (రూ. కిలోకు) | (Rs. Per Kg) | |
|---|---|---|
| ఫామ్‌గేట్ | (Farmgate) | 129 |
| డ్రెస్డ్ | (Dressed) | 151 |
| విత్ స్కిన్ | (with skin) | 219 |
| స్కిన్‌లెస్ | (Skinless) | 249 |

## ఇతర దేశాలకూ 5జి సేవలు ఇచ్చేందుకు రెడీ: ఆర్థిక మంత్రి

**వాషింగ్టన్, అక్టోబరు 14:** దేశీయంగా పూర్తిగా అభివృద్ధి చేసిన సాంకేతికతతో 5జి సేవలను భారత్ ప్రారంభించిందని కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ అన్నారు. కావాలంటే ఇతర దేశాలకూ ఈ సాంకేతికతను అందించేందకూ సిద్ధంగా ఉన్నామని ఆమె తెలిపారు. దేశంలో ఇటీవలే 5జి సేవలు ప్రారంభ మైన సంగతి విదితమే. ఈ నేపథ్యంలో అమెరికా పర్యటనలో ఉన్న నిర్మాలా సీతారామన్, జాన్ హాప్కిన్స్ స్కూల్ ఆఫ్ అడ్వాన్స్ ఇంటర్నేషనల్ స్టడీస్‌లో విద్యార్థులతో మాట్లాడారు. భారత్‌లో ప్రారంభించిన 5జి సేవలను తమ దేశం సొంతంగా అభివృద్ధి చేసిందని నిర్మతా సీతారామన్ చెప్పారు. కొన్ని పరికరాలు మాత్రమే దక్షిణ కొరియా వంటి ఇతర దేశాల నుంచి వచ్చాయని పేర్కొన్నారు. 5జి ఇంకా ప్రజలకు చేరువ కావాల్సి ఉందని తెలిపారు. పూర్తి దేశీయంగా అభివృద్ధి చేసిన ఈ సాంకేతికతను, ఇతర దేశాలకూ అందించేందుకూ భారత్ సిద్ధంగా ఉందని చెప్పారు. భారత్ సాధించిన ఈ ఘటన పట్ల ఎంతో గర్విస్తున్నట్లు పేర్కొన్నారు. అక్టోబరు 1న దేశీయంగా ప్రధాని నరేంద్ర మోదీ చేతుల మీదుగా 5జి




## తగ్గిన టోకు ద్రవ్యోల్బణం

**ముంబై, అక్టోబరు 14:** వస్తువులు, సేవల ధరలు ఉండాల్సిన పరిమితి స్థాయిల కంటే ఎక్కువ ఉంటేనే చేటు చేస్తుంది. అలా అని ధరలు పెరుగుదల, ద్రవ్యోల్బణం అనేవి చెడ్డవి కాదు. సెప్టెంబర్‌లో రిటైల్ ద్రవ్యోల్బణం 5 నెలల గరిష్టస్థాయి 7.41శాతానికి పెరగడం దీనికి సాక్ష్యంగా నిలుస్తోంది. ద్రవ్యోల్బణం ఆర్‌బిఐ టాలరెన్స్ బ్యాండ్ 2-6 శాతం కంటే ఎక్కువగా ఉండడం ఇది వరుసగా తొమ్మిదో నెల. ద్రవ్యోల్బణం పరిమితులకు మించి పెరగడం వల్ల మన జీవితాలను తీవ్రంగా ప్రభావితం చేస్తుంది. ఏ దేశ ఆర్థిక వ్యవస్థలోనైనా వస్తువులు, సేవల ధరలు పెరుగుతూనే ఉంటాయి. ధరలు పెరిగినప్పుడు ప్రజలు కొనుగోలు చేయడం మానేస్తారు. దీంతో ఆర్థిక వ్యవస్థ మందగిస్తుంది. దీని కారనంగా దేశంలో మాంద్యం ముప్పు పెరుగుతుంది. ద్రవ్యోల్బణాన్ని 2 నుంచి 6శాతం పరిధిలోకి తీసుకురావాలని కేంద్ర ప్రభుత్వం ఆర్‌బిఐని ఆదేశించింది. గత 9 నెలలుగా ద్రవ్యోల్బణం పరిమితులకు మించి పెరగడం పరిస్థితులను విషమించడానికి కారణంగా మారుతోంది. ధరలు పెరగడం అంటే కిరాణా సామాగ్రి నుంచి పెట్రోల్, డీజిల్ వరకు అన్ని రేట్లు పెరిగి ఖరీదైనవిగా మారతాయి. ఈ సమయంలో చాలా మంది వైద్యం వంటి ముఖ్యమైన ఖర్చులను కూడా వాయిదా



వేసుకుంటున్నారు. ఇదే సమయంలో ఇన్వెస్ట్‌మెంట్స్ కూడా నెగటివ్ రాబడిని అందిస్తున్నాయి. చాలా మంది డబ్బు ఖర్చు చేయడానికి వెనకాడుతున్నందున వస్తుసేవలకు డిమాండ్ తగ్గుతోంది. ద్రవ్యోల్బణం కారణంగా ప్రజలు తమ జీవనశైలిని కూడా మార్చుకుంటున్నారు. అధిక ద్రవ్యోల్బణం వల్ల బ్యాంకులు లోన్స్ ఇవ్వడం తగ్గిస్తాయి. ఎందుకంటే రేట్లు అధికంగా ఉండడం వల్ల తప్పనిసరి అయిన కొందరు మాత్రమే రుణాలు తీసుకుంటున్నారు. కాబట్టి డీఫాల్ట్ అయ్యే రిస్క్ కూడా చాలా ఎక్కువగానే ఉంటుంది. ఉన్న డబ్బును సేఫ్ పెట్టుబడి మార్గాల్లో ఇన్వెస్ట్ చేయడం ఉత్తమమని, వడ్డీ ఆదాయం ఆశతో ఇతరులకు అప్పుగా ఇవ్వడం అంత సురక్షితం కాదని ఆర్థిక నిపుణులు సూచిస్తున్నారు.

## వాణిజ్యం

## ముహురత్ ట్రేడింగ్ ఇలా..

**ముంబై, అక్టోబరు 14:** దీపావళి రోజు చేసే ముహురత్ ట్రేడింగ్ సమయాన్ని ప్రకటించారు. 2022 అక్టోబరు 24న దీపావళి ముహురత్ ట్రేడింగ్ కోసం స్టాక్ మార్కెట్లు గంట పాటు పనిచేస్తాయి. ఈక్విటీ, ఈక్విటీ డెరివేటివ్ విభాగంలో ట్రేడిం గ్ సాయంత్రం 6:15 గంటలకు ప్రారంభమై రాత్రి 7:15 గంటలకు ముగుస్తుంది. ప్రీ-ఓపెన్ సెషన్ 6:00 ప్రారంభమై 6:08 ముగుస్తుంది. ఇక కమోడిటీ డెరివేటివ్ విభాగంలో ముహురత్‌ట్రేడింగ్ కూడా సాయంత్రం 6:15 గంటలకు ప్రారంభమై రాత్రి 7:15 గంటలకు ముగుస్తుంది. ట్రేడ్ సవరణకు 7:25 సాయంత్రం వరకు సమయం ఉంటుంది.




## మాంద్యానికి చేరువలో ఆర్థిక వ్యవస్థ: వరల్డ్ బ్యాంక్

**వాషింగ్టన్, అక్టోబరు 14:** ప్రపంచ ఆర్థిక వ్యవస్థ మాంద్యానికి అత్యంత దగ్గరగా ఉందని ప్రపంచ బ్యాంకు అధ్య క్షుడు డేవిడ్ మాల్‌పాస్ హెచ్చరించారు. ఈ నేపథ్యంలో పేదలను లక్ష్యంగా చేసుకొని వారికి మద్దతునందించాలని ప్రపంచ దేశాలకు పిలుపునిచ్చారు. 2023లో ప్రపంచ ఆర్థిక వృద్ధిరేటును 3శాతం నుంచి 1.9శాతానికి కుదించిన విషయాన్ని ఈ సందర్భంగా గుర్తుచేశారు. వాషింగ్టన్‌లో ప్రపంచ బ్యాంకు, అంతర్జాతీయ ద్రవ్యనిధి సంయుక్తంగా నిర్వహిస్తున్న వార్షిక సదస్సు సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. అభివృద్ధి చెందుతున్న దేశాల్లో ద్రవ్యోల్బణం, వడ్డీరేట్ల పెంపు, పెట్టుబడుల కోత వంటి సమస్యలు పేదవర్గాలపై తీవ్ర ప్రభావం చూపుతాయని మల్‌పాస్ అన్నారు. ఇది ప్రపంచ బ్యాంక్ ఎదు ర్కొంటు న్న అతిపెద్ద సవాల్ అని తెలిపారు. దీని పరిష్కారానికి కృషి చేస్తున్నామని పేర్కొన్నారు. ఒక్కో దేశంలో ఒక్కో తరహా సమస్య ఉందని, వాటికి అనుగుణంగా పరిష్కారాలను కనుగొనే ప్రయత్నం చేస్తున్నామన్నారు. ఇప్పటికే కొన్ని దేశాలు వడ్డీ రేట్లను పెంచడం ప్రారంభించినట్లు తెలిపారు. వీటిలో కొన్ని మరిన్ని పెంపులు చేపట్ట లేని స్థితికి చేరాయన్నారు.




## పెన్నార్‌కు రూ.1,167 కోట్ల ఆర్డర్లు

**ముంబై, అక్టోబరు 14:** ఇంజినీరింగ్ పరికరాల తయారీ సంస్థ పెన్నార్ గ్రూప్ సెప్టెంబర్‌లో రూ.1,167 కోట్ల ఆర్డర్లను దక్కించుకుంది. వీటిలో ఎన్‌టిపిసి రెనివేబుల్ ఎనర్జీ నుంచి కూడా ఆర్డర్ పొందామని పెన్నార్ ఇండస్ట్రీస్ కార్పొరేట్ స్ట్రాటజీ వైస్ ప్రెసిడెంట్ తెలిపారు. రాజస్థాన్‌లో ఎన్‌టిపిసి 500 మెగావాట్ల ఎసీ /625 మెగావాట్ల డిసిసోలార్ పివి ప్రాజెక్టు ఏర్పాటు చేస్తోంది. డిజైన్, సరఫరా, నిర్మాణం ప్రాతిపదికన పెన్నార్ ఇండస్ట్రీస్ 12.5 నెలల్లో ఈ ప్రాజెక్టును పూర్తి చేయాల్సి ఉంటుంది. మూడేళ్లపాటు కార్యకలాపాలు, నిర్వహణ బాధ్యతలు సంస్థ స్వీకరిస్తుంది అని వివరించారు.




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 1 -187, Kushalpuram, Srikakulam Dist. PIN: 532005 Ph. 270684, 271144, 9848387562 Fax : 08942-271146, RNI No. AP TEL/2004/13708 Editor :*Damerla Sai Baba *Responsible for selection of News under the PRB Act. Regd.: No.J/RNP/VM111 Air Surcharge: Delhi : 40 Ps.